08-09Pg1exHMNWJQE:Layout 1 9/8/22 12:53 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
8-9-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 219, పేజీలు : 10+6 వెల : 6.50

పోలీసుల అదుపులో చర్ల ఎల్‌ఓఎస్ రజిత
రామ్‌నాథ్ కోవింద్‌కు జడ్‌ప్లస్ భద్రత
5లో



కాంగ్రెస్ శ్రేణులను ఉత్తేజపరచి, దేశంలో పార్టీకి కొత్త జవసత్వాలు కల్పించే లక్ష్యంతో అగ్రనేత రాహుల్ గాంధీ 'భారత్ జోడో' సుదీర్ఘ పాదయాత్ర కన్యాకుమారిలో ప్రారంభించారు. పార్టీ అధ్యక్ష ఎన్నికలు రానున్న తరుణంలో ఆరంభించిన ఈ యాత్ర విశేషమైన ఆదరణ పొందవచ్చని భావిస్తున్నారు.

# భారత్ జోడో ఘుయా

## దేశాన్ని బలికానివ్వను

కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్రను ప్రారంభిస్తున్న రాహుల్ గాంధీ. చిత్రంలో తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ తదితరులు

### విద్వేషం, హింసను కట్టడిచేసే తరుణం ఇదే

**భారత్‌జోడోయాత్రను కన్యాకుమారిలో ప్రారంభించిన రాహుల్**

**తొలుత శ్రీపెరంబుదూరులో రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళులు**

పౌర సంఘాల అణచివేతను అరికడదాం

పాల్గొన్న తమిళ సిఎం స్టాలిన్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు, చిదంబరం, శశిథరూర్ ప్రభృతులు

12 రాష్ట్రాలు, రెండు యుటిల మీదుగా సాగనున్న యాత్ర

**కన్యాకుమారి, సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా 12రాష్ట్రాలపరిధిలో 3570 కిలోమీటర్లమేర నిర్వహించనున్న భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ అట్టహాసంగా ప్రారంభించింది. వచ్చే సార్వత్రిక ఎన్నికలకుగాను పార్టీ కేడర్‌ను మొత్తం ఉత్తేజపరిచేదిశగా ఈ భారత్‌జోడో యాత్రను తమిళనాడులోని కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌వరకూ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, రాజస్థాన్‌ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, చత్తీస్‌ఘర్ ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్‌లు ఖాదీతో తయారుచేసిన జాతీయ జెండాను కాంగ్రెస్‌నేత ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్ గాంధీకి అందచేయడంద్వారా భారత్‌జోడో యాత్రను ప్రారంభించారు. గాంధీ ఈ జాతీయ పతాకాన్ని సేవాదళ్ కార్యకర్తలకు అందచేసారు. సేవాదళ్ ≫2

# మంత్రుల తీరు ఇలాగేనా?



● అసంతృప్తి ప్రకటించిన సిఎం జగన్ ● అవసరమైతే కొందరిని తొలగిస్తానని హెచ్చరిక ● మంచిని చెప్పలేనివారికి మంత్రి పదవులెందుకని చురకలు ● 15 నుంచి అసెంబ్లీ సమావేశాలు ● నెల్లూరు, కర్నూలు, విజయనగరం, ప.గో జిల్లాల్లో శాశ్వత లోక్ అదాలత్‌లు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో పని చేస్తోందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఆయా మంత్రిత్వశాఖలు ద్వారా మనం చేస్తున్న పనులు గత మూడేళ్ల ప్రభుత్వ పరిపాలనలో ప్రజాసంక్షేమానికేనన్నారు. జాతీయ స్థాయిలో సంక్షేమాభివృద్ధిలో మనం ముందున్నామన్నారు. ఇటువంటి సందర్భంలో విపక్షాలు ప్రజలను పక్కదోవ పట్టించేందుకు అనేక కువిమర్శలు చేస్తున్నాయన్నారు.వారి విప్రచారంపై తిరిగి దీటైన స్థితిలో మంత్రులు ప్రతి విమర్శలు చేయాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచినుంచి ప్రజలదృష్టి మరలించేందుకు లిక్కరు సిండికేట్లో మంత్రుల పాత్ర ఉందని,సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదని విపక్షాలు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నాయన్నారు.మంత్రులపై ఆరోపణలు వచ్చినా స్పందించరా అని ప్రశ్నించారు.మద్యం దుకాణాల నిర్వహణకు సంబంధించి అసంబద్ధ ప్రచారం చేస్తుంటే మీరు మాట్లాడరా? అంటూ సీఎం జగన్ మంత్రులపై మండిపడ్డారు.అవసరమైతే ఇద్దరు,ముగ్గరు మంత్రులను మార్చడంలో ఏ మాత్రం వెనుకంజవేయనని హెచ్చరించారు.ప్రతి విషయంలోను నేనే స్పందించాలా? మీకు బాధ్యతలేదా అంటూ మండిపడ్డారు.
మనం ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు.నిస్వార్ధంగా,అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు. ఆ నిజాన్నే మంత్రులు నిర్భయంగా ప్రజలకు చెప్పాలన్నారు.ఈ విషయంలో మంత్రులు నోరు మెదపాలని,మౌనంగా ఉంటే ఉపేక్షించేది లేదన్నారు.చేసిన మంచిని చెప్పలేని వారికి మంత్రి పదవులేందుకని ప్రశ్నించారు.మంత్రులు కచ్చితంగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ విధానాలు, పథకాలు గురించి వివరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జరిగింది.ఈ సమావేశ ప్రారంభ సందర్భంలో మంత్రులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. మంత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు ప్రతిపక్షాలు చేస్తుంటే ఇద్దరు, ముగ్గురుతప్పించి ఎందుకు కౌంటర్ ఇవ్వరని ప్రశ్నించారు.ప్రతి ≫2

# పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యపై మెజిస్టీరియల్ విచారణ

మహేష్‌ది ఆత్మహత్యేనని నిర్ధారించిన పోలీసులు

నిజానిజాలపై స్పష్టత లేదన్న బంధువులు

సంచలనంగా మారిన మహేష్ డెత్ మిస్టరీ

**పాలకొండ, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం జరిగిన ఆత్మహత్యా సంఘటన ఇంకనూ అనుమానాలకు తావిస్తోంది. ఎల్‌ఎన్‌పేట మండలం కొమ్మువలస గ్రామానికి చెందిన మురపాక మహేష్ బూర్జ పోలీస్‌స్టేషన్‌లో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పాఠకులకు విదితమే. అయితే ఈ ఆత్మహత్యకాదని, పోలీస్ స్టేషన్‌లో ఏదో జరిగి వుంటుందన్న ఊహాగానాలు వినిపిస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు ద్వారా బుధవారం మెజిస్టీరియల్ విచారణ జరిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు శ్రీకాకుళం ఆర్‌డిఓ బి.శాంతిశ్రీ, ఎస్సీఎస్టీ సెల్ డిఎస్‌పి బాలరాజు, శ్రీకాకుళం డిఎస్‌పి జివి.ప్రసాదరావులు ఈ విచారణకోసం పాలకొండ ఏరియా ఆసుపత్రికి చేరారు. మృతుడు మహేష్ తల్లితో మొదటిగా మాట్లాడి అనంతరం పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యాధికారులు, ఇతర మహేష్‌కుటుంబీకుల ద్వారా ఆరా తీశారు. అలాగే బూర్జ పోలీస్ సిబ్బందిని కూడా ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే ఈ విచారణ సమయంలో ఎవరినీ అనుమతించకపోవడం సంచలనం రేపిన పోలీస్‌స్టేషన్ ఆత్మహత్య వుదంతం వెలుగుచూడలేదు. రోజుకోలా మిస్టరీలా మారుతోంది. ఇదిలా వుండగా పోలీస్ విచారణ చేపట్టి బయటకు వెల్లడించిన విషయాలు ఒకటి కాగ, బూర్జ పోలీస్ స్టేషన్‌లో జరిగిన విషయం మరోవిధంగా వున్నట్టు తేటతెల్లమవుతోంది.

**మహేష్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు : డిఎస్‌పి బాలరాజు**

పాలకొండ ఏరియా ఆసుపత్రిలో డిఎస్‌పి బాలరాజు కాసేపు విలేకర్లు అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. మహేష్ భార్య శ్రీదేవి ఈనెల 4వ తేదీన ఆత్మహత్యకు పాల్పడడం, శ్రీదేవి తల్లిదండ్రులు భర్త మహేష్‌కారణంగా మరణించిందని ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఈ కోణంలో మహేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఈనెల 6వ తేదీ మంగళవారం మహేష్ తన తల్లితో పాటు కేసు ఏమైందో తెలుసుకుందామని వచ్చాడని, కాసేపు పోలీసులు విచారణ చేపట్టిన తరువాత తన తల్లికి చెప్పి బాత్‌రూంకు వెళ్లి, పోలీస్‌స్టేషన్‌లో వున్న బాత్‌రూం శ్లాబ్‌హుక్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్పష్టం చేశారు. అయితే విషమపరిస్థితిలో వున్న మహేష్‌ను పాలకొండ ఏరియా ఆసుపత్రికి తల్లితో పాటు పోలీస్ సిబ్బంది తీసుకువచ్చారని చికిత్స పొందుతూ మరణించినట్టుగా డిఎస్‌పి తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. మిగిలిన వివరాలు త్వరలో ప్రకటిస్తామని చెప్పి వెళ్లిపోయారు.

**పోలీస్‌స్టేషన్‌లో ఏం జరిగినట్టు?**

అసలు మిస్టరీ ఇక్కడే మొదలైంది. మృతుడు మహేష్‌పై కేసు నమోదు చేసి రెండు రోజుల పాటు విచారణ చేస్తున్నట్టుగా బంధువుల ద్వారా తెలిసింది. అయితే ఈ విచారణలో తల్లి లేనట్టుగా ముందు తెలిసింది. కానీ పోలీసులు మహేష్‌తో పాటు తల్లి అక్కడే వుందని వెల్లడించారు. ఏది నిజం..ఏది అబద్ధం. సంపూర్తిగా స్పష్టత ఇవ్వలేకున్న పోలీసుల వాంగ్మూలాలపై ఇప్పటికీ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరణించిన మహేష్ దళితుడు కావడంతో పోలీసులు ఎక్కడ ఉద్రిక్తత వాతావరణ నెలకొంటుందోనన్న ముందస్తు జాగ్రత్తతో మొత్తం పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం పోలీస్ బలగాలను ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం ఈ ఆత్మహత్య ఉదంతంపై మరింత అనుమానాలకు బలం చేకూరుతున్నాయి.

## ట్రిపుల్ ఐటి విద్యార్థిని ఆత్మహత్య

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం ఎస్.ఎం.పురంలోని ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బవిరి వశిష్ట రోషిణి (17) మధ్యాహ్నం పన్నెండున్నర సమయంలో వసతి గృహంలో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తోటి విద్యార్థినులు తెలిపారు. పరీక్షలు సక్రమంగా రాయనందున తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు స్నేహితులు చెబుతున్నారు. విద్యార్థిని స్వస్థలం విజయనగరం జిల్లా సాలూరుగా పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తరగతి గదిలో విద్యార్థిని దుర్మరణం

గుండెపోటే కారణం

**వింజమూరు,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరులోని జడ్పీ హైస్కూల్లో తరగతిగదిలోనే ఒక విద్యార్థిని గుండెపోటుతో దుర్మరణం చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు సాజిదా (12) 7వ తరగతి సి సెక్షన్‌లో చదువుతోంది. మధ్యాహ్నం భోజనం అనంతరం తరగతిగదిలో ఉపాధ్యాయుడు పాఠం చెబుతు ప్రశ్నలను అడుగుతున్న సమయంలో అకస్మాత్తుగా సాజిదా పిడికిలి భిగిస్తూ కనిగుడ్లు తేలవేసి కిందపడిపోవడంతో ఫిట్స్ వచ్చాయనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు తాళం చేవులను విద్యార్థిచేతిలో పెట్టి హుటా ≫2

## అక్టోబర్ 2 నుండి గ్రామ పంచాయతీ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**విజయవాడ,సెప్టెంబరు 7,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో గ్రామ పంచాయితీ ఉద్యోగులు సమ్మెకు సంసిద్ధమయ్యారు. అక్టోబరు 2వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించారు. 9 ప్రధాన డిమాండ్లతో పంచాయితీరాజ్ శాఖ కమీషనర్‌కు ఉద్యోగుల సంఘం సమ్మె నోటీసును పంపించింది.దీర్ఘకాలం నుంచి తాము న్యాయసమ్మతంగా చేస్తున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలేదని ఈ నోటీసులో పంచాయతీ ఉద్యోగుల సంఘం పేర్కొంది.సమస్యలను తక్షణపరిష్కారం చేయని పక్షంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించింది.తమకు రావాల్సిన బకాయి జీతాలు చెల్లించి కార్మికుల కుటుంబాలను కాపాడాలని కోరింది,పంచాయితీ కార్మికులు,గ్రీన్ అంబాసిడర్లకు రూ.20వేల కనీసవేతనం చెల్లించాలని, నెలకు రూ.6వేల చొప్పున ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్‌ను ఇవ్వాలని,రక్షణ పరికరాలు, ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలని,ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు, సాధారణ మృతికి రూ.5 లక్షలు అందించాలని, పంచాయితీ కార్మికులను తొలగించడం ఆపేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.ఈ సమ్మె విషయంలో ఎట్టి పరిస్థితుల్లో వెనక్కి తగ్గేది లేదని పంచాయతీ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది.



ఉద్యోగ సంఘాల నాయకులతో మంత్రుల కమిటీ

# ఫలించని చర్చలు

**జిపిఎస్ పట్టుపైనే రాష్ట్ర ప్రభుత్వం, అంగీకరించని ఉద్యోగ సంఘాలు**

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** సిపిఎస్ రద్దుపై అసాధ్యాసాధ్యాలను గమనించకుండా తప్పు చేసామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, పురపాలకశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ స్పష్టం చేసారు. సిపిఎస్‌కు వాగ్దానం చేసిన మాట వాస్తవమని,హామీ ఇవ్వలేదని బుకాయించే పని లేదన్నారు. అయితే ఈ హామీ ఆచరణలో సాధ్యం కావడం లేదని స్పష్టం చేసారు. సిపిఎస్ రద్దు అంశంపై ఏర్పాటైన మంత్రులకమిటీ అదే అంశంపై ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరిపింది. ఓపీఎస్ అమలుకు అంగీకరిస్తేనే తాము ఉద్యోగ సంఘాలు తెగేసి చెప్పాయి. ఉద్యోగ సంఘాలు చర్చలకు రాకుంటే వారు సిపిఎస్‌నే కోరుకుంటున్నారని భావించాల్సి వుంటుందని మంత్రి బొత్సా సత్యనారాయణ స్పష్టం చేసారు.
ఈ విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని తాను తీసుకుంటానని తెలిపారు.దాంతో ఏపీజెఎసి అమరావతి, ఎపిసిపిఎస్ యూఎస్.ఏపీ సిపిఎస్ ఈఏ సంఘాలు సమావేశాలు ప్రభుత్వంతో చర్చలకు రాలేదు. సమావేశం ముగిసిన తరువాత మంత్రి బొత్స మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగి రిటైర్ట్అయ్యాక కనీసంరూ.10వేలు పెన్షన్ ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉద్యోగివారి భాగస్వామికి ప్రమాదబీమా, హెల్త్‌కార్డు సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగి చనిపోయినా స్పౌజ్‌కు ఫించను సదుపాయం ఇస్తామని ఉద్యోగులతో చెప్పామన్నారు. అయితే ≫2

## కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 61.15 కోట్లు |
| మరణాలు-65.07 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 5368 |
| మరణాలు - 16 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 152 |
| మృతులు -0 |

# దళితుల ప్రాణాలకు ఏదీ రక్షణ?



మృతుడు కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న లోకేష్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విమర్శ

ముసునూరు ఘటనలో మృతుడు కరుణాకర్ కుటుంబానికి పరామర్శ

ఆస్తి తాకట్టుపెట్టిన దస్తావేజులు విడిపించి మృతుని భార్యకు అప్పగింత

**అమరావతి,సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సిఎం జగన్‌ను ప్రశ్నిస్తున్న ఎస్సీలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పేదలెందరినో హతమార్చిన రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఎపిలో ఇపుడు ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన దుయ్యబట్టారు.. బుధవారం నెల్లూరుజిల్లా కావలిలో నారా లోకేష్ పర్యటించారు.. అధికారపార్టీ నేతలవేధింపులతో ముసునూరులో దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్న విషాదం తెలిసిందే. దీంతో మృతుడు కరుణాకర్ కుటుంబాన్ని లోకేష్ బుధవారం పరామర్శించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికే నేర రాజధానిగా నెల్లూరును ఇప్పటి ప్రభుత్వం తయారు చేస్తోందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలో దళితుల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు.. దళితులను హతమార్చి, హింసించిన ఏ ఒక్క కేసులోనూ వైఎస్సార్సీ నేతలకు శిక్ష పడలేదని అన్నారు. పైగా దళితులను చంపేవారికే వైఎస్సార్సీలో ఉన్నత పదవులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత నెల్లూరులో క్రైమ్ రేటు పెరగిందన్నారు. మృతుడు కరుణా ≫2



# షార్ నుంచి ఇక ప్రైవేటు రాకెట్లు

**రెండు కంపెనీలతో ఇస్రో ఒప్పందం**

**శ్రీహరికోట (తడ), సెప్టెంబరు7 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు రాకెట్ల ప్రయోగాలకు అతి త్వరలోనే శ్రీకారంచుట్టనుంది. ఇస్రో అనుబంధ సంస్థ న్యూ స్పేస్ ఇండియా తాజాగా హెచ్ఎఎల్, ఎల్అండ్‌టీ సంస్థలతో ఏకంగా ఐదు పీఎస్ఎల్వీ రాకెట్ల తయారీ, ప్రయోగాల కాంట్రాక్టు కుదుర్చుకుంది. రూ.860 కోట్ల వాణిజ్య ఒప్పందం ఖరారైనట్లు తెలుస్తోంది. పూర్తి స్థాయిలో పీఎస్ఎల్వీ రాకెట్ల తయారీని ప్రైవేటు సంస్థలు చేపట్టడం ఇదే మొదటిసారి కానుంది. గతంలోనూ ఇస్రో పలురాకెట్ల తయారీలో ప్రైవేటు సహకారాన్ని తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే కేవలం ప్రైవేటు సంస్థలతోనే రాకెట్లు తయారు చేసి మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి ప్రయోగించడాన్ని కీలక మలుపుగా పేర్కొంటున్నారు. 2023 రెండో భాగంలో తొలి ప్రైవేటు రాకెట్ ప్రయోగం జరిపే అవకాశాలు ఉన్నాయి. అంటే ఏడాదిలోగానే ఈ కీలక పరిణామం చోటుచేసుకోనుంది. అనంతరం ప్రతి ఆరు నెల్లోగా ఒక్కో పీఎస్ఎల్వీ రాకెట్‌ను ప్రయోగించవచ్చని భావిస్తున్నారు. అవసరమైతే ఎస్ఎస్ఎల్వీ ≫2



రాహుల్ గాంధీ, తమిళ సిఎం స్టాలిన్



కన్యాకుమారిలో బుధవారం 'భారత్ జోడో' యాత్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న నేతలు

# భారత్ జోడో షురూ

≫ ఆధ్వర్యంలోనే ఈ యాత్రను దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను పాలు పంచుకుంటారు. పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలుపెరిగిన తరుణంలో ఈ యాత్రను పార్టీ హైకమాండ్ నిర్ణయించింది. పార్టీ అధ్యక్ష ఎన్నికలు మరోవైపు అక్టోబరు 17వ తేదీ నిర్వహించనున్న తరుణంలో ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలమీదుగా ఐదునెలల పాటు ఈ యాత్రసాగుతుంది. తిరిగి ఎనిమిదవ తేదీ ఉదయం నుంచి గాంధీతోపాటు మరికొందరు సీనియర్ నాయకులు ఈ యాత్రనుప్రారంభిస్తారు. యాత్రకుముందు రాహుల్ శ్రీపెరంబూదూరులోని రాజీవ్‌గాంధీ స్మృతిస్థల్‌వద్ద నివాళి అర్పించారు. క్షేత్రస్థాయిలో పదికిలోమీటర్లమేర పాదయాత్రలు జరుగుతాయి. ఈనెల 11వ తేదీ కేరళకు యాత్ర చేరుతుంది. 18 రోజులపాటు రాష్ట్రంలోపర్యటించిన తర్వాత కర్ణాటకకు 30వ తేదీచేరుతుంది. 21రోజులపాటు కర్ణాటకలో పాదయాత్రనిర్వహించిన తర్వాత ఉత్తరాది రాష్ట్రాలకు బయలుదేరుతుంది. తిరువనంతపురం, కోచి నీలంబూర్, మైసూరు, బెళ్లారి, రాయ్‌చూరు, వికారాబాద్, నాందేడ్, జలగావ్, ఇండోర్, కోట, దౌసా, ఆల్వార్, బులంద్‌షహార్, ఢిల్లీ, అంబాలా, పఠాన్‌కోట్, జమ్ములలో నిర్వహించిన తర్వాత చివరిగా శ్రీనగర్‌కు చేరుతుంది. ర్యాలీప్రారంభం సందర్భంగా కన్యాకుమారిలో రాహుల్ మాట్లాడుతూ విద్వేషం, హింస పెచ్చుమీరిన తరుణంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ప్రజల్లో అసహనం రెచ్చగొడుతున్నారని, ద్రవ్యోల్బణంపెరిగిందని, నిత్యావసర ధరలు చుక్కలనంటుతున్నాయని, ఈతరుణంలో ఎన్‌డిఎ పాలన యంత్రాంగం చేస్తున్న లోపాలను, తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు, ప్రజాసమస్యలను కూడా అవగానచేసుకుని సమస్యలు పరిష్కరించేదిశగా పార్టీని కార్యోన్ముఖులను చేయాలన్నదే ప్రధాన లక్ష్యమని రాహుల్‌పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌మాట్లాడుతూ ప్రధానిమోడీ దేశప్రజలను ప్రేమించాలని, సోదరసమానత్వం పెంపొందించాలని, శాంతిసామరస్యాలను పెంచాలని, హింసను ప్రోత్సహించవద్దని సూచించారు. అయితే ఇప్పటివరకూ ప్రధాని ఆదిశగా చర్యలుచేపట్టలేదని, విభజన విద్వేష రాజకీయాలే కొనసాగుతున్నాయన్నారు. మతంపేరిట, కులంపేరిట రాజకీయాలు తగదన్నారు. ఈ తీరును కట్టడిచేయకపోతే అంతర్యుద్ధానికి బీజం పడుతుందని గెహ్లోత్ అన్నారు. మన మూడురంగుల జాతీయ జెండా సర్వమత సమానత్వాన్ని ప్రతిపాదిస్తోందని, అయితే ఈనాడు ఈ జెండాపైనా దాడులకు పాల్పడుతున్నారని రాహుల్ కన్యాకుమారి ర్యాలీలో అన్నారు. భారత్‌ను సమిష్టిగా సమైక్యంగా ఏకతాటిపైకి తెచ్చేందుకు ఒక శక్తి రూపొందిందని, లక్షలాది మంది ప్రజలు కూడా నేడు అదే కోరుతున్నారని తగిన కార్యాచరణను తక్షణమే అమలు చేయాలని కోరుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర దేశంలో జరుగుతున్న రెండో స్వాతంత్ర్య సంగ్రామం అని మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరం అన్నారు.



గాంధీ మండపం వద్ద ర్యాలీనుద్దేశించి మాట్లాడుతూ భారత్‌జోడో యాత్రను విమర్శించే ప్రబుద్ధులకు స్వాతంత్ర్యసంగ్రామంలో పాల్గొన్న సందర్భాలు లేవని, పనిచేయి లేదా చావు అన్న సిద్ధాంతంతో ముందుకుపోతున్నామని అన్నారు. విభజనశక్తులు ఓటమి పాలయ్యేంతవరకూ మా పోరాటం ఆగేదిలేదన్నారు. కాంగ్రెస్‌నేత శశిథరూర్ మాట్లాడుతూ ఈ యాత్ర భారత్‌జోడో యాత్రమాత్రమే కాదని, కాంగ్రెస్‌ను కూడా ఉత్తేజపరిచి కాంగ్రెస్‌జోడో యాత్రగా రెండువిధాలుగా దేశంలో కొనసాగుతుందని పేర్కొన్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి పునరుత్తేజపరిచేందుకు ఈ యాత్ర తోడ్పాటునిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 200కిపైగా ఉన్న పౌరసంఘాలు కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రకు మద్దతివ్వాలనికోరాయి. స్వరాజ్ ఇండియా యోగేంద్ర యాదవ్, చిత్రనిర్మాత ఆనంద్‌పట్వర్థన్, సెక్యూరల్‌ఫ్రంట్‌ప్రతినిధి అనల్ సద్‌గోపాల్; హక్కుల కార్యకర్త అంజలి భరద్వాజ్, థియేటర్ నిర్మాత అనురాధాకపూర్, ప్రముఖ జర్నలిస్టు మృణాల్ పాండే, మాజీ ఎంపి ధరమ్‌వీర్‌గాంధీ, మాజీ ఐఎఎస్ అధికారులు అభిజిత్ సేన్‌గుప్తా, సుజాతారావులు కూడా ఈ విజ్ఞప్తిచేసారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించేందుకు , ప్రజాస్వామ్య ప్రమాణాలను సంరక్షించుకునేందుకే ఈ యాత్రను కొనసాగిస్తున్నామని, పౌరహక్కుల సంఘాలపై ఒక వ్యూహాత్మకమైన దాడి జరుగుతోందని వీరంతా తమ ప్రకటనలో ధ్వజమెత్తారు. యాత్రలో పాల్గొంటున్న వారిని భారత్ యాత్రీస్, అతిథి యాత్రాస్, ప్రదేశ్ యాత్రీస్, వలంటీర్‌యాత్రీస్‌గా వర్గీకరించారు. 'అడుగులో అడుగేద్దాం దేశాన్ని రక్షించుకుందాం' అన్న నినాదంతో ఈ యాత్రను ప్రారంభిస్తున్నట్లు రాహుల్ వెల్లడించారు. యాత్రలో సీనియర్‌కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌శర్మ, చిదంబరం, జైరామ్‌రమేష్, సి.వేణుగోపాల్, శశిథరూర్, ముఖ్యమంత్రులు భూపేష్ భాగెల్, అశోక్‌గెహ్లోత్‌లతోపాటు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, పిసిసి అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

### SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 157979
2nd Prize Rs.7000/- 05230
3rd Prize Rs.3500/-
09432 12907 21214 34098 36816
50265 59406 66631 69147 83605
4th Prize Rs.200/-
1331 2661 2841 4340 5308 5641 6082
6770 7581 7652
5th Prize Rs.100/-
0278 1134 2303 5782 6840 7349 7382
7431 8123 8735
6th Prize Rs.50/-
0001 0841 2219 3728 5505 7260 8916
0052 0912 2278 4352 6008 7268 8946
0119 0935 2366 4417 6012 7379 8991
0268 0968 2567 4424 6019 7449 9141
0290 0979 2858 4431 6026 7493 9348
0394 1002 2893 4623 6145 7540 9599
0435 1272 2988 4643 6161 7619 9658
0535 1493 3138 4951 6230 7639 9782
0592 1505 3208 4982 6237 7683 9845
0692 1534 3223 5051 6319 8198 9962
0718 1547 3225 5247 6538 8292
0726 1892 3291 5326 6688 8335
0768 2066 3422 5366 6707 8371
0806 2137 3477 5400 6737 8518
0831 2217 3714 5503 6852 8788

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 926582
2nd Prize Rs.7000/- 57785
3rd Prize Rs.3500/-
18057 22267 27685 34258 47242
73273 74500 75156 92501 94844
4th Prize Rs.200/-
0750 2092 3099 3766 5316 5462 5839
6131 7274 9060
5th Prize Rs.100/-
4335 4685 5436 5987 6585 6811 7422
7841 8466 9867
6th Prize Rs.50/-
0070 1553 3102 4352 5375 6782 8433
0121 1924 3298 4368 5448 6889 8439
0297 1965 3459 4369 5488 7044 8447
0342 2073 3487 4450 5576 7123 8707
0436 2216 3504 4694 5796 7192 8735
0501 2335 3613 4702 5860 7459 8774
0557 2532 3812 4733 5883 7584 9136
0574 2533 3819 4878 5975 7598 9142
0596 2563 3910 4890 6236 7813 9322
1189 2574 3982 4902 6349 8020 9626
1309 2654 4053 4915 6440 8051
1469 2657 4090 4970 6453 8196
1482 2954 4158 5084 6459 8302
1506 2962 4177 5246 6499 8324
1515 3044 4272 5251 6657 8415

### ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 412495
2nd Prize Rs.7000/- 85815
3rd Prize Rs.3500/-
14991 31573 46252 53561 57335
67458 71459 80549 84416 89882
4th Prize Rs.200/-
2558 3641 3916 4104 4491 4598 5391
6353 6528 9329
5th Prize Rs.100/-
0658 1496 1654 2382 6570 7022 7941
8043 9063 9347
6th Prize Rs.50/-
0052 1394 2994 4486 5796 7620 9384
0180 1583 3036 4893 5835 7683 9408
0181 1653 3309 4967 5912 7794 9419
0203 1754 3605 5189 5947 7945 9452
0368 1772 3759 5215 6101 8293 9601
0496 1807 3787 5242 6161 8305 9645
0620 1843 3875 5303 6496 8618 9667
0634 2129 4112 5317 6861 8669 9767
0735 2200 4220 5340 6874 8682 9858
0869 2203 4241 5400 7033 8810 9880
0959 2480 4248 5418 7081 8860
1022 2506 4273 5425 7113 8869
1190 2706 4342 5566 7145 8887
1271 2742 4367 5653 7423 8989
1301 2765 4454 5677 7594 8991

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 723243
2nd Prize Rs.7000/- 37282
3rd Prize Rs.3500/-
16049 33327 52548 64587 66110
70703 81231 89188 92826 94561
4th Prize Rs.200/-
2265 3178 3637 4060 4756 7032 7233
7540 8452 8507
5th Prize Rs.100/-
0642 0823 1244 1606 2040 2323 3618
5012 8544 8779
6th Prize Rs.50/-
0109 1257 3236 4584 5870 7378 9058
0322 1319 3269 4620 6302 7387 9255
0375 1443 3334 4686 6410 7421 9292
0625 1623 3339 4826 6420 7495 9306
0700 1778 3424 4855 6602 7531 9390
0747 1798 3489 5147 6624 7740 9419
0836 1957 3609 5280 6628 7903 9479
0841 1967 3702 5291 6662 7963 9517
0873 2257 3871 5322 6743 7979 9852
0892 2303 4004 5372 6760 8138 9911
0981 2477 4062 5456 6924 8196
1016 2554 4199 5699 6986 8385
1137 2834 4290 5712 7183 8443
1140 3083 4472 5727 7296 8644
1178 3132 4546 5825 7330 8986

### THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 274187
2nd Prize Rs.7000/- 36921
3rd Prize Rs.3500/-
00840 03764 06389 07107 33332
39030 86297 89920 98161 98906
4th Prize Rs.200/-
0040 0394 4160 4592 5154 5535 7331
7437 7645 9962
5th Prize Rs.100/-
0774 2210 2266 3792 4217 4757 6369
8191 9954 9981
6th Prize Rs.50/-
0071 1611 2840 4015 5311 7011 8956
0186 1789 2987 4044 5354 7287 9098
0301 1864 3066 4067 5755 7434 9144
0523 1876 3172 4121 5814 7442 9402
0602 1877 3241 4150 5876 7536 9427
0753 1929 3286 4469 5899 7726 9537
0773 1965 3339 4496 5934 7786 9897
0854 1990 3401 4565 5977 8017 9901
0869 2052 3551 4716 6114 8051 9925
0934 2053 3623 4860 6608 8144 9928
0999 2407 3680 4927 6704 8345
1023 2556 3692 4959 6715 8380
1073 2610 3776 5001 6755 8772
1186 2677 3902 5197 6761 8817
1360 2769 3990 5230 6898 8922

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 682754
2nd Prize Rs.7000/- 04239
3rd Prize Rs.3500/-
11107 30773 37761 44846 82121
82128 93711 96098 98760 99658
4th Prize Rs.200/-
0029 1334 2351 2685 3637 4140 5695
6807 7609 8610
5th Prize Rs.100/-
0227 1021 1238 4245 5726 5786 7823
8063 8933 9446
6th Prize Rs.50/-
0004 2148 3137 4035 5787 7266 9158
0020 2152 3184 4228 5956 7291 9173
0070 2318 3213 4242 5970 7364 9274
0321 2353 3259 4277 6083 7457 9355
0515 2484 3322 4343 6178 7470 9409
0669 2502 3379 4415 6240 7888 9413
0681 2716 3401 4566 6254 7913 9688
0839 2762 3404 4659 6313 8000 9691
1063 2768 3611 4676 6360 8236 9843
1067 2858 3631 4715 6578 8582 9989
1126 2876 3652 4776 6943 8592
1247 2904 3844 5169 7141 8807
1252 2935 3881 5401 7142 8810
1704 3049 3931 5403 7147 8835
2147 3094 4016 5629 7181 9056

### NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 168288
2nd Prize Rs.7000/- 08068
3rd Prize Rs.3500/-
04589 29615 36723 43885 45352
55865 59505 60177 80138 97844
4th Prize Rs.200/-
0580 0892 2106 2723 4121 5141 6898
8231 8841 8938
5th Prize Rs.100/-
2105 2353 2501 3513 4758 5631 5926
6816 7506 7750
6th Prize Rs.50/-
0052 2100 3347 4706 5915 7578 8966
0080 2146 3349 4715 6121 7723 9098
0367 2185 3528 4723 6202 7759 9501
0567 2232 3535 4898 6245 7889 9520
0658 2310 3583 4974 6359 7934 9601
0778 2384 3666 5056 6364 7964 9652
0799 2494 4014 5110 6415 7988 9665
0849 2608 4119 5125 6448 8030 9744
1018 2843 4299 5308 6597 8034 9802
1152 3082 4338 5486 6649 8156 9813
1710 3083 4341 5492 6812 8498
1979 3099 4574 5539 6813 8701
1996 3116 4618 5605 6909 8733
2072 3154 4687 5804 7055 8782
2097 3163 4692 5825 7398 8849

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 573745
2nd Prize Rs.7000/- 40541
3rd Prize Rs.3500/-
10784 14445 24129 47271 53704
58005 72120 76203 83863 91323
4th Prize Rs.200/-
0218 0317 0820 4600 4947 5568 7459
7569 8748 9802
5th Prize Rs.100/-
0326 2204 2805 4145 5599 7019 7230
7311 7500 9823
6th Prize Rs.50/-
0008 1010 3075 4178 5647 7753 9150
0072 1113 3084 4280 5852 7775 9158
0115 1215 3101 4354 5991 7912 9202
0128 1261 3130 4358 6254 8050 9209
0186 1364 3210 4435 6422 8065 9383
0207 1634 3222 4586 6752 8110 9522
0316 1977 3243 4669 7012 8319 9813
0368 2033 3262 4733 7102 8359 9819
0389 2060 3377 4743 7184 8433 9854
0409 2140 3388 4877 7237 8453 9895
0416 2247 3531 4930 7379 8822
0433 2428 3633 4958 7481 8836
0628 2438 3712 4976 7555 8853
0739 2488 3732 5031 7576 8861
0854 2797 3815 5617 7598 9052

### KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 934960
2nd Prize Rs.7000/- 24113
3rd Prize Rs.3500/-
02659 15806 32025 61308 61727
80138 83123 90843 92130 94900
4th Prize Rs.200/-
0200 1069 2144 2410 3271 3531 5482
6965 7826 9026
5th Prize Rs.100/-
0095 0895 1320 1485 2399 3321 3860
6416 7185 7277
6th Prize Rs.50/-
0016 0967 1966 3521 6251 7558 9134
0019 1013 2186 3762 6263 7785 9314
0081 1084 2231 4004 6347 7928 9348
0083 1147 2657 4512 6618 7944 9490
0134 1193 2680 4565 6650 8036 9538
0236 1204 2746 4599 6719 8048 9569
0348 1294 2755 4617 6762 8237 9624
0424 1343 2770 4663 6808 8263 9755
0517 1499 2976 4736 6991 8280 9865
0524 1515 3019 5105 7174 8447 9927
0574 1595 3063 5369 7258 8535
0685 1646 3204 5441 7264 8614
0696 1738 3236 6008 7303 8660
0847 1878 3432 6070 7437 8880
0923 1948 3481 6118 7552 9102

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 934458
2nd Prize Rs.7000/- 52714
3rd Prize Rs.3500/-
10265 38862 40738 43096 57562
70734 73749 79752 83525 85976
4th Prize Rs.200/-
0700 1174 3131 4479 5504 7785 7854
8100 8912 8958
5th Prize Rs.100/-
0990 2531 2609 3663 4240 5768 7091
7405 8273 9260
6th Prize Rs.50/-
0033 2382 3536 4707 5908 7307 8939
0366 2424 3626 4755 6128 7395 9298
0504 2433 3843 4792 6138 7531 9325
0520 2436 3916 4979 6200 7566 9442
0626 2461 4077 5011 6395 7704 9455
0847 2673 4135 5089 6530 7716 9673
0937 2675 4158 5124 6609 7914 9712
0949 2692 4241 5244 6621 8005 9925
1146 2716 4245 5408 6646 8218 9947
1385 3026 4332 5493 6675 8406 9963
1579 3033 4407 5549 6904 8513
2144 3134 4462 5612 6957 8595
2215 3209 4492 5618 7154 8597
2362 3231 4560 5760 7191 8717
2364 3293 4687 5767 7243 8766

### SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 258875
2nd Prize Rs.7000/- 82831
3rd Prize Rs.3500/-
14371 14747 25504 36686 47201
58105 69418 71813 82298 93795
4th Prize Rs.200/-
1784 1876 2734 4627 5130 5932 7864
9489 9493 9563
5th Prize Rs.100/-
0695 1495 2772 4108 5616 6768 7034
7427 8824 9484
6th Prize Rs.50/-
0105 1503 3231 4100 6082 7439 8682
0233 1535 3268 4253 6184 7579 8683
0255 1553 3307 4391 6344 7693 8799
0305 1675 3366 4464 6484 7881 9243
0654 1694 3372 4709 6597 7935 9430
0723 1699 3645 4757 6651 7983 9533
0757 1838 3648 4763 6657 8194 9611
1068 1858 3759 4872 6695 8330 9797
1102 2031 3762 4901 6781 8342 9905
1121 2180 3801 5084 7002 8354 9942
1239 2346 3929 5094 7103 8412
1284 2580 3961 5157 7145 8426
1391 2651 3986 5193 7237 8491
1468 2665 4011 5768 7392 8529
1473 3186 4088 5901 7410 8634

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 357889
2nd Prize Rs.7000/- 68132
3rd Prize Rs.3500/-
13452 24784 35993 46125 57391
68473 79228 79685 81883 92739
4th Prize Rs.200/-
0767 1008 2627 3282 4843 6324 7491
8556 8615 9571
5th Prize Rs.100/-
1514 1884 4130 5933 7619 8148 8272
8428 9212 9622
6th Prize Rs.50/-
0104 1612 2955 4774 5943 7431 8874
0176 1628 3224 4855 5944 7468 8915
0287 1639 3226 4874 6063 7531 8974
0693 1695 3258 4929 6276 7609 9040
0741 1734 3283 5015 6538 7714 9145
0833 1903 3704 5079 6610 7878 9203
0937 1929 3731 5096 6739 7996 9471
0995 1978 3935 5298 6848 8066 9704
0996 2031 4152 5533 6871 8110 9852
1152 2412 4172 5542 7005 8249 9931
1273 2458 4195 5588 7082 8550
1318 2653 4204 5634 7162 8586
1367 2693 4327 5676 7165 8642
1579 2861 4338 5696 7195 8735
1600 2930 4526 5759 7383 8817

# ఏదీ రక్షణ?

≫కర్ తన ఆస్తి పత్రాలు తాకట్టు పెట్టి చేపల చెరువుకు రూ.20లక్షలు పెట్టుబడి పెట్టాడని, అయితే కరుణాకర్ మృతికి షాడో ఎమ్మెల్యే సుకుమార్‌రెడ్డి కారణమని అన్నారు.. వైఎస్సార్సీ దురాగతాల కారణంగా మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు మినీ మహానాడు తర్వాత జిల్లా నేతలు పాదయాత్ర చేస్తారని అన్నారు.. మృతుడు కరుణాకర్ ఇంటికి వెళ్లి ఆయనకుటుంబ సభ్యులను లోకేష్ పరామర్శించారు.. కరుణాకర్ చిత్రపటానికి నివాళులర్పించారు..ఈసందర్భంగా కరుణాకర్ ఆస్తులు తాకట్టు పెట్టుకుని వడ్డీకి డబ్బులిచ్చిన వారి వద్ద నుంచి దస్తావేజులను లోకేష్ విడిపించారు. ఇద్దరు పిల్లల చదువుకు సహాయం చేస్తానని లోకేష్ హామీనిచ్చారు.

# తెలంగాణలో తాజా కేసులు 152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసు లు మళ్లీ పెరుగుతున్నాయి.బుధవారం సాయం త్రం వరకు ఒక్క రోజులో 152కేసులు నమోదై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,489పాజిటీవ్ కేసులు నమో దయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 12,820మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,49,260మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,367మంది కోలుకోగా (99.39 శాతం)బుధవారం 145 మంది కోలుకున్నారు. మొత్తంయాక్టీవ్ కేసులసంఖ్య 1011కు చేరింది. బుధవారం నమోదైనకేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 60 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.



అంతర్జాతీయ స్థాయిలో రాణించిన పివి సింధు, కిడాంబి శ్రీకాంత్, సాత్విక్, జ్యోతి సురేఖలతో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

# క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం

## రాజ్‌భవన్‌లో అంతర్జాతీయ క్రీడాకారులను సత్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు రాణించడం అభినందనీయం,అద్భుతమని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర,దేశ ప్రతిష్టలను విశ్వవ్యాప్తంగా ఇనుమడింపచేసేలా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, రాష్ట్రం,దేశం వారిని చూసి గర్వపడుతున్నాయన్నారు, కామన్వెల్త్ క్రీడలు-2022,ఆర్చరీ ప్రపంచకప్, ప్రపంచ క్రీడలు-2022లో పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులను బుధవారం రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సత్కరించారు. కామన్వెల్త్ మహిళల బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో బంగారు పతకం సాధించిన పీవీ సింధు,బ్యాడ్మింటిన్ పురుషుల సింగిల్స్ లో కాంస్య పతకం సాధించిన కిదాంబి శ్రీకాంత్, పురుషుల బ్యాడ్మింటన్ డబుల్స్‌లో బంగారు పతకం సాధించిన సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ జ్ఞాపికలు, శాలువాలు అందించి సత్కరించారు. ఆర్చరీ వరల్డ్ కప్ 2022 వ్యక్తిగత ఈవెంట్‌లో రజతపతకం,మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో బంగారు పతకం సాధించిన జ్యోతి సురేఖను జ్ఞాపిక.శాలువాతోను గవర్నర్‌బిశ్వభూషణ్ హరిచందన్ సత్కరించారు.ఈ నలుగురు క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో వారు జాతీయ,అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సీసోడియా, యువజన వ్యవహారాలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ వాణిమోహన్,క్రీడా ప్రాధికార సంస్థ ఉపాధ్యక్షుడు ఎండి ప్రభాకర రెడ్డి,రాజభవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, క్రీడాకారుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇలాగేనా?

≫ మంత్రి తన మంత్రిత్వశాఖలపై వచ్చే విమర్శలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. అనంతరం కేబినెట్ సమావేశం ఆరంభమైంది,57 అంశాలతో కేబినెట్ అజెండా రూపొందించారు. వీటిలో కీలక అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ నెల15 నుంచి అయిదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించింది. గ్రీన్ ఎనర్జీలో రూ.81వేల కోట్లు పెట్టుబడుల ప్రాజెక్ట్‌లకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. దీంతో పాటు 21వేల ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్ట్‌లకు ఆమోదం తెలిపింది. గ్రీన్ ఎనర్జీరంగంలో ఆరు ప్రాజెక్ట్‌ల కోసం పెట్టుబడులకు మంత్రి మండలి అంగీకరించింది. రూ.8.200 కోట్లు పెట్టుబడితో ఆస్తా గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్‌కు మంత్రిమండలి ఆమోద తెలిపింది. సోమశిల, ఎర్రవరం వద్ద పంప్డ్ హైడ్రోస్టోరేజీ పవర్ ప్లాంట్లుకు, అవుకు, సింగనమల వద్ద రెండు పంప్డ్‌స్టోరేజీ ప్లాంట్లుకు మంత్రి మండలి సుముఖతను తెలిపింది. వైఎస్సార్ కడప జిల్లా కొపర్తిలో కాసిస్ ఇ-మొబిలిటీ ప్రైవేటు లిమిటెడ్ రూ.386.23 కోట్లు పెట్టుబడులకు కెబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో ఎలక్ట్రికల్ బస్సుల తయారీ కోసం రూ.286.23కోట్లు,ఛార్జింగ్ మౌలిక సదుపాయాల కోసం రూ.100కోట్లు పెట్టుబడి పెడతారు.తొలి విడుతలో 1000 ఎలక్ట్రికల్ బస్సులు తయారు చేస్తారు.1200 మందికి ఇక్కడ ప్రత్యక్ష ఉద్యోగవకాశాలు కల్పిస్తారు. కాకినాడలో ఎస్ఇజెడ్‌ను లైఫీజ్ ఫార్మా ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదించింది. ఈ ప్రాజెక్ట్ వలన రెండువేల మందికి ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పిస్తారు. నెల్లూరు జిల్లా రామాయపట్నంలో ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ 5,147 ఎకరాల్లో మెటలార్జికల్ గ్రేడ్ సిలికాన్,పాలీ సిలికాన్.ఫ్లోల్,రోల్డ్ గ్లాసెస్ తదితర తయారీ కోసం పరిశ్రమతో ఏర్పాటు చేస్తోంది.సోలార్ విద్యుత్తు ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోంది. మూడు విడుతల్లో 43,143 కోట్లు పెట్టుబడి పెడుతుంది.11,500కి ప్రత్యక్షంగా 11వేలమంది పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి.ఇందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కృష్ణాజిల్లా మల్లవెల్లి ఫుడ్‌పార్క్‌లో రూ.150కోట్లతో అనిసా పుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ పెట్టనున్న రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. 2500 మందికి దీని వలన ప్రత్యక్ష ఉద్యోగాలు లభించే అవకాశాలున్నాయి.ఈ ప్రాజెక్ట్‌కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.భావనపాడు పోర్టు విస్తరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మొత్తంగా రూ.1.26 లక్షల కోట్లు పెట్టుబడులకు మంత్రిమండలి ఒకే చెప్పింది.వైఎస్సాఆర్ చేయూత స్టేటస్ నివేదికను మంత్రి మండలి ఆమోదించింది. గ్రేటర్ విశాఖ, అనకాపల్లి జిల్లాలో లక్ష ఇళ్ల నిర్మాణానిక పాలనా అనుమతులు ఇస్తూ ఆమోద ముద్ర వేసింది. ఉద్యోగ నియామకాలు, పదోన్నతుల్లో దివ్యాంగులు (డిజేబుల్) వ్యక్తులకు నాలుగుశాతం రిజర్వేషన్‌కు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. సచివాలయంలో వివిధ క్యాటగిరిల్లో 85 అదనపు పోస్టుల ఏర్పాటుకు మంత్రి మండలి అంగీకరించింది. సీఆర్డీఏ చట్టంలో కొన్ని సవరణలపై చర్చించింది. నాలుగు జిల్లాల్లో శాశ్వత లోక్ అదాలత్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలను మంత్రిమండలి అంగీకరించింది.

నెల్లూరు, కర్నూలు, విజయ నగరం, పశ్చిమ గోదావరిజిలాల్లో శాశ్వత లోక్‌అదాలత్‌ల ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింబది. ఒక్కో అదాలత్‌కు 10 పోస్టులను ఆమోదించింది. కియా ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌కు స్టాంప్ డ్యూటీ, ట్రాన్స్ ఫర్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీ మినహా యింపును ర్యాటీపై చేసేందుకు మంత్రి వర్గం నిర్ణయం తీసుకుంది. తిరుపతి పేరూరు గ్రామంలో నోవోటెల్ బ్రాండ్ కింద ఫైవ్ స్టార్ హోటల్, ఇంటర్నేషన్ కన్వెన్షన్ సెంటర్, ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఆమోద ముద్రవేసింది. ఏపీ ఛారిటబుల్ అండ్ హిందు మత సంస్థలు, ఎండోమెంట్స్ చట్ట సవరణ బిల్లు ప్రతిపాదనకు సుముఖత తెలిపింది. ఏపీజీసీసీఎల్ ద్వారా సోలార్ పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రుద్రసముద్రం గ్రామంలో 1454 ఎకరాల భూకేటాయింపు అంశాన్ని మంత్రిమండలి ర్యాటీపై చేసింది.అల్లూరి సీతారామరాజు జిల్లాలో చింతూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఏపీ టెనాన్సీ చట్టం 1956 రిపీల్ చేయటానికి డ్రాఫ్ట్ బిల్లు ప్రతిపాద నను మంత్రిమండలి అంగీకరించింది.రెన్యూవబుల్ ఎక్స్‌పోర్ట్ పాలసీ 2020లో సవరణల ప్రతిపాదన లను మంత్రి మండలి ఆమోదించింది.

# దుర్మరణం

≫హుటిన ఉపాధ్యాయులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సాజిదా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అనంతరం బాలిక నివాసానికి వెళ్లిన కొద్దిసేపటికి మంచినీరు పోయగా ఆమెతాగిందని మళ్లీ డాక్టర్ మాశిలామణి వైద్యశాలకు తీసుకురాగా పరిక్షించిన డాక్టర్ మాశిలామణి విద్యార్థి మృతిచెందినట్లు నిర్ధారిం చారు. దాంతో తల్లిదండులు ఒక్కసారిగా బోరున విలపించారు. వింజమూరు బిసికాలనీకి చెందిన ఖాజాహుసేన్-రియాన్ దంపతులకు ఒక కుమా రుడు, కుమార్తె సాజిదాకాగావారు ఎంతో హుషారుగా ఉండేవారని, పాఠశాలలో కూడా చదువులో కూడా ముందంజలో ఉండేదని తోటివిద్యార్థులు తెలిపారు. సాజిదా మృతితో కుటుంబ సభ్యులతో పాటు ఉపాధ్యాయులు, సహచర విద్యార్థిని, విద్యార్థులు బోరున విలపించారు. బిసికాలనీలో విషాదచాయలు అలుముకున్నాయి. విద్యార్థిని సాజిదా మృతి విషయం తెలుసుకున్న రాజకీయపార్టీ నాయకులు జడ్పీటిసి సభ్యులు గణపంబాలకృష్ణారెడ్డి, ఎంపిపి ఇనగనూరి మోహన్‌రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల వైఎస్సార్సీ కన్వీనర్ రేవనూరి శ్రీనివాసులు రెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ స్వరూప రాణి, ఎంఇఒ మాలకొండలరావ్, హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు మాలకొండయ్య తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ప్రైవేటు రాకెట్లు

≫ సిరీస్‌ను కూడా ప్రైవేటు వారికే అప్పగించే అవకాశం లేకపోలేదని అంటున్నారు. ఈ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్ తడబడుతూ మొదలైంది. ఇటీవల ఈ చిన్న తరహా రాకెట్ ప్రయోగాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రయోగించలేకపోయారు. అతి త్వరలోనే సిరీస్‌లో మొదటి విజయాన్ని దక్కించుకుంటామని ఇస్రో ధీమాగా ఉంది. అయితే ఈ సిరీస్‌ను ప్రైవేటు వారికి అప్పగించి పలు విదేశీ, స్వదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చే అవకాశం లేకపోలేదు. జీఎస్ఎల్‌వీ మార్క్3 భారీ రాకెట్ల తయారీకి కూడా కాంట్రాక్టు దక్కించుకునేందుకు కొన్ని సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

అయితే ప్రస్తుతానికి జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్ గగన్‌యాన్ ప్రయోగాలకు వేదిక కానుంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ గగన్‌యాన్ ప్రాజెక్టును చేపడుతున్న కారణంగా జీఎస్ఎల్‌వీ మార్క్3 ఒప్పందం ప్రైవేటు వారికి ఇప్పట్లో ఇవ్వకపోవచ్చని చెప్తున్నారు.

మొత్తంమీద భారత శాస్త్రవేత్తలకు ప్రపంచ ఖ్యాతి తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ)లను ప్రైవేటు వారు తయారు చేయడం విశేషంగా మారింది.

# ఫలించని చర్చలు

≫ జిపిఎస్‌కు అంగీకరించేది లేదని ఉద్యోగసంఘాలు చెప్పాయన్నారు.మరో సారి వారిక వివరిస్తామని జిపిఎస్‌పై సిఎం జగన్‌తో చర్చించి తుది నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సిపిఎస్ రద్దు మిగిలిన 5శాతంలో ఉందన్నారు.

## భారత్ జోడో యాత్ర ఎపికి ప్రచార కో ఆర్డినేటర్‌గా రోహిత్

**హైదరాబాద్, సెప్టంబరు 7 ప్రభాతవార్త:** హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత రోహిత్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లో జరిగే రాహుల్‌గాంధీ పాదయాత్రకు మీడియా, పబ్లిసిటీ కో ఆర్డినేటర్‌గా నియమించింది. ఈ మేరకు ఏఐసిసి మీడియా అండ్ పబ్లిసిటీ చైర్మన్ పవన్ ఖేరా ప్రకటన విడుదల చేశారు.

## వారం - వర్జ్యం

8-9-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ

త్రయోదశి రా.7-30; శ్రవణం మ.01-08

వర్జ్యం సా.4-53 ల 6-23

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పై అధికారుల ప్రశంసలు లభిస్తాయి. వాహన యోగం.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు లభిస్తాయి. గృహ ప్రాప్తి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అన్ని పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**కన్య:** చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**వృశ్చికం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** సామాన్యంగా ఉంటుంది. ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొడతారు.

**కుంభం:** దేవాలయాలు సందర్శిస్తారు. శుభ వర్తమానం అందుతుంది.

**మీనం:** దూర ప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. గృహ ప్రాప్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# కల్యాణవేదికలో బాల్యవివాహాలు నిషేధంపై బోర్డులు ఏర్పాటు చేయండి

## - ఒత్తిడిలేని క్రమశిక్షణ విద్య అందించండి
## - తిరుమలలో రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత యువతీయువకులు ఒక్కటిచేసే వివాహం తంతు ఉచితంగా నిర్వహించే కల్యాణవేదికలో బాల్యవివాహాలు జరపబోమని బోర్డులు ఏర్పాటుచేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు ఆదేశించారు. ధర్మగిరిలో టిటిడి నిర్వహిస్తున్న వేదపాఠశాలలో విద్యార్థులకు ఒత్తిడి లేని క్రమశిక్షణతో కూడిన విద్య అందిం చాలని సూచిం చారు. కల్యాణ వేదికలో బాల్య వివాహాలు నిషేధంపై అవ గాహన



కల్పిస్తూ తక్షణం బోర్డులు ఏర్పాటు చేయా లని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు త్రిపర్ణ ఆదిలక్ష్మి, ముడిమేల లక్ష్మీదేవి బుధవారం ఉదయం తిరుమలలోని వేదపాఠశాల, కల్యాణవేదికలను సందర్శించారు. వేదపాఠశాలలో తరగతి గదులను, విద్యార్థుల వసతి గమనించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి ఆలయ పరిసరాలు. ముఖ్యకూడళ్ళలో భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి వారికి పునరావాసం కల్పించాలని అధికారులకు సూచించారు. తిరుమలను బాలకార్మిక రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలని ,అందుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అంతకుముందు కొండపై ఉన్న షాపింగ్‌కాంప్లెక్స్, అతిథి గృహాల నిర్మాణాలు జరుగుతున్న తీరును కమిషన్ పరిశీలించింది. కమిషన్ వెంట టిటిడి ఎస్ఇ 2 జగదీశ్వరరెడ్డి, డిసిపిఓ సురేష్, ఆరోగ్యఅధికారి డాక్టర్ శ్రీదేవి,లైజాన్ ఆఫీసర్ ఆనందరాజు, డిప్యూటీ ఇఓ సెల్వం, విజిఓ బాలిరెడ్డి, కల్యాణకట్ట ఎఇఓ రమాకాంత్ తదితరులు ఉన్నారు.

# సాలకట్ల బ్రహ్మోత్సవాల తరువాత



## సామాన్యభక్తులకు వేగంగా వెంకన్న దర్శనం!
### స్లాటెడ్ సర్వదర్శనంపై కీలక నిర్ణయం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు చేరుకుంటున్న సామాన్యభక్తులకు వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం చేయించాలనే ఆలోచనలో టిటిడి పెద్దలు భావిస్తున్నారు. ఇందుకు అవసరమైన కార్యాచరణ కూడా సిద్ధంచేసే దిశగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు ,సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు గంటవ్యవధిలోపే సంతృప్తికరంగా, తోపులాట లేకుండా ఆలయంలోనికి చేరుకుని ప్రశాంతంగా దర్శనం చేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఆన్‌లైన్‌లో 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు పొందిన భక్తులతోబాటు సిఫార్సు లేఖలపై జారీచేసే 300 రూపాయలు సుపథం ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తుల తరహాలో సామాన్యభక్తులకు కూడా మరింత వేగంగా దేవదేవుని దర్శనం చేయించాలనే కోణంలో టిటిడి అధికారులు యోచిస్తున్నారు. గత వేసవిసెలవుల్లో సాధారణరోజులతోబాటు వారాంతంలోనూ అశేషసంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకోవడం, విపరీతమైన రద్దీతో వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు నిండిపోయి, క్యూలైన్లు సుమారు మూడు నాలుగు కిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. కొన్నిరోజుల్లో ఏకంగా పాపవినాశనం మార్గంవరకు భక్తుల లైన్లు చేరిన విషయం విదితమే. ఆ రోజుల్లో సర్వదర్శనం కోసం 36గంటలు వేచివుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. భక్తుల రద్దీ పెరిగినా గంటన్నర సమయంలోపే సామాన్యభక్తులకు దర్శనం చేయించాలనే ఆలోచన ఉంది. ఇందుకు సర్వదర్శనం స్లాటెడ్ టోకెన్లు జారీపై కూడా పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తున్నారు. ఈ స్లాటెడ్ దర్శనం టోకెన్లు జారీచేస్తే ఆయా రోజుల్లో సమయానికి అర్ధగంటముందు భక్తులు తిరుమలకు చేరుకుంటే గంటన్నరలోపు దర్శనం చేయించాలనే ఉద్దేశ్యంతో అధికారులు, పాలకమండలి కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం సరాసరి రోజువారీగా 80వేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. రోజువారీగా ఇష్టదైవాన్ని భక్తులు దర్శించుకుని సంతోషం వ్యక్తంచేస్తున్నారు. గత నాలుగునెలలు గమనిస్తే సరాసరి 23లక్షలమంది వరకు భక్తులకు దర్శనం చేయించారు. రోజువారీగా 80వేలమందికి తక్కువ లేకుండా వెంకన్న మహాలఘు దర్శనం చేయించి పంపుతున్నారు. రానున్న రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపయినా సామాన్యభక్తులకు వీలైనంత వరకు త్వరగా స్వామివారి దర్శనం చేయించాలనే ఆలోచనతో ఉన్నారు. **-స్లాటెడ్ సర్వదర్శనంపై సమాలోచనలు:** దేశవిదేశాల నుంచి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగింది. రోజువారీగా 95వేలమంది వరకు భక్తులు వస్తున్నా సరాసరి 80వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. కొండకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు మరింత వేగంగా ,సౌకర్యవంతంగా స్వామివారి దర్శనం చేయించేందుకు పాలకమండలి కూడా యోచిస్తోంది. ఇందుకు ఈనెల 27నుంచి జరగనున్న స్వామివారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత సమయనిర్ధేశిత సర్వదర్శనం టోకెన్లు జారీచేసి త్వరితగతిన భక్తులకు దేవదేవుని దర్శనం చేయించే విధంగా కసరత్తు చేయనున్నారు. టిటిడి అధికారులు, ఆలయ వర్గాలు సమన్వయంతో అధ్యయనం చేస్తున్నారు. రానున్న రోజుల్లో సామాన్యభక్తులకు సులభంగా శ్రీవారి దర్శనం, సౌకర్యాలు మెరుగు, వసతి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు.

# అక్టోబర్ 25న సూర్యగ్రహణం
# నవంబర్ 8న చంద్రగ్రహణం

## రెండు రోజులు 12గంటలు ఆలయం తలుపులు మూత

**తిరుమల,సెప్టెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తలుపులు అక్టోబర్ 25వతేదీ, నవంబర్ 8వతేదీ రెండు రోజులు దాదాపు 12గంటలు పాటు మూతబడనున్నాయి. ఆ రోజుల్లో అన్ని దర్శనాలు రద్దుచేసి తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. ఇందుకు తిరుమల తిరుపతి దేవస్థానం బుధవారం కీలక ప్రకటన చేసింది. రానున్న అక్టోబర్ 25వతేదీ మంగళవారం సూర్యగ్రహణం, నవంబర్ 8వతేదీ మంగళవారం చంద్రగ్రహణం కారణంగా ఆ రోజుల్లో ఏకంగా 12గంటలు శ్రీవారి ఆలయం తలుపులు మూతబడతాయి. అక్టోబర్ 25వతేదీ సాయంత్రం 5.11గంటల నుంచి 6.27గంటల వరకు సూర్యగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు ఆలయాన్ని మూసివేస్తారు. బ్రేక్‌దర్శనం, శ్రీవాణి, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు, రక్షణ సిబ్బంది, ఎన్ఆర్ఐల దర్శనంతోబాటు ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకారసేవలను రద్దుచేసింది. తక్కువ సమయంలో సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు. నవంబర్8వతేదీ మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 6.27గంటల వరకు చంద్రగ్రహణం ఉంటుంది. ఈ కారణంగా ఆరోజు ఉదయం 8.40గంటల నుంచి రాత్రి 7.20గంటల వరకు ఆలయ తలుపులు మూసివేయనున్నారు. అన్ని రకాల దర్శనాలు టిటిడి రద్దుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతినిస్తారు.

# తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి వెంకయ్యనాయుడు

## టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి, ఆంధ్రుల ముద్దు బిడ్డ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతు శిరీష కొనియాడారు. బుధవారం విశాఖపట్నంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారి ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరై ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ నేటి రాజకీయాలు, అందులో మహిళల పాత్ర, పరిస్థితులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. పలాస ప్రజల యోగక్షేమాలు, ప్రధాన పరిశ్రమలైన జీడిపప్పు విశిష్టత గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి గౌతు శిరీష తండ్రి గౌటు శివాజీ ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎప్పటికీ వెంకయ్యనాయుడు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఆంధ్రుల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశారని, ఆయన దేశానికే గర్వించదగ్గ వ్యక్తిగా అభివర్ణించారు. ఈ ఆత్మీయ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరు కాగ వీరిలో యార్లగడ్డ వెంకన్న చౌదరి(విసి) కూడా వున్నారు.

## ఎంపి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలి

**విజయవాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంపీ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసుపై సుప్రీం కోర్టు బుధవారం విచారణ నిర్వహించింది.ఈ కేసులో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.ఎంపీ రఘురామ కుమారుడు భరత్ తన తండ్రిని కస్టోడియల్ టార్చర్‌కు గురి చేసారని.దీనిపై విచారణ జరిపించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసారు.ఈ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ధరా ్మసనం విచారణ సందర్భంలో ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చాలని ఆదేశించింది.అందుకు రెండు వారాలు వ్యవధి కావాలని భరత్ తరపు న్యాయవాది ఆదినారాయణరావు ధర్మాసనాన్ని కోరారు. ఏపీ ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చిన తరువాత సీబీఐ విచారణకు ఈ కేసును ఆదేశించే విషయాన్ని

# మైనర్ బాలిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

## వివరాలను వెల్లడించిన ఎస్పీ విజయారావు



**నెల్లూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త-హరనాథపురం:** శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లాలో ఈనెల 5న వెంకటాచలం మండలం నక్కలగుంట కాలనీలో మైనర్ బాలికపై యాసిడ్‌తో దాడి చేసి, కత్తితో గొంతు కోసిన నిందితుడు నాగరాజును పోలీసులు అరెస్ట్ చేసి మీడియా మందు హాజరుపరిచారు. బుధవారం స్థానిక ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ విజయారావు మైనర్ బాలికపై దాడి ఘటనకు సంబందించిన వివరాలను తెలియజేశారు. మైనర్ బాలిక వరుసకు మేనమామయిన నాగరాజు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తు చెడు వ్యసనాలకు బానిసయ్యాడన్నారు. అక్రమ మార్గంలో డబ్బు సంపాదించే క్రమంలో మైనర్ బాలికపై దాడికి పాల్పడి నగదు, చెవికమ్మలను దొంగిలించాడన్నారు. ఈక్రమంలో బాలిక ఇంటి సమీపంలోనే అతని నివాసముందని తెలియజేశారు. ఈనేపథ్యంలో ఈనెల 5వ తేది మద్యాహ్నం 3.30గంటల సమయంలో బాలిక ఇంటిలో ఉండగా నిందితుడు నాగరాజు మరుగుదొడ్లు శుభ్రపరిచే యాసిడ్‌తో బాలికపై దాడి చేశారడని, మెడ, గొంతు భాగాలను కత్తితో తీవ్రంగా గాయపరిచాడని వివరించారు. దాడి అనంతరం తమకు సమాచారం అందిన వెంటనే బాలికను జిజిహెచ్‌కు తరలించామన్నారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తొలుత నెల్లూరు అపోలో ఆసుపత్రికి, అక్కడ నుండి చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించి వైద్యమందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం బాలిక ప్రాణాపాయం నుండి బయటపడిందన్నారు. యిలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని, మేనమామ తండ్రితో సమానమన్నారు. నిందితుడు నాగరాజు దుర్మార్గంగా వ్యవహరించాడన్నారు. బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. నిందితుడు నాగరాజు బాలిక చెవిపోగు, రూ.4వేలు దొంగిలించాడని, ఇది తీవ్రమైన నేరంగా పరిగణిస్తు దొంగతనం, ఫోక్సో, హత్నాయత్నంతోపాటు నాగరాజుపై షీట్ ఓపెన్ చేశామని చెప్పారు. ఈకేసులో నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి సాక్షాలను సేకరించడంలో ప్రతిభ కనబరిచిన వెంకటాచలం సిఐ గంగాధర్‌రావు, ఎస్ఐ అయ్యప్ప నాంచారయ్య, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ పవర్ : కలెక్టర్ ప్రసన్న వెంకటేశ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వై.ప్రసన్నవెంకటేష్ అధికారులను






ఆదేశించారు. బుట్టాయగూడెం మండలం కోటరామచంద్రపురం ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పాలకవర్గ సమావేశం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. వేలేరుపాడు మండలం మోదేలు, గుళ్ళమడుగు తదితర గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సౌకర్యం లేదని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ గిరిజన ప్రాంతాల్లో తాగునీటికి ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, పైపు లైన్లు వేసేందుకు అవకాశం లేని ప్రదేశాల్లో హ్యాండ్ బోరు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సౌకర్యం లేని గ్రామాల్లో సోలార్ విధానం ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయాలని, స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్, రోడ్లు, విద్య, వైద్య సదుపాయం వంటి నిత్యావసరాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, మంజూరైన పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన గ్రామాల్లో తాగునీటి పథకం పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, భవన నిర్మాణ పనులను అక్టోబరు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు కార్యక్ర మం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్లపై చెత్త లేకుండా చూడాలని, డ్రెయినేజీ పూడిక తీయాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చల్లించడం, దోమల నిర్మూలనకు మలాథియన్ ఫాగింగ్ చేయించాలని పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు 45వ కాంటూరు నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో పునరావాస ప్రాజెక్టు అందించి కాలనీలకు తరలించాలన్నారు. సమావేశానికి కొంతమంది అధికారులు హాజరు కాకపోవడంపై కలెక్టర్ స్పందిస్తూ సమావేశానికి హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూగిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, విద్య, వైద్య రంగాలకు సంబంధించి మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బుట్టాయగూడెం మండలంలో డిగ్రీ కళాశాల, జీలుగుమిల్లి మండలంలో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి, ప్రారంభించేలా చూడాలన్నారు.

# గిరిజన ప్రాంత అభివృద్ధికి సిఎం జగన్ శాశ్వత ప్రణాళిక

## ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త : వైవీ సుబ్బారెడ్డి

**అరకులోయ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అధ్యక్షతన అరకులోయ పర్యాటక శాఖకు చెందిన ఇష్టాగోష్టి సమావేశం



మందిరంలో ఉత్తరాంధ్ర వైయస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ పరియచ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అభివృద్ధికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి జరిపితే, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని చెప్పారు. దీనిలో బాగంగానే గిరిజనులకు మెరుగైన వైద్యం అందివ్వాలన్న ఉద్ధేశ్యంతో పాడేరు లో 500 కోట్లు రూపాయిలతో మెడికల్ కాలేజి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్ధేశ్యంతో నాడు రాజశేఖర్ రెడ్డి ఆలోచించారని, నేడు ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకు రెండింతలు ఆలోచిస్తున్నారని తెలియజేసారు. ఆదివాసీల సంక్షేమం కోరుతూ రెండు జిల్లాలను ఏర్పాటు చేసారని చెప్పారు. అదే విదంగా ముఖ్యమంత్రి గా పదవీ భాద్యతలు చేపట్టిన 45 రోజుల్లోనే గిరిజనుల మనుగడకు ముప్పుతెచ్చే బాక్సైట్ జిఓ ను రద్దు చేసారన్నారు. గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని, ఆదివాసీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. సిఎం విద్య, వైద్యం కు పెద్ద పీట వేసారని తెలియజేసారు. సిఎం కృషితో నేడు ఆదివాసీలందరూ వైసీపీ వైపు ఉన్నారని, భవిష్యత్ లో ప్రజల మద్దతులో వైసీపీ విజయం తధ్యమని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా వైయస్సార్‌సీపీ అభ్యర్థులు గెలుపు ఖాయమని చెప్పారు.

**అరకులోయ లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మిస్తాం;** అరకులోయ లో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పడం జరిగిందని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుని ఇక్కడ స్వామి వారి దేవాలయం నిర్మిస్తామన్నారు. అదే విదంగా గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎంపి జి మాదవి, అరకులోయ, పాడేరు ఎమ్మెల్యే లు చెట్టి ఫాల్గుణ, కె భాగ్యలక్ష్మి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, మాజీ మంత్రి పి బాలరాజు, జెడ్పీచైర్మన్ సుభద్ర, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ సుధాకర్, జిసిసి చైర్మన్ స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, ఎస్టీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నర్సింగరావు లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, సిఎం ముఖ్యమంత్రి నాయకత్వంను కోరుకుంటున్నారన్నారు. గిరిజన ప్రాంతం గత ప్రభుత్వం హయంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

నేడు గిరిజన సంక్షేమం కోరుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రెండు జిల్లాను ఏర్పాటు చేసారన్నారు. అల్లూరి జిల్లా కు వైవీ సుబ్బారెడ్డిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

భవిష్యత్ లో జరిగే ఎన్నికల్లో గిరిజన ప్రాంతంలో విజయం సాదించి జగనన్నకు కానుకగా ఇవ్వనున్నామని స్పష్టం చేసారు. అంతకు ముందు అరకులోయ కు ప్రపదంగా విచ్చేసిన వైవీ సుబ్బారెడ్డికి స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఇదిలా ఉండగా వైవీ సుబ్బారెడ్డి అరకు పర్యటన సందర్భంగా స్థానిక సిఐ జిడి బాబు నేతృత్వంలో ఎస్ఐ లు సతీష్, సంతోష్, రాము లు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెట్టి వికాష్, పలువురు జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదార్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

విజయనగరం జిల్లాలో (ఆర్ & బి) డివిజను, విజయనగరం పరిధిలో గల జిల్లా కలెక్టర్, విజయనగరం కార్యాలయం ఆవరణలో 1 పని కొరకు టెండర్లు పిలువబడినవి. **పని విలువ:** రూ.26.00 లక్షలు, టెండర్లు స్వీకరణ కొరకు ఆఖరు తేది: 19.09.2022, సా.4.00 గం.ల వరకు. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు (ఆర్ & బి), విజయనగరం
DIPR.No.5825/CL/Advt/1/1/2022-23, తేది: 07.09.2022



రక్షణ మంత్రిత్వ శాఖ
నేవల్ డాక్‌యార్డ్ , విశాఖపట్నం
(టెలిఫోన్: 0891 2816350, 6366, ఫ్యాక్స్: 0891 2816688)
ఇ-టెండరు ప్రకటన

కోటింగ్ నెం. RPYP/AMC/22-23/053

1. నేవల్ డాక్‌యార్డ్, విశాఖపట్నం వద్ద CSFO డిపార్ట్‌మెంట్‌లో ఎలక్ట్రో ఆప్టిక్ సర్వీలెన్స్ సిస్టమ్ కొరకు అసమగ్రయాన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్టు కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్ సీల్డు టెండర్ల ఆహ్వానం.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లను వెబ్‌సైటు **"WWW.DEFPROC.GOV.IN"** నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
3. ప్రీ-బిడ్ సమావేశం: CSFO డిపార్ట్‌మెంట్ యందు 12 సెప్టెంబరు 22/ 10.30 గం.లకు. నిర్దేశపరచిన తేది మరియు సమయానికి బిడ్డర్లు వ్రాతపూర్వకంగా ప్రీబిడ్ సమావేశానికి హాజరయ్యే విధంగా నియమింపవలెను.
4. తెలుపబడిన అంశంపై టెండరింగ్ విషయంలో ఎటువంటి సందేహాలున్నట్లయితే, దయచేసి MYP-ENCNDV@NAVY.GOV.IN కి మెయిల్ చేయగలరు మరియు సాంకేతిక అంశాల గురించి ఏవేని సందేహాలు ఉన్నట్లయితే, దయచేసి CSFO డిపార్ట్‌మెంట్‌ను టెలిఫోన్: 0891-2816624 పై సంప్రదించవచ్చును.
4. ఆఫ్‌లైన్ సీల్డు టెండర్లను "MYP" అని వ్రాసి నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం యొక్క విజయనగర్ గేటు వద్ద ఉంచబడిన బాక్సు యందు వేయవలెను. లేదా రిజిస్టర్డు పోస్టు ద్వారానైతే ఈ కార్యాలయానికి **24 సెప్టెంబరు, 2022న (1830 గం.లకు)** ముందుగా చేరునట్లుగా పంపవలెను.

CBC 10702/11/0065/2223 DGM (RP)

వార్త

గ్రంథాలయాలు ప్రపంచానికి కిటికీలు. గ్రంథాలయాల్లేని ఊళ్లు అజ్ఞానాంధకార కూపాలు.

-చిలకమర్తి

# పెరుగుతున్న పౌష్టికాహారలోపం!


ప్రజలు తీసుకుంటున్న పోషక విలువలతో కూడిన ఆహారాన్నిబట్టే ఆ దేశఆర్థిక పరిస్థితి సంకేతాలు ఇస్తుంది. ప్రపంచ జనాభాలో పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న బాలల్లో నాలుగోవంతు భారత్‌లో ఉన్నారని ఐక్యరాజ్య సమితి నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. భారత్‌లో గత మూడు దశాబ్దాలుగా ప్రజలఆర్థిక పరిస్థితుల్లో వచ్చిన మార్పులు, ఆహారఅలవాట్లను మార్చివేశాయి. వాస్తవంగా చూస్తే భారత్‌లో ఎవరెన్ని చెప్పినా ఎన్ని అడ్డంకులున్నా దాటుకుంటూ వ్యవసాయరంగం పురోగామిస్తుందనే చెప్పొచ్చు. అందుకు పెరుగుతున్న విస్తీర్ణం, దిగుబడులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అయితే ఒకపక్క రైతులు పండించిన పంటలు కొనేవారు లేక, కొన్నా నిల్వచేసుకునే పరిస్థితులు లేక దేశవ్యాప్తంగా లక్షలాది క్వింటాళ్ల ధాన్యం మక్కిపోతున్నాయి. ప్రభుత్వ గోదాముల్లో ఇలా మక్కిపోతున్న ఆహార దినుసులు లెక్కపెట్టలేని పరిస్థితి. ఇంకొకపక్క పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. రెండు పూటల తిండిలేక అర్థాకలితో అల్లాడుతున్న నిరుపేదలు కోట్లలో ఉన్నారు. ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. మనిషి ఆకలితో అలమటించే పరిస్థితులు రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం కష్ట సాధ్యమని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక స్పష్టం చేసింది. 2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్ణయించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కేవలం మరోఎనిమిదేళ్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ కరోనా రక్కసి, ఇతర విషజ్వరాలు తదితర కారణాలతోపాటు మరెన్నోసమస్యలు పెరిగిపోవడంతో యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య ఆందోళనకరంగా పెరుగుతున్నదని ఐక్యరాజ్యసమితే స్పష్టం చేస్తున్నది. గత యేడాది ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్ల ఎనభైలక్షల మంది ఆకలి సమస్యను ఎదుర్కొన్నట్లు సర్వేలో బయటపడింది. 2019లో కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. అంతేకాదు దీంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురులోనూ ఒకరు అంటేదాదాపు 231 కోట్లకుపైగా మంది ఆహారభద్రతా సమస్యను ఎదుర్కొంటున్నారు. పౌష్టిక విలువలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని సమకూర్చుకునే స్థితిలో లేనివారిసంఖ్య కూడా క్రమేపీ పెరుగుతున్నది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ)తాజాగా ప్రచురించిన ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ 2022 పేరుతో విడుదల చేసిన నివేదిక స్పష్టం చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే 2030నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిది శాతంమంది పౌష్టికాహార లోపానికి గురవుతారని ఆ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలోనేకాదు భారత దేశంలోకూడా సమస్య తీవ్రంగా ఉన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. మొత్తానికి కరోనా తర్వాత పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆర్థిక అసమానతలు, సరఫరా వ్యవస్థ దెబ్బతినడం, ఆహారం, ఎరువులు, ఇంధనం ధరలు ఊహించనిరీతిలో పెరగడం ద్రవ్యోల్బణాన్ని మరింతగా పెంచాయి. ఇప్పటికీ దేశంలోదాదాపు పది హేనుశాతం జనాభా ఆకలిబాధలు తప్పడంలేదు. మొత్తం 117 దేశాల నుంచి సేకరించిన సమాచారంతో రూపొందించిన ప్రపంచ ఆకలి సూచీలో భారత్‌ది 102వస్థానం. భారతదేశం వరకే తీసుకుంటే దాదాపు పంతొమ్మిది కోట్లమంది పౌష్టికాహార సమస్యతో బాధపడుతున్నారు. ఇందులో పదిహేనునుంచి నలభై తొమ్మిదేళ్ల లోపు వయసు ఉన్న మహిళల్లో యాభైఒక్క శాతం అత్యంత బలహీనంగా ఉంటున్నారని ఆహార, వ్యవసాయ సంస్థ ఎఫ్ఏఓ నివేదిక పేర్కొంది. అందులో అధికశాతం రక్తహీనత సమస్యలు ఎదుర్కొంటున్నారు. అన్నింటికంటే 2019లో చిన్నారుల ఆరోగ్యపరిస్థితిపై యునిసెఫ్ నివేదిక ప్రకారంచనిపోతున్న ఐదేళ్లపిల్లలో అరవైతొమ్మిదిశాతం సరైన పౌష్టికాహారం లేక ప్రాణాలు వీడిస్తుండడం ఆందోళన కలిగించేఅంశం. నాలుగున్నర కోట్లమందిపిల్లలు వారివయసుకు తగినట్లు పెరగడంలేదు. రెండున్నర కోట్ల మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు. ఇవన్నీ పరిశీలిస్తే దేశ ప్రజలకు సంపూర్ణ పౌష్టికాహారం లభ్యతసాధ్యమేనా అనే అనుమానాలు కలగక తప్పదు. తక్కువ బరువుతో పుడుతున్నపిల్లలో ఏడున్నరశాతం పుట్టిన ఐదేళ్లలోనే మరణిస్తున్నారని గతంలో ఒక నివేదిక వెల్లడించింది. మరి ఈభూమ్మీద పుట్టినవారి ఎవరికైనా రాజ్యాంగం కల్పించిన హక్కే జీవించే హక్కు. అలాంటిది కన్నులైనాతెరవని పసిగుడ్డులకు సరైనఆహారం అందక చనిపోతేదానికి బాధ్యత వహించాల్సింది పాలకులే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోతే ఆ పాపం ప్రభుత్వాలదే అవుతుంది. అందుకోసం కొత్తపథకాలగురించి ఆలోచించకపోయినా ఉన్నపథకాలు ఏమేరకు త్రికరణ శుద్ధిగా అమలు చేస్తున్నారో, ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనే విషయంపై సమగ్రపరిశీలిన చేయాల్సిన అవసరంఉంది. పట్టణాలు, నగరాలు అపరిశుభ్ర వాతావరణంలో నివసించేవారిలో కూడా అనారోగ్యాలు వ్యాప్తి చెందడంవల్లన అక్కడ పెరుగుతున్న పిల్లలు బాధితులవుతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ యునిసెఫ్ నిర్వహించిన అనేకసర్వేల్లో బయటపడింది. వాతావరణం, నీరు కలుషితం కావడంతో డయేరియా వంటి రోగాల బారినపడి అసువులు బాసే వారిసంఖ్య కోకొల్లలు. పిల్లలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి వారికి బలవర్ధపు ఆహారం అందివ్వాలని ప్రభుత్వాలు ఐసిడిఎస్ వంటి పథకాల కోసం కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నా వాటి ఫలితాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు అంచనా వేసుకొని లక్ష్య సాధన దిశలో ప్రభుత్వాలు త్రికరణశుద్ధి అడుగులు వేయాలి. కేంద్రప్రభుత్వం ప్రత్యేకించి దీనిపై పటిష్టమైన ప్రణాళికతో కొత్త కార్యాచరణకు నడుంకట్టాలి.

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

గౌరవం అన్నది పదవులు, హోదాలు పొందడంలో లేదు. పదవులు, గౌరవవాదులకు మనం అర్హులం అనే భావనలోనే గౌరవం ఉంటుంది. అదే అసలైన హోదా.



అరిస్టాటిల్


# నిరక్షరాస్యతపై అక్షర సమరభేరి మోగించాలి

**అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన.**



సుంకవల్లి సత్తిరాజు

మారుతున్న కాలానికి అనుగుణంగా మన విద్యా విధానం మారాలి. అభివృద్ధి చెందిన దేశాల విద్యావిధానాన్ని పరిశీలించి, మన దేశానికి అనుగుణంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన సొంత విద్యా విధానం రూపొందించుకోవాలి. ఒక వైపు విద్యావంతుల శాతం పెరుగుతున్నా, మరోకవైపు కనీసఅక్షరజ్ఞానం లేక, ప్రపంచ స్థితిగతులను తెలుసుకునే మార్గం కానరాక, బతుకు తెరువుకు చోటులేక అలమటిస్తున్నవారెందరో ప్రపంచంలో ఈనాటికీ దిక్కుతోచని సంకట స్థితిలోఉన్నారు. స్త్రీవిద్యకు పలు దేశాల్లో అవాంతరాలు ఏర్పడుతున్నాయి. తాలిబన్ల ఏలుబడిలో అఫ్ఘానిస్థాన్‌లో జరుగుతున్న అరాచకం స్త్రీ విద్యను సమాధి చేసింది. ఇకనైనా ప్రపంచం మారాలి. మూఢత్వ భావాలు అక్షరాస్యతకు అడ్డంకి కారాదు. అక్షరాస్యత విలువను గుర్తించి ప్రపంచంలోని పలు దేశాలు అందరికీ విద్యావకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నాయి. అనంతమైన విజ్ఞానం అక్షరంతోనే ప్రారంభం. అక్షరం చైతన్యానికి ఆలంబన. అక్షరం ప్రగతికిమూలం. అజ్ఞాన హరణానికి, విజ్ఞాన సముపార్జనకు అక్షరం అత్యంత శక్తివంతమైన ఆయుధం. అక్షరజ్ఞానం లేకపోవడం ఆధునిక సమాజానికి గొడ్డలిపెట్టు. 'చదువు' అనంతమైన సాగరం. అలాంటి చదువుల సాగరాన్ని, లవలేశమైనా మధించి, తద్వారా కొంతైనా జ్ఞానాన్ని మస్తిష్కంలోకి ప్రవేశపెట్టి, మేథస్సును వికసింపచేసుకోవడానికి ఒక భాష కావాలి. ఆ భాషకు లిపి కావాలి. లిపికి అక్షరం మూలం. కొన్ని అక్షరాల సముదాయాలే మన భావ వ్యక్తీకరణకు మూలాధారాలు. కాబట్టి ప్రతీ ఒక్కరూ నడుస్తున్న చరిత్రను గమనించి, తద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, శాస్త్ర, సాంకేతిక, సమాచార రంగాల్లో అవగాహన పెంపొందించుకోవాలి. అందుకు విద్యఅవసరం. అలాంటి విద్యకు అక్షరజ్ఞానం అవసరం. ప్రపంచం పలురంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. అయితే కొన్ని దేశాల్లో, కొన్ని ప్రాంతాల్లో ఇంకా కొంతమంది ప్రజలు కనీస అక్షరజ్ఞానానికి నోచుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఒకప్పుడు చదవడం, రాయడం మాత్రమే అక్షరాస్యతగా నిర్వచించడం జరిగింది. అయితే నేటిఆధునిక ప్రపంచంలో అక్షరాస్యత అంటే నాలుగు అక్షరాలు దిద్దుకుని, సంతకం నేర్చుకుని, అదే చదువనుకోవడం కేవలం అపోహ మాత్రమే. గతానికి, వర్తమానానికి ప్రపంచ పోకడలో హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అక్షరాస్యత నిర్వచనం కూడా మారాలి. సమాజాన్ని అవగాహన చేసుకుని, మోసాలకు దోపిడీకి గురి కాకుండా అందివచ్చిన అవకాశాలు చేజారిపోకుండా వినియోగించుకోవడం, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం కోసం కుటుంబాలను సమర్థవంతంగా పోషించుకోవడం కోసం, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి. తమ పిల్లలకు సరైన విద్య అందించడం వంటి విషయాల్లో తగిన పరిజ్ఞానం, అవగాహన అవసరం. అందుకోసం ప్రతీ ఒక్కరూ తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అనువైన తెలివితేటలు అవసరం. అక్షరాస్యత అందుకు ప్రోద్బలమిస్తుంది. గతంలో జనాభా తక్కువ. ప్రతీ ఒక్కరు తమవృత్తుల్లో స్థిరపడి జీవనోపాధి పొందేవారు. ఉద్యోగావకాశాలు ఏ కొద్ది మందికో పరిమితమయ్యేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. అనేక వృత్తులు అదృశ్యమైపోయాయి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ చదువుకుని, ఉపాధి పొందవలసి ఉంది. ప్రతీ చిరు ఉద్యోగానికి సైతం విద్య కొలబద్ధగా మారింది. కాబట్టి అక్షరాస్యతకు విశేష ప్రాధాన్యత పెరిగింది. ప్రపంచ అక్షరాస్యతాశాతం 86.3 శాతంగా నమోదు కాబడింది. 15సంవత్సరాల కనీస వయసు గల బాలబాలికలు ఈ అక్షరాస్యతా శాతంలో ఉన్నారు. 15 సంవత్సరాలు దాటిన పురుషుల అక్షరాస్యతా శాతం 90శాతం, స్త్రీ అక్షరాస్యత 82శాతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇంకా 781 మిలియన్ల మంది ప్రజలకు కనీసం చదవడం, రాయడం రాదు. అభివృద్ధి చెందిన దేశాల్లో అక్షరాస్యతా శాతం 99.2శాతంగా ఉంది. అమె



రికాలో 88శాతం, చైనాలో సుమారు 97 శాతం అక్షరాస్యత నమోదు కాబడింది. ఆఫ్రికా దేశాల అక్షరాస్యత సుమారు 70 శాతం. ప్రపంచంలో అత్యధిక అక్షరాస్యత గల దేశంగా ఫిన్లాండ్ ను పేర్కొంటున్నారు. ఉబ్జెకిస్థాన్, ఉక్రెయిన్, లాత్వియా, చెక్ రిపబ్లిక్ వంటిదేశాలు అధిక అక్షరాస్యత గల దేశాలుగా పరిగణింపబడుతున్నాయి. ఈ దేశాలు దాదాపుగా నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించాయి. శాన్ మారినో, ఎస్టోనియా, లిథువేనియా, బెలారస్, తజికిస్థాన్, అజర్బైజాన్, క్యూబా లాంటి దేశాలు 99 శాతానికిపైగా అక్షరాస్యత సాధించాయి. ఛాడ్, గునియా, దక్షిణ సుడాన్, నైగర్ దేశాలు ప్రపంచంలో అతి తక్కువ అక్షరాస్యతగల దేశాలుగా పరిగణించబడుతున్నాయి. 19 శాతం అక్షరాస్యతతో అట్టడుగు స్థానంలో ఉండే నైగర్‌లో ప్రస్తుతం 35శాతం అక్షరాస్యత నమోదైంది. ప్రపంచంలో అత్యల్ప అక్షరాస్యత గల దేశాలుగా దక్షిణ సుడాన్, నైగర్‌లుపిలవబడుతున్నాయి. పశ్చిమ దక్షిణ ఆసియాలోను సబ్ సహారన్ ఆఫ్రికాలోను అక్షరాస్యులు అధికంగా ఉన్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న బంగ్లాదేశ్ 78 శాతం, పాకిస్థాన్ 58 శాతం, అక్షరాస్యత కలిగి ఉన్నాయి. ఇక ఇతర దేశాల విషయానికి వస్తే యు.ఎ.ఇ 95 శాతం అక్షరాస్యత కలిగి ఉంది. భారతదేశంలో అక్షరాస్యతా శాతం 77.7గానమోదు కాబడింది. కేరళ 96.2 శాతంతో భారత్‌లో అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగా అవతరించబడింది. ఢిల్లీ 88.7శాతం, ఉత్తరాఖండ్ 84.4 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 92.2 శాతంతో అక్షరాస్యతతో దేశంలో అగ్రగామి అక్షరాస్యతగల ప్రాంతాలుగా కొన్నిసర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలు 60-66 శాతం మధ్య తక్కువ అక్షరాస్యత 73.4 శాతంగా మహిళలఅక్షరాస్యత 59.5శాతంగా, తెలంగాణలో పురుషుల అక్షరాస్యత 80శాతంగా, మహిళల అక్షరాస్యత 65శాతంగా ఉన్నట్లు కొన్నినివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేటప్పటికి దేశ అక్షరాస్యతా శాతం కేవలం 12 శాతం మాత్రమే. అయితే ఇంకా దేశం అక్షరాస్యతలో పరిపూర్ణత సాధించలేదు. భారతీయసగటు అక్షరాస్యత 77.7శాతం. రాబోవు సంవత్సరాల్లో సగటు అక్షరాస్యతా శాతం గణనీయంగా పెరగడానికి ఇంకా విశేషమైన కృషిజరగాలి. నవీన కాలంలో ప్రపంచం ఇంకా అక్షరాస్యతకు దూరంగాఉండడం క్షంతవ్యంకాదు. ప్రపంచంవేగంగా పరుగెడుతున్నా ఇంకా కొంతమంది మూర్ఖభావజాలంతో చదువు పట్ల వెనుకంజ వేయడం అవమానకరం. ఇకనైనా ప్రజల్లో చాందస వాద భావాలు మారాలి. తాలిబన్ల తరహా భావాలు అభివృద్ధికి ఆటంకం. లింగ వివక్షత లేని విద్యకు శ్రీకారం చుట్టాలి. అందరికీ విద్యఅందాలి. ప్రపంచం పరిపూర్ణమైన అక్షరాస్యత దిశగా సాగాలి. అక్షరాస్యత ప్రాధాన్యతను గుర్తించి, ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 8వతేదీన యునెస్కో చొరవతో 1966వ సంవత్సరం నుండి జరుగుతున్న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం 2022వ సంవత్సరంలో అధిక ప్రాధాన్యత సంతరించుకుంది. కొవిడ్ నేపథ్యంలో విద్యారంగం అత్యధికంగా నష్టపోయింది. ఈ దృష్ట్యా రాబోవు కాలంలో విద్యారంగాన్ని డిజిటలైజ్ చేయకతప్పదు. ఈ దిశగా సాగే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో అక్షరాస్యతకు సరైన నిర్వచనం ఇవ్వాలి. వేలాది వ్యర్థమైన మాయమాటలకంటే విలువైన ఒక్కమాటే విశ్వాన్ని చైతన్య పరుస్తుంది. అలాంటి మాటల తూటాలే ధరిత్రినేలి చరిత్ర సృష్టించిన సంఘటనలు కోకొల్లలు. రవిగాంచని చోటు కవి గాంచునన్న భావం అక్షరసత్యం. కవుల కావ్యాక్షరాలే సంఘ సంస్కరణలకు, స్వాతంత్ర్య కాంక్షకు ఆజ్యంపోసిన బీజాక్షరాలైన సందర్భాలెన్నో. అక్షరానికున్న శక్తిఅలాంటిది. అక్షరమంటే నాశనం కానిది. అలాంటి అక్షరసమూహాలే పదాల పొందికగా మారి చిందరవందరగా పడి ఉన్న పూలన్నింటినీ ఒకే దారంతో పూలమాలగా మార్చేందుకు ఆధారం. అలాగే అక్షరసమూహం అనంతమైన విజ్ఞానంగా మారేందుకు సోపానం. అక్షరాల మహిమ అనన్య సామాన్యం. అక్షరం ఒక ఆయుధం, అక్షరమే అనంతకోటిని నడిపేఆధారం. అక్షరాలను నేర్చుకుని ప్రపంచగతినే మార్చే మేథస్సుమానవుల సొంతం. అక్షరంలోనే అనంతవిశ్వం ఇమిడి ఉంది. అక్షర సమూహాలే పదాలు, పదాల కలయికలే వాక్యాలై, వాక్య సమూహాలే పాఠాలై, అధ్యాయాలై, పుస్తకాలై, మహాగ్రంథాలై మానవాళిని నడిపించగలవు. అక్షర జ్ఞానం లేకపోతే సమాజంలో ఛీత్కారాలే తప్ప సత్కారాలు మిగలవు. అంతటి విలువైన అక్షరసంపదను తృణీకరించవద్దు. అక్షరాస్యత లేకపోవడమే సమాజానికి శాపం. యునెస్కో వారి గణాంకాల ప్రకారం ఇప్పటికీ అగ్రరాజ్యమైన అమెరికాతో సహాపలుదేశాల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా మిగలడం బాధాకరం. సౌత్ సహారన్ ఆఫ్రికా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రపంచమంతా ఈ ఆధునిక యుగంలో ఇంకా నిరక్షరాస్యులుగా మిగలడం శోచనీయం. నిరక్షరాస్యత వలన కలిగే అనర్థాలను తెలియచెప్పి, ప్రజలను చైతన్యపరచడం ద్వారా అక్షరాస్యతా శాతం పెంచాలనేది యునెస్కో తపన. ●

# వర్సిటీల్లో ప్రమాణాలు దిగజారుతున్నాయా?

కె.రమేశ్ యాదవ్

విద్యావ్యవస్థలో నిధుల కేటాయింపులు, విశ్వవిద్యాలయాల్లో నియామకాల ప్రస్తుత పరిస్థితులను చర్చించినట్లయితే తెలంగాణ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే కామన్ విద్యావిధానం ద్వారా ముఖ్యమంత్రి కొడుకైనా, అటెండర్ కొడుకైనా ఒకే బడిలో పక్కన పక్కన కూర్చొని చదువుకునే సౌకర్యాలుంటాయని, యూనివర్సిటీలను ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్, స్టాన్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ హార్వర్డ్ యూనివర్సిటీల సరసన నిలిపే విధంగా వర్సిటీలను తయారు చేద్దామని విద్యార్థులను, విద్యార్థి నాయకులను ఆనాడు ఊహల్లో ముంచిన నేటి పాలకులకు వర్సిటీల పట్ల పట్టింపు ఎందుకులేకపోయిందో అర్థంకాని అవమానకర పరిస్థితి నేడు దాపురించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో దాదాపుగా మొత్తం 2979 ప్రొఫెసర్ పోస్టులు ఉండగా అందులో ప్రస్తుతం 2152 ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే దాదాపు మూడువంతుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ 75 శాతం ఖాళీలలో కొన్ని శాఖల్లో ఒకే ఒక ఆచార్యుడితో నెట్టుకొస్తున్న శాఖలు కొన్ని ఉన్నాయి. 60ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ఉద్యమానికి ఊపిరిలూదిన, ఉస్మానియా విశ్వవిద్యాలయం వంటి 100 ఏళ్లు నిండిన యూనివర్సిటీలో ఉండాల్సిన ప్రొఫెసర్లు 1280మంది. ఇందులో ప్రస్తుతం ఉన్నది కేవలం 325 మంది ప్రొఫెసర్‌లు మాత్రమే. అంటే 955 ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే దర్శనమిస్తున్నాయి. అంటే మిగతా వర్సిటీల పరిస్థితి, డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, పాఠశాల విద్యావ్యవస్థ రాష్ట్రంలో ఎంతగా కుంటుపడిందో, పడుతుందో, పట్టిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర వర్సిటీలపై నిర్లక్ష్యానికి ప్రధాన కారణం లేకపోలేదు. నాడు కే.జి నుంచి పీ.జి వరకు ఉచిత విద్య అని నినాదించిన వారే. నేడు గ్రామీణ ప్రాంత ప్రాథమిక విద్య నుండి యూనివర్సిటీ విద్య వరకు అన్నింటిని ఎత్తేస్తు కొన్నింటిని నిర్లక్ష్యం చేస్తూ, కొన్నింటిని ప్రభుత్వ విద్యను నిండాముంచి ప్రైవేట్ విద్యాసంస్థలకు దోచిపెట్టే ప్రణాళికలే అమలవుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడం, నిధుల కేటాయింపులు చేయకుండా, బోధన బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీ చేయకుండా వర్సిటీల భూములను కబ్జాలకు కేంద్రంగా చేస్తూ నిర్లక్ష్యం చేయడం మూలంగా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ విద్యాసంస్థలే దిక్కుఅనే ఆలోచన కల్పించడం జరుగుతుంది. ప్రభుత్వ వర్సిటీలను పట్టించుకోకపోవడానికి నిధుల కొరత సృష్టించడానికి గలకారణాల్లో ప్రధానమైంది నేడు యూనివర్సిటీల్లో పల్లెటూర్లకు చెందిన పేద, బడుగు, బలహీన వర్గాల నుండి వచ్చేవారే నూటికి 95 శాతం వరకు ఉంటున్నారు. అంటే పాలకుల వర్గాలు ఎవరు కూడా ప్రభుత్వ వర్సిటీల్లోకి రావడం లేదు. ఇదే సమయంలో వారు ప్రైవేట్ ప్రముఖ విద్యాసంస్థలు లేదావిదేశాల్లో ఉన్నత చదువులకు వెళ్తున్నారు. కాబట్టి పాలకుల నిర్లక్ష్యానికి ఇది ప్రధాన కారణంగానూ గ్రహించవచ్చు. ఇప్పటికేరాష్ట్ర వర్సిటీలు కేవలం ప్రభుత్వ కొలువుల ప్రిపరేషన్ కు ఆవాస కేంద్రంగా నిలుస్తున్నాయితప్ప ఎటువంటి తరగతుల నిర్వహణ గాని, పరిశోధనలుగాని, చర్చలు గాని, సదస్సుగాని, సమావేశాలు గాని నిర్వహించబడడం లేదు. కొన్ని శాఖల్లో కొంత మంది ప్రొఫెసర్లకు ఆసక్తి ఉన్నా నిర్వహణ సౌకర్యాలు లేవు. ●

# యుద్ధం తీవ్రతలో చైనా హస్తం!

కనుమ ఎల్లారెడ్డి

తూర్పు ఆసియాలో ఉత్తర కొరియా ఒకటి. చైనాకు మిత్రదేశం. రెండు దేశాల రక్షణ వ్యవస్థ అత్యంత బలోపేతం. ఉక్రెయిన్ యుద్ధంవల్ల రష్యాకు చైనా దగ్గర అయింది. వాస్తవంగా రష్యాకు అమెరికాకు పొసాగదు. ఈ నేపథ్యంలో అగ్రదేశం అటు తైవాన్‌కు, ఇటు ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా చేస్తుండటంతో చైనా కలవరపాటుకు గురైంది. ముఖ్యంగా తైవాన్‌కు ఆయుధ సరఫరా చేయడం చైనాకు ఆగ్రహం తెప్పించింది. ఇవన్ని అగ్రదేశం ఏమాత్రం పట్టించుకోలేదు. అయితే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు సరఫరా చేయాలని తద్వారా అమెరికాకు చెక్‌పట్టాలని ఉత్తర కొరియా కూడా తలుస్తోంది. అందుకే ఉత్తర కొరియా రష్యాకు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఒక అగ్ర దేశానికి (రష్యా) మరో దేశం ఆయుధాలు సరఫరా చేయడం ఇదే ప్రథమం. ఉత్తర కొరియా ఒకప్పుడు రష్యా ప్రాపకంలోనే ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్టు దేశంగా మారింది. ఈ దేశం ఎక్కువగా ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధానంగా ఎగుమతులు చేస్తున్నది. ఉక్రెయిన్‌తో రష్యానెలల తరబడి యుద్ధం చేస్తున్నా ఉక్రెయిన్ పూర్తిగా రష్యా హస్తగతం చేసుకోలేకపోతోంది. అందుకు కారణం ఉక్రెయిన్‌కు అమెరికా అణు సహాయం చేస్తోంది. అందుకే ఉక్రెయిన్ రష్యాకు ఏమాత్రం లొంగకుండా యుద్ధం చేస్తోంది. అది తెలిసే చైనా ప్రోద్బలంతో రష్యాముందడుగువేసింది. ఉత్తర కొరియాను అణుసహాయం కోరమని రష్యాను అభ్యర్థించినట్లు తెలుస్తోంది. రష్యా కూడా చైనా మాటలలోని అంతర్యాన్ని గ్రహించి ఉక్రెయిన్‌కు అమెరికా ఎలాఆయుధాలు సరఫరాచేస్తుందో తెలుసుకొని, ఇప్పుడు రష్యాకు ఉత్తరకొరియా దేశం నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోవాలని తలంచింది. అందుకు తడవుగా రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నదని అమెరికాలోని వార్తసంస్థ న్యూయార్క్ టైమ్స్ ఓ నివేదిక వెల్లడించింది. చాలా శక్తి పాటవం గల ఆయుధాలు ఉత్తరకొరియా నుంచి రష్యా దిగుమతి చేసుకుంటున్నది. అయిన ఉక్రెయిన్ బెదరలేదు. ఉత్తరకొరియా నుంచి రష్యా ఎన్నిఆయుధాలు దిగుమతి చేసుకున్నదనేది స్పష్టంగా తెలియడం లేదు. మొత్తానికి రష్యా ఉత్తరకొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకుంటున్నట్లు భోగట్టా. రష్యా, ఉత్తరకొరియా నుండి రాకెట్లు, ఫిరంగులు కొనుగోలు చేస్తోంది. దీన్నిబట్టి చూస్తే రష్యాదగ్గర ఉన్న ఆయుధాలు ఏవి కూడా ఉక్రెయిన్‌పై ప్రభావం చూపడం లేదనేది సుస్పష్టం. అయితే రష్యా దగ్గర ఉన్న ఆయుధాలు నిస్సారమైనవా! అనే అనుమానం కలుగుతోంది. అందుకు నిదర్శనంగారష్యా, ఇరాన్ నుండి డ్రోన్లను తెప్పించుకుంది. అవి సమర్థవంతంగా పనిచేయకపోవడంతో రష్యా కలవరం చెంది ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోవాలని నిర్ణయించుకుంది. ఉక్రెయిన్‌ను నిలువరించాలంటే రష్యాఆయుధాలు సరైన ఫలితాలు ఇవ్వడం లేదని ఓసమాచారం. ఉక్రెయిన్ ఇంతకాలం లొంగకపోవడానికి బలమైన కారణం



అమెరికా నుంచి ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా కావడమే. అది రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. అది చైనా పసిగట్టి కమ్యూనిస్ట్ దేశమైన ఉత్తరకొరియాను రష్యా దగ్గరకు చేర్చింది. ఎందుకంటే రష్యాలో ఉన్నది కమ్యూనిస్ట్ పార్టీనే. రష్యాకు, ఉత్తర కొరియా చెలిమికి చైనా మధ్యవర్తిత్వం వహించి రెండు దేశాలను దగ్గరకు చేర్చింది. నిజానికి ఉత్తరకొరియాకు, దక్షిణ కొరియాకు ఏ మాత్రం సరిపోదు. అయితే ఉత్తర కొరియా చాలా బలమైన దేశం. దక్షిణ కొరియా ఆ స్థాయిలో లేదు. అందుకే చైనా ప్రోద్బలంతో రష్యా ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు సరఫరా చేసుకోమని సూచించినట్లు తెలుస్తోంది. ఇవన్ని అగ్రదేశమైన అమెరికాకుతెలుసు. అందుకే ఉక్రెయిన్‌కు సహాయం అందిస్తోంది. యుద్ధం ఇంతవరకు కొనసాగడమంటే అమెరికా సమకూర్చిన ఆయుధాలే. ఇదే రష్యాకు కంటగింపుగా ఉంది. అందుకే అమెరికాకు శత్రుదేశాలైన అటుచైనా, ఇటు ఉత్తర కొరియాతో సన్నిహితంగా రష్యా మెలగుతోంది. దీని వెనుక అంతా చైనాహస్తం ఉందని తెలుస్తోంది. మామూలుగా రష్యాకు, ఉత్తర కొరియాకు స్నేహ సంబంధాలు అంతంతమాత్రమే. రష్యాను ఉత్తర కొరియాను బలోపేతం చేస్తే అమెరికాను నిలువరించవచ్చని చైనా తలుస్తోంది. అందుకే విశ్వంలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వాలను ఏకం చేయాలనే ధోరణి కానవస్తోంది. రష్యా యూరోప్, ఆసియా ఖండాలలో వ్యాపించి ఉంది. యూరోప్‌లో రష్యాబలమైన దేశాలలో ఒకటి. అందుకే చైనా ఆసియా ఖండంలోని ఉత్తరకొరియాకు, రష్యాకు స్నేహహస్తం అందించడానికిపూనుకుంది. దాని ఫలితమే రష్యా, ఉత్తర కొరియా నుంచి ఆయుధాలు కొనుగోలుకు ముందుకు వచ్చింది. ఇదంతా గమనిస్తే రష్యాఅణు పాటవంపై అనుమానాలు కలుగుతున్నాయి. రష్యాలోని ఆయుధ సామాగ్రి, క్షిపణులు నిస్సారమా! అనే సందేహం కలుగుతోంది. కేవలం సైనికులు మాత్రమే ఎదురొడ్డి పోరాడుతున్నారు. వారి చేతిలో బలమైన ఆయుధాలు లేవని స్పష్టమవుతోంది. రష్యా, ఉక్రెయిన్ దేశంలోని కీలకమైన నగరాలను ధ్వంసం చేసినా అది ఇంకా అత్యంత కీలకం. దుర్భేద్యమైన కీవ్ నగరాన్ని స్వాధీనం చేసుకోలేకపోతున్నది. దీనికి బలమైన కారణం అమెరికా అందిస్తున్న ఆయుధాలే ఇందులో సందేహంలేదు. దీన్ని బట్టి చూస్తే అమెరికా, తైవాన్‌కు ఉక్రెయిన్‌కు కేవలం సరఫరా చేసిన ఆయుధాలే ఇంత బలోపేతమైతే, ఇంకా అమెరికా ఎంత బలమైన అణు పాటవం కలదో అర్థమవుతోంది. ఒకవేళ రష్యా ఆగ్రహించి అమెరికాపై కాలుదువ్వితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. అందుకే రష్యా వెనకడుగు వేస్తోంది. అమెరికా, రష్యా యుద్ధం వస్తే చైనా, ఉత్తర కొరియా రష్యాకు మద్దతు పలకవచ్చని వాటి ఉద్దేశంగా ఉంది. ఇది ఏమాత్రం అమెరికా పరిగణనలోకి కూడా తీసుకోదు. అమెరికాపై కాలు దువ్వడానికి ఉత్తర కొరియా సాహసించదు. చైనా, రష్యా మద్దతు ఇస్తున్న అంత తెలివి తక్కువ పని చేయదు. చైనా మాత్రం అమెరికాతో యుద్ధం చేయాలనే ధోరణిలో ఉంది. అందుకు అమెరికా ఏమాత్రం బెదరకుండా తైవాన్‌కుభారీ ఆయుధ సరఫరా చేసింది. ఇది చైనాకు సహించడం లేదు. అందుకే రష్యాకు ఉత్తరకొరియా ఆయుధాలు సరఫరా చేయండని, వాటిని కొనుగోలు చేయమని రష్యాకు తెలియపరచి తద్వారా రెండు దేశాలు పరస్పరం దగ్గరవుతాయని చైనా ఎత్తుగడగా ఉంది. ఇప్పుడు ఉత్తర కొరియా అందించిన ఆయుధాలతో రష్యా ఏమాత్రం ఉక్రెయిన్‌ను నిలువరిస్తుందో తెలుస్తుంది. యుద్ధం ఆగిపోయి ప్రపంచ శాంతి నెలకొనాలని అన్ని ఖండాలలోని దేశాలు కోరుకుంటున్నాయి. ●

# ప్రజావాక్కు



## విజృంభిస్తున్న వ్యాధులు

ఇటీవలి వర్షాలకు శ్రీకాకుళం జిల్లాలో పలు సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని చోట్లా రోగపీడితులు కనిపిస్తున్నారు. జలుబు, జ్వరం, ఒళ్లునొప్పులతో బాధపడుతున్న వారు దాదాపుగా ప్రతీ ఇంటిలో కనిపిస్తున్నారు. దీనికితోడు దేశవ్యాప్తంగా కరోనా కేసులు కూడా పెరుగుతుండడంతో రోగులకు కరోనాభయం కూడా తోడయింది. విషజ్వరాలు, మలేరియా, డయేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులబారిన వేలాది మంది పడి ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సిబ్బందితోపాటు మందుల కొరత కూడా వేధిస్తుండడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన రక్తపరీక్షలకు పరికరాలు పనిచేయకపోవడం వలన తప్పనిసరిగా ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలో ముందస్తు నివారణా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ముందుగా ఆదేశించినా తదనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ చేపట్టడంలో జిల్లావైద్యఆరోగ్య శాఖవిఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## వారసత్వ కట్టడాలను కాపాడుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా, విద్యాబాండాగారంగా, వైద్యరంగంలో, సాంస్కృతి రంగంలో పురోగమిస్తున్న ఓరుగల్లు నగరానికి యునెస్కో గుర్తించిన అభ్యసన నగరాల ప్రపంచ నెట్‌వర్క్‌లో భాగస్వామి కావడం అభినందనీయం. చారిత్రకంగా సుప్రసిద్ధమైన ఓరుగల్లు నగరానికి గుర్తింపు రావడం పట్ల ఉమ్మడి వరంగల్ జిల్లావాసుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. యునెస్కో సుస్థిర సమగ్ర అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టడానికి వీలుకలిగే ఈ గుర్తింపు వల్ల మరోసారి ఓరుగల్లు నగరం కీర్తిప్రతిష్టలు ప్రపంచవ్యాప్తంగా అయ్యే అవకాశం ఉంది.

-కామిడి సతీష్‌రెడ్డి, గోపాల్‌పూర్, హన్మకొండజిల్లా

## చరవాణిని దూరం చేయాలి

అత్యధిక నేరాలకు చరవాణిలే కారణమని ఓ అధ్యయనంలో తేలింది. నేరాల సంఖ్య గణనీయంగా పెరగడానికి, ప్రపంచం ఇంతదారుణంగా తయారవ్వటానికి చరవాణులే కారణమవుతున్నాయి. చరవాణులను దూరం చేసి, పుస్తకాలకే పిల్లల్ని చేరువ చేయాలి. పుస్తకాలు మాత్రమే మనిషికి జ్ఞానాన్ని ఇస్తాయి అన్నసత్యంఅందరికి తెలుసుకాబట్టి పుస్తకాలకే అందరూ ప్రాముఖ్యం ఇవ్వాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## విశ్వాస తీర్మానాల సీజన్

దేశంలో ఇప్పుడు విశ్వాస తీర్మానాల సీజన్ నడుస్తున్నట్లుంది. బిజెపియేతర పార్టీ పాలిత రాష్ట్రాల్లో వారం క్రితం ఢిల్లీలో ఆప్ సర్కారు విశ్వాసతీర్మానం పెట్టుకుని నెగ్గింది. నిన్న జార్ఖండ్‌లో యూపిఏ సర్కారు కూడా అదే బాట పట్టింది. రెండు చోట్లా అధికారంలో ఉన్న బిజెపి వ్యతిరేక పక్షాలు తమ తమ పార్టీల్లో కేంద్ర ప్రాయోజిత చీలికల్ని నివారించడానికి ఈ మార్గాన్ని ఎన్నుకున్నాయి. ప్రమాదబీమా, జీవితబీమాల కోసం ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొని అదనపు ప్రీమియం కట్టుకున్నట్టు ప్రజల విశ్వాసం పొంది పూర్తి మెజారిటీతో ఐదేళ్లకోసం వారి నుండి లైఫ్ గ్యారెంటీ పొందిన పార్టీలు, మళ్లీ మధ్య మధ్యలో ఇలా విశ్వాస తీర్మానాలద్వారా గ్యారంటీలు పొందాల్సి రావడం విడ్డూరం. కేంద్రంలో అధికారం ఉన్న పార్టీ తనకు అస్మదీయులు కానీ పార్టీల్నినిరంతరం అభద్రతా భావంలో ఉండేలా చూడడం అంటే అదిఅనైతికం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## వ్యాసెక్టమీకి ముందుకు రావాలి

ఒకరిద్దరు పిల్లలు తర్వాత సంతాన నిరోధానికి దంపతులకు శస్త్రచికిత్స శాశ్వత పరిష్కారం. ఇందుకోసం పురుషులకు చేసే వ్యాసెక్టమీ, మహిళలకు చేసే ట్యూబెక్టమీ అందుబాటులో ఉన్నాయి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ మహిళలే చేయించుకోవాలనే పాతతరం సంప్రదాయం నేటికీ కొనసాగుతుంది. మగవారి ఆలోచన తీరు మారాలి. తాము ఆపరేషన్ చేయించుకొనేందుకు ముందుకు రావాలి. వైద్యులు వ్యాసెక్టమీ గురించి అవగాహన కల్పించాలి. దీనిపైఉన్నసందేహాలను నివృత్తిచేయాలి. వ్యాసెక్టమీ శస్త్రచికిత్సలు ఒక చిన్నపాటి గాటుతో చేస్తారు. ఆపరేషన్ అయిన వెంటనే ఇంటికి వెళ్లిపోవచ్చు. మూడు రోజుల తర్వాత పనులను యధావిధిగా చేసుకోవచ్చు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఎవరిని మభ్యపెడుతున్నారు?

సిపిఎస్‌పై మూడు సంవత్సరాల తర్వాత పరిష్కారం వెదుకుతున్నానని ముఖ్యమంత్రిగారు చెప్పడం హాస్యాస్పదంగాఉంది. అవగాహనలేక హామీ ఇచ్చామన్నారు. నిజానికి అగ్రిగోల్డ్ బాధితుల నుంచి ఏ ఒక్కరికి ఇచ్చిన హామీని సక్రమంగా, సమగ్రంగా అమలు చేసింది లేదు. పాదయాత్రలో చెప్పిన దానికి పూర్తి విరుద్ధంగా పాలన సాగుతుంది. విభజన హామీలు కేంద్రం మెడలు వంచి మరీ సాధిస్తామని చెప్పి, ఇప్పుడు బాధ్యత అధికారులదే అంటున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

08-09Pg5:Layout 1 9/8/22 12:40 AM Page 1



# ఆధునీకరించిన కర్తవ్యపథ్ రెడీ

## నేడు ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధానిలో రాష్ట్రపతి భవన్‌నుంచి ఇండియా గేట్‌వరకూ ఉన్న మార్గాన్ని ఆధునీకరించిన తర్వాత కర్తవ్యపథ్‌గా నామకరణం చేసారు. ఈ మార్గాన్ని గురువారం ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించనున్నారు. కొత్తగా ఆధునీకరించిన ఈ మార్గంలో రాజ్‌పథ్ మార్గాన్నే ఇపుడు కర్తవ్యపథ్‌గా నామకరణంచేసినట్లు తెలుస్తోంది. ప్రజల సాధికారత, యాజమాన్యానికి గుర్తుగా ఈపేరు పెట్టారని కేంద్ర ప్రభుత్వ అధికార వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా ఇండియాగేట్ వద్ద నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహాన్ని కూడా ప్రధాని ఆవిష్కరిస్తారు. నవీనభారతావని అమృత్‌కాల్ సందర్భంగా ప్రధానమంత్రి రెండో పంచ్‌ప్రాణ్‌ప్రణాళిక అమలు సందర్భంగా వీటిని ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి ఏర్పాటుద్వారా వలసవాద ఆలోచనలనుంచి మొత్తం భారతావనిని తప్పించేందుకు వీలవుతుందని అంచనా. కేంద్ర ప్రజా పనులశాఖ ఇందుకు సంబంధించి ఐదు విక్రయజోన్లు ఏర్పాటుచేసింది. ఒక్కొక్కజోన్‌లోను 40 మంది విక్రేతలను అనుమతిస్తారు. ఇండియా గేట్‌వద్ద రెండు బ్లాక్‌లు ఏర్పాటుచేసారు. ఒక్కొక్క బ్లాక్‌లోను ఎనిమిది షాపులుంటాయి. కొన్ని రాష్ట్రాలు ఈ షాపుల్లో ఫుడ్‌స్టాల్స్‌ల ఏర్పాటుకు ముందుకువచ్చాయి. మోడీ ప్రభుత్వ సెంట్రల్ విస్టా పునరుద్ధరణ ప్రాజెక్టుకింద ఈ ప్రాంతం ఆధునీకరించింది. పిఎంఒ ఆఫీసుకు వచ్చే రాజ్‌పథ్, సరిపరాల ప్రాంతాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువయిందని అందువల్లనే మౌలికవనరులు పెంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. మరుగుదొడ్లు, తాగునీటి వసతి, వీధుల్లో ఫర్నిచర్, పార్కింగ్‌వసతిని కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఇపుడు కొత్తగా ఆధునీకరించిన కర్తవ్యపథ్ సుందరీకరించిన పరిసరాలు, లాన్లు, పాదచారుల మార్గాలు హరిత వనాలు, పిల్లకాలువలు, విక్రేతలకోసం ఏర్పాటు చేసిన కియోస్కులను ఏర్పాటుచేసారు. మొత్తం 19 ఎకరాల్లో కాలువల వ్యవస్థను పునరుద్ధరించారు. ఏరియేటర్ల వంటి వాటితో వాటికి మౌలికవనరులు సమకూర్చారు. మొత్తం 16 వంతెనలు కూడా ఉన్నాయి. రెండు కాలువల్లోను పడవల్లో వెళ్లేందుకు కూడా అనుమతించారు. ఒకటి కృషిభవన్‌వద్ద మరోటి వాణిజ్యభవన్‌వద్ద ఉంటాయి. రాజ్‌పథ్ వెంబడి మొత్తం 3.90 లక్షల చదరపు మీటర్లు అభివృద్ధిచేసారు. కొత్తగా ఎర్రటి గ్రానైట్ నడక మార్గాలు 15.5 కిలోమీటర్లమేర ఏర్పాటుచేసారు. పార్కింగ్ వాహనాలు 1125 వరకూ ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. మొత్తం 35 బస్సులు కూడా పార్కింగ్‌చేసుకునే వసతిని ఇండియా గేట్‌వద్ద ఏర్పాటుచేసారు. 74కిపైగా విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించారు. మరో 900కిపైగా కొత్త విద్యుత్‌దీపస్తంభాలు ఏర్పాటు అయ్యాయి. సుమారు 400కుపైగా బెంచ్‌లు, 150కిపైగా డస్ట్ బిన్‌లు, 650కిపైగా కొత్త సూచికల పలకాలు ఏర్పాటుచేసారు. పార్లమెంటు సెంట్రల్‌విస్టాలో భాగంగానే ఈకర్తవ్యపాత్‌ను అధునీకరించినట్లు ప్రజాపనులవిభాగం అధికారులు తెలిపారు.



## మేధోమథన సంస్థ

# సిపిఆర్‌పై ఐటి దాడులు

### ఢిల్లీ, హార్యానా, మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఒకేసారి సోదాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశరాజధాని కేంద్రంగా నడుస్తున్న స్వతంత్ర మేధోమథన సంస్థ సెంటర్‌ఫర్ పాలసీ రీసెర్చిపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు జరిపారు. హార్యానా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లోని 20 ప్రాంతాల్లో ఐటి అధికారులు ఏకకాలంలో దాడులు జరిపారు. 20కిపైగా రిజిస్టరు అయిన ఎన్నికల సంఘం గుర్తింపులేని రాజకీయ పార్టీలకు లెక్కకుమించి నిధులు వచ్చినట్లు ఐటిశాఖ గుర్తించింది. సుమారు పదిమంది అధికారులు సిపిఆర్ కార్యాలయంలో మొత్తం ఖాతాల రికార్డులనుపరిశీలిస్తున్నారు. మధ్యాహ్నం నుంచి అధికారులు ఇక్కడేమకాం వేసి మొత్తం సమగ్ర పరిశీలనచేస్తున్నారు. ఈసంస్థను ఒకప్పుడు విద్యావేత్త ప్రతాప్‌భానుమెహతా నడిపించారు. బిజెపిపై తరచూ విమర్శలుచేసే ఆయన తర్వాత ఇపుడు మీనాక్షి గోపీనాథ్ నిర్వహిస్తున్నారు. జెఎన్‌యులో ఆమె పొలిటకల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్నారు. అంతేకాకుండా లేడీ శ్రీరామ్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా కూడా పనిచేసారు. సంస్థ అధ్యక్షురాలు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా యామిని అయ్యర్ కొనసాగుతున్నారు. మాజీ విదేశాంగ కార్యదర్శి శ్యామ్‌సారన్, ఐఐఎం ప్రొఫెసర్ రమా బిజాపుర్కార్‌లు కూడా ఉన్నారు. తమ సంస్థను కేంద్ర ప్రభుత్వం లాభాపేక్షలేని సంస్థగా గుర్తించిందని, సంస్థకు వచ్చే విరాళాలకు పన్ను మినహాయింపు ఉందని సంస్థ వాదిస్తోంది. సిపిఆర్ దేశీ, అంతర్జాతీయ వనరులనుంచి నిధులు స్వీకరిస్తోంది. ఫౌండేషన్స్, కార్పొరేట్ విరాళాలు, ప్రభుత్వాలు, విదేశీ అంతర్జాతీయ సంస్థలనుంచికూడా సిపిఆర్‌కు విరాళాలు అందుతాయి. అన్ని లావాదేవీలకు ఖచ్చితమైన రికార్డులునిర్వహిస్తున్నట్లు అన్నింటినీ తమ సంస్థ వెబ్‌సైట్‌లోనే పొందుపరుస్తున్నట్లు వివరించింది.

1973లో స్థాపించిన ఈసంస్థ లాభాపేక్ష లేని, పక్షపాత వైఖరిలేని, స్వతంత్ర సంస్థగా పని చేస్తోందని వాదించింది. గుర్తింపులేని రాజకీయ పార్టీలనుంచి నిధులు వచ్చాయన్న అభియోగాలు ఐటి అధికారులుచెపుతున్నారు. వాస్తవానికి కేంద్రం వివరాలప్రకారం మొత్తం 2858 పార్టీలు రిజిష్టరు అయి ఉన్నాయి. వాటిలో 2796 పార్టీలు గుర్తింపు లేని పార్టీలుగానే ఉన్నాయి. అంటే కనీస ప్రామాణికాలను కూడా పాటించనందున వాటిని స్వతంత్ర పార్టీలుగా గుర్తింపు ఇవ్వలేదని ఎన్నికలసంఘం ప్రకటించింది. ఇటువంటి వాటినుంచి నిధులు ఎలా అందాయో చెప్పాల్సిందేనని ఇపుడు ఐటిశాఖ దాడులు సోదాలునిర్వహిస్తోంది.



## రామ్‌నాథ్ కోవింద్‌కు

# జడ్‌ప్లస్ భద్రత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** భారతమాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్‌కు జడ్‌ప్లస్ కేటగిరీ భద్రతను ఏర్పాటుచేసారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బందితోకూడిన భద్రతాదళం రామ్‌నాథ్ వెంట ఉంటుంది. అఖిల భారత స్థాయిలో కోవింద్‌కు సిఆర్‌పిఎఫ్ సాయుధ భద్రతను ఏర్పాటుచేసారు. విఐపి సెక్యూరిటీ కమాండో యూనిట్‌కు రామ్‌నాథ్ కోవింద్ భద్రత బాధ్యతలు అప్పగించారు. కేంద్ర నిఘా సంస్థల నివేదికలను పరిశీలించిన హోంశాఖ ఇందుకు సంబంధించి కొత్తగా సెక్యూరిటీ కవర్ ఏర్పాటు చేసింది. మధ్య ఢిల్లీలో మాజీ రాష్ట్రపతి ఇల్లు జన్‌పథ్‌రోడ్డులో ఉంది. 14వ రాష్ట్రపతిగా 76 ఏళ్ల రామ్‌నాథ్‌కోవింద్ జులైలోనే ఆ పదవినుంచి దిగిపోయారు. కొత్త రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము బాధ్యతలుస్వీకరించిన తర్వాత కోవింద్ తన కొత్తనివాసానికి మారారు. ఇందుకోసం ఇపుడు ఆయనకు కొత్తగా సిఆర్‌పిఎఫ్ భద్రతను పెంచారు.

# కర్ణాటక మాజీ సిఎంపై అవినీతి ఆరోపణలు

### ప్రైవేటు ఫిర్యాదును విచారించిన కర్ణాటక హైకోర్టు

**బెంగళూరు,సెప్టెంబరు 7:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడియూరప్పపై దాఖలయిన ప్రైవేటు ఫిర్యాదును పరిగణనలోనికి తీసుకున్న కర్ణాటక హైకోర్టు మాజీ ముఖ్యమంత్రిపై కేసునమోదుచేయాలని ఆదేశాలు జారీచేసింది. యెడియూరప్ప కుమారుడు విజయేంద్ర, మనుమడు శశిధర్ మరాడి, అల్లుడు సంజయ్‌శ్రీలకు కూడా ఈ అవినీతిలోప్రమేయం ఉందని ఫిర్యాది కోర్టుకు పిటిషన్ దాఖలుచేసారు. ప్రభుత్వ కాంట్రాక్టులు మంజూరుకోసం లంచాలు స్వీకరించారని ఆయనపై ప్రైవేటు ఫిర్యాదు దాఖలయింది. టిజె అబ్రహాం అనే సామాజిక కార్యకర్త ఈ ఫిర్యాదును దాఖలుచేసారు. యెడియూరప్ప ఆయన కుటుంబ సభ్యులు రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఇతర డొల్లకంపెనీలనుంచి కాంట్రాక్టులు మంజూరు చేసినందుకుగాను లంచాలు భారీ ఎత్తున తీసుకున్నారని, బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని కాంట్రాక్టుల్లో అవినీతిచోటుచేసుకుందని ఆరోపణలుచేస్తూ ప్రైవేటు ఫిర్యాదు దాఖలుచేసారు. ఈ ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తుబృందం ఏర్పాటుచేసి విచారణజరిపించాలని కోరారు. రాష్ట్ర గవర్నర్, జిల్లా సెషన్స్‌కోర్టులు ఈ ఫిర్యాదుపై దర్యాప్తునకు తిరస్కరిస్తే హైకోర్టు మాత్రం ఒక పోలీస్ అధికారితో దర్యాప్తుచేయించాలని కోరారని గుర్తుచేసింది. దర్యాప్తునకు గవర్నర్ తిరస్కరించడాన్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఒక పోలీస్ అధికారి ఒక దర్యాప్తుసంస్థకుచెందిన అధికారి చేసినఫిర్యాదుపై స్పందించాల్సిందేనని, అందువల్లనే టిజె అబ్రహాం గవర్నర్ అనుమతికోసం కోరారని, దీనిపై సెషన్స్‌కోర్టు తిరస్కరించేందుకు ప్రధాన ఆధారం కాదని అభిప్రాయపడింది. యెడియూరప్ప తనయులు, కుటుంబ సభ్యులతోపాటు బిడిఎ ఛైర్



పర్సన్ చంద్రకాంత్ రామలింగం, ఎమ్మెల్యే ఎస్‌టి సోమశేఖర్; ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్; కె.రవి, విరుపాక్షప్పలపై దర్యాప్తుచేయించాలనికోరారు. గత ఏడాది జులై 8వ తేదీ సెషన్స్‌కోర్టు డిస్మిచేసిన తర్వాత అబ్రహాం హైకోర్టును ఆశ్రయించాడు. జస్టిస్ సునీల్‌దత్‌యాదవ్ విచారణకు స్వీకరించి ఉత్తర్వులు రిజర్వులో ఉంచారు. విచారణలో సెషన్స్‌కోర్టు ఉత్తర్వులను పక్కనపెడుతూ మళ్లీ తిరిగి విచారణచేయాలని సెషన్స్‌కోర్టును ఆదేశించింది. అవినీతినిరోధక చట్టం, ఐపిసి, మనీలాండరింగ్ నిరోధక చట్టాలపరిధిలో విచారణచేయాలని ఫిర్యాది కోరిన అభ్యర్థనను పరిశీలించాలని ఆదేశించింది. అబ్రహాం తన ఫిర్యాదులో రామలింగం కన్‌స్ట్రక్షన్ కంపెనీకి బిడిఎ ప్రాజెక్టు మంజూరుచేసినందుకుగాను ఐఎఎస్ అధికారి జిసిప్రకాష్ 12కోట్లు లంచం డిమాండ్‌చేసారని ఈ మొత్తం యెడియూరప్పకోసం అని చెప్పినట్లు పేర్కొన్నారు.

## ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార శిఖరాగ్ర సదస్సు

### భేటీ కానున్న చైనా, రష్యా అధినేతలు జిన్‌పింగ్, పుతిన్

**బీజింగ్, సెప్టెంబరు 7:** ఉజ్బెకిస్థాన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) శిఖరాగ్ర సదస్సు సందర్భంగా వచ్చే వారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక భేటీ కానున్నారు. ఈ చర్చల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా పాల్గొంటారు. దాదాపు పది రోజుల లోపే సమర్‌కండ్‌లో నిర్వహించే ఎస్‌సిఒ నేతలతో సాధారణ సమావేశానికి సన్నద్ధం అవుతున్నామని బీజింగ్‌లోని రష్యా రాయబారి అంద్రీ డినిసోవ్ బుధవారం తెలిపారు. మహమ్మారి కొవిడ్ మొదలైనప్పటి నుంచి తొలిసారిగా పూర్తిస్థాయి శిఖరాగ్ర సమావేశం జరుగుతున్నదని, ఈ సదస్సు ఆసక్తికరంగా ఉంటుందని ఆయన అన్నారు. వివరణాత్మకమైన అజెండాతో ఎస్‌సిఒ నేతలు వివిధ రకాల బృంద సమావేశాలు, ప్లీనరీ సెషన్లు, పూర్తి సమావేశాలు నిర్వహించేందుకు తీవ్రమైన కసరత్తులు చేస్తున్నారని అంద్రీ డెనిసోవ్‌ను వెల్లడించినట్లు రష్యా టాస్ న్యూస్ ఏజెన్సీ వివరించింది. నిజం చెప్పాలంటే చైనా భాగస్వాములతో ఇప్పుడే తాము కలిసిమెలిసి పనిచేయగలగుతున్నామని చైనాలోని రష్యా రాయబారి వివరించారు. బీజింగ్‌లో గత ఫిబ్రవరిలో జరిగిన చర్చల తర్వాత ఇరువురు అగ్రదేశాల అధ్యక్షులు సమావేశం కావడం ఇదే తొలిసారి. తమ రెండు దేశాల బంధం శాశ్వతమైనదని వారు అప్పటి చర్చల సందర్భంగా అన్నారు. మూడేళ్ల తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మొదటిసారి వేరే దేశంలో జరిగే ఎస్‌సిఒ శిఖరాగ్ర సదస్సు హాజరయ్యే నిమిత్తం ఆయన ఈ నెల 14 కజకిస్తాన్‌కు బయలుదేరుతున్నారు.

ఆ మరుసటి రెండు రోజులు (15, 16వ తేదీల్లో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఇదిలా ఉండగా.. చైనా అధ్యక్షుడి విదేశీ పర్యటనను ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారంనాటికి ధ్రువీకరించలేదు. కాగా, ఎస్‌సిఒ సదస్సుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా హాజరు కానున్నారని, అలాగే రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో చర్చలు జరిపే అవకాశం ఉందని విదేశాంగశాఖ వర్గాలు తెలిపాయి.

## ప్రపంచంలో రోజురోజుకూ పెరుగుతున్న

# కరోనా బాధితులు

### 61.15 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

### 65.07 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, సెప్టెంబరు 7:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.31 లక్షలకేసులు వెలుగులోకిరాగా ప్రతి పదిలక్షల జనాభాలో 78,458 మందికి కరోనాసోకి 835 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో బుధవారం నాటికి మొత్తం 61.15 కోట్లమందికికరోనాసోకి 65.07 లక్షలమంది చనిపోయారు. మరో 41,956 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.58 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.27 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.06 లక్షలమంది చనిపోయారు. మరో 9069 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.

ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.48 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. 9038 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 10.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.54 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.71 లక్షలమంది చనిపోయారు. మరో 12,263 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 17.79 లక్షలవరకూ ఉన్నాయి. మరో 60.39 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లమందికి పైగా కరోనా బాధితులుంటే వారిలో 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,424 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.8 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు.

రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా 4.16 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.22 కోట్లమందికి వైరస్‌సోకి 19,798 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 1.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

### ఒక్కరోజులో కరోనా కేసులు 5368, 16 మందిమృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5368 కేసులు నమోదయ్యాయి.16మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,69,661కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,93,590మంది కోలుకోగా 48,014మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,057కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి రేటు 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.

## బెంగాల్ మంత్రి నివాసాల్లో సిబిఐ సోదాలు

**కోల్‌కతా, సెప్టెంబరు 7:** దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని ఒక పక్క ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్న వేళ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో బెంగాల్ మంత్రి మొలోయ్ ఘటక్ నివాసాల్లో సిబిఐ తనిఖీలు చేపట్టింది. బొగ్గు కుంభకోణం కేసులో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సోదాల నిమిత్తం సిబిఐ భారీ బలగంతో వచ్చింది. కొందరు మహిళా సిబ్బంది కూడా బృందంలో ఉన్నారు. కోల్‌కతాలోని లేక్ గార్డెన్ ప్రాంతం, అసన్‌సోల్‌లోని మంత్రి నివాసాల్లో తనిఖీలు జరిపారు. ఇదే బొగ్గు కుంభకోణం కేసులో మరో నాలుగు ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. కాగా మొలోయ్ ఈ కేసులో ఇదివరకే ఇడి విచారణను ఎదుర్కొన్నారు. బొగ్గు కుంభకోణం కేసులు ఆయన పేరు వినిపించినందున మేం వాస్తవాలను గుర్తించాల్సి ఉంది. ఈ కేసులో ఆయన పాత్ర ఉన్నట్లు మా వద్ద ఆధారాలున్నాయి అని సిబిఐ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఉపాధ్యాయుల నియామక కుంభకోణంలో బెంగాల్ మాజీ మంత్రి పార్థా ఛటర్జీని ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అలాగే పశువుల అక్రమ రవాణా కేసులో తృణమూల్ కాంగ్రెస్ నేత అనుబ్రతా మండల్‌ను



సిబిఐ అదుపులోకి తీసుకుంది. ఇటీవల ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఇడి ఎనిమిది గంటలపాటు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. విచారణ అనంతరం ఆయన కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

దర్యాప్తు సంస్థలను వినియోగించకుండా బిజెపి అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు రాజకీయాలు చేయడం రాదని మండిపడ్డారు. బొగ్గు కుంభకోణం కేసులో 41 మందిపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేసింది. అయితే అందులో అభిషేక్ పేరు లేకపోవడం గమనార్హం.

# పోలీసుల అదుపులో చర్ల ఎల్‌ఒఎస్ రజిత



చర్ల ఎల్‌ఒసీ రజిత

- ఈమె మావోయిస్టు అగ్రనేత దామోదర్‌భార్య
- మరో దళ సభ్యురాలితో పాటు నలుగురు ఉన్నట్లు సమాచారం
- దోకుపాడు అటవీ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు
- పట్టుబడినవారిలో 20 మంది గ్రామస్తులు?
- రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి
- ఏదైనా హాని తలపెడితే టిఆర్ఎస్ నాయకులదే బాధ్యత
- తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు
- ఆజాద్‌పేరిట పత్రికలకు లేఖ విడుదల

**చర్ల, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** మావోయిస్టు చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ (లోకల్ ఆర్గనైజింగ్ స్క్వాడ్) రజితను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంత గ్రామమైన దోకుపాడు గ్రామంలో అనారోగ్యం కారణంగా ఇబ్బంది పడుతున్న రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

మావోయిస్టు అగ్రనేత దామోదర్ (బడే చొక్కారావు) భార్య కాగా మరో దళ సభ్యురాలు దనితో పాటు మరో ముగ్గురు కూడా ఉన్నట్లు తెలుస్తుంది. గ్రామస్తులను సైతం బందీగా తీసుకు వచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. సరిహద్దు ప్రాంతంలో ఇటీవల మావోయిస్టు కార్యక్రమాలు ఉధృతం చేశారు. అందులో భాగంగా ఆగస్టు 21న మాజీ మావోయిస్టు జీవన్‌ను కిష్టారంపాడులో అదుపులోకి తీసుకుని మూడు రోజుల అనంతరం ప్రజాకోర్టు నిర్వహించి ఆయన చేసిన తప్పులను గ్రామస్తుల సమక్షంలో ప్రజాకోర్టు నిర్వహించి బేషరతుగా విడుదల చేశారు.

అనంతరం తాజాగా ఆగస్టు 30న కుర్నపల్లి ఉపసర్పంచ్ ఇర్పా రాముడును ఇన్‌ఫార్మర్ నెపంతో హత్యచేశారు. ఘటన ప్రదేశంలో లేఖ సైతం విడుదల చేశారు. మావోయిస్టు పార్టీ చేస్తున్న వరుస సంఘటనలతో అప్రమత్తమైన పోలీసులు వారి చర్యలను ధీటుగా ఎదుర్కొనేందుకు ఉపక్రమించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ ఏఎస్పీ రోహిత్‌రాజ్, చర్ల సి.ఐ అశోక్‌లు మావోయిస్టులు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిని నయనోభయనో లొంగదీసుకుని సంఘ విద్రోహ చర్యలకు వాడుకుంటున్నారని, అనంతరం హత్యలకు పాల్పడుతున్నారని పత్రికలకు పలు ప్రకటనలు విడుదల చేయడంతో పాటు మావోయిస్టులే లక్ష్యంగా వారం రోజులుగా అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు.

ఈ సమయంలో రజిత సమాచారాన్ని ముందుగానే తెలుసుకున్న భద్రతా బలగాలు దోకపాడు అటవీ ప్రాంతంలో ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

**రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలి : ఆజాద్**

పోలీసుల అదుపులో ఉన్న చర్ల ఎల్‌ఒఎస్ కమాండర్ రజితను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ తలపెట్టినా అధికార పార్టీ నాయకులు మూల్యం చెల్లించుకోక తప్పదని భద్రాద్రికొత్తగూడెం జిల్లా, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పత్రికలకు లేఖ విడుదల చేశారు. బుధవారం తెల్లవారుజామున తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మూకుమ్మడిగా దోకుపాడు, కుర్నపల్లి, కూనవాయి గ్రామాలపై దాడి చేసి అనారోగ్యంతో ఉన్న చర్ల ఎల్‌వోఎస్ కమాండర్ రజిత, దళ సభ్యురాలు దనితో పాటు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టు సభ్యులను తక్షణమే కోర్టులో హాజరుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని బూటకపు ఎన్‌కౌంటర్ చేసే ప్రమాదం ఉందని, అరెస్టు చేసిన వారికి ఎలాంటి ప్రాణహానీ తలపెట్టినా ప్రభుత్వం, పోలీసులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. పోలీసుల అదుపులో ఉన్న వారికి ఎలాంటి హానీ కలిగినా అధికార పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. పోలీసులు రజిత అరెస్ట్‌ను ధృవీకరించలేదు.

## ఒక పక్క లాక్‌డౌన్, మరోపక్క భూకంపం

# చైనాలో వణికిపోతున్న ప్రజలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లో సోమవారం వచ్చిన భూకంపం ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. ఓ పక్క కఠిన లాక్‌డౌన్ కారణంగా బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో భూకంపం వచ్చింది. దీనిలో ఇప్పటి వరకు కనీసం 65 మంది మృతి చెందినట్లు సమాచారం. సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూ నగరంలో భూకంప సమయంలో ప్రాణాలు కాపాడుకోవడానికి ఇళ్ల బయటకు పారిపోతున్న ప్రజలను అధికారులు అడ్డుకొన్నారు. చాలాచోట్ల ఇళ్ల బయటకు వెళ్లే మార్గాలను అధికారులు ముందుగానే మూసివేసి ఉంచడంతో ఇబ్బంది పడ్డారు. దాదాపు 2.1 కోట్ల మంది ప్రజలు ఉన్న ఈ నగరంలో కఠిన లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నారు. ప్రస్తుతం చైనాలో జీరో కొవిడ్ పాలసీని అమలు చేస్తున్నారు. ఒక్కకొవిడ్ కేసు బయటపడినా ఆ ప్రాంతం మొత్తాన్ని మూసి వేస్తున్నారు. అపార్ట్‌మెంట్ భవనాల్లో కొవిడ్ కేసులు బయటపడితే మొత్తం భవనాన్ని సీల్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో భూకంపం రావడంతో ప్రజలు భయంతో భవనంతలుపులవద్దకు వచ్చి పెద్దపెద్దగా కేకలు వేస్తూ కనిపించారు. ఈ ఘటనలపై చెంగ్డూ హెల్త్ కమిషన్ వీఛాట్‌లో స్పందించింది. 'భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు ఇతర విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను రక్షించడానికే ప్రాధాన్యం ఇస్తాము అని పేర్కొంది.

8-9Pg6exHMNWJQE:Layout 1 9/8/22 12:38 AM Page 1



# పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర అలసత్వం

## మోడీ కుటిలత్వం, జగన్ బలహీనత, కేంద్రాన్ని నిగ్గదీయలేని ప్రతిపక్షాలు, పోలవరానికి శాపంగా పరిణమించాయి

### - ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మినారాయణ

**అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** దేశ ప్రధాని నరేంద్రమోదీ కుటిలత్వం, ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలహీనతతో పాటు కేంద్రాన్ని నిలదీయలేని స్థితిలో ఉన్న ప్రతిపక్షాల అసమర్థత పోలవరంకి శాపంగా మారాయని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, నీటి పారుదల నిపుణుడు టి.లక్ష్మినారాయణ అభిప్రాయ పడ్డారు. ఆయన మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు.. గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బచావత్ ట్రిబ్యూనల్ 1980లోనే పోలవరం ప్రాజెక్టును 150 అడుగుల ఎత్తుతో నిర్మించుకోవడానికి ఆమోదించి, కేంద్ర జల సంఘానికి కూడా సిఫార్సు చేసింది. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణానికి కేంద్ర జల సంఘంతో పాటు పర్యావరణ, అటవీ శాఖలతో సహా అన్ని అనుమతులు 2005-2009 సంవత్సరంల మధ్య కాలంలో మంజూరైనాయి. జాతీయ ప్రాజెక్టుగా నిర్మాణంలో ఉన్నది. ముంపుకు సంబంధించిన పునరావాసం, నష్ట పరిహారం, ఇతర రాష్ట్రాలతో ముడిపడిన ముంపు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పోలవరం నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించాలి. యుద్ధ ప్రాతిపదికపై నిర్మించాలి. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణంలో ఉంటే 177 అడుగులకు పెంచేశారన్న అర్థరహితమైన ఆరోపణలను సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు వాదనలు వినిపించాయని ప్రసార మాధ్యమాల్లో వార్త లొచ్చాయి. వాటిని తిప్పి కొట్టలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఉన్నాయంటే ఏమనాలి..?



పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి, మొదటి దశలో 41.15 మీ. అంటే 135 అడుగుల కాంటూర్ వరకే పునరావాసం పథకాన్ని అమలు చేసి, నీటిని నిల్వ చేసే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రూ.10,500 కోట్లు ఇమ్మని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. రెండవ దశలో 45.72 మీ. అంటే 150 అడుగుల గరిష్ట ఎత్తులో నీటి నిల్వ చేయడానికి వ్యయ అంచనా మరో రూ.20,000 కోట్లు అవుతుందని నివేదించుకున్నది. 135 అడుగుల ఎత్తులో కుడి, ఎడమ కాలువలకు గ్రావిటీ మీద నీరు సరఫరా కాదు. అందుకే కాబోలు, రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. అంతే, తన కాళ్లు తానే నరుకొన్నట్లు వ్యవహరిస్తోంది. పైపెచ్చు, నిర్మాణంలో ఉన్న డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని, ప్రధాన జలాశయం నిర్మాణమే ఆగి పోయింది. డిపిఆర్-2కు మోడీ ప్రభుత్వం మోకాలడ్డి కూర్చున్నది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణమే ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టింది. పోలవరం ప్రాజెక్టు ప్రధాన జలాశయం నిర్మాణమే జరగలేదు. నీటి నిల్వ చేయలేదు. పోలవరం ప్రాజెక్టు వద్ద ఇటీవల సంభవించిన వరదల వల్ల ముంపుకు మా ప్రాంతాలు గురైనాయని పొరుగు రాష్ట్రాలు చేస్తున్న ఆరోపణలను ఎందుకు సమర్థవతంగా తిప్పికొట్టలేక పోతున్నారు..? సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వాలు, తెలంగాణకు చెందిన వ్యక్తులు దాఖలు చేసిన వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున బలమైన వాదనలు వినిపించడంలో వైఫల్యం కనబడుతోంది. కేంద్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది.

## సిపిఎస్ విధానం అమలులో సాంకేతిక ఇబ్బందులు

### విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

**సచివాలయం సెప్టెంబర్07, ప్రభాతవార్త:** పాత ఫించన్ విధానంతో సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయని ఆ కారణంగానే రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ పెన్షన్ స్కీం అమలు చేసి ఉద్యోగులకు మేలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. మంగళవారం కేబినెట్ భేటి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దుపై హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని అయితే ఆర్థిక పరమైన ఇబ్బందులు, సాంకేతిక ఇబ్బందులు ఉన్నతాధికారుల బృందం పరిశీలించి జీపీఎస్ సూచించారని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ స్కీమ్‌లో లేని ఉద్యోగులందరికీ న్యాయం జరిగేలా రూపొందించనట్టు తెలిపారు. దీనిపై ఉద్యోగ సంఘాలు కనీసం చర్చించేందుకు కూడా రాకపోవడం సీపీఎస్‌లోని ఉద్యోగులపై ఏ మాత్రం ప్రేమ లేదనేది అర్థం అవుతుందన్నారు. సీపీఎస్ రద్దు చేసే డిమాండ్‌లో 2004కు ముందు ఉన్న ఉద్యోగస్తులు ఉంటున్నారని ఇది సరైన విధానం కాదన్నారు. సీపీఎస్‌కు నోచుకొని ఉద్యోగులు రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నారని వారిందరికి మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కొన్ని ఉద్యోగ సంఘాలు అడ్డుపడడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలలో 95 శాతం అమలు చేశామని మరో 5 శాతం మాత్రమే మిగిలిఉన్నాయని వాటిలో సీపీఎస్ ప్రధానమైనదన్నారు. దీనికి సంబంధించి కూడా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నప్పటికి, ఇది కేంద్రంతో ముడిపడి ఉన్న అంశం అయినప్పటికి, వారు సానుకూలంగా లేనందున జీపీఎస్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దీనికే కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉద్యోగ సంఘాల డిమాండ్లు అర్థం లేనివని.. ఉద్యోగుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చిత్తశుద్ధి ఉన్నారన్న విషయాన్ని ఉద్యోగులు గుర్తుంచు కోవాలన్నారు. ఈ విషయంలో ఎప్పుడో సీపీఎస్ రద్దు సాధ్యం కాదని ఉద్యోగ సంఘాలు ప్రత్యక్షంగా తెలియజేసినప్పటికీ దీనిపైనే పట్టుబట్టి ప్రభుత్వంపై నిందలు మోపడం సరికాదని తెలిపారు.

## దుర్గమ్మకు బంగారు హారం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైయున్న కనకదుర్గమ్మకు విశాఖపట్నంకు చెందిన సారిపల్లి ఉమాదేవి మరియు కుటుంబ సభ్యులు అలంకరణ నిమిత్తం 51.5 గ్రాముల బరువు గల బంగారు ఫ్యాన్సీ హారమును ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు గావించి, అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి, అమ్మవారి శేషవస్త్రము ప్రసాదములు అందచేశారు.



ఇఒకు బంగారు హారం అందచేస్తున్న దాతలు

**- దుర్గమ్మ హుండీలు లెక్కింపు :**

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ తల్లి ఆలయంలో మొత్తం 45 హుండీలకు గాను 40హుండీలు లెక్కించగా వచ్చిన ఆదాయాన్ని బుధవారం లెక్కించగా గడచిన 14 రోజులకు గాను రోజుకు రూ.13.25లక్షలు చొప్పున, రూ.1,85, 55,426లు నగదుగాను, 488 గ్రాములు బంగారం రూపకంగాను, 4,215 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రు.75,601లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

## డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినడంపై నిర్ధారణ వచ్చేంతవరకు పోలవరం డ్యామ్ నిర్మాణం జరగదు:అంబటి రాంబాబు

**విజయవాడ,సెప్టెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక ్ట డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినడానికి తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన విధానాలు కారణమని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.డయాఫ్రమ్‌వాల్ ఎంతవరకు దెబ్బతినడంపై నిర్ధారణకు వచ్చేంత వరకు పోలవరం ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణం జరగదని స్పష్టం చేసారు.బుదవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణాంశాలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేసారు.డయాఫ్రమ్‌వాల్ ఏ మేరకు దెబ్బతిన్నది ఇంకా నిర్ధారించలేదన్నారు.ఇందుకు సమయం పడుతుందన్నారు.నేషనల్ హైడ్రో పవర్ కార్పోరేషన్ సంస్ద నిర్ధారణ చేయడానికి సమయం పడుతుందని తలిపిందన్నారు.ఈ నివేదిక వచ్చిన తరువాతే డయాఫ్రమ్‌వాల్ కొత్తది కట్టాలా ?,మరమ్మత్తులు చేయాలా అనేది ఆలోచిస్తామన్నారు.పోలవరంపై ఇతర రాష్ట్రాలు సుప్రీం కోర్టుకు వెళ్ళాయి.దాంతో ఎదో జరిగినట్లు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు.పోలవరం సహా ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ పూర్తి కాకూడదని టీడీపీ కోరుకుందుందన్నారు. పోలవరం నామినేషన్ విధానంలో వర్కులు ఇచ్చి అవినీతికి పాల్పడిందన్నారు.చంద్రబాబు ప్రభుత్వ తప్పిదాల వలనే ప్రాజెక్ట్ నిర్మాణంలో జాప్యం జరుగుతుందన్నారు.డయాఫ్రమ్ విషయంలో చంద్రబాబు చేసిన తప్పిదానికి వేరే దేశంలో అయితే ఉరి తీసేవారన్నారు.కాపర్ డ్యామ్ కట్టకుండా డయాఫ్రమ్‌కు వాల్ కట్టడానికి ఎందుకు అనుమతించారని పీపీఏను,సీడబ్ల్యూసీని.కేంద్రాన్ని అడుగుతామన్నారు.సంగం బ్యారేజ్‌ను తన రెక్కల కష్టమని చంద్రబాబు,తెలుగుదేశం సిగ్గు లేకుండా మాట్లాడుతుందన్నారు.

# ఇంకొల్లు మండలంలో అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు

## ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టాలు - ఆందోళనలో రైతు కుటుంబాలు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలో రైతుల ఆత్మహత్యలు ఆందోళనకు గురి చేస్తున్నాయి. అప్పుల బాధతో రైతులు ఏమి చేయక సమాధానం చెప్పుకోలేక రకరకాలుగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీంతో రైతు కుటుంబాల్లో విషాధం నెలకొనడమే కాకుండా ఆ కుటుంబాలు దిక్కుదారి లేకుండా పోతున్నాయి. గడిచిన ఆరు నెలల్లో ఇంకొల్లు మండలంలో వరుసగా నలుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. తాజాగా ఇంకొల్లు మండలం కొత్తపాలెం గ్రామంలో బాచిన శ్రీనివాసరావు(49) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సొంతంగా మూడు ఎకరాలు ఉండగా కౌలుకు మరో 15 ఎకరాలకు పైగా తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటలలో నష్టాలు రావడంతో రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు, తెగుళ్లు, ఎర్రనల్లి, పురుగుల ప్రభావంతో పంటలు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం ఇంకొల్లు మండలంలో తొలుత పత్తి పంటను పీకివేసి ఆ తరువాత మిర్చి పంటను వేశారు. మిర్చి పంటలో అధిక తెగుళ్ళు రావడంతో ఆ పంటను పీకివేసి శనగ పంటను రైతులు అధికంగా సాగు చేశారు. దీంతో మిరపలో గడిచిన మూడేళ్లలో అధికంగా నష్టాలు రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని రైతులు ఆందోళనకు గురై మనస్తాపం చెంది ఇంట్లో కూడా చెప్పకుండా పురుగు మందు తాగడం, లేదా ఉరివేసుకుని ఆత్మహత్యలకు రైతులు పాల్పడుతున్నారు. దీంతో కుటుంబాల్లో విషాధం నెలకొంటుంది. ఇంకొల్లు మండలంలోని కొనికి గ్రామంలో మార్చి నెలలో ఇద్దరు మృతిచెందగా మరో నెలకు ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామంలో దంపతులు ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే మెరుగైన వైద్యం అందడంతో భార్య బ్రతకడం, భర్త చనిపోవడం జరిఇంది. కొత్తపాలెంలో మృతిచెందిన బాచిన శ్రీనివాసరావుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై నాయబ్‌రసూల్ పరిశీలించి మృతదేహాంకు పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతుడి యొక్క తండ్రి ఫిర్యాదులో మృతిచెందిన శ్రీనివాసరావుకు సుమారు రూ.40లక్షలకు పైగా అప్పులు ఉన్నట్లు ఆయన తెలియజేశారు. అయితే రైతే రాజు రైతే దేశానికి వెన్నుముక అని చెప్తున్న ప్రభుత్వాలు ఆ రైతు పండించిన పంటకు పూర్తి స్థాయిలో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు గత ఐదు సంవత్సరాలకు పైగా కోల్డ్ స్టోరేజీలలోనే నిల్వలు ఉంచి గిట్టుబాటు ధర వస్తాయోనని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఐదు సంవత్సరాలుగా శనగలు కోల్డ్ స్టోరేజీల్లోనే మగ్గుతున్నాయి. శనగలకు ఆశించిన మేర గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులకు ఒక శాపంగామారింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో రైతులు నిరాశకు గురవుతున్నారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రైతులు మనస్తాపానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.

# అంగరంగ వైభవంగా కాణిపాకం రథోత్సవం



## - పోటెత్తిన భక్తజనం

**కాణిపాకం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారికి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈమేరకు ఉదయం దేవస్దానం వారిచే అర్చకస్వాములు స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి తీసుకువచ్చి రథంపై ప్రతిష్ఠించి శాస్త్రోక్తంగా స్వామి అమ్మవార్లకు అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలు, అశేషంగా తరలివచ్చిన భక్తజనం గణేష్ నామస్మరణల నడుమ కొంత దూరం లాగి వదిలిపెట్టారు. ఈసందర్భంగా రథంపై భక్తులు బొరుగులు, మిరియాలు, ఉప్పు చల్లి మొక్కులను తీర్చుకున్నారు. తిరిగి మద్యాహ్నాం 3.25 గంటలకు జోరున వర్షం కురుస్తున్నా ఉభయదారులు ఉభయం తీసుకురాగా రథానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా.... పదాతి దళాలు, విచిత్ర వేషదారణలు, కోలాటాలు, చెక్కభజనలు, లంబాడి నృత్యాలు వంటి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు భక్తుల గణేష్ నామస్మరణలు మిన్నంటుతుండగా స్వామివారు రథంపై కాణిపాకం పురవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రథోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం పురవీధులన్ని కిక్కిరిశాయి. రథోత్సవం సందర్భంగా ప్రఖ్యాత కళాకారులచే ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చిత్తూరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి,రూరల్ వెస్ట్ సీఐ శ్రీనివాసులురెడ్డిల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డిలతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో సంస్కరణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం

**- రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అమ్మఒడి, ఆంగ్లమాధ్యమం అమలు**

**- డినోటిఫైడ్, సంచార, పాక్షిక సంచార జాతీయ అభివృద్ధి సంక్షేమ మండలి సభ్యులు**

**చిత్తూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో పలు సంస్కరణలు తీసుకొని రావడం జరిగిందని డినోటిఫైడ్, సంచార, పాక్షిక సంచార జాతీయ అభివృద్ధి సంక్షేమ మండలి(కేంద్ర సామాజిక, న్యాయ మంత్రిత్వశాఖ) సభ్యులు తుర్క నరసింహ పేర్కొన్నారు. జిల్లా సచివాలయంలో బుధవారం ఆయన నూతన జాతీయ విద్యావిధానం అమలుకు సంబంధించి ఉపా ధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా తెలు గు, మాథ్స్, సైన్స్, సోషి యల్ సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో పాఠ్యాం శాలలోని అంశాలపై విస్తృతంగా చర్చించి సంబంధిత ఉపాధ్యాయులందరు ఈ అంశాలకు సంబంధించి అవసరమైన సూచనలు, సలహాలు అంద జేయాలన్నారు. విద్యార్థులకు సులభంగా పాఠ్యంశాలు అర్థమయ్యేలా విద్యాబోధన జరు గాలన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు విద్యా బోధనకు ముందుగానే సంబంధిత పాఠ్యాంశాలపై పూర్తి సన్నద్ధత కావాల్సిన అవసరం వుందన్నారు. భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వం కలదని దేశ సమగ్రత, సమైక్యతను పెంపొందించేలా విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అలాగే మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు వాటి విశిష్టతలను భావి తరాలకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో గల అంశాలను మరింత వివరంగా విద్యార్థులకు బోధించాలన్నారు. దేశ బాషలందు తెలుగు లెస్సా అన్న నానుడిని దాని విశిష్టతను తెలుగు భాష ఔన్యత్యంను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాం శాలకు సంబంధించి ప్రశ్నించే ధోరణి రావడం ద్వారానే కొత్త అంశాలపై వారికి ఆసక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆ అంశాలతో పాటు తెలుసుకొనేలా ఆసక్తి పెంపొందించుకొనేలా వారిని ఉత్సాహ పరుస్తూ ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్, డిఆర్ఓ రాజశేఖర్, చిత్తూరు ఆర్డీఓ డాక్టర్ రేణుక, విద్యాశాఖ ఎడి విజయానంద, డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి మూర్తి, బిసి కార్పొరేషన్ ఇడి సుబ్ర మణ్యం, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ యశ్వంతపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే నర్సాపూర్-యశ్వంతపూర్- నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 09, 11 తేదీలలో శుక్ర, శని వారాల్లో, నర్సాపూర్ నుంచి మధ్యాహ్నం 3:20 గటలకు బయల్దేరి, పాలకొల్లు 3:40/42, భీమవరం టౌన్ 4:00/02, ఆకివీడు 04:25/27, కైకలూరు 4:45/47, గుడివాడ 5:38/40, విజయవాడ 6:55/7:05, గుంటూరు 7:50/55, నరసరావుపేట రాత్రి 8:40/41, దొనకొండ 9:37/38, మార్కాపురం 10:02/03, గిద్దలూరు 10:50/11:00, నంద్యాల 01:15/20, ద్రోణాచలం 4:45/50, అనంతపురం 6:33/35, ధర్మవరం 7:18/20, పెనుకొండ 08:40/42, యలహంక 10:04/06, యశ్వంతపూర్‌కు శని, సోమవారాల్లో ఉదయం 10:50 గటలకు చేరుకుటుంది. తిరిగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 10, 12 తేదీల్లో శని, సోమవారాల్లో యశ్వంతపూర్ నుంచి మధ్యాహ్నం 3:50, గంటలకు బయల్దేరి, యలహంక 4:06/08, హిందూపురం 05:20/22, పెనుకొండ 05:40/41, ధర్మవరం 6:20/25, అనంతపురం 6:48/59, ద్రోణాచలం రాత్రి 8:55/9:00, నంద్యాల 10:25/30, గిద్దలూరు 11:29/30, మార్కాపురం అర్ధరాత్రి 12:20/21, నరసరావుపేట 12:45/46, గుంటూరు తెల్లవారుజామున 3:35/40, విజయవాడ 4:45/5:00, గుడివాడ 5:48/50, కైకలూరు 6:20/22, ఆకివీడు 6:43/45, భీమవరం టౌన్ 07:05/07, పాలకొల్లు 7:38/39, నర్సాపూర్‌కు ఆది, మంగళవారాల్లో ఉదయం చేరుకుంటుంది.

## రాష్ట్రంలో 22 నుంచి వైఎస్సార్సీ మహిళా చేయూత పథకం

### సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు)

**విజయవాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన స్త్రీల కోసం ఈ నెల 22 నుంచి వారం రోజుల పాటు వైఎస్సాఆర్ మహిళా చేయూత పథకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) తెలిపారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఆ మేరకు ఏకగ్రీవ నిర్ణయం జరిగినట్లు తెలిపారు.ఈ పథకం కింద ఏటా 45 నుంచి 60 ఏళ్ళలోపు వయస్సున్న ఏపీలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన ఏటా వారి,వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం ఏటా రూ.18,750కోట్లు జమచేస్తోందన్నారు.వీటిని బ్యాంకులు పాత రుణాలకు జమచేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. విశాఖ జిల్లాలో 96,250 ఇళ్ళు,అనకాపల్లిలో 3,750ల ఇళ్ళు నిర్మించడం జరుగుతుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 21,3లక్షల మందికి గృహనిర్మాణ దారులకు ఇళ్ళు మంజూరు చేసే పథకానికి మంత్రి మండలి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. విశ్వవిద్యాలయాలకు సంబంధించిన పలు చట్ట సవరణలను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న డ్రాప్ట్ బిల్లుకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామక ప్రక్రియలో ఎస్ఈటీ కచ్చితంగా పాస్ అవ్వాలని సీఎం జగన్ చేసిన ప్రతిపాదనకు కేబినేట్ ఆమోదం తెలిపిందన్నారు.8వ తరగతి విద్యారు ్ధలకు ఈ ఏడాది నుంచే ట్యాబులు ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయం చేసిందన్నారు.ప్రభుత్వం అన్ని అంశాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తోందన్నారు.మంత్రి మండలి సమావేశంలో నూతన గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటు ద్వారా అనేక వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మంత్రిమండలి సమావేశంలో 57 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలపడం జరిగిందన్నారు.



## రాష్ట్రంలో అన్న క్యాంటీన్లపై దాడులు దారుణం

### - పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

### - పేదలకు అన్నం పెడితే కొడతారా..

### - ఒక్క క్యాంటిన్‌పై దాడి చేస్తే వంద తెరుస్తాం!

**కుప్పం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రారంభించిన అన్న క్యాంటీన్లను మూడేళ్లపాటు వైకాపా ప్రభుత్వం మూసేయడంతో మరలా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్న క్యాంటీన్లను పలుచోట్ల నిర్వహిస్తుంటే వైకాపా కార్యకర్తలు దాడులు నిర్వహించడం దారుణమని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విమర్శించారు. బుధవారం చిత్తూరు జిల్లా కుప్పంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తాత్కాలిక అన్న క్యాంటీన్ ద్వారా చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూడు, గూడు, గుడ్డ అనేది దివంగత ఎన్టీఆర్ ఆశయమన్నారు. గత ప్రభుత్వ పాలనలో మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేదలకు ఒక్కపూటకే 5రూ.లతో కడుపునిండా భోజనాలు పెట్టాలని అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలో వచ్చాక సిఎం జగన్‌రెడ్డి అన్న క్యాంటీన్లపై కక్షసాధింపుకు దిగారన్నారు. అన్న క్యాంటీన్లను మరలా కొనసాగిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ అసెంబ్లీలో పేర్కొన్నా మరలా తెరవలేదన్నారు. దీంతో తెలుగుదేశం శ్రేణులు అన్నక్యాంటీన్లను నిర్వహిస్తుంటే దాడులు చేయడం తగదన్నారు. తమిళనాడులో జయలలిత పెట్టిన అమ్మ క్యాంటీన్లను నేటికి కూడా అక్కడి సిఎం స్టాలిన్ కొనసాగిస్తున్నారన్నారు. కుప్పం, నందిగామ, తెనాలి, సత్తెనపల్లిలో అన్న క్యాంటీన్లపై వైకాపా శ్రేణులు దాడులకు పాల్పడ్డాయన్నారు. కుప్పంలో పోలీసుల సమక్షంలోనే తెదేపా నేతలపై వైకాపా గూండాలు దాడులకు దిగి కొట్టారని ఆరోపించారు. దేశం శ్రేణులను కొట్టి దాడులు చేసి ఇప్పుడు కేసులు పెట్టి బెయిల్ రాకుండా చేస్తూ వైకాపా నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఒక్క అన్న క్యాంటీన్‌పై దాడి చేస్తే వంద అన్న క్యాంటీన్లు తెరుస్తామని పేర్కొన్నారు. టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం మాట్లాడుతూ వైకాపా శ్రేణుల దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారని, తమపై ఎన్ని కేసులు పెట్టినా ప్రజలకు భోజనం పెట్టేది ఆపేది లేదన్నారు. ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ కుప్పంలో 82మంది దేశం శ్రేణులపై కేసులు పెట్టడం శోచనీయమన్నారు. తమవారినే కొట్టి వైకాపా నేతలు కేసులు పెట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపిఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ దొరబాబు, నేతలు డా॥ వెంకటేష్, ఆర్ముగం, డికెపల్లి మణి, బగ్గిడి వెంకటేష్, సతీష్, హర్ష, వసంతమ్మ, సుగుణమ్మ, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.



## వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె.చిన్నా

అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయంలో ని వినాయకమండపాన్ని సందర్శించడానికి విచ్చేసిన విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు సారధ్యంలో వై.వి.సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖ ఉత్తర నియోజకవర్గం కె.చిన్నా కలిశారు.

## శ్రీ సంపత్ వినాయకుడు స్కంద గణపతిగా భక్తులకు దర్శనం

అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

ఆశీలమెట్ట దరి శ్రీ సంపత్ వినాయగర్ శ్రీ వినాయక చవితి మహోత్సవముల సందర్భంగా బుధవారం శ్రీ సంపత్ వినాయకుడు స్కంద గణపతిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.





## ఆక్వాకల్చర్ రాజధానిగా ఏపీ

### ట్విట్టర్ వేదికగా ఎంపి విజయసాయిరెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆక్వాకల్చర్ సాగు, దిగుబడులు, ఎగుమతుల్లోనే కాకుండా స్థానికంగా వినియోగంలో సైతం ఏపీని మొదటి స్థానంలో నిలబెట్టాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వైయస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. పలు అంశాలపై ఆయన బుధవారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఔత్సాహికులతో కలిసి 100 ఆక్వా హబ్‌లు, 14 వేలకుపైగా రిటైల్ ఔట్‌లెట్లను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తోందన్నారు. వీటిలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి పేటీఎంతో కలిసి పనిచేస్తోందని వెల్లడించారు. దేశంలోని వివిధ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పరిశ్రమ, వ్యవసాయ, వైద్యం, విద్యలో ఏఐని ఉపయోగించడం ద్వారా వృద్ధి రేటు మరియు జీడీపీ వేగంగా పెంచుకోవచ్చునని తెలిపారు. భారతదేశంలో ఏఐ మిషన్ త్వరలో వేగం పుంజుకోవడంతోపాటు విజయవంతమవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కారు డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పకుండా సీటుబెల్ట్ ధరించాలని చెప్పారు. కారులో వెళ్ళే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. దీంతో ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. వెనుక సీట్లో కూర్చుని ప్రయాణీకులకు సైతం సీటు బెల్టు తప్పనిసరి చేయాలన్న కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. రోడ్డు ప్రమాదాం కారణంగా ఏటా 1.5 లక్షల మంది మరణిస్తున్నారని, ప్రమాదాలను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రవాణాశాఖ మంత్రిని ఆయన కోరారు. వీటిని అరికట్టేందుకు అమ్మే ప్రతి కారులోనూ నాలుగు ఎయిర్ బ్యాగ్‌లు ఉండేలా చూడాలని కోరారు. అదేవిధంగా కార్ల వేగాన్ని 120 కిలోమీటర్లకు పరిమితం చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి గడ్కరీ ట్విట్టర్ ఖాతాకు టాగ్ చేశారు.





## గిరిజన ప్రాంత అభివృద్ధికి సిఎం జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక

### ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త - వైవీ సుబ్బారెడ్డి

అరకులోయ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:

గిరిజన ప్రాంతం అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త వైవీ సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అధ్యక్షతన అరకులోయ పర్యాటక శాఖకు చెందిన ఇష్టాగోష్టి సమావేశం మందిరంలో ఉత్తరాంధ్ర వైయస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ పరియచ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గిరిజన ప్రాంతం అభివృద్ధికి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కృషి జరిపితే, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక రూపొందించారని చెప్పారు. దీనిలో బాగంగానే గిరిజనులకు మెరుగైన వైద్యం అందివ్వాలన్న ఉద్ధేశ్యంతో పాడేరు లో 500 కోట్లు రూపాయిలతో మెడికల్ కాలేజి ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అలాగే గిరిజన ప్రాంతంలో గిరిజన జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఉద్ధేశ్యంతో నాడు రాజశేఖర్ రెడ్డి ఆలోచించారని, నేడు ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంతకు రెండింతలు ఆలోచిస్తున్నారని మిగతా9లో





భారతదేశ ఉప రాష్ట్రపతిగా పదవీ విరమణ అనంతరం నగరానికి చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన అత్మీయసభలో ఎం.వెంకయ్యనాయుడుని విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడికి ముత్తంశెట్టి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)

## 2024 ఎన్నికల్లో 400 ఎంపి సీట్లు లక్ష్యం

### 175 ప్రతిపక్ష స్థానాలపై ప్రత్యేక దృష్టి -ఏపీలోని 175 స్థానాల్లోని 4500 పోలింగ్ బూత్‌లలో బలపడతాం

### అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నాం-బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ కీలక వ్యాఖ్యలు

ప్రభాతవార్త, విశాఖపట్నం

దేశ వ్యాప్తంగా 175 ప్రతిపక్ష స్థానాలపై ప్రత్యేక దృష్టి సారించామని 2024 ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా 400 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆపార్టీ సీనియర్‌నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు స్పష్టంచేశారు. బుధవారం నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కల్ల అన్నారు. రాహుల్‌గాంధీ ఎన్ని యాత్రలు చేసినా కాంగ్రెస్‌కు ఉపయోగం లేదన్నారు. ఏపీ రాజధాని అమరావతి అని బీజేపీ నిర్ణయం తీసుకుందని స్పష్టంచేశారు. దీనికి వ్యతిరేకంగా ఎవరు నిర్ణయం తీసుకున్నా తాము పోరాడతామని హెచ్చరించారు. ఏపీ ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారన్నారు. విశాఖ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ముఖ్యంగా విశాఖలో భూ కుంభకోణాలపై టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరి





అవలంభిస్తున్నాయని ఆరోపించారు. సెక్షన్ 22ఏ అమలు చేసి వేలాది మంది పేదల ఆస్తులను అగమ్యగోచరంలో పడేశారని ఆరోపించారు. వీరిని ఆదుకోవడానికి బీజేపీ ప్రత్యేక పోరాటానికి సిద్ధం అవుతుందన్నారు. 22ఏ సెక్షన్‌పై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో ప్రత్యేక సమావేశమై చర్చించామని, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతానికి సిద్ధంగా ఉన్నామన్నారు. 22ఏ సమస్యను గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళడానికి సిద్ధంగా మిగతా11లో

## అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీకి యుఎస్ఐబీసీ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

అదానీ గ్రూప్ ఛైర్మన్, వ్యవస్థాపకులు గౌతమ్ అదానీ ప్రతిష్టాత్మకమైన యుఎస్ఐబీసీ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డును అందుకున్నారు. భారతదేశం 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవం సందర్భంగా ఈ అవార్డును అందించడం అభినందనీయమే. యుఎస్–భారత సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో గణనీయమైన కృషిచేసిన ఆ రెండు దేశాల్లోని ఉత్తమ వ్యాపార వేత్తలకు గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డుతో సత్కరిస్తోంది. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ కూడా అతిపెద్ద ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలు. ఈ రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, ఈ శతాబ్దపు అత్యంత నిర్వచించే సంబంధాల్లో ఒకటి కావడం విశేషం. భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ రెండు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మిగతా11లో






## ఫిర్యాదులుపై పట్టు కోల్పోయిన ప్లానింగ్

### స్థానిక కార్పొరేటర్, అధికారుల సాయంతో రెచ్చిపోతున్న బిల్డర్ -కాసుల కక్కుర్తితో కట్టడాలు

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త.

ప్రభుత్వ స్థలం, రోడ్డు ఆక్రమణ చేసిన నిర్మాణం చేసినా చర్యలు తీసుకునే పరిస్థితి లేదు అని గాజువాక ప్లానింగ్ అధికారులు పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అదనపు నిర్మాణం చేసిన, షట్‌బ్యాకులు వదలకపోయిన, గెడ్డ పోరంబోకు స్థలాలను కలుపుకున్న నిర్మాణం ఏదైనప్పటికీ చర్యలు తీసుకునే దాఖలాలు లేవు. దీనితో లక్షల్లో ముడుపులు చేతుల మారాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. జీవీఎంసీ 86వ వార్డు దువ్వాడ రైల్వేస్టేషన్‌కి వెళ్ళే ప్రధాన రహదారికి రాజీవ్‌నగర్ నుండి వచ్చే మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఉన్న 80అడుగుల రోడ్డు మిగతా11లో

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిని మర్యాదపూర్వకంగా కలిసిన మేయర్ గొలగాని



విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

భారత ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ అనంతరం తొలిసారిగా నగరానికి వచ్చిన సందర్భంగా బుధవారం రుషికొండ సమీపంలోని ఏ1 కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో వెంకయ్యనాయుడిని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని మాట్లాడుతూ, భారత రాజకీయాల్లో ఎంతో ఉన్నత పదవిని అధిరోహించి, తెలుగుజాతి కీర్తిని పెంచిన గొప్ప నాయకుడిని కలవడం ఆనందదాయకమన్నారు. ఉప రాష్ట్రపతి పదవి చేపట్టి తెలుగువారి కీర్తిని దేశ నలుమూలల వ్యాపింపజేసిన వ్యక్తి అని ఆమె కొనియాడారు. ఈ అత్మీయ సమావేశంలో జార్ఖండ్ గవర్నర్ కంభంపాటి హరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొలగాని శ్రీనివాసరావు తదితరులు కూడా పాల్గొన్నారు.

## 4వ వార్డులో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

భీమునిపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలోని 4వ వార్డు పరదేశిపాలెం, 2సచివాలయం లో కాపులుప్పాడ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రజలు సాదర స్వాగతం పలికారు. మొదటిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనేది ఏ ఉద్దేశంతో చేపడుతుందో ప్రజలు వద్దకు ముఖ్యమంత్రి శాసనసభ్యులమైన మామ్ములను ఎందుకు పంపుతున్నారో అన్న విషయాలను ప్రతీ ఒక్కరికీ వివరించ సాగారు. అనంతరం 4వ వార్డు కాపులుప్పాడలో 300ఇళ్ళు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదా అని అడిగగా జగన్‌మెహన్‌రెడ్డి అందించే పథకాలు అన్నీ సక్రమంగా అందుతున్నాయని ప్రతీ ఒక్కరు సంతోషంతో చెప్పడం జరిగింది. ఆయన సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడగగా పరదేశిపాలెం లో డ్రైయినేజీ వ్యవస్థ నిర్మించాలని, గృహములు ఇప్పించాలని, కొండపేట లో త్రాగునీరు, 50ఇళ్ళకు ఇంటింటి మిగతా11లో



## పార్కింగ్‌చేసిన బైకులే టార్గెట్

### బైక్ దొంగల ముఠాకు అరదండాలు-13 ద్విచక్రవాహనాలు స్వాధీనం



12లో

## చెక్క బోటు బోల్తా - మత్స్యకారుడు మృతి

నక్కపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త:

సముద్రపు అలలకు చెక్కబోటు బోల్తాపడిన సంఘటనలో ఓ మత్స్యకారుడు మృతిచెందిన సంఘటన. మండలంలోని బంగారమ్మపేటకుచెందిన ఎజ్జల రమణ(45) బుధవారం తెల్లవారుఝామున అదే గ్రామానికి చెందిన కొవిరి నల్లోడు, మల్లే బాబ్జీలతో కలసి చేపల వేటకు వెళ్ళాడు. వేట ముగించుకొని ఒడ్డుకు చేరుతున్న సమయంలో కెరటాలు మిగతా11లో





# శిధిలావస్థలో ఉన్న పాయకరావుపేట

## మండల పరిషత్ కార్యాలయానికి మరమ్మత్తులు

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



శిధిలావస్థలో ఉన్న పాయకరా వుపేట మండలపరిషత్ కార్యాల యా న్ని సుమారు రూ10లక్ష లవ్య యంతో మరమ్మత్తుపనులు చేపడు తున్నారు. 1991లో నిర్మించిన మం డలపరిషత్ కార్యాలయ ం శిధిలావస్థకు చేరుకుంది. గతంలో ఒకసారి ఈభ వనాన్ని రిపేర్లు చేసారు. మళ్ళీఇ టీవలకాలంలో భవనం పూర్తిగా కారిపోయి గోడలు బీటలు వారాయి. దీంతోఈకార్యాలయంలో పనిచేసే సిబ్బంది బిక్కుబిక్కుమని ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. ఈనేపధ్యంలో మడలపరిషత్ తీర్మానం మేరకు ప్రభుత్వం నిదులు మంజూరుచేసింది. ఈనిధులతో కాంట్రాక్టర్ ధనిశెట్టిబాబూరావు హుటాహుటిన మర మ్మత్తుపనులు చేపడుతున్నారు. ప్రస్తుతం మండలపరిషత్ సమావేశాలు శ్రీశక్తిభవనంలో నిర్వహి స్తున్నారు. త్వరలో మండలపరిషత్ భవన నిర్మాణపనులు పూర్తయితే మండలపరిషత్ సమావేశాలు ఈభవనంలోనే నిర్వహిస్తారు.

# తుదిదశకు చేరుకున్న సచివాలయ రైతు భరోసా కేంద్ర భవనాలు

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



రూ61లక్షలతో చేపట్టిన పాయకరావుపేట మండలకాంప్లెక్సు ఆవరణలో సచివాలయం, రైతుభరోసాకేంద్రభవనాలు నిర్మాణాల పనులు ఆఖరుదశకు చేరుకున్నాయి. ఇక్కడ రూ41లక్షలతోసచివాలయం, 20లక్షలతో రైతుభరోసాకేంద్రం నిర్మాణపనులు కాంట్రాక్టర్ గూటూరుశ్రీనుచేపట్టారు. భవనాలను ఆకర్షణీయమైన రంగులతో తీరిదిద్దారు. త్వరితగతిన జరిగిన ఈపనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి.

# కార్తీకమాసానికి ముస్తాబవుతున్న కట్రోల్‌కొండ శివాలయం

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేట, తుని జంటపట్టణాల పరిసరప్రాంతప్రజలు అనునిత్యం దర్శించే కట్రోల్‌కొండ శ్రీతాండవశివ లింగేశ్వర స్వామిఉమ వామహేశ్వరి అమ్మవారి ఆలయం రానున్న కార్తీకమాసంరస్కరిం చుకుని భక్తుల దర్శనసౌకర్యార్థం ముస్తాభ వుతోంది. ఇప్పటికే ఆలయంలో గ్రనేట్‌ఫలకలతో గచ్చులు వేసేపనులు చేపట్టారు. నవగ్రహాల ఆలయంను ప్రత్యేకంగాటైల్సుతో తీర్చిదిద్దారు. శివలింగేశ్వర ఉమామహేశ్వరి అమ్మవారి ఆలయాల ఆవరణలోఇనుపగ్రిల్సు(కటకటాలు) తొలగించి ఆస్థానంలో స్టీలుగ్రిల్సుఅమర్చే పనులుప్రారంభించారు. 100ఏళ్ళకుపైబడి చరిత్రగలిగిన శ్రీతాండవాశివలింగేశ్వరస్వామి ఉమామహేశ్వరి అమ్మవారి ఆలయాలువిశాఖ తూగోజిల్లాలలో ప్రసిద్ధిగాంచాయి. కట్రోల్‌కొండగా పేరొందిన శివాలయం అమ్మవారిఆలయాలు కార్తికమాసంంలో భక్తులతో కిటకిటలాడతాయి. కార్తీకమాసం నెలరోజులూకట్రోల్‌కొండప్రాంతాన్ని సుతూరప్రాంతాలకు చెందిన భక్తులు సైతం దర్శనార్థం వస్తుంటారుఇక్కడ శివాలయంలో ఉన్న శివలింగం శాంతిలింగంగా ప్రసిద్ధిగాంచింది. దీంతో భక్తులశివలింగానికి అభిషేకం అర్చనలు స్వయంగా చేసుకునే అవకాశం ఉండటంతో భక్తిప్రపత్తులతభక్తులు అభిషేకపూజలు గావిస్తుంటారు. కార్తీకమాసం ప్రారంభసమయంలో భక్తులశివమాలలు అలాగే ఉమామహేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద భవానీమాలలు ధరించడభక్తులు ఏళ్ళతరబడి ఆచరిస్తున్నారు. అయితే శివాలయం అమ్మవారి ఆలయం నిర్మాణపనులకు దాతలు ముందుకు రావలసిన అవసరం ముఖ్యంగా ఉంది. ఇప్పటితేలయాలను తీర్చిదిద్దేందుకు శ్రమిస్తున్న ఆలయకమిటీవారికి పలువురు దాతలుతోడ్పాటును అందించేందుకు సుముఖత చూపించారు. మహిమోన్వోపేతమైనఆలయాల అభివృద్ది విషయంలో దాతలు తమవంతుసహకారం అందించాలభక్తులు తమమనోభావాలను ఈసంధర్భంగా వ్యక్తంచేస్తున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

## పురస్కరించుకుని ప్రతిజ్ఞ

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం శ్రీరామపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణదినోత్సవం పురస్కరించుకుని 10గ్రామసచివాలయాల పరిధిలో గల హెల్తు సెక్రటరీల కఅవగాహన కల్పించినట్లు డాక్టర్ పికావ్య తెలిపారు. ఆరోగ్యవిస్తరణాధికారి ఆర్‌కెబాలాజీసింగ్ పర్యవేక్షణలో హెల్తుసూపర్‌వైజర్ డిసూర్యనారాయణ హెల్తువిజిటర్ రాజ్యలక్ష్మి, కాంట్రాక్టుహెల్తుఅసిస్టెంటు అలాగే మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్‌ఆధ్వర్యంలో పర్యావరణాన్ని మనచుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీరుకలుషితం కాకుండా చూసుకోవాలని, ప్లాస్టిక్ పాలిధిన్‌వాడకం తగ్గిస్థామని, పునర్వినియోగవస్థువులు వాడేలా ప్రజలను ప్రోత్సహిస్థామని, మొక్కలను నాటడంద్వాంపర్యావరణాన్ని రక్షిస్తామని ఆరోగ్యసిబ్బంది అందరూ ప్రపంచ పర్యావరణ దినోత్సవంపురస్కరించుకుని ప్రతిజ్ఞచేసారు.

# పొగపెట్టు..దోమపట్టు -దోమల నివారణకు ప్రత్యేకచర్యలు

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

శ్రీరామపురం పిహెచ్‌సి పరిధి 10 సచివాలయాల గ్రామాలలోనూ దోమలనివారణ కొరకు పాగింగ్ (పొగపెట్టడం) ఏబెట్ మందు స్ప్రేచేయించడం హెల్తుసెక్రటరీల ద్వారాఅన్నిపంచాయితీల సెక్రటరీలకు దోమల నివారణ మందులు అందచేసామని రేపటినుండిప్రతిగ్రామంలోనూ చేస్తారని కాంట్రాక్టు హెల్తుఅసిస్టెంటు అలాగే మలేరియా ఇంచార్జి నోడల్‌ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్ బుధవారం తెలిపారు. రాజానగరంగ్రామంలో నీటినమూనాలు పరీక్షల కొరకు విశాఖపట్నంల్యాబ్‌కు మూడునీటినమూనాలు పంపామని వీటిలో మినరల్ వాటర్ ప్లాంటు నీరుమాత్రమేత్రాగేందుకు ఉపయోగకరంగా ఉంటుందని రిపోర్టు సారాంసంగా ప్రసాద్ తెలిపారు. ప్రతిరోజూ ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో అందుబాటులో ఉంటారని ఎటువంటి జ్వరలక్షణాలుఉన్నా పిహెచ్‌సికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలమేరకు మందులువాడటం వలన జ్వరాలు అదుపులోనికి వస్థాయని ప్రసాద్ ఈసందర్భంగా తెలియచేసారు.

# సీతమ్మకొండను విత్తన బంతులతో హరితవనం చేద్దాం

## డెక్కన్ ఫైన్ కెమికల్స్ డైరెక్టర్ కెవిఎల్‌పి రాజు

పాయకరావుపేటరూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



సీతమ్మకొండను విత్తన బంతులతో హరితవనంగా తీర్చిదిద్దుదామని డెక్కన్‌ఫైన్ కెమికల్సు డైరెక్టర్ కెవిఎల్‌పి రాజు పిలుపుఇచ్చారు. బుధవారం ఉదయం సీతమ్మకొండ పైనలక్షకు పైగా విత్తనబంతులను చల్లారు. కరక్కాయ, సీకాయ, చింత, కుంకుడుకాయ, నేరేడు, బాదం, మద్ది, టానిక్కాయ, ఆశోక తదితర విత్తనాలతో ఆవు పేడచెరువులోనిఒ ండ్రుకలిపి ఈవిత్తన బంతులు చేసామన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపధ్యంలో హరితవనాలను పెంచడం మనఅందరిభాధ్యతగా చెప్పారు. ప్రధానంగా దీన్నిదృష్టిలో ఉంచుకుని మావంతుభాధ్యతగా విత్తన బంతులను చల్లుతున్నట్లు తెలిపారు. జనశిక్షణసంస్థాన్ చైర్మన్ రామరాజు మాట్లాడుతూ ప్రస్తుతం ఏర్పడిన వాతావరణ పరిస్థితుల కారణంగా అడవులను పెంపొందించాల్సి నభాధ్యత ముఖ్యంగా అందరిపై ఉందన్నారు. తాము నిర ంతరం పర్యావరణ పరిరక్షణకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ సంస్థ అధినేత రత్నం, డెక్కన్‌కంపెనీ అధికారి పివిఎస్ఎన్‌రాజు, వెంకటపతిరాజుజెఎస్ఎస్‌డైరెక్టర్ పిహెచ్‌అప్పలనాయుడు, శ్రీనివాసరావు, పోగ్రాంఆఫీసంరామరాజు, పౌండేషన్ నుంచి ధనుంజయ అలాగే ఇతరసభ్యులు గ్రామసర్పంచ్‌బాబ్జి, పెద్దలు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంచేసి అందులకు చూపుఇవ్వండి

## మీరు మృతి చెందినా మీనేత్రాలు సజీవంగానే ఉంటాయి: డాక్టర్ పిశివరాజప్రసాద్

పాయకరావుపేట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



మరణానంతరం మీనేత్రాలను దానంచేసి చూపులేక అంధకారంలో మగ్గి పోతున్నఅభాగ్యులకు చూపును ప్రసాదించాలంటూ పాయకరావుపేట హైమానేత్రాలయం కంటివైద్యాధికారి శివరాజప్రసాద్ విజ్ఞప్తిచేసారు. జిల్లాకలెక్టర్ అలాగే చైర్మన్ జిల్లానివారణ సంస్థ నేత్రదానంపై ప్రత్యేక కార్యక్రమాలతోవిస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈఏడాది ఆగష్టు 25 నుండి సెప్టెంబర్ 8వతేదీవరకూ 37వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు పురస్కరించుకుని దాతలసహకారంకోరుతూ నేత్రదానం చెయ్యాలంటూ ప్రతిఏటా పిలుపుఇవ్వడం జరుగుతుందన్నారు. బుధవారం హైమానేత్రాలయం వద్ద ఈసందర్భంగా శివరాజప్రసాద్ అవగాహనాకార్యక్రమం నిర్వహించారు. కళ్ళను దానం చేయడం వల్ల మీమరణానంతరంకూడా మీరు దానంచేసే కంటితో అందులు చూడగలుగుతారన్నారు. నేత్రదాత అలాగే నేత్రగ్రహీతలను వెలకట్ట బడదన్నారు. మరణించిన 5గంటలవ్యవధిలోగా నేత్రాలు స్వీకరించబడతాయన్నారు. నేత్రదానంకుటుంభ సాంప్రదాయంగా పాటించాలన్నారు.

# సెప్టెంబర్ 9 శ్రీ కోప్పరపు కవుల కళాపీఠం 20వ వార్షికోత్సవం

## సంగీతం శ్రీనివాసరావుకి జాతీయ ప్రతిభా పురస్కారం ప్రధానం

## ప్రఖ్యాత అవధాన కవులకు అవధాన ప్రతిభా పురస్కారాల సమర్పణ

గరికపాటి నరసింహారావు సభాధ్యక్షత



సింహచలంప్రభాతవార్త – అవధాన కవి బ్రహోత్సవం సందర్భంగా అవధాన కవిచక్ర వర్తులు ఆశుకవి సార్వభౌముల పేరుతో వెలసిన శ్రీ కోప్పరపు కవుల పీఠం 20వ వార్షికోత్సవం సెప్టెంబర్ 9వ తేది శుక్రవారం సాయంకాలం 6 గంటల నుంచి కళాభారతి ఆడిటోరియం లో అంగరంగ వైభవంగా జరుగనుంది. ఇందుకు సంబందించిన ఆహ్వాన పత్రికలను బుధవారం కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు మా శర్మ సింహద్రినాధుని ,శ్రీదేవి భూదేవి ,పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మా శర్మ మాటా ్లడుతూ మూడేళ్లకు సంబంధించిన ప్రతిభా పురస్కారాలనుఈ ఏడాది అందజేస్తున్నామన్నారు. ప్రధానంగా ప్రముఖ దర్శకుడు డాక్టర్ సంగీతం శ్రీనివాసరావు కు జాతీయ ప్రతిభా పురస్కార ప్రధానోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు గరికపాటి నరసింహరావు అధ్యక్షత వహించగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలుగా నుంచి అవధానులు ప్రముఖ సాహితీవేత్తలు ,కళాకారులు హాజరు కానున్నట్లు తెలిపారు. మా శర్మతో పాటు అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు .జాతీయ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల .శ్రీనుబాబు తదితరులంతా ఇందుకు సబందించిన ఆహ్వాన పత్రికను ఆలయము వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట ఆడుతూ కోప్పరపు కవులు కనకదుర్గ ,ఆంజనేయస్వామి ఉపాసకలు అని ,ఏదైనా మనసులో సంకల్పిస్తే అది తప్పకుండా నేరవేరుతుంది అని శ్రీనుబాబు చెప్పారు.

# అడవివరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన డిఇఓ

సింహచలంప్రబాతవార్త



– 98వార్డు జిల్లాపరిషత్ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారిణి సి. చంద్రకళ సందర్శించారు. జగన్న ప్రవేశపెట్టిన నాడు –నేడు పనులలో భాగంగా పాఠశాల జరుగు నిర్మాణాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి కనీస సమరాధలు ఇంగ్లీషు ,తెలుగు చదవడం ,వ్రాయడం ఖచ్చితంగా రావలన్నారు. వెనుకబడిన విద్యార్థిలపై ప్రత్యేక శ్రద్ద చూపాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమంది. పైడిరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

## సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడీ కార్యకర్తల ధర్నా

కొయ్యూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సిఐటియు మండల నాయకులు వై.అప్పలనాయుడు ధ్వజమెత్తారు. బుధవారం మండలకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగనవాడీకార్యకర్తలు, హెల్పర్లు తమ సమస్యలపై ధర్నా చేసారు. ఇందులో పాల్గొన్న అప్పలనాయుడు మాట్లాడుతూ– పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు సేవచేస్తున్న అంగనవాడి కార్యకర్తలను నిర్వక్ష్యంచేయడం తగదన్నారు. తెలంగాణాప్రభుత్వంకన్నా అదనంగా జీతాలుఇస్తామన్న సిఎంజగన్ అధికారంలోనికి రాగానే హామీ మరిచారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగనవాడీలంవేతనాలు నెలకు కనీసం రూ.26వేల వరకు పెంచాలన్నారు. అలాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్లు ఇవ్వాలని, జీతంలో సగభాగం పెన్షన్ ఇవ్వాలన్నారు. లబ్ధిదారులసంఖ్య తగ్గించడానికే పోషణట్రాక్ యాప్‌ను తీసుకువచ్చారని ఆరోపించారు. కొత్తఫోన్లు ఇస్తామని ఇప్పటికి ఇవ్వలేదన్నారు. నెట్‌సౌకర్యంలేక యాప్ వర్కులుచేయలేక అనేక అవస్థలు పడాల్సివస్తోందన్నారు. మినీలను మెయిన్‌సెంటర్లుగా మార్చాలన్నారు. అంగనవాడి సమస్యలపై ఈనెల20న జిల్లాకార్యాలయాలవద్ద జరిగే ధర్నాలో అంతా పాల్గొని జయప్రదంచేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంగనవాడి యూని యన్‌నేతలు ఎల్.ముత్యాలమ్మ, జి.అచ్చియమ్మ, పూర్ణ, నూకరత్నం, సత్యవతి, రాజేశ్వరి, మంటావెంకటలక్ష్మి, పి.సత్య, వెంకటరమణమ్మ, గిరిజనసంఘనేతలు ఎస్.సూరిబాబు, కొర్రాచిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీడిమామిడిలో యాజమాన్యపద్ధతులతో అధికదిగుబడి!

## రైతుల శిక్షణా కార్యక్రమంలో బిసిటి కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు

కొయ్యూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



ప్రస్తుత వర్షాకాలంలో జీడిమామిడితోటల్లో రైతులు యాజమాన్యచర్యలు పాటించడంద్వారా పూతవచ్చేసమయానికి తోటలు ఆరోగ్యకరంగా ఉంటాయని, తద్వారా అధికదిగుబడి వస్తుందని వ్యవసాయశాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం మండలంలోని కొమ్మికపంచాయితీ, కొత్తతుమ్మలబంద గ్రామంలో బిసిటి కృషివిజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ–పంటకోతలు పూర్తయిన తరువాత తోట విశ్రాంతిదశలో ఉన్న ప్రస్తుత సమయంలో వర్షాకాలంలో నీటిని నేలద్వారా పోషకాలను తీసుకుని తోట బలాన్ని చేకూర్చుకుంటుందన్నారు. ఇటువంటి సమయంలో అవకాశమున్నచోట దుక్కిదున్నడం ద్వారా నేలపై పడిఉన్న ఆకులు మట్టిలో కలిసిపోయి భూసారం పెరుగుతుందన్నారు. నీటిని నిలుపుకునే స్థామర్ధ్యంకూడా నేలకు పెరుగుతుందన్నారు. అలాగే తెగులువచ్చిన, ఎండిపోయిన, ఒకదానికొకటి పెనవేసుకుని ఉన్న కొమ్మలను తొలగించడం వలన చెట్లమద్య గాలిప్రసరణ పెరిగి తోమఆశించే అవకాశాలు తగ్గుతాయన్నారు. ఎరువుల యాజమాన్యంపై రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో పలువురుకైతులతో పాటు సేద్యశాస్త్రవేత్త డా.వానప్రసాద్‌రావు పాల్గొన్నారు.

# హమ్మయ్యా.. ఎన్నోఏళ్ల కల.. నెరవేరేనిలా..

## బాలారంలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణానికి శంఖుస్థాపన

కొయ్యూరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లనుండి ఆ ప్రాంతప్రజలు ఆశగా ఎదురుచూసిన కల, ఇన్నాళ్లకు ఇలా నెరవేరనుంది. ఎట్టకేలకు మండలంలోని బాలారం ప్రాంతంలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణానికి బుధవారం శంఖుస్థాపన జరిగింది. ఇక్కడ సెల్‌టవర్‌లేక ఒక్క బాలారం పంచాయితీప్రజలేకాక చుట్టుప్రక్కల నాలుగు పంచాయితీల ప్రజలు సెల్‌సౌకర్యానికి నోచులేకపోయారు. తమకు సెల్‌టవర్ నిర్మించాలని ఎంతోమంది అధికారులను, ప్రజాప్రతినిధులను అభ్యర్ధిస్తూ వస్తున్నారు. అయితే ఎట్టకేలకు సర్పంచ్ అప్పన అప్పలనరస ఈ విషయాన్ని జిల్లాకలెక్టర్ దృష్టికితీసుకువెళ్లి సెల్‌టవర్ మంజూరుకు కృషిచేసారు. దీనితో బుధవారం సర్పంచ్ అప్పలనరస, వ్యక్తిగతసహాయకుడు అప్పన ఆనంద్, బాలారం గ్రామస్థులు, టవర్‌నిర్మాణ కాంట్రాక్టర్ రమణ తదితరులు భూమిపూజచేసి శంఖుస్థాపన చేసారు. ఈ టవర్ నిర్మాణంతో బాలారం, కంఠారం, ఆడాకుల, బకులూరు పంచాయితీల ప్రజలకు ఎయిర్‌టెల్ సెల్‌సౌకర్యం అందుబాటులోనికి రానుంది

# ఎన్టీపిసి సింహాద్రికి సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు


పరవాడ,సెప్టెంబర్7, ప్రభాతవార్త



పని ప్రదేశాల్లో అత్యంతం భద్రతను కల్పించి, కార్మికులు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్న సింహాద్రి ఎన్టీపిసి కి సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు లభించింది. ఢిల్లికి చెందిన యంఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సు ఇండియా నుండి 2022 సంవత్సరానికి గాను సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు వచ్చిందని పిఆర్ఓ మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆవార్డు ఎన్టీపిసి సింహాద్రిలో భద్రతా వ్యవస్థల పటిష్టత, పనితీరు, మంచి భద్రతా వ్యవస్థల ఏర్పాటు వంటి వాటిపై దశ వ్యాప్తంగా పరిశీలించి అత్యంత మెరుగైన ఫలితాలు రావడంతో ఈ వార్డుకు ఎంపిక అయ్యింది. ఈ ఆవార్డును ఢిల్లిలో లీ మెరిడియన్ హోటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్టీపిసి ప్రొజెక్టు హెడ్ గిరీష్ చంద్ర చౌక్, ఎజియం సి సత్యనారాయణలు పాల్గొని ఈఆవార్డును తీసుకున్నారని తెలిశారు.

# సజ్జలను కలసిన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల

పరవాడ,సెప్టెంబర్7, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణను మాజి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు బుధవారం తాడేపల్లి క్యాంపు లో కలిసారు. ఈ సందర్భంగా సజ్జలతో పంచకర్ల పార్టీ విషయాలను చర్చించారు. ఇటీవల మాజి ఎమ్మె ల్యే పంచకర్ల రమేష్‌బాబు తరుచుగా పెందుర్తి నియెజకవర్గంలో విస్తుతంగా పర్యటిస్తున్న సంగతి తెల్సిందే. పంచకర్ల గతంలో పెందుర్తి ఎమ్మెల్యేగా పనిచేయడంతో అప్పటి నాయకులు, కార్యకర్తలతో మరళ సంభందాలు నెరుపుతున్నారు. కాగా మాజి ఎమ్మెలే పంచకర్ల అనుంగ శిష్యులు అన్ని పార్టీల్లో ఉన్నారు. ప్రధానంగా పరవాడ మండలంలో అనేక మంది పంచకర్త అభిమానులు ఉన్నారు. ఇటీవల పంచకర్ల పరవాడ చాలా రోజుల తరువాత రాగా వైసిపి మండల కార్యాలయంలో నాయకులు అయనను ఘనంగా సన్మానించారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బొండా జగన్

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త.



జీవీఎంసీ 87వ వార్డు రజక వీధిలో శ్రీశ్రీశ్రీ బుద్ది వరసిద్ది వినాయక ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చతుర్ది నవరాత్రి మహోత్సవాలు సందర్బంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో బొండా జగన్ శ్రీమతి బొండా లక్ష్మీ, ఆలయ కమిటీ సభ్యులు పారుపిల్లి, పాత్రో, రమణ, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త.



జీవీఎంసీ 67వ వార్డులో మూడు రోడ్లు, రెండు డ్రైనేజీలకు గాజు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా శంకుస్దాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75లక్షలతో ఈ అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, మైనారిటీ సెక్రటరీ గౌస్, జీవీఎంసీ ఈఈ ప్రసాద్‌బాబు, ఏఈ, 67వ వార్డు వైసీపీ నాయకులు చిత్రాడ అప్పారావు, పెట్ల నాగేశ్వరరావు, సాహిద్, మీరా, అన్నపూర్ణ, లక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంశీరెడ్డి చేతుల మీదుగా అన్నసమారాధన

పెదగంట్యాడ, సెప్టెంబర్7, ప్రభాతవార్త.



జీవీఎంసీ 74వ వార్డు పరిధిలో పలు కాలనీలలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు తిప్పల వంశీరెడ్డి పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆయన చేతుల మీదుగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ గణపతి నవరాత్రులను ఎంతో భక్తి, శ్రద్దలతో నిర్వహిస్తున్న యువతను అభినందించారు. ఇటువంటి అన్నసమారాధన కార్యక్రమాలు ద్వారా ఎంతో మంది పేదవారికి స్వామి వారి ప్రసాదం ద్వారా ఆకలి తీరుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, గ్రామ కమిటీ పెద్దలు, గుడి కమిటీ పెద్దలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి శుభాకాంక్షలు

గాజువాక, సెప్టెంబర్, ప్రభాతవార.



భారత ఉప రాష్ట్రపతిగా పదవి విరమణ అనంతరం తొలిసారిగా విశాఖ వచ్చి ముఖ్య నాయకులతో విశాఖ రుషికొండ దగ్గర ఏ1గ్రాండ్ కన్వెన్స్‌న్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో బీజెపి ఎమ్మెల్సీ పీవీఎన్ మాదవ్ ఆధ్వర్యంలో గాజువాక నియోజకవర్గ కో–ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, కొత్త గాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకర్‌రావు, పుష్పలత, గీతాసింగ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ భారత రాజకీయాల్లో తెలుగు వారి వెలుగు నింపిన గొప్పనేత అని, తెలుగు అక్షరానికి నిండుదనమని తెలుగు సాంప్రదాయానికి నిలువెత్తు రూపం అని దేశ ఖ్యాతిని ప్రపంచ నలుదిశలా వ్యాపింపజేసిన విలక్షణ రాజకీయ నాయకులని, ఉపరాష్ట్రపతి పదవికి గౌరవాన్ని పెంచిన తెలుగు వెలుగని అటువంటి గొప్ప నాయకులను కలవడంచాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జాతీయ రాష్ట్రస్థాయి నాయకులు, అధికారులు, మేధావులు, వివిద సంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం త్రివేణి మయం

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త.



దువ్వాడ రైల్వేస్టేషన్‌కి వెళ్ళే ప్రధాన రోడ్డులో జరుగుతున్న నిర్మాణం సచివాలయం కార్యదర్శి కనుసన్నల్లో జరుగుతుందని స్దానికులు వాపోతున్నారు. సదరు నిర్మాణంకి ఇంటి నిర్మాణంకి అనుమతులు పొంది వ్యాపార సముదాయం నిర్మాణం చేస్తున్న ప్లానింగ్ అధికారులు పట్టించుకోలేదు. లక్షల్లో ఫీజులు మాయం చేసి జూపల్లి నగర్ గెడ్డ స్దలం కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడుతో కుమ్మక్కయ్యి చర్యలు తీసుకోలేదు అని స్దానికులు విమర్శిస్తున్నారు. అందుకే నేటి వరుకు నోటీసులుతో సరిపెట్టేసారని పలువురు ఆరోపిస్తున్నారు. సెల్లార్ నిర్మాణంకి భారీగా ముడుపులు అందజేయటంతో సచివాలయం కార్యదర్శి నిర్మాణంకి అండగా ఉన్నారని టీపీఓ కూడా ఈ నిర్మాణంకి పూర్తి సహకారం అందిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. సీసీపీ ఆదేశాలు సైతం పక్కన పెట్టేసారని టీపీఓ ఒత్తిడితోనే నిర్మాణం పూర్తి అవుతుందని సమాచారం. ఇకనైనా కమిషనర్ దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# తుంగ్లాంలో భారీ అన్నసమారాధన

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త.



జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో శ్రీవరసిద్ది వినాయక పూజా మహోత్సవం సందర్బంగా బుధవారం వినాయకుని విగ్రహం వద్ద భారీ అన్నసమారాధన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి హాజరయి అన్నసమారాధనను ప్రారంభించారు. తుంగ్లాం యంగ్‌స్టార్ యూత్, గ్రామ అభివృద్ది యువజన సేవా సంఘం నిర్వహించిన కార్యక్రమంలో కొల్లి కుంచారావు, దండు అప్పారావు, దూడ పాపారావు, రెడ్డి, ఎన్.అప్పలరెడ్డి, కాకి ముత్యాలురెడ్డి, నీలాపు ముసలయ్యరెడ్డి, కాకి చిన్నారెడ్డి, కాకి కిట్టు, వాకాడ అయ్యప్పరెడ్డి, పిలక కుంచారావు, యంపాడు మను, కొల్లి వినోథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఐ.సి స్టూడెంట్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డులు-2022

గాజువాక, సెప్టెంబర్7, ప్రభాతవార్త



భారతీయ జీవిత భీమా సంస్థ(ఎల్ఐసీ) 66వ వ్యవస్ధాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుతున్న భీమా వారోత్సవాల్లో భాగంగా బుధవారం గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరుకు చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్దులకు ఎల్ఐసీ గాజువాక శాఖ అధికారి పి.వేణుగోపాలరావు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ భారతదేశంలోని అతి పెద్ద భీమా సంస్థ అని పాలసీదారులకు సేవలందించడంలోనూ క్లయిమ్‌లను పరిష్కరించడంలోనూ ఎప్పుడూ ముందంజలో ఉంటుం దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్‌కుమార్, ఎల్ఐసీ సహాయ శాఖ అధికారి వి.రాజశేఖర్, ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైయిజర్ వి.సూర్య భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 2 నుంచి దసరా ఉత్సవాలు

## ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వెయ్యాకుల సత్యనారాయణ, యాదగిరి శ్రీను ఎన్నిక

పాడేరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త



పాడేరు మెయిన్ రోడ్డు లో ప్రతీ ఏడాది నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకూ ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్ణయం తీసుకున్నారు. పాడేరు మెయిన్‌రోడ్డు దసరా ఉత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు సమక్షంలో దసరా ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. పాడేరు మెయిన్ రోడ్డు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా వెయ్యాకులు సత్యానారయణ, ఉపాధ్యక్షులుగా గంగపూజారి శివకు మార్, ప్రధానకార్యదర్శిగా యాదగిరి శ్రీను, గౌరవ అధ్యక్షులుగా పచ్చాబుజ్జి, బిక్కవోలు రవి, సహాయ కార్యదర్శిగా కూడిరామునాయులు. కోశాధికారిగా పచ్చారవీంధ్ర, బూరెడ్డి రామునాయుడు, చీఫ్ ఆర్గనైజర్లుగా యేడువాక వెంకటరమణ, బొజ్జాసూర్యనాగు, తాజుద్దీన్, గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మజ్జి విశ్వనాథం ఎన్నుకున్నట్టు ఉత్సవ కమిటీ పేర్కొంది.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవములు

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవార్కి బుధవారం పవిత్రోత్సవములలో భాగంగా 3వ రోజుకు ఘనంగా శ్రీ అమ్మవారికి పూజాధికాలు నిర్వహించారు. ఉదయం 8గంటల నుంచి విష్వక్సేనపూజ, పుణ్యాహావచన, పవిత్ర అభిమంత్రణం,అమ్మవారికి అభిషేకం అష్టకలశ స్నపన, పవిత్ర ఆరోణం, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 6గంటల నుంచి విశేష హోమములు జరిగాయి. శ్రీ అమ్మవార్కి పవిత్ర ఆరోపణ కార్యక్రమం జరుగు సందర్భంగా గురువారం విష్వక్సేన ఆరాధన పవిత్ర అవరోహణ పూర్ణహుతి, ఆశీర్వచనం జరుగును తదుపరి మధ్యాహ్నం 11గంటలకు పంచామృతాభిషేకం జరుగును అనంతరం అంతరాలయ దర్శనం కలుగును ఈకార్యక్రమం దేవాలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలుబొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్ ఎక్స్-అఫిసియో మెంబర్ కె శ్రీనివాస్‌శర్మ, ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహాధికారి వి రాంబాబు, వేదపండితులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం : ద్వారకా క్రైం సీఐ విజయ్‌కుమార్

**ఆరిలోవ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ప్రతి వీధుల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ద్వారకా క్రైం సీఐ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 10వ వార్డు ఆదర్శనగర్ సాయిబాబా దేవాలయ ఆవరణలో ప్రాజెక్ట్ సేఫ్ సిటీ పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రైం సీఐ విజయ్‌కుమార్ తో పాటు క్రైం ఎస్.ఐ. రుకమాంగదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, మీరు నివసించే ప్రాంతాల్లో ముఖ్యమైన ప్రదేశాలల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలన్నారు. గృహ సముదాయములు, వ్యక్తి గత గృహ యాజమానులు వారి భద్రతను దృష్టిలో వుంచుకొని సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై తప్పడు దారిలో నడుస్తున్నారని, వారి భవిష్యత్తు వారే చేతులారా పాడు చేసుకుంటున్నారని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి మార్గంలో యువత నడవాలని సూచించారు. దిశ యాప్‌ను ఫోన్‌లో డౌన్లోడు చేసుకుని ఎలాంటి అత్యవసరం ఉన్నా అందులో ఉన్న నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఆరిలోవ ప్రాంతాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెదెపా వార్డు ఇంచార్జు మద్దిల రాజశేఖర్, ఆదర్శనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ అధినేత ముని మోహన్‌కృష్ణ, బండి గోవర్ధన్, గణపతి స్వామి, వీర్రాజు, అచ్చిబాబు పాల్గొన్నారు.

## 25న ఎస్పీ బాలు స్మృత్యాంజలి

### పోస్టర్ ఆవిష్కరించిన గవర్నర్ డా.కంభంపాటి

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



దివంగత సినీ నేపథ్య గాయకుడు డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఈనెల 25న నిర్వహిస్తున్న స్మృత్యంజలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మిజోరం రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు కోరారు. ఎక్రియేటివ్ మేకర్స్ ఇన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం సాయంత్రం దసపల్లా హిల్స్‌లోని కంభంపాటి నివాసంలో హరిబాబు విడుదల చేశారు. ఈసందర్భంగా యాక్మి అధ్యక్షులు ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 25న సాయంత్రం 6 గంటలకు ఎస్పీ బాలు స్మారకార్థం స్మృత్యంజలి శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సంగీత విభావరి లో సినీ నేపథ్య గాయకులు నెల్లూరి రాము, వర్ధిని తమన్, ఈటీవీ స్వరాభిషేకం ఫేమ్ శ్రీలలిత, రమేష్ పట్నాయక్‌లు ఎస్పీ బాలు గీతాలతో నివాళుర్పస్తారన్నారు. సినీ నిర్మాత పిఎన్ తిలక్, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, యాక్మి కార్యదర్శి పి.ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## 9న శివాజీనగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

విద్యుత్ కొన్ని ప్రాంతాలలో నిలుపుచేయబడుతుందని ఈనెల 9వ తారీఖు శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ అంతరాయం వుంటుందని 33/11కెవి కెబిఆర్ ఎస్ఎస్ మరియు 11కెవి నుంచి విద్యుత్ అంతరాయం విద్యుత్ అంతరాయం వున్న ప్రదేశాలు శివాజీనగర్, కూర్మనపాలెం, ప్రశాంతినగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ నిలుపు చేయబడుతుందని విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గణపతిహోమంలో పాల్గొన్న కెకె రాజు

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



శ్రీ విజయ వినాయక చవితి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బుధవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని గణపతి హోమం నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మరెడ్డి, ఉషశ్రీ, రత్నాకర్, హరిపట్నాయక్ రేవతిరావు, పి పద్మ, కె సుశీల, రత్నం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులపై మేయర్ గొలగాని సమీక్ష

**విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



జీవీఎంసీ పరిధి అనకాపల్లి జోన్‌లో పలు అభివృద్ధి పనుల పురోగతిని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం జీవీఎంసీ కార్యాలయంలో ఆమె ఛాంబర్‌లో అనకాపల్లి జోన్ కార్పొరేటర్లు, జోనల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జోన్‌లో అభివృద్ధి చేస్తున్న వివిధ పనుల పురోగతిని అధికారుల నుంచి వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. వార్డుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డుకు రూ.1.50 కోట్లు కేటాయించామని ఆయా పనుల పురోగతిని, అంతేకాకుండా ఇతర నిధుల నుంచి కేటాయించిన పనులను అడిగి తెలుసుకున్నారు. అనకాపల్లి జోన్‌కు సంబంధించి తాగునీరు, విద్యుత్ దీపాలు, రోడ్లు, కాలువలు, డ్రైన్లు, సామాజిక భవనాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పారిశుధ్యం తదితర పనులను దశలవారీగా అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్లో ఆటంకాలు ఏమైనా ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తూ, పనులను వేగవంతం చేయాలని మేయర్ ఆదేశించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించి వ్యర్థాలు ఎక్కడా లేకుండా చూడాలని అనకాపల్లి జోన్‌లో పారిశుధ్యంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా ప్రత్యేక దృష్టిసారించాలని, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ నిర్మూలనపై దృష్టి సారించి, ప్లాస్టిక్ రహిత విశాఖనగరంగా కృషిచేయాలని ప్రజా ఆరోగ్యం అధికారులను ఆదేశించారు. వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వార్డు కార్పొరేటర్లు మేయర్ దృష్టికి తీసుకొనిరాగా, సంబంధిత అధికారులను ఆయా పనులపై దృష్టి కేంద్రీకరించి, సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జోన్ కార్పొరేటర్లు కొణతాలు నీలిమ, పీలా లక్ష్మీ సౌజన్య, మండపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, చిన్నతల్లి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎస్ఈ(వర్క్స్) రామ్మోహన్ రావు, ఎఎంహెచ్ఓ డాక్టర్ కిరణ్‌కుమార్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, ఈఈలు చిరంజీవి, సుధాకర్, ఏపీడీ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం దంత వైద్యులకు సన్మానం

**రుషికొండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



గీతం దంతవైద్య కళా శాల ఆసుపత్రి ప్రిన్సిపాల్‌గా సేవలందిం చిన డాక్టర్ ఎమ్.రామస్వామిని బుధ వారం జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. దంత కళాశాలలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పిడంలో డాక్టర్ రామస్వామి విశేష కృషి చేశారని గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ రవిశంకర్, డాక్టర్ కెవివి ప్రభాకర్ కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ ఎమ్ జ్యోతి, డాక్టర్ మనీష, బోధన,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం వినాయక మండపాన్ని సందర్శించిన వై.వి.సుబ్బారెడ్డి

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



శ్రీ విజయగణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆహ్వానం మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం ప్రక్కన ఏర్పాటు భారీ వినాయక మండపంను విశాఖ , అనకాపల్లి, అల్లూరిజిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి సందర్శించి పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం వైస్సార్సీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి బాలరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సీతారాజు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి బొర్రా వెంకటరావు, ఉత్తర కమిటీ సభ్యులు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 14వ వార్డు కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజు, కిరణ్ రాజు, ఆళ్ల శివగణేష్, నీలి రవి, అంబటి శైలేష్, కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపలో సంక్షేమం... సంతోషం...

### 53వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో కె కె రాజు

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డు మర్రిపాలెం శ్రీరామ్‌నగర్ కోలని, నరేంద్రనగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, స్టాండింగ్ కమిటీ మెంబర్ 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని ప్రజలే ప్రజా ప్రతినిధుల దగ్గరకు వెళ్ళి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడపగడపకు వెళ్ళి ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, డైరెక్టర్లు రాయుడు, శ్రీను, యస్ రవికుమార్, 53వ వార్డు నాయకులు బి రామలక్ష్మీ, నలి హనుమంతు, షేక్ బాబ్జి, రమణమ్మ, జోష్న, రఙక్, సూర్య, బాను చిన్నా, భాస్కర్ గిరీష్, సంపత్, జయలక్ష్మి, సీనియర్ నాయకులు, చిరంజీవి, మల్లిక్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రహదారి భద్రతపై గీతంలో వినూత్న ర్యాలీ

**రుషికొండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులలో అవగాహన కలిగించడంతో పాటు రహదారి భద్రతకు శిరస్త్రాణాలు ధరించి ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం వినూత్న ర్యాలీని నిర్వహించారు. గీతం సెక్యూరిటీ విభాగం డైరెక్టర్ కమాండర్ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది శిరస్త్రాణాలు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు.దాదాపు ఐదు కిలోమీటర్ల మేర గీతం ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గీతం ప్రోవైస్ ఛాన్స్‌లర్లు ప్రొఫెసర్ జయ శంకర్‌వారియర్, ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ ప్రారంభించారు. ఈసందర్భంగా కమాండర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగడానికి కృషి చేయడంతో పాటు సురక్షితంగా గమ్య స్థానాలను చేరాలని కోరారు. కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ రామాంజనేయులు, గీతం క్రీడా విభాగం డైరెక్టర్ అరుణ్‌కార్తిక్, కెరీర్ గైడెన్స్ డైరెక్టర్ ఎ.శ్రీరామ్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, ఎన్‌సిసి అధికారులు డాక్టర్ కెప్టెన్ బి శ్రీనివాస రావు, డాక్టర్ పరమశివమ్ తదితరులు పాల్గొన్నారు. ఇటీవల నగరంలోని రహదారులపై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు సంతాపం ప్రకటించారు. సహచర విద్యార్థులు రహదారి నిబంధనలు పాటిస్తామని శిరస్త్రాణం ధరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## వెంకయ్యనాయుడుకు గీతం అధ్యక్షుడు అభినందన

**రుషికొండ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడును గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, బుధవారం స్థానిక ఎ1 కన్వెన్షన్ లో జరిగిన కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. భారత ఉపరాష్ట్రపతిగా దేశ ప్రజలను ఉత్తేజ పరచడంలో ఎమ్.వెంకయ్యనాయుడు విశేష కృషి చేశారని, పలు మార్లు గీతంను సందర్శించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారని గుర్తుచేసుకున్నారు. గీతంతో ఎమ్.వెంకయ్యనాయుడు అనుబంధం కొనసాగాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. గీతం ప్రోవైస్ ఛాన్స్‌లర్లు ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

## 9న రుమటాలజీపై సౌత్ ఇండియా సదస్సు

### రుమటాలజీ వైద్యులు డాక్టర్ సురేష్ ఆదిమూలం

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



చాప కింద నీరులా పెరుగుతున్న రుమటాలజీ వ్యాధి పట్ల రోగులకు అవగాహన కల్పించేందుకు ఈనెల 9వ తేదీన ఆంధ్ర మెడికల్ కళాశాలలో సౌత్ ఇండియా రుమటాలజీ సదస్సు నగరంలో మొట్టమొదటిసారి నిర్వహించనున్నట్లు రుమటాలజీ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజకృష్ణ నాయుడు, డాక్టర్ సురేష్ ఆదిమూలం సంయుక్తంగా తెలిపారు. డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ నందు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ వ్యాధి పట్ల పూర్తిగా అవగాహన కలిగిన రుమటాలజీ డాక్టర్లు పరిమితంగానే ఉన్నారన్నారు. ఈ వ్యాధి సోకిన రోగులు అవగాహన లేక ఇతరులను సంప్రదించడం వలన వ్యాధి ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ఈ వ్యాధికి గురైన వారికి శరీరంలో కీళ్ళు, కండరాల్లో వచ్చే మార్పులతోపాటు శరీరంలో మిగిలిన భాగాలలో నొప్పులు రోజురోజుకు పెరుగుతాయన్నారు. పూర్తి అవగాహనతో ముందుగా డాక్టర్లను సంప్రదిస్తే పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులైన ప్రముఖ రుమటాలజిస్టులతో ఈనెల 10, 11 వ తేదీల్లో బీచ్ రోడ్డు నోవోటెల్ హోటల్‌లో సిఐరాకాన్ పేరిట సౌత్ జోన్ ఇండియా రుమటాలజీ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం విద్యార్థులకు రుమటాలజీకి సంబంధించిన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఒక్కొక్క కేటగిరిలో మొత్తం రూ. 15వేలు బహుమతి, అక్టోబర్ 12న ప్రపంచ ఆర్థరైటిస్ డే రోజున అందిస్తామని తెలిపారు.

## వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కటుమూరి సతీష్

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



విశాఖ, అనకాపల్లి,అల్లూరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని బుధవారం జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వై.వి. సుబ్బారెడ్డిని సాలువాతో ను, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా అన్నసమారాధన

**నక్కపల్లి,సెప్టెంబర్7,ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శెట్టి బలిజపేటలో ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమానికి వేలాదిమంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నసమారాధనలో ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, వైకాపా నాయకులు సురేష్‌రాజు, కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు వై.పి.రాజు, బాబ్జీ, మెల్లి శ్రీను, కె.లోవరాజు, వడాల్ ఉన్నారు.

## గిరిజన ప్రాంత అభివృద్ధికి సిఎం జగన్మోహన్ రెడ్డి శాశ్వత ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి...



తెలియజేసారు. ఆదివాసీల సంక్షేమం కోరుతూ రెండు జిల్లాలను ఏర్పాటు చేసారని చెప్పారు. అదే విదంగా ముఖ్యమంత్రిగా పదవీ భాద్యతలు చేపట్టిన 45 రోజుల్లోనే గిరిజనుల మనుగడకు ముప్పుతెచ్చే బాక్సైట్ జిఓ ను రద్దు చేసారన్నారు. గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టాన్ని తీసుకువచ్చారని, ఆదివాసీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. సిఎం విద్య, వైద్యం కు పెద్ద పీఠ వేసారని తెలియజేసారు. సిఎం కృషితో నేడు ఆదివాసీలందరూ వైసీపీ వైపు ఉన్నారని, భవిష్యత్ లో ప్రజల మద్దతులో వైసీపీ విజయం తధ్యమని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా వైయస్సార్‌సీపీ అభ్యర్థులు గెలుపు ఖాయమని చెప్పారు.

### అరకులోయలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మిస్తాం



అరకులోయలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చెప్పడం జరిగిందని, త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుని ఇక్కడ స్వామి వారి దేవాలయం నిర్మిస్తామన్నారు. అదే విదంగా గిరిజన గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎంపి జి మాదవి, అరకులోయ, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి ఫాల్గుణ, కె భాగ్యలక్ష్మి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, మాజీ మంత్రి పి బాలరాజు, జెడ్పీచైర్మన్ సుభద్ర, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ సుధాకర్, జిసిసి చైర్మన్ స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, ఎస్టీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ నర్సింగరావులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని, సిఎం ముఖ్యమంత్రి నాయకత్వంను కోరుకుంటున్నారన్నారు. గిరిజన ప్రాంతం గత ప్రభుత్వం హయంలో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నేడు గిరిజన సంక్షేమం కోరుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి రెండు జిల్లాను ఏర్పాటు చేసారన్నారు. అల్లూరి జిల్లాకు వైవీ సుబ్బారెడ్డిని ఇన్‌చార్జ్‌గా నియమించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో గిరిజన ప్రాంతంలో విజయం సాదించి జగనన్నకు కానుకగా ఇవ్వనున్నామని స్పష్టం చేసారు. అంతకు ముందు అరకులోయకు ప్రపదంగా విచ్చేసిన వైవీ సుబ్బారెడ్డికి స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ నేతృత్వంలో నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా వైవీ సుబ్బారెడ్డి అరకు పర్యటన సందర్భంగా స్థానిక సిఐ జిడి బాబు నేతృత్వంలో ఎస్ఐ లు సతీష్, సంతోష్, రాము లు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేసారు. వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ చెట్టి వికాష్, పలువురు జెడ్పీటీసీలు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార మహోత్సవాలు

**నక్కపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నక్కపల్లి వీవర్స్ కాలనీలో అంగన్వాడీ సెంటర్ వద్ద బుధవారం పి.ఓ ఆధ్వర్యంలో పోషకాహార మహోత్స వాలను ఎంపిపి ఏనుగుపల్లిరత్నం ఉపాధ్యక్షులు వీసం నానాజీలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి, అంగన్వాడీ కార్యకర్తలను అభినందించారు. గర్భిణీస్త్రీలు, బాలింతలు, పౌష్టికాహా రమైన ఆహారం తీసుకోవడం వల్ల పుట్టిన బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని ఆ సమయంలోనే మంచి ఆహారం తీసుకోవాలని సూచిం చారు. ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు కొల్నాటి నానాజీ, అల్లాడ కొండబాబు, సూపర్‌వైజర్ హైమావతి, వైద్యసిబ్బంది ఝాన్సీ, నూకరత్నంతో పాటు అంగన్వాడీ కార్యకర్త దుర్గారాణి ఉన్నారు.

## అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి

**నక్కపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త**



గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రతిపాదించిన పనులు మొదలుపెట్టాలని, ఆ పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అదనపు పథక సంచాలకులు రోజారాణి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపీఓ ఈశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి ఏపీఓలు, ఈసి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ సమా వేశంలో ఎన్ఆర్ఈజిఎస్ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో రోజారాణి మాట్లా డుతూ, ప్రతీ గ్రామంలో పనులు మొదలుపెట్టాలని, 90రోజుల పనిదినాలు పూర్తి చేయాలని, ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా ఉండటానికి వీల్లేదని చెప్పారు. ఈ సమావేశంలో పనులకు సంబంధించి ఏవిధంగా నిర్ణయించుకోవాలనే దానిపై యలమంచిలి క్లస్టర్ సహాయక పథక సంచాలకులు శ్రీనివాస్ కుమార్ వివరించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ ఉన్నారు.

## కారిడార్ భూసేకరణ అక్రమాలపై లోతుగా విచారణ

**నక్కపల్లి, సెప్టెంబర్7, ప్రభాతవార్త**



అమలాపురం శివారు మూలపర్ర గ్రామంలో చెన్నై ఇండ్రస్టియల్ కారిడార్ భూ సేకరణలో జరిగిన అక్రమాలపై అం దిన ఫిర్యాదు మేరకు లోతుగా విచారణ ప్రారంభించారు. బుధవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హుస్సేన్ సాహెబ్ నేరుగా విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన అడపా కుటుంబీకుల ఐదుగురు అన్నదమ్ములకు సంబంధించిన, గంటా వారి నాలుగురు అన్నదమ్ములకు సంబంధించిన ఐదు ఎకరాల ఆరు సెట్ల భూమి అక్రమాలకు గురయ్యాయని వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. నేరుగా ఆ భూములకు సంబంధించిన రైతుల వద్దకు వచ్చిన ఎస్‌డిసి రైతుల వద్దనున్న రికార్డులను పరిశీలించారు. ఈ ఐదు ఎకరాల ఆరుసెంట్లకు సంబంధించిన డబ్బులు ఏపీఐఐసి భూ సేకరణ ద్వారా మూలపర్రకు చెందిన ఒక వ్యక్తి స్వాహా చేశాడని, ఆ వ్యక్తిని ఎస్‌డిసి విచారణకు పిలిపించారు. పిలిపించిన వ్యక్తి రైతుల వద్దకు రాకపోవడంతోతను ఆ వ్యక్తి నివసిస్తున్న మూలపర్ర గ్రామానికి విఆర్వో రమేష్‌తోపాటు మరొక విఆర్వోను పంపించారు. ఆ వ్యక్తి ఇంటి వద్ద లేదని సమాచారం తెలుసుకున్న ఎస్.డి.సి ఆ వ్యక్తి అయిన ఎస్. గోవిందు వచ్చే వరకు ఇంటి వద్దనే ఉండమని, వచ్చిన తరువాత తన వద్ద ఈభూములకు సంబంధించిన రికార్డులు ఏవున్నాయో పట్టుకొని రావాలని, ఆవిషయం ఆ వ్యక్తి ఎస్.గోవిందుకు చెప్పమని ఆదేశించారు. విఆర్వోలు మూలపర్రలో ఉన్న ఎస్.గోవింద్ ఇంటి వద్దే ఉండిపోయారు. ఇది పెద్ద చర్చనీయాంశంగా దారితీసింది. ఎస్‌డిసితోపాటు స్టీల్‌ప్లాంట్ భూ సేకరణ సర్వేయర్ ఉన్నారు.

## ప్రధానమంత్రి ముద్రలోన్లు స్వర్ణకారులకు అభివృద్ధికి బాట

### ఏపీ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్

**అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**



స్వర్ణకారుల సంక్షేమానికి శ్రేయస్సుకై ఏపీ స్వర్ణకార సంఘం చేస్తున్న కృషి అభినంద నీయమని ఎమ్మెల్సీ పివీమాధవ్ ప్రశంసించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వైశాఖి జల ఉద్యానవనంలో బ్యాంకు ఆఫ్ ఇండియా 117వ వార్షికోత్సవం సందర్భంగా 117మంది స్వర్ణ కారులకు ముంజూరైన ముద్ర రుణాలు పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రధానమంత్రి మోడీ వ్యాపారులు ఎంట్రపెన్యూర్ల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ఎంతోమందికి చేయూత నిచ్చిందన్నారు. 38వ వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రా లోన్ ఇవ్వడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. విశ్వ బ్రహ్మణ ప్రముఖుడు గోడి నరసింహాచారి మాట్లాడుతూ ఏపీ స్వర్ణకారసంఘం రాష్ట్రంలో స్వర్ణకారుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎంతగానో కృషిచేస్తోందన్నారు. 152మంది స్వర్ణకారులకు రుణాలు ఇచ్చామని 150మంది స్వర్ణకారుల తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి తమకు ఎంతో ఆశ్చర్యానికి గురిచేశారన్నారు. సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ మాట్లాడుతూ మోడీ ప్రవేశపెట్టిన ముద్రా రుణాలు తమ స్వర్ణకారులకు ఎంతోగానో ప్రయోజనం కలిగిస్తున్నాయని తెలిపారు. విశాఖ నగర స్వర్ణకార సంఘం గాజువాక సంఘాలకు చెందిన 117మంది సభ్యులకు ఐదుకోట్ల ఏభై ఐదు లక్షల డెబ్బై ఐదు వేల రూపాయలు ముద్రరుణాలు పథకం ద్వారా మంజూరు చేసిన బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రుణాలు తీసుకున్న సభ్యులు సక్రమంగా చెల్లించాలని కోరారు. త్వరలో కార్పెంటర్లకు కూడా ముద్ర రుణాలు మంజూరు చేయించే దిశగా కృషిచేస్తున్నామని ప్రకటించారు. బ్యాంకు ఆఫ్ ఇండియా డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్ జెజేశ్వరరావు, కొత్తరోడ్డు బ్రాంచి మేనేజర్ బీ రామమోహనరావు, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పక్కి కొండబాబు, పీఆర్ఓ గుంటపల్లి ప్రసాద్, సలహాదారు అలమండ శ్రీను, విశాఖ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముదపాక రవి, కార్యదర్శి బ్రహ్మజీ, కోశాధికారి వి ప్రకాష్, గాజువాక స్వర్ణకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డి నానాజీ, ప్రసాద్, మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వరరావు, పెద్దలు ఆచారి కోట రమేష్, విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు రవి, గుడి చైర్మన్ ప్రసాద్ రామోజీ పెదబాబు, రామోజీ చిన్నబాబు పాల్గొన్నారు.

## సెల్ సిగ్నల్ లేక గిరిజనుల అవస్థలు



**అరకులోయ సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

అరకులోయ మండలంలో పలు పంచాయితీ పరిధిలో సెల్ సిగ్నల్ లేకపోవడం వలన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే సెల్ సిగ్నల్స్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం మండల నాయకుడు పొద్దు బాల్‌దేవ్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బస్కి, మంజగూడ గ్రామ సచివాలయాల పరిధిలో సెల్ సిగ్నల్ లేకపోవడం వల్ల గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలియజేశారు. ఇదే విషయంపై పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు విన్నతిపత్రాలు, విన్నపాలు చేసుకున్నప్పటికి ఫలితం లేకుండాపోయిందని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంతాల్లో సెల్ టవర్లును ఏర్పాట్లు చేసి సిగ్నల్ అందుబాటులో తీసుకొచ్చి సచివాలయల్లో సమస్యలు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు గోపాల్, చందర్, రాము, బస్కీ, మంజగుడా సచివాలయ పరిధి గ్రామల గిరిజనులు పాల్గొన్నారు.

## గంజాయి సాగుకు స్వస్తి పలకండి: సిఐ అశోక్ కుమార్

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలంలో అల్లూరి జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు 2021 ఆపరేషన్ పరివర్తనలో భాగంగా అక్టోబర్ నెల నుండి డిసెంబర్ నెల వరకు గూడెం కొత్తవీధి మండల పరిధిలో ఉన్నటువంటి మారుమూల గ్రామాల్లో సైతం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి సాగును ధ్వంసం చేయడం జరిగిందని జీకేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ గంజాయి సాగుకి ప్రత్యామ్నాయ పంటగా రాజ్మా విత్తనాలను మండ లంలో ప్రతి రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ కార్యక్రమం జరుగుతుందని వాణిజ్య పంటలు వేసుకుని గంజాయి పంటకు దూరంగా ఉండాలని, అదేవిధంగా యువత వేరే రాష్ట్రాల నుండి గంజాయి రవాణా చేస్తూ జీవితాలను జైలు పాలు చేసుకుంటున్నారని అన్నారు. యువత దృష్టిలో పెట్టుకుని ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.

## పెదవలసలో వైద్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



గూడెం కొత్తవీధి మండలం పెదవలస ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సుజాత ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అన్ని రికార్డులను తనిఖీ చేసి పీహెచ్‌సీలో ప్రజలకు అందుతున్న సేవలు మందుల వివరాలు, మలేరియా క్షయ కేసుల వివరాలు, కోవిడ్ వాక్సినేషన్ జరుగుతున్న తీరు, డెలివరీ కేసుల వివరాలు అన్నింటిని తనిఖీ చేయడం జరిగింది. సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని లేకపోతే తగు చర్యలు తీసుకుంటామని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడు, పి.హెచ్.సి వైద్యాధికారిణి డా.కోమలి, శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ పాల్గొన్నారు.

## మారుమూల పాఠశాలలో విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల విద్యాశాఖ అధికారి బుధవారం మారుమూల గ్రామాలైన చీడిగొంది, లక్కవరం, సాగులు కుంకుంపుడి, తీములబంధ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ చేసి రికార్డ్స్‌ని పరిశీలించడం జరిగింది. అనంతరం నాడు నేడు కార్యక్రమం విద్యార్థుల విద్యా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు పాఠశాల కచ్చితంగా హాజరుకావాలని ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది.

## రోడ్డు పనులు ప్రారంభించండి మహాప్రభో



**గూడెం కొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలంలో వంచుల పంచాయితీ పరిధిలో అడగరాపల్లి వెళ్ళు రహదారి అస్తవ్యస్తంగా తయారయింది. ఆ రహదారిలో ప్రయాణం చేయాలంటే సాహసమే అంటున్నారు. గ్రామస్తులు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వెళ్లే సమయాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రోడ్డు మంజూరు అయినప్పటికీ గుత్తేదారు పనులు చేపట్టలేదని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించడానికి గుత్తేదారుపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అరడ సత్తిబాబు, బూడిద జానకిరావు, వండలం కృష్ణ, అరడ చిన్నబ్బాయి పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో ఉద్యోగాలు ఆదివాసీలకే : జేఏసీ

**నర్సీపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ఏజెన్సీ ప్రాంతాలలో ఏకలవ్య పాఠశాలలో ఉద్యోగాలు ఆదివాసిలకే కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిని డిమాండ్ చేశారు. జికె వీధి మండలంలో గల దేవరాపల్లి పంచాయితీ సచివాలయం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మిని తన స్వగ్రామమైనా దేవరాపల్లిలో విచ్చేయడం సంతోషమని అన్నారు. సచివాలయం ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడుతూ జిఓ నెం3ని సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత రివ్యూ పిటిషన్ వేశామని డిప్యూటి సియం పీడిక రాజన్నదొరతోపాటు ఆదివాసీ ఎమ్మెల్యేలంతా ప్రక టించారు కానీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలలో టీచర్ల నియమకాల కోసం నోటిఫికేషన్ జిల్లా కలెక్టర్ విడుదల చేయగా, జిఓ నెం3 అమలు చేయకుండా నియా మకాలు చేపట్టిందుకు పాడేరు ఐటిడిఏ పిఓ ప్రయత్నిస్తున్నారని, రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా జిఓ నెం3ని అమలు చేయకుండా నియామకాలు చేయడాన్ని స్థానిక ఎమ్మెల్యేగా వ్యతిరేకించి, జిఓ నెం3 ప్రకారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో వంద శాతం ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించేటట్లు కృషి చేయాలని లేదంటే మన్యంలో ధర్నాల కు సిద్దంగా ఉన్నామని తెలియపరుస్తూ డిమాండ్ పత్రం ఎమ్మెల్యేకు అందజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల మహాసభలను జయప్రదం చేయాలి

**నర్సీపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ అలాగే 10,11 తేదీలలో అనకా పల్లిలో జరిగే మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు కామిరెడ్డి ప్రసన్న పిలుపునిచ్చారు. మహాసభను జయప్రదం చేయాలంటూ వేములపూడిలో ఆ సంఘం కార్మికులు పోస్టర్లను విడుదల చేశారు. ప్రసన్న మాట్లాడుతూ మహాసభల సందర్భంగా మొదటి రోజు భారీ ప్రదర్శన నిర్వహిస్తామని ఈ ప్రదర్శన ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ప్రారంభమవుతుందని, ఈ మహా సభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా మని, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఆల్ ఇండియా కమిటీ నాయకులు హాజరవుతారని ప్రసన్న అన్నారు. అమ్మాజీ నారాయణమ్మ సత్యవతి రమణమ్మ పాల్గొన్నారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయం

**భీమునిపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ కార్యాలయం నందు యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2022వ సంవత్సరం ప్రిలిమ్స్ పరీక్ష నందు ఉత్తీర్ణుడై, ఈ నెలలో జరుగబోవు మెయిన్స్ పరీక్షనకు బుక్స్, స్టడీ మెటీరియల్‌కు భీమిలి వాస్తవ్యులు బండారు బాల సుబ్రహ్మణ్యంనకు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ ఆర్థిక సహాయంగా రూ.10,000 అందజేశారు. ఈ సందర్భముగా బండారు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేను ఇంజినీరింగ్ చేసి అతి పేదరికంలో ఉంటూ 2019లో సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పాస్ అయ్యి ఇంటర్వ్యూ వరకు వెళ్లి సెలెక్ట్ కానందున, మరలా ఈ సం.జరుగుతున్న మెయిన్స్ పరీక్షకు వెళ్లుటకు నాకు ఆర్థిక ధన సహాయం చేసిన కలిగొట్ల శ్రీరామ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడుతూ కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్, పేదలకు ఇలాంటి ఉన్నత చదువులకు ప్రోత్సహించుటకు ముందుంటామని తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**యలమంచిలి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

యలమంచిలి జాతీయ రహదారి కొకరాపల్లి జంక్షన్ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఇన్‌స్పెక్టర్ సన్నీబాబు తెలిపారు. బుధవారం యలమంచిలి జాతీయ రహదారి కొకరాపల్లి జంక్షన్ వద్ద అనకాపల్లి నుండి తుని వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి చెందాడని, కొకరాపల్లి గ్రామపంచాయితీ వీఆర్వో ఇచ్చిన రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై సన్నీబాబు తెలిపారు.

## అంగన్వాడీలకు దక్కని చేయూత



**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

**భీమునిపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వివిధ పథకాలకు ఏదో ఒక కారణం చెప్పి లబ్ధిదారులను తగ్గించే ఆలోచనలో జగన్ సర్కార్ ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. 45 నుండి 60 ఏళ్ల లోపు ఉన్న మహిళలకు జగనన్న చేయూత పథకం ద్వారా సంవత్సరానికి రూ.18,000 ఇస్తామని చెప్పిన జగన్ సర్కార్ లబ్ధిదారులను తగ్గించే ప్రయత్నం చేస్తుందని గంటా నూక రాజు అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్ రెడ్డి ఇప్పుడు అంగన్వాడీలో పని చేస్తున్న టీచర్స్, ఆయాలు వంతయిందని చెప్పారు. నెలకు 12 వేల రూపాయలు ఆదాయం లోపు ఉండి 45 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఈ పథకానికి ఎలిజిబుల్ అని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం అన్నీ అర్హతలు ఉండి కూడా ఎందుకు అంగన్వాడీలకు చేయూత పథ కం నిలిపివేశారని గంటా నూకరాజు ప్రశ్నించారు. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, ఆస్తులు ఉన్నాయని ఇలాంటి కాకి లెక్కలు చూపించి పేద లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకా లకు పంగనామాలు పెడుతుందని ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం పెద్దలు, జిల్లా అధికారులు ప్రజల పక్షాన ఆలోచన చేయవలసిన అవసరం ఉందని అర్హత ఉన్న ఏ ఒక్క లబ్ధిదారునికి అన్యాయం జరగకూడదని గంటా నూకరాజు విజ్ఞప్తి చేశారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**భీమునిపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



కమిషనర్ ఆఫ్ పోలీస్, వైజాగ్ సిటీ, జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విశాఖపట్నం వారి ఆదేశాల ననుసరించి నాయుడు జూనియర్ కాలేజ్ తగరపువలస నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై, వాటిని కలిగి ఉంటే పడే శిక్షలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. సబ్‌స్టేషన్ ఎస్ఐ డి.పద్మావతి సిబ్బంది మధు, దేవి, కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవింద్, కాలేజ్ ఇన్‌చార్జి ఎస్.గణపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎలాంటి సమాచారమైనా టోల్ ఫ్రీ నెంబర్ 14500కి తెలియచేయవచ్చని, ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సబ్ ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణ తెలియచేశారు.

## ఘనంగా నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్

**భీమునిపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఓరల్ హెల్త్ ప్రోగ్రామ్ ( ఎన్ఓహెచ్‌పి)ను బుధవారం ఎండిఓ ఆఫీసు భీమునిపట్నం నందు టీచర్స్ ట్రైనింగ్ ఫర్ ఓరల్ హైజీన్ (నోటి పరిశుభ్రత), మంచి ఆహారపు అలవాట్లను, జిల్లా వైద్య శాఖ అధికారి డా.విజయలక్ష్మి లాంఛనంగా ప్రారం భించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఎండిఓ వెంకటరమణ, ఎంఈఓ బాలాకుమారి, ఎన్ఓ హెచ్‌పి జిల్లా సమన్వయ కర్త డా.డి.సిద్దార్థ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నోటి సంరక్షణ కార్యక్రమాలను మండలాల వారీగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిం చారు. ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్‌సిడీ ప్రోగ్రా మ్ ఆఫీసర్ డా.సమత మాట్లాడుతూ నోటి సంబంధిత వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయలకు వివరించారు. భీమునిపట్నం సీహెచ్‌సి ఎఫ్ హెచ్‌సి కౌన్సిలర్ ఆర్.సత్యవతి మాట్లాడుతూ కౌమరుల ప్రత్యేక ఆరోగ్య క్లినిక్ (యువ క్లినిక్) యొక్క సేవలను వివరించారు.డా.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను విటమిన్ ఎ,డి లోపం వలన కలిగే వ్యాధులను, అయోడిన్ ప్రాముఖ్యతను వివరించారు. సిహెచ్ సి భీమునిపట్నం సూపరింటెండెంట్ ఎన్ఓహెచ్‌పి ప్రోగ్రామ్ జిల్లా సమ న్వయ కర్త డా.డి.సిద్దార్థ దంత సంరక్షణ, నోటి పరిశుభ్రతను, నోటి ద్వారా వచ్చే వివిధ వ్యాధు లను గురించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. కమ్యూనిటీ ఆర్గనైజర్ వై.మీనాక్షి పాల్గొని సహకారం అందించారు.

## గణేష్ మండపాన్ని దర్శించుకున్న బొడ్డేపల్లి

**భీమునిపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



భీమిలి నియోజకవర్గం 4 వార్డు కాపుల దిబ్బడ పాలెంలో జనసేన బస్సు యాత్ర కాన్సెప్ట్‌తో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని జనసేన పార్టీ రాష్ట్ర డా.సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు సంద ర్శించారు. అనంతరం స్థానిక యువతతో మాట్లాడి వాళ్ళని మెచ్చుకోవడం జరిగింది. రూ.10,000 మండపం కమిటీకు అందించడం జరిగింది. భీమిలి నియోజకవర్గం నాయకులు ఈశ్వర్ రెడ్డి వేముల, దుర్గాప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యలమంచిలి సర్కిల్ పోలీస్‌స్టేషన్ సందర్శించిన పరవాడ డిఎస్‌పి



**యలమంచిలి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

బుధవారం యలమంచిలి పట్టణంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం పరవాడ డిఎస్పి శ్రీనివాసరావు సందర్శించారు. సర్కిల్ పరిధిలో వివిధ కేసులు సంబంధించి పూర్తి వివరాలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. రూరల్ ఎస్సై సన్నీ బాబు, సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉప విద్యాశాఖ అధికారి



**యలమంచిలి, సెప్టెంబర్7 ప్రభాతవార్త**

యలమంచిలి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి జి.లక్ష్మణరావు నూతనంగా ఈ డివిజన్‌కు పదవి బాధ్యతలు తీసుకొని స్థానిక శాసనసభ్యులు యు.వి.రమణమూర్తి రాజు నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ అనకాపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె.విశ్వేశ్వర రావు, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.వి.హెచ్. శాస్త్రి, స్థానిక శాసనసభ్యులను కలవడం జరిగింది.

## మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై కేసుల నమోదు



**మాధవధార, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

తాగి వాహనాన్ని నడుపుతున్న వారిపై రవాణాశాఖ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో మే 1 నుంచి నేటి వరకు 204 కేసులు నమోదు చేయడం జరిగిందని వీరిలో 42 మందికి ప్రజా సేవ శిక్షణను విధించగా మిగిలిన వారికి కోర్టు ద్వారా రూ.3,12,000లు జరిమానా విధించడం జరిగిందని మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై ప్రతిరోజు రవాణా శాఖ, పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రాజు, ఎం.వి.ఐలు రాంకుమార్, బుచ్చిరాజు, వేణుగోపాలరావు, ప్రవీణ్‌కుమార్, కెల్లా శ్రీనివాస్,ఎఎంవిఐలు, ఎంఎస్‌వి ప్రకాష్‌రావు, లలితా, శిరీష, శిరీషాదేవి పాల్గొన్నారు.

## బాలికల బిఎన్ ఎన్‌సీసీని సందర్శించిన ఎయిర్ కమోడోర్

**మాధవధార, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ఎయిర్ కమోడోర్ పి.మహేశ్వర్, వాయుసేన మెడల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్‌సీసీ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్, సికింద్రాబాద్ 2(ఆంధ్రా) బాలికల బిఎన్ ఎన్‌సీసీని బుధవారం సందర్శించారు. దీనిలో భాగంగా క్యాడెట్‌లు, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్స్, స్టాఫ్ ఆఫ్ 2 (ఆంధ్రా) గర్ల్స్ బిఎన్ ఎన్‌సిసి, విజయనగరంతో సంభాషించారు. కమాండింగ్ ఆఫీసర్ 2 (ఆంధ్రా) బాలికల బిఎన్ ఎన్‌సీసీ, విజయనగరంకు సంబంధించి కొనసాగుతున్న రాబోయే ఎన్‌సీసీ కార్యకలాపాల ప్రణాళిక, నిర్వహణ గురించి డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కు వివరించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిఎన్ ఎన్‌సీసీ తన ఇంటరాక్షన్ సందర్భంగా రాబోయే జాతీయ శిబిరం ప్రాముఖ్యత గురించి ప్రత్యేకంగా ఎన్‌సీసీ కార్యకలాపాల గురించి తెలియజేశారు. అల్యూమిని అసోసియేషన్ అతను ఎన్‌సిసి కార్యకలాపాలతో సహా అన్ని రంగాలలో రాణించేలా క్యాడెట్‌లను ప్రేరేపించారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్‌సీసీ మూడు రోజుల పర్యటనలో విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఉన్న ఎన్‌సీసీ యూనిట్లను సందర్శించారు.

## శిశు గృహ సందర్శన



**మాధవధార, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

ఆర్.అండ్.బి కూడలి వద్ద నున్న శిశు గృహ గృహంను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటేశ్వరి బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ మేరకు శిశు గృహ చిన్నారుల కనిపిస్తున్న పౌష్టికాహారాన్ని ఆమె నేరుగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు శిశు గృహ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని ఇతరులను శిశు గృహాల్లోకి అనుమతించరాదని శిశు గృహ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం పలు దస్త్రాలను ఆమె తనిఖీ చేశారు.

## 49వ వార్డులో ఇళ్ల పట్టాల పంపిణీ

**మాధవధార, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



49వ వార్డులో నవరత్నాలు సంక్షేమ పథకాలలో భాగంగా అర్హులందరికి సొంత ఇల్లు పథకం ద్వారా లబ్ధిపొందిన సచివాలయం 280రులో సత్యనగర్, సూర్యనగర్ గ్రామ పరిసరప్రాంతంలో 90 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. కార్పొరేటర్ అల్లు శంకర రావు మాట్లాడుతూ ఇటీవల వార్డులో అర్హులై సొంత ఇల్లు లబ్ధిపొందిన లబ్ధిదారులకు రాష్ట్ర నెడ్ క్యాబ్ చైర్మన్, ఉత్తర సమన్వయ కర్త కె.కె.రాజు చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేశామని కాగా సాంకేతిక కారణాలవలన కొంతమంది లబ్ధిదారులకు పట్టాలు అందించలేక పోయామని వారికి నేడు పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ అయినింటి రవికుమార్, వార్డు శివాలయం బోర్డు చైర్మన్ ఎస్.వి రమణ, మెంబరు బి.సూరి బాబు, సి.హెచ్.శ్యామల, ఎం.వెంకట లక్ష్మి, ఎన్.వెంకటలక్ష్మి కె.కిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదనపు జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**జి.మాడుగుల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



జి.మాడుగుల గెమ్మె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గెమ్మిలి అదనపు జిల్లా వైద్యాధికారి డా.లీలాప్రసాద్, జి.మాడుగుల గెమ్మిలి డాక్టర్లు, విఫ్నేష్, సోముదొర ఆరోగ్య విస్తరణ అధికార్లు నడిగట్ల ప్రకాష్, సింహాద్రి హెచ్‌కె మేనక పాల్గొన్నారు.

## ఆచార్యులను అభినందించిన డీఈవో లింగేశ్వర రెడ్డి



**నక్కపల్లి, సెప్టెంబర్7 ప్రభాతవార్త**

నక్కపల్లి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు పురస్కారం అందుకున్న సందర్భంగా మంగళవారం అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఆచార్యులను అభినందించారు. అంకితభావంతో పనిచేసి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని డిఈవో లింగేశ్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టియు జిల్లా అధ్యక్షుడు డి.గోపీనాథ్, నక్కపల్లి మండలం పిఆర్‌టియు ప్రతినిధులు టి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఎస్.రాయవరం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు సెక్షన్ పరిధిలోని దార్లపూడి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడనున్నట్లు అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్ రమణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన కొరుప్రోలులోని సెక్షన్ కార్యాలయంలో స్థానిక విలేఖరులకు ఇచ్చిన సమాచారం మేరకు ఈ నెల 9న శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్నం 2 గం.ల వరకు దార్లపూడి సబ్ స్టేషన్ మెయింటనెన్స్ నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు. దీని వలన దార్లపూడి, ఏటికొప్పాక, చెల్లాపురం, చినగుమ్ములూరు వాటర్ వర్క్స్ పేరంటాలపాలెం, కొత్తలి, మల్లిపాలెం, ములకలాపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయమేర్పడుతుందన్నారు. దార్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## వైసిపి పాలనలో గిరి ప్రాంతాల అభివృద్ధి : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



**అరకులోయ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వ పాలనలో గిరిజన ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. ఆంధ్రప్రదేశ్ టీటీడీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి బుధవారం అరకు నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన అరకు లోయకు విచ్చేశారు. ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ బాణాసంచా మేళతాళాలు, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని సాదర ఆహ్వానం పలికారు. అనంతరం స్థానిక పర్యాటక శాఖకు చెందిన పున్నమి ఇష్టా గోష్టి సమావేశ మందిరంలో అరకు పాడేరు నియోజకవర్గాలకు సంబంధించిన వైసిపి శ్రేణులు నాయకులతో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజన ప్రాంతాలు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వైసిపి అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి, ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, రాష్ట్ర జిసిసి చైర్మన్ డా.శోభాస్వాతి రాణి, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సీతారాం సుధాకర్, మాజీ మంత్రి బాలరాజు, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ బూత్ కమిటీ చైర్మన్ ఏ.ఎస్.ఆర్ జిల్లా ప్లీనరీ ఇన్‌చార్జ్ చెట్టి వినయ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ ఎం.విశ్వేశ్వరరాజు, జెడ్పీటీసీలు శెట్టి రోషిణి, చటారి జానకమ్మ, రేగం మత్స్య లింగం, కూడా బొంజు బాబు, ఎంపీపీలు శెట్టి నీలవేణి, రంజపల్లి ఉషారాణి, బాకా ఈశ్వరి, కూడా రాజు బాబు, బోర్గం వరహాలమ్మ, అరిసెల సీతమ్మ, ఆయా మండలాల మండల అధ్యక్షులు, పలు శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం మారుమూల బరడ పంచాయితీ కేంద్రంలో బరడ సెక్టార్ పరిధిలోగల అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పాంగి జయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ జయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహార విలువలు కలిగే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు సీమంతాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. 104 వైద్యాధికారిణి కిముడు గీతాంజలి 104 డీఈఓ కిముడు కృష్ణవేణి సర్పంచ్ పాంగి ఫుల్ మోతి ఎంపిటీసీ కోడనుబో మహిళా పోలీస్ కన్యాకుమారి సెక్రటరీ కేశవకుమార్ సచివాలయం ఈశ్వరమ్మ పాల్గొన్నారు.


## ప్రజాపోరు యాత్రను విజయవంతం చేద్దాం : బీజేపీ జిల్లా అధ్యక్షులు



**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

బీజేపీ ముంచంగి పుట్టు మండల అధ్యక్షులు వంతల లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ బీజేపీ ప్రజాపోరు యాత్రను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాపోరు అన్ని నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాంగి మత్స్య కొండ బాబు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాంగి రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రెయ్యాలా మత్య రాజు, వాంతినిభ సత్యనారాయణ, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వనుగు క్రరీ బాబు, ఆర్.మత్యరాజు, నారాయణ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు



**ముంచంగిపుట్టు, సెప్టెంబర్7 ప్రభాతవార్త**

మండలంలోని కరిముక్కిపుట్ పంచాయితీలో గల గిద్దుల మామిడి, గొర్రెలమెట్ట, సరసంగి గ్రామాల్లో కిలగాడ పిహెచ్‌సీ వైద్యాధికారి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. దీనిలో 58 మంది గిరిజనులు హాజరు కాగా 6గురు జ్వరాలతో బాధపడుతున్నట్టు నిర్థారించి వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది ఎంపిహెచ్‌ఈవో సుబ్రమణ్యం, ఎంపిహెచ్‌ఏ ప్రసాద్, దేవేంద్ర పాల్గొన్నారు.



సిహెచ్ అగ్రహారం వెదుళ్ళ పాలెం గ్రామాల్లో బుధవారం జరిగిన గడపగడప కార్యక్రమంలో హారతులు ఇచ్చి స్వాగతం పలికిన సర్పంచి వైకాపా నాయకులు ఆ సమయంలో ఓ చిన్నారి ఎత్తుకొని ఆశీర్వదించిన దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

## 4వ వార్డులో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

కొళాయిలు వేయాలని, కాపులుప్పాడ లో శ్మశానవాకిట ఏర్పాటు చేయాలని కోరారు. కళ్యాణమండపం నిర్మించాలని కోరారు. సమస్యలు అన్ని విన్న భీమిలీ నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో నేటికి తీరబోతున్న సమస్యలకు ప్రజలు సంతోషంతో ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు ఇంచార్జిలు, ఆయా ఆయా పదవుల్లో వున్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్క బోటు బోల్తా - మత్స్యకారుడు మృతి

7వపేజీ తరువాయి

ఎగసిపడిన సంఘటనలో రమణ వేట చేస్తున్న చెక్కల తెప్ప బోల్తాపడింది. ఈ బోల్తాపడిన సంఘటనలో రమణ నీటిలో మునిగిపోవడం వలన ఊపిరి ఆడక మృతిచెందాడు. రమణతో ఉన్న సహాయకులు నల్లోడు, బాబ్జీ ఒడ్డుకు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. అప్పటికే రమణ మృతిచెందాడు. రమణ కుమారుడు శ్రీనివాసరావు, ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీకి యుఎస్ఐబీసీ గ్లోబల్ లీడర్‌షిప్ అవార్డు

7వపేజీ తరువాయి

డైనమిక్స్. భారతదేశం, యూనైటెడ్ స్టేట్స్ మధ్య సంబంధాల్లో ప్రధాన అంశం పరస్పర అంగీకారం కావాలి, స్వేచ్ఛా వాణిజ్యం, పరస్పర ఆర్థిక వ్యవస్థలో ఏకీకరణ, ఉపయోగించబడని అవకాశాల శ్రేణికి పునాది వేసేందుకు అవసరమని గౌతమ్ అదానీ పేర్కొన్నారు. యుఎస్ఐబీసీ ఒక విశాలమైన ప్లాట్‌ఫారంను సులభతరం చేయమని కోరారు. రెండు దేశాల్లో ఒకేరకమైన పరిశ్రమల నుంచి కార్యనిర్వాహకులను క్రమపద్ధతిలో ఒకచోట చేరుతుందన్నారు. 2050 చేరుకునే నాటికి రెండు దేశాల ఆర్థిక వ్యవస్థల పరిమాణంతో విభజించేందుకు చాలా లాభాలున్నాయన్నారు. ఈ ప్లాట్ ఫారమ్‌తో బహుళ ప్రయోజనాలున్నాయన్నారు. విస్తృత వ్యాపార అభివృద్ధికి పునాది వేస్తోందన్నారు. తప్పనిసరిగా పరిష్కరించాల్సిన విధాన సవాళ్ళను నిరంతరం హైలైట్ చేస్తోందని వివరించారు.

## 2024 ఎన్నికల్లో 400 ఎంపి సీట్లు లక్ష్యం

7వపేజీ తరువాయి

ఉన్నామన్నారు. జిల్లాలో యాదవులు, తూర్పు కాపులకు స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరామన్నారు. విశాఖ నగరంలో కాలుష్యంపై దృష్టి సారించామని కాలుష్య నివారణకు అవసరమైన చర్యలు మొదలుపెడుతున్నామన్నారు. విశాఖ భూ కుంభకోణంపై టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు రెండు సిట్‌లు వేసినా వాటి నివేదికలు బైట పెట్టకపోవడం దుర్మార్గమన్నారు. రెండు పార్టీలు తమ నేతలను కాపాడుకోవడానికే ప్రాధాన్యత నిచ్చాయని, బాధితులకు మొండి చేయి చూపాయని ఆరోపించారు. భూ కబ్జాదారులను వదిలి మధ్య తరగతి వాళ్ళపై ప్రతాపం చూపిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంలో ఇరు పార్టీలు కుమ్మక్కయినట్టు స్పష్టమవుతుందన్నారు.

మళ్ళీ రూ.2వేల నోట్లు రద్దు చేస్తే వైసీపీ ప్రభుత్వం పడిపోతుంది...

దేశ వ్యాప్తంగా మళ్ళీ రెండువేల రూపాయల నోట్లను రద్దుచేస్తే ఆంధ్రప్రదేశ్‌లోని వైయస్సార్‌సీపీ ప్రభుత్వం పతనం కావడం ఖాయమని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్‌రాజు అన్నారు. రాష్ట్రంలో రెండువేల రూపాయల నోట్లు అదృశ్యం అయ్యాయని, అవి వైసీపీ నేతల వద్ద ఉన్నాయని సంచల ఆరోపణలు చేశారు. వచ్చే వినాయక చవితి తరువాత జగన్మోహన్‌రెడ్డి ఓడిపోవడం ఖయమని జోష్యం చెప్పారు. తనకు రాజకీయ జోతిష్యం తెలుసన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమన్నారు. వ్యక్తిగత నైతిక విలువలను సీఎం జగన్ చంపేశారని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీద 33 కేసులు ఉన్నాయి, తనపై ఒక్క కేసు లేదన్నారు. వైసీపీ నేత కె కె రాజు కాస్త జాగ్రత్తగా మాట్లాడితే మంచిదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి జగన్ తక్షణమే విశాఖ ప్రజలను వేధిస్తున్న 22ఏ భూ సమస్యపై స్పందించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఢిల్లీలో వందల కోట్ల లిక్కర్ కుంభకోణం జరిగితే ఆంధ్రాలో రెండు వేల కోట్లు కుంభకోణం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు మేడపాటి రవీంద్ర పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పట్టు కోల్పోయిన ప్లానింగ్

7వపేజీ తరువాయి

ఆక్రమణకి గురి అయింది. సదరు రోడ్డు, గెడ్డ పోరంబోకు స్థలం కలుపుకొని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేస్తూ అదనపు నిర్మాణం చేస్తున్నప్పటికీ ఈ నిర్మాణం పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం స్థానిక కార్పొరేటర్, అధికారులు అండదండలు ఆ బిల్డర్‌కు పుష్కలంగా ఉండటమే. దీంతో ప్రశ్నించిన వారిపై నిర్మాణదారులు చెలరేగిపోతున్నారు. కాబట్టే ఈ నిర్మాణం పై చర్యలు తీసుకునే ధైర్యం ప్లానింగ్ అధికారులు చేయలేకపోతున్నారు అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు, కార్పొరేటర్ నా చేతుల్లో ఉన్నారంటూ బిల్డర్ సవాల్ విసరటంతో కింది స్థాయి సిబ్బంది మౌనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వ స్థలాన్ని రక్షించి అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అయితే అధికారులు స్పందించి ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## చీడిగుమ్మల కాలనీలో రెవెన్యూ హెచ్చరిక నోటీసు

గొలుగొండ సెప్టెంబర్ 7, ప్రభాతవార్త



మండలంలో చీడిగుమ్మల దళిత కాలనీలో స్థలాలు అక్రమణను నిరోదించేందకు రెవెన్యూశాఖ ప్రభుత్వ స్థలంగా గుర్తించి హెచ్చరిక నోటీస్ బోర్లు బుదవారం ఏర్పాటు చేసారు. కాలనీ స్థలంగా గతంలో కేటాయించిన ఇంటి స్థలాలను ప్రవేటు వ్యక్తులు అక్రమించుకోటున్న సమాచారంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమై వెంటనే స్థలానికి ఇరువైపులా నోటీసు బోర్డు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ తాహాశీల్దార్ అనందరావు తెలిపారు. కాలనీకి చెందిన కోంత మంది అనదికారంగా స్థలాను అక్రమించినట్లు వచ్చిన సమాచారంపై విఅర్ఓ రాజు దా ్వరా పరిశీలించి వెంటనే అక్రమనలను తోలగించామన్నారు. అలాగే ప్రభుత్వ స్థలంను అక్రమణ,కట్టడాలు చేసినట్లు అయితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తు బోర్డులు సిబ్బందిచే ఏర్పాటు చేయిచామన్నారు. కాలనీ వారి ద్వారానే తమకు సమాచారం అందిదని తక్షణం స్థలం అక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టామన్నారు.

## టిడిపి నాయకుడు ఇంటిపై వైసిపి కార్యకర్తలు దాడి

గొలుగొండ సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

చీడిగుమ్మల టిడిపి గ్రామపార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవింద ఇంటిపై సర్పంచ్ వర్గీయులు దాడిచేసినట్లు గోవింద్ బార్య ధనలక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన భర్త ఇంటి దగ్గర లేని సమయంలో గ్రామ సర్పంచ్ కాపారపు చిన్నబ్బాయి తన కుటుంబ సభ్యులతో దాడికి చేయించారని అమె అన్నారు. కాలనీ భూమి కాపారపు కుటింబికులు అక్రమణ విషయంలో గోవిందే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చిరని దుర్బాషలాడుతూ దాడికి పాల్పుడ్డారారన్నారు. మనిషి ఇంటి వద్ద లేని సమయంలో తనపై తన అత్తగారిపై ఏదురు దాడిచేస్తు ఏంత చెప్పినా వినకుండా వినకూడని పదజాలాలతో మాట్లాడాలరని అమె తెలిపారు. లేనిపోని అపోహలకు పోయి తన ఇంటిపైకి దాడికి పాల్పుడిన వారిపై తగిన చర్యలు తీసుకోని తమకు రక్షణ కల్పించాలని ఫిర్యాదు దా ్వరా కోరామన్నారు. దాడికి పాల్పుడిన వారు కాపారపు నూకరాజు,కాపారపు అప్పారావు,కాపారపు చిన్నబ్బాయి,కాపారపు సునీత,కాపారపు చంటి,మంజేటి సింహచలం,రమణ,కాపారపు సత్తిబాబు ఇంటిపై దాడిచేసారని అమె తెలిపారు

## ఈ నెల 9న జాబ్‌మేళా

నర్సీపట్నం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇండిస్ట్రియల్ కష్టమైజ్డ్ స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా టెక్వినిస్ కంపెనీ ఈ నెల 9న స్థానిక విశాఖ కంచరపాలెంలో వున్న నైపుణ్యాభివృదిద్ధ జిల్లాశాఖలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంచనున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికృష్ణ చైతన్య తెలియజేశారు. ఇంటర్, డిప్లమా, ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ఆసక్తి గల వున్న యువతి యువకులు ఉదయం 9గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వున్న నైపుణ్యాభివృద్ధి జిల్లా శాఖ లో హాజారు కావాలని కోరారు. ఎంపికైన యువకులకు ఆసక్తికరమైన వేతనం వుంటుందన్నారు. ఎంపికైన వారు విశాఖలో గంభీరం ప్రాంతాల్లో జాబ్ లోకేషన్ వుంటుందన్నారు. మూడు నెలల శిక్షణ కాలంలో కూడా వేతనం ఇస్తూ ట్రైనింగ్ తర్వాత పూర్తిస్థాయిలో వేతనాలు వుంటాయన్నారు. ఇంటర్వ్యూలకు హాజారయ్యే యువత అప్‌డేటెడ్ రెస్యూమ్ మరియు సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9292553352 నెంబరులో సంప్రదించగలరని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయి తెలియజేశారు.

## టాటా 5సి ఎన్జీ ఆధారిత ట్రక్కుల ఆవిష్కరణ

అల్లిపురం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ భారతదేశపు మొట్టమొదటి సిఎన్జీతో నడిచే మీడియం హెవీ కమర్షియల్ వెహికల్ ట్రక్కును ఆవిష్కరించినట్లు టాటా మోటర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్‌వాఘ్ వెల్లడించారు. డ్రైవింగ్ సౌకర్యాన్ని, ప్రపంచ స్థాయి ఫీచర్లుతో నూతన తరం, అడ్వాన్స్డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టిందన్నారు. ప్రైమా , సిగ్నా, అల్ట్రాట్రక్కుల బెస్ట్ సెల్లింగ్ శ్రేణిని మెరుగుపరచి వృద్ధి చెందుతున్న బహుళ అప్లికేషన్ అవసరాలకు లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రెక్చర్ రంగాలకు సేవలను అందించడానికి అధునాతన ఇంటర్మీడియట్ లైట్ కమర్షియల్ వెహికల్ టిప్పర్లు, ట్రక్కుల కొ్త సిరీస్ కూడా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇవి తాకిడి తగ్గించే వ్యవస్థ లేన్ డిపార్చర్ వార్నింగ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, డ్రైవర్ అలర్టు, టైర్ ప్రెజర్ మానిటరింగ్ను అందిస్తాయని చెప్పారు.

## గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన

### వసతి గృహాల్లో నాణ్యమైన మెను ఖచ్చితంగా అమలు చేయాలి

### గిరిజన సంక్షేమ ఆశ్రమ, జెడ్పీ హైస్కూల్‌ల్లో ఆకస్మికంగా తనిఖీలు

### గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు



పాడేరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: పాడేరు గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు ముంచంగిపుట్టు మండలంలో మారు మూల గ్రామాల్లో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న జోలాపుట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా జోలాపుట్టు ఆశ్రమ హైస్కూల్‌ను,జోలాపట్టు జెడ్పీ ఉన్నత పాఠశాలను,లబ్బూరు గిరిజనసంక్షేమ ఆశ్రమోన్నతి పాఠశాలను,పనసపుట్టు బాలికల ఆశ్రమ పాఠశాలను,ముంచంగిపుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా డిడి కొండలరావు తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థులు అమలు చేస్తున్న మెనూపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అలాగే వసతి గృహాలకు సంబందించిన వంటలు వండే గదిని పరిశీలించి అక్కడ మెనూ కు సంబందించిన వంటలు వండుతున్నారో లేదా అనేది డిడి స్వయంగా పరిశీలించారు.అలాగే ఆయా పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాబోధనపై అడిగితెలుసు కున్నారు.అలాగే విద్యార్థులతో డిడి మాట్లాడుతూ మెనూ సక్రమంగా పెడుతున్నారా లేదా అనే దానిపై ఆరా తీసారు.విద్యార్థుల విద్యానైపుణ్యతపై డిడి అడిగి తెలుసు కున్నారు.అలాగే వసతి గృహాల నిర్వాహణకు సంబందించిన రికార్డులు నిర్వాహణ ఎలా ఉందో రికార్డులను పరిశీలించారు.విద్యార్థుల హాజరుశాతాన్ని రికార్డులను పరిశీలించారు.పాఠశాలలకు రాకుండా డ్రాపౌట్ అయిన విద్యార్థులను రెండు రోజుల్లో పాఠశాలలకు వచ్చేలా ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని డిడి కొండలరాజు ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలని అలాగే నాణ్యమైన మెనూ పెట్టాలని ఎందులో నాణ్యత లోపించినా శాఖాపరమైనచర్యలు తీసుకుంటానని డిడి హెచ్చరించారు.పాడేరు గిరిజనసంక్షేమశాఖఉపసంచాలకులు కొండలరావు ఆకస్మిక తనిఖీలపై ఆశ్రమ పాఠశాలలు నిర్వాహకులు కొంత అలజడి మొదలయింది.డిడి కొండలరావు సుడిగాలి పర్యటనలు భవిష్యత్‌లో అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఉంటాయని నాణ్యమైన విద్యలో,నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించడటంలో రాజీలేదని ఎక్కడైనా నిర్వాహణ లోపం అయితే చర్యలు వారిపై తప్పవని డిడి కొండలరావు స్పష్టం చేసారు.

## 200 విద్యుత్‌ను వినియోగించిన ఎస్టీ, ఎస్సీ

### వినియోగదారుల ఆధార్ అప్డీషన్ చేయాలి

### విద్యుత్ శాఖ విశాఖ ఎస్ఈ మహీంద్ర సిబ్బందికి ఆదేశాలు



పాడేరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త: ఎస్టీ ఆధార్ అప్డీషన్ ఎవరైతే 200 యూనిట్లు లోపు విద్యుత్ వినియోగం నెలకు చేస్తున్న వంటి ఎస్టీ/ఎస్సీ వినియోగదారులు ఎవరైతే ఆధార్ అప్డీషన్ చేసుకోలేదో వారందర దగ్గరకు వెళ్లి ఆధార్‌కార్డు కలెక్ట్ చేసి ఆధార్ అప్డీషన్ చేయవలసిందిగా ట్రాన్స్‌కో సిబ్బందిని విశాఖపట్నం ట్రాన్స్‌కో సర్కిల్ సూపరింటెండెంట్ ఎల్.మహీంద్రనాథ్ ఆదేశించారు.బుధవారం పాడేరు డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ సిబ్బందితో ఎస్ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులుచెల్లించేలా వారిలో అవగాహనకల్పించాలన్నారు.విద్యుత్ సిబ్బంది విధి నిర్వాహణలో ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఈమహీంధ్రనాథ్ సూచించారు.ఈ సమావేశంలో జోన్-2 ఈఈ కె.సత్యనారాయణ,పాడేరు ఈఈ కె.మల్లిఖార్జునరావు, పాడేరు డిప్యూటీ ఈఈ డి.భాస్కరరావు,జోన్-1 డిప్యూటీ ఈఈ వి.మహేశ్వరరెడ్డి,పాడేరు ఎఈ వి.ప్రభాకర్‌రావు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.అంతకు ముందు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయాన్ని ఎస్ఈ మహీంద్ర సందర్శి ంచారు.ఈ సందర్భంగా ఎస్ఈ పేరిట ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసారు.అనంతరం విద్యుత్ శాఖ డిఈఈ భాస్కర్‌రావు,ఎఈ ప్రభాకర్‌రావు,ఆలయ కమిటీ ప్రతినిధి కొట్టగుల్లి రామారావు ఎస్ఈ మహీంద్రకు అమ్మవారి చిత్రపటాని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## జలజీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన



నక్కపల్లి,సెప్టె ంబర్7,ప్రభాతవార్త: మండలంలోని రాజయ్యపేట శివారు బోయపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా మంజూరైన జల్ జీవన్ మిషన్ పనులకు సర్పంచ్ పిక్కి అప్పలనర్స బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే ప్రతీ ఒక్క ఇంటికి కొళాయిల ద్వారా మంచినీరు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండలరావు,పిక్కి కామేశ్వర్రావు, బొంది జగన్నాథం, మాజీ ఉపసర్పంచ్ నూకరాజు, పిక్కి చినతాత ఉన్నారు.

## ఆకేటిని అభినందించిన ఎమ్మెల్యే బాబూరావు



నక్కపల్లి,సెప్టె ంబర్7,ప్రభాతవార్త: న్యాయంపూడి ఎంపిటిసి ఆకేటి గోవిందరావు చొరవతో ఎన్ఆర్ఐల సహకారంతో సిహెచ్‌బి అగ్రహారంలో మంచినీటి సమస్యను తీర్చినందుకు ఆ ఎంపిటిసి ఆకేటి గోవిందరావును శాసన సభ్యులు గొల్ల బాబూరావు, అభినందించారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సిహెచ్‌బి అగ్రహారం గ్రామానికి వచ్చిన ఆయన ఆకేటి గోవిందరావు స్వయం కృషితో ఎన్ఆర్ఐలు అందించిన సహకారంతో ఏర్పాటు చేసిన చేతి పంపును ఎమ్మెల్యే బాబూరావు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత ్నం, సర్పంచ్ వెదుర్ల వరలక్ష్మి, మాజీ సర్పంచ్ వెదుర్ల పాపారావు, వైకాపా నాయకులు శీరం నర్సి ంహామూర్తి, గోర్ల బాబూరావుతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.



మండలంలోని వీవర్స్‌కాలనీలో ఏర్పాటుచేసిన పోషకాహార మహోత్సవ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందజేస్తున్న ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అల్లాడ కొండబాబు, దుర్గారాణిలు ఉన్న దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త)

## 281వ రోజుకుచేరిన మత్స్యకార దీక్షలు



నక్కపల్లి,సెప్టె ంబర్7,ప్రభాతవార్త: హెటిరో వ్యర్థజలాలను సముద్రంలోకి విడిచి పెట్టేందుకు వేసే పైపులైన్లు విషయాన్ని ఉపసంహరించుకొని మత్స్య సంపదను కాపాడాలని కోరుతూ చేపట్టిన శాంతియుత ధరా ్న బుధవారం నాటికి 281 రోజులకు చేరుకుంది. ఇన్ని రోజులుగా శాంతియుత ధర్నా చేస్తున్నప్పటికీ, ఏమాత్రం కూడా పట్టించుకోకుండా జిల్లా అధికారులు ఉండటం దారుణమని మత్స్యకార యువనాయకుడు పికి ్క స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు మత్స్యకారులు ఉన్నారు.

## చిలకపేటలో భారీ అన్నసంతర్పణ



విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

వినాయక నవరాత్రులను పురస్కరించుకొని సీకేపీ లోకల్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం 39వ వార్డు పరిధి, చిలకపేటలో భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రముఖ పాత్రికేయులు పి.రామకృష్ణ ప్రారంభించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సాధిక్, సీకేపీ లోకల్ బాయ్స్ అసోసియేషన్ రవి, నూకరాజు, మున్నా, గణేష్, కార్తీక్, నవీన్, సంజయ్, గణేష్, ప్రేమ్, దాసు, సాయి, వెంకీనాయుడు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## చందన అలంకరణలో స్వయంభు



చోడవరం సెప్టెంబరు 7 ప్రభాతవార్త

చోడవరంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం స్వామివారు చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు కొరమందు చలపతి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనేక మంది భక్తులు స్వామివారి దర్శించుకుని పెద్ద ప్రసాదాలు స్వీకరించారు.

## గేదెకు శాస్త్ర చికిత్స

మాడుగుల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నెలలు నిండిన ఒక గేదె ప్రస్తుతానికి ఇబ్బంది పడుతుండగా శాస్త్ర చికిత్స చేసి పెయ్యని సురక్షితంగా బయటికి తీశారు. మాడుగుల సెయింట్ ఆన్స్ ట్రస్ట్ కు చెందిన నెలలో నిండిన గేదె ప్రస్తుతానికి ఇబ్బంది పడుతుండగా సంబంధించిన సిబ్బంది మాడుగుల ప్రాంతీయ పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వీ చిట్టి నాయుడుని సంప్రదించగా శాస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. వెంటనే కావలసిన ఏర్పాట్లు చేసి కేజే పురం కింతలి పశు వైద్య అధికారులను పిలిపించి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. పెయ్యని సురక్షితంగా బయటికి తీశారు. దీంతో సెయింట్ ఆన్స్ సిబ్బంది ఏడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజే పురం, కింతలి బస్సు వైద్య అధికారులు డాక్టర్ గణేష్ మణి లక్ష్మణ్ ఆ శాఖ సహాయకులు రిషికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడల పౌష్టికాహార వారోత్సవాలు

మాడుగుల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



1వ తేదీ నుంచి ప్రారంభమైన పౌష్టికాహార వారోత్సవాలు మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో వాడు వాడకా నిర్వహిస్తున్నారు. సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో మాడుగుల చీడికాడ మండలంలో గల అన్ని అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం గురించి వివరిస్తున్నారు దానిలో భాగంగా బుధవారం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గురించి వివరిస్తూ అవి సక్రమంగా అందుకుంటున్నారా లేదా అనే విషయంపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు నారాయణమ్మ అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## అన్న దానానికి పైలా విరాళం



మాడుగుల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

చీడికాడ మండలం తురువోలులో గణేష్ ఉత్సవాలు సందర్భంగా స్థానిక యువత ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పుష్పమాలను సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న పైలా యువతను ప్రశంసించి ఐదు వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక యువకులు పైలా ప్రసాదరావును సత్కరించారు. తెలుగుదేశం నాయకులు రెడ్డి సన్యాసినాయుడు. ఎంపీటీసీ బీల కోటిబాబు, పాత్రుని సురేష్, రెడ్డి రాము, బొడ్డు శ్రీరామ్మూర్తి, చెట్టుపల్లి సర్పంచ్ గొర్లి గణేష్, బండారు తాతబాబు, పైలా యువసేన ప్రతినిధి దొగ్గా బలరాం, పైలా సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల బాధ్యతను చేపట్టిన ఉప ముఖ్యమంత్రి బూడి

మాడుగుల సెప్టెంబరు 7 ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతను చేపట్టారు. బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలో గల సచివాలయ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించేందుకు ఇద్దరు మంత్రులకు బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి పట్టణ నగర ప్రాంతాల్లో గల సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతను మంత్రి ఆదిమూలపు సురేష్ బాబుకు అప్పగించగా, ఇక గ్రామీణ సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడుకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపై ఎంతో నమ్మకంతో సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతను అప్పగించారని చెప్పారు. ముఖ్యమంత్రి ఏ ఆశయంతో అయితే గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేశారో ఆ ఆశయాలు నెరవేరే విధంగా వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తామని చెప్పారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గల 11162 గ్రామ సచివాలయాలు, 1,92, 846 మంది వాలంటీర్లు ఉప ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉంటారు.

## ఘనంగా అష్టోత్తర శతకలశ పూజ

చోడవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

చోడవరం మండలంలోని పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో వెంచేసియున్న శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో 131వ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుదవారం స్వామి వారికి అష్టోత్తర శత కలశముల (108)కు పూజాదికాలు, అనంతరం స్వామి వారికి 108 కలశములతో అభిషేకం నిర్వహించారు. ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు, గణపతి మాలధారణ స్వాములచే సామూహికంగా ప్రత్యేక అభిషేకములు, లక్ష్మి గణపతి హెూమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల నారాయణ సదనంలో ప్రతీ రోజూ అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చోడవరం చుట్టు పక్కల గ్రామాలు, విశాఖ, హైదరాబాద్, బెంగులూరు వంటి పట్టణాలు నుండే కాక దేశ విదేశాలు నుండి కూడా భక్తులు, బంధువులు తరలి వస్తారని చైర్మన్ తెలిపారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బి.జె.వై.ఎం డిమాండ్



చోడవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,40,000 ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబు క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులు, విద్యార్థుల ఓట్లతో గద్దెనెక్కిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చెపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా ఆ యొహామీని నెరవేర్చకపోవడం నిరుద్యోగ యువతీ, యువకులను విద్యార్థులను మోసం చేశారని బిజెపి మండిపడింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల నలభై వేల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలి.మెగా డిఎస్సి ప్రకటించాలి. జిల్లాలో ఉన్న కంపెనీలో అన్ని పోస్టుల్లో స్థానికులకు పెద్ద పీఠ వేసి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.కేంద్రం ఇస్తున్న సబ్సిడీ లోన్లను బ్యాంకుల వారు ఇబ్బంది పెట్టకుండా త్వరితగతిన చూడాలనీ కోరుతున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా అనకాపల్లి జిల్లాసెక్రటరీ ముత్యాలనాయుడు చోడవరం మండలం ప్రధాన సెక్రటరీ భాస్కరరావు, పోతాల శ్రీను, ప్రసాద్, జనార్దన్ పాల్గొన్నారు.

## బాబుతో భేటీ అయిన చోడవరం దేశం నాయకులు

చోడవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎంఎస్ రాజు నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్య బాబు బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని తన నివాసంలో కలుసుకున్నారు. చోడవరం నియోజకవర్గంలో నెలకొన్న తెలుగు దేశం పార్టీ పరిస్థితినీ వివరించారు. నియోజవర్గ సమస్యలను బాబు దృష్టికి తీసుకువెళ్లారు. బాబు మాట్లాడుతూ రానున్నవి మంచి రోజులని చోడవరంలో తెలుగుదేశం పార్టీ జెండా సూచించారు.

## చోడవరంలో పోషకాహార వారోత్సవాలు

చోడవరం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషకాహార వారోత్సవాలలో భాగంగా బుధవారం రావికమతం ప్రాజెక్టు పరిధిలో గల చోడవరం మండలం వెంకయ్య గారి పేటలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. సిడిపిఓ పి ఉషారాణి పోషకాహార వారోత్సవాల ప్రాముఖ్యతను తల్లులకు వివరించారు. సూపర్‌వైజర్ ఏ.అనిత, సెక్టార్ పరిధిలో గల తల్లులు, అంగన్వాడి పాల్గొన్నారు.

## మాడుగులలో పౌష్టికాహార వారోత్సవాలు

మాడుగుల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార వారోత్సవాలు భాగంగా బుధవారం మాడుగుల మండలంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఎ.వీరానారా యణ గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహరం గురించి సిడిపిఓ శ్రీదేవి వివరించారు. సూపర్‌వైజర్ నారాయణమ్మ అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

## అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదు : దారెల సర్పంచ్

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల సర్వసభ్య సమావేశంలో దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మండల పరిధిలోని 16 ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు లేరని విద్య వ్యవస్థ ఏ విధంగా మెరుగు పడుతుందని కనీసం ప్రభుత్వం స్పందించి విద్య వాలంటీర్లనైనా నియమించండని, గ్రామాలలో మంచినీటి సమస్య, రోడ్డు సీసీ రోడ్లు మంజూరు చేయాలని గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, విద్యార్థులకు యూనిఫారాలు కుట్టించు కోవడానికి ప్రభుత్వం డబ్బులు చెల్లించాలని వీటిపై కాసేపు జనరల్ బాడీ మీటింగ్‌లో రసాభాస జరిగిందన్నారు. సర్పంచ్ వనుగు లక్ష్మణ్ సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



ముంచంగిపుట్టు, సెప్టెంబర్7 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, లక్ష్మీపురం పంచాయితీ కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అమృత హాస్పిటల్, విశాఖపట్నం కంటి ఆస్పత్రి, ముంచంగిపుట్టు సిహెచ్‌సి, పీహెచ్‌సీతో లబ్బూరు పిహెచ్‌సి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి లక్ష్మీపురం పంచాయితీలో చుట్టుపక్కల గ్రామాల నుండి సుమారుగా 500 మంది గిరిజన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని, అదేవిధంగా వైద్య శిబిరానికి వచ్చిన గిరిజనులకు ఉచితంగా ఆహారం పంపిణీ చేయడం జరిగిందని జి.మాడుగుల సర్కిల్ సిఐ సత్యనారాయణ తెలిపారు. ముంచంగిపుట్టు ఎస్ఐ కె.రవీంద్ర, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, వైద్యాధికారి చంద్రశేఖర్, గిరిజనులు పాల్గొన్నారు.

## పాఠశాల వస్తే గృహాలను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలంలోని జోలపుట్టు పనసపుట్టు లబ్బూరు మండల కేంద్రంలోని బాయ్స్ వన్ పాఠశాల వస్తే గృహాలను బుధవారం పాడేరు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాల వసతి గృహాలలో రికార్డులతో పాటు విద్యార్థులకు అందిస్తున్న మెనూను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో చర్చించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. వస్తి గృహ నిర్వాహకులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవజాత శిశువుల సంరక్షణ కేంద్రానికి మరమ్మత్తులు చేయించండి : కలెక్టర్

పాడేరు, సెప్టెంబర్7 ప్రభాతవార్త



పాడేరు జిల్లా ప్రధాన కేంద్ర ఆసుపత్రిలో గల నవజాత శిశు సంరక్షణ కేంద్రం మరమ్మత్తులు వెంటనే చేయించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్ర ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకోవాలని, ఖాళీ సిలిండర్లను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీసారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. టాయి లెట్స్ డ్రైనేజీ వ్యవస్థ బాగులేనందున వెంటనే తగు మరమ్మత్తులు చేయించాలని ఎపిఎం ఎస్ఐ డిపి అధికారులను ఆదేశించారు. ప్రతి కేసు ఆరోగ్యశ్రీ కింద నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేసిన కలెక్టర్ ఆరోగ్యశ్రీ లేని వారి వివరాలు అందజేస్తే అర్హతల మేరకు వారికి ఆరోగ్యశ్రీ కార్డు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న డాక్ట ర్లు, స్పెషలిస్ట్ డాక్టర్ల, వైద్య సిబ్బంది వివరాలు అందిస్తే ఖాళీల భర్తీకి తగు చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం బ్లడ్ బ్యాంకును సందర్శించిన కలెక్టర్ బ్లడ్ బ్యాంకులో అవసరమైన ఎక్విప్మెంట్, రక్త నిల్వలకు లైసెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపించటం జరిగిందని, డిల్లీ స్థాయి లో లైసెన్సు కోసం పరిశీలించాలని సూచించారు. బ్లడ్ బ్యాంకు కేంద్రంలో కుడా టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆసుపత్రి పర్యవేక్షకులు డా.శంకర్ ప్రసాద్, స్పెసలిస్ట్ డా.సాయి, గైనకాలజిస్ట్ డా.శ్రీలత ఉన్నారు.

## ఏకలవ్య పాఠశాలల సిబ్బంది నియామకాలకు జారీ చేసిన జనరల్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

### షెడ్యుల్డ్ ప్రాంతాల ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి

పాడేరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



ఏకలవ్య పాఠశాలల సిబ్బంది నియామకాలకు జారీ చేసిన జనరల్ నోటిఫికేషన్ రద్దు చేయాలని షెడ్యూల్డ్ ప్రాంతాల ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని స్థానిక ఆదివాసి నిరుద్యోగులతో భర్తీ చేయాలని ఎపి ఆదివాసి జేఏసీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసి సంఘాల డిమాండ్ చేశాయి. పాడేరు ఐటీడీఏ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 118 మంది బోధన సిబ్బందిని భర్తీ చేయడానికి జనరల్ నోటిఫికేషన్ జారీ చేసారు. జీవో నెంబర్ 3 రద్దు సాకుగా చూపి స్థానిక షెడ్యూల్ తెగలకు ఉద్యోగ ఉపాధి దూరం చేయడానికి, ఆదివాసి యువతకు దక్కవలసిన ఉద్యోగాలను నాన్ ట్రైబల్స్‌కు కట్టబెట్టడానికి ఉద్దేశించిన జనరల్ నోటిఫికేషన్ రద్దుచేయాలని, ఆ ఉద్యోగాలను స్థానిక ఆదివాసి నిరుద్యోగ యువతతో భర్తీ చేయాలని బుధవారం పాడేరు గిరిజన భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆదివాసి సంఘాలు డిమాండ్ చేశాయి. జీవో నెంబర్ 3 రద్దుపై రివ్యూ పిటిషన్ వేసామని, దానికి ఏవిధమైన విఘాతం కలుగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర గత నెల పాడేరులో జరిగిన ప్రపంచ ఆదివాసి దినం వేడుకలులో ప్రకటించార న్నారు. ఈ సమావేశంలో జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, జేఏసీ ముఖ్య సలహాదారులు సోనయి గంగారాజు, సిహెచ్.శ్రీనివాసు పడాల్, సుర్ల అప్పారావు(బిఎస్పీ) ఎ.ఆనంద్ (ఏబివిపి), కె.కిషోర్ (జిఎస్‌యు) బి.సుమన్ (జిఎస్‌యు) పి.చిన్నారావు (ఎస్ఎఫ్ఐ) ఎ.మహేష్ (ఏబివిపి), బి.మాధవరావు (జిఎస్‌యు), పి.సింహాద్రి, పి.రామారావు, కె.ప్రభాకర్, వి.నానిబాబు, వెంకట్, సూరిబాబు, కిరశాని జగదీష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన ఎస్టీ కమీషన్ మెంబర్ లిల్లీ సురేష్

పాడేరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్‌ని విజయవాడ రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యురాలు జంప రంగి లిల్లీ సురేష్ కొర్రా రామలక్ష్మి మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ అటవీ హక్కు చట్టం 2005 ప్రకారం అటవీ భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీలకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఏళ్లుగా భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులు డి-పట్టాలు మంజూరు చేయాలని అటవీ ప్రాంతంలో నివసిస్తున్న చెంచు పివిటిజిలందరికి ఇంటి స్థలాల మంజూరు చేయాలని షెడ్యూల్ ప్రాంతంలో జీవో నెంబర్.3ని సమర్థవంతంగా అమలు చేయలని షెడ్యూల్ ప్రాంతంలో అక్రమణదారులు, భూమి కొనుగోలు దారులపై చర్యలు ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి అన్ని ప్రభుత్వ శాఖలలో ఎస్టీ బ్యాక్ లాక్ ఖాళీలను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కి వినతి పత్రం అందజేసినట్లు ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమీషన్ మెంబర్ జంపరంగి లిల్లీ సురేష్ కుమార్ సభ్యులు వినతిపత్రం అందజేశారు.

## వాడివేడిగా మండల సర్వసభ్య సమావేశం

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



మండల స్థాయి అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశమందిరంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. శాఖల వారీగా మండల స్థాయి అధికారులు జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం పథకాలపై అధికారులు పర్యవేక్షణ కొరవడడం, ముఖ్యంగా ఇంజనీరింగ్ అధికారులు మండల కేంద్రంలో అందుబాటులో ఉండకపోవడంపై సభ్యులు ప్రశ్నలు సంధించారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు నిత్యం మండల కేంద్రంలో అందుబాటులో ఉంటూ జవాబుదారితనంగా విధులు నిర్వహించాలని, సర్వసభ్యకు గైర్హాజరు అయిన అధికారులపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని అనంతరం పలు అంశాలపై సభలో సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు శాఖల వారీగా జరుగుతున్న అభి వృద్ధి పనులను కచ్చితంగా స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలకు తెలియజేయాలన్నారు. వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, ఎంపీడీవో ఏవివి కుమార్, తహశీల్దార్ నర్సమ్మ, ఎం.ఈ.వో చెల్లయ్య, ఏవో మోహన్‌రావు, జీసీసీ మేనేజర్ మోహన్, వెలుగు ఏపీఎం దేవమంగ సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## ఘనంగా పొలంలో గిరిజన సంస్కృతి



పాడేరు. సెప్టెంబర్7.ప్రభాతవార్త

బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు పొలంలో గిరిజన సం స్కృతి ప్రకారం పొలం ఊడ్చి 20 రోజులు తరువాత చెత్త పట్టకుండా చేసే జోడ్డల పండగ సందర్భంగా మంగ, చిడ్డి, జంతెరిగి, కాసిమ్ కొమ్మ వేచి గ్రామదేవత శంకుదేవుడు పూజలు చేసిన అక్షింతాలు జోడ్డల కొమ్మలు వేసి పూజ చేయడం జరిగింది.

## పోస్ట్ ఆఫీసర్స్‌కి సన్మానం

పాడేరు, సెప్టెంబర్7, ప్రభాతవార్త



వాసవి వారోత్సవాలు సందర్భంగా వాసవి క్లబ్ పాడేరు హిల్స్ అండ్ వనిత మోదమాంబ వారి ఆధ్వర్యంలో వాసవి న్యూస్ బుక్స్ ఇస్తున్న పోస్ట్ మాన్‌కి చిరు సత్కారంతోపాటు పదిమంది పోస్ట్ ఆఫీసర్స్‌కి శాలువాతో సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. గవర్నర్ శ్రీనాథ్ శ్రీను శిరీష ఐపిసి ఉప్పల వెంకటరత్నం, ఐపీసీ పుట్ట నానాజీ ఫాస్ట్ ప్రెసిడెంట్ ఎస్.రాజు వనిత ప్రెసిడెంట్ పుట్టా శ్రీదేవి వారి ఆధ్వర్యంలో జరిగింది. మురళి, ఎస్.గిరిష్, పి.త్రిపురావు, ఎస్.మురళి, ఎస్. సుల్తాన్, బి.కోటేశ్వరరావు, రామశ్రావణ్‌కుమార్, పి.శ్రీను, బి.అప్పారావు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ఉన్నది వైసిపి ఒక్కటే : ఎమ్మెల్యే



అరకులోయ, సెప్టెంబర్7, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఒకే ఒక్క పార్టీ అని అదే వైఎస్సార్ సీపీ అని, 2024లో కూడా అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ వైసీపీ జెండాను రెపరెపలాడిద్దామని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు. అరకు నియోజకవర్గాల్లో వైఎస్ఆర్ సీపీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీలు, ముఖ్యనాయకులతో అరకులో సమావేశం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, విశాఖ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ముఖ్యఅతిథులుగా హాజరైన ఈ సమావేశంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు విశేష ఆదరణ లభిస్తోందని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని ఎక్కడా చెక్కుచెదరలేదని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్‌సీపీ అభ్యర్థి, బ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

ఎస్.రాయవరం. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని ఉన్న భూముల రీ సర్వేకు స్థానిక రైతులు సహకరించాలని తహశీల్దార్ శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలో జరిగిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఆయన స్థానిక రైతులతో మాట్లాడుతూ భూముల రీ సర్వే వల్ల ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రతి ఒక్క రైతుల సమాచారంతో పాటు ఎటువంటి పొరపాట్లు లేని భూమి వివరాలు పొందవచ్చని తెలిపారు. ఈ సర్వే వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఆయన తెలిపారు. మండలంలోని 4 బృందాలు ఈ సర్వే కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ



ఎస్.రాయవరం. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని సైతార్ పేట, ఎస్సీ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు భూమి పూజ చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సహాయంతో సమరసతా సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి బుధవారం నాడు శంకు స్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాంత కార్యవర్గ సభ్యులు ఏవి రెడ్డి నాయుడు మాట్లాడుతూ సమరసత సేవ ఫౌండేషన్ ద్వారా గత మూడు సంవత్సరాల క్రితమే టిటిడి ఆర్థిక సహాయంతో 502 దేవాలయాలు ఎస్సీ, ఎస్టీ, మత్స్యకార గ్రామాల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణం చేయడం జరిగిందని, రెండవ దశలో భాగంగా 1342 దేవాలయాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం చేపట్టేందుకు అనుమతి రావడంతో నేటి నుండి భూమి పూజ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దు సాయిరాం మాట్లాడుతూ ఈ దేవాలయాల నిర్మాణం అదే దళిత కాలనీలో కమిటీలు ఏర్పాటు చేసి సంఘం రిజిస్ట్రేషన్ చేసి వారిచే ఎకౌంటు ఓపెన్ చేసి వారి అకౌంట్లోనే డబ్బులు జమ చేస్తూ ఖర్చులు తగ్గ బిల్లులు అందజేస్తూ ఉంటే దశలవారీగా గుడికి ఖర్చు పెట్టే పది లక్షలు వేయటం జరుగుతుందని అన్నారు. అనంతరం ఈ భూమి పూజలో పాల్గొన్న చింతాడ శ్రీనివాసరావు దంపతులు ఆలయ నిర్మాణ నిమిత్తం లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. మహిళా కన్వీనర్ లలిత, ఉత్తరాంధ్ర జోనల్ ప్రచారక్ గంగాధర్, శ్రీరాములు, సూరిబాబు, శ్రీను, గ్రామ పెద్దలు అప్పలస్వామి నాయుడు, కోటి బాబు, దేవాలయ కమిటీ వారు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకుడు అంకంరెడ్డి జమీలు ఇకలేరు

### మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచిన జమీలు -దిగ్భ్రాంతిలో నాతవరం మండలం

విశాఖపట్నం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ప్రజా సేవకుడు అంకంరెడ్డి జమీలు ఇకలేరు. మూడు రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం తుదిశ్వాస విడిచారు. నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత, డిసిసిబి డైరెక్టర్ అంకంరెడ్డి జమీలు మూడు రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. జమీలు ఆరోగ్యంగా తిరిగి వస్తారని భావించిన మండల ప్రజానీకానికి ఆయన లేరన్న వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు. ఆదివారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో విశాఖలోని ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మృతి చెందారు. ఒక దశలో మంగళవారం రాత్రి శరీరంలో మార్పుల బట్టి బుధవారం ఉదయం శస్త్ర చికిత్స చేయాలనే ఆలోచన చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆయన పార్థవదేహాన్ని స్వస్థలమైన నాతవరం తరలించేందుకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేస్ ఏర్పాటు చేస్తున్నారు. అమెరికాలో ఉన్న ఆయన కుమారుడు రావడంతో గురువారం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు.

## బాల్య వివాహాలు దృష్టికి వస్తే 100కి సమాచారం అందించాలి

చింతపల్లి(నర్సీపట్నం) సెప్టెంబర్7 ప్రభాతవార్త

బాల్య వివాహాలు దృష్టికి వస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ హెల్ప్ లైన్ 100 కు సమాచారం అందించాలని సీడ్ సంస్థ కార్యదర్శి వి.సన్యాసి రాజు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు తహశీల్దార్ ప్రసాద్ అధ్యక్షతన మండల స్థాయి చైల్డ్ లైన్ అడ్వైజరీ బోర్డ్ మండల స్థాయి బాల్యవివాహాల నిరోధక కమిటీ సమావేశము సీడ్-చైల్డ్ లైన్ బృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి బాల్యవివాహాల నిరోధక కమిటీ, చైల్డ్ లైన్ అడ్వైజరీ బోర్డ్ యొక్క ప్రాముఖ్యత, గ్రామీణ స్థాయిలో కమిటీల ఏర్పాటు, విధులు మరియు బాధ్యతలు బాలల సంరక్షణ, మండల స్థాయిలో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు వంటి వాటిపై చర్చించారు. అనంతరం తహశీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని బాల్య వివాహాలు నిర్మూలనకు గ్రామీణ స్థాయి నుండి వాలంటరీ,పంచాయతీ కార్యదర్శిలను సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్ఐ మహమ్మద్ షరీఫ్ ఆలీ మాట్లాడుతూ మైనర్ బాలికను వివాహం చేసుకుంటే అది చట్ట రీత్యా నేరమని, అందుకు రెండేళ్లు జైలు శిక్ష రూ.1 లక్ష జరమానా విదించబడుతుందన్నారు. మైనర్ బాలికలను లైంగిక వేధింపులకు గురిచేసే వారిపై పోక్సో చట్టం ప్రకారం చర్య తీసుకోబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సహాయ సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, మాతా శిశు సంక్షేమ శాఖ ప్రోజెక్టు అధికారిణి రమ్య, ఎపి వివిపి వైద్యాధికారి మహేష్, వెలుగు ఎపిఎమ్ నాయుడు,జిల్లా కో ఆర్డినేటర్ చైల్డ్ లైన్ 1098 జి డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## గంజాయి వాహనాలకు వేలంపాట

నర్సీపట్నం, సెప్టెంబర్7 ప్రభాతవార్త

నర్సీపట్నం ఎస్‌ఈబి స్టేషన్లో గతంలో గంజాయితో పట్టుబడిన వాహనాలను అనకాపల్లి జిల్లా అసిస్టెంట్ సూపరింటెండెంట్ జె. రవికుమార్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో 18 ద్విచక్ర వాహనాలు ఒక కారు వేలం పాట నిర్వహించగా 3.89 లక్షలు ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. దిండుతో వాహనాలు దక్కించు కోవడానికి అధికంగా తరలివచ్చారు. వేలం పాట నిర్వహణలో ఎస్‌ఈబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస రావు, సబ్ ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్ రాజు, సైరాబి, శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్కింగ్ చేసిన బైకులే టార్గెట్

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ నగరంలోని హార్బర్ సబ్ డివిజన్, సౌత్ సబ్ డివిజన్ పరిధిలలో పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాలను దొంగిలించిన ముఠాను క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రైమ్ డీసీపీ నాగన్న వివరాలను తెలియజేశారు. గత నెల 25న 11 గంటల సమయంలో మల్కాపురం, జనతా కాలనీకి చెందిన బొమ్మల భాను ప్రసాద్(21) హెచ్‌పీసీఎల్‌లోని సమీప్ ఇంజినీరింగ్ పీవీటీ లిమిటెడ్‌లో హెల్పర్ గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు గత నెల 21వ తేదీ సాయంత్రం 4.30 గంటలకు మల్కాపురంలోని హనుమాన్ దేవాలయం, జనతా కాలనీలో ఏపి 31 ఈఆర్ 8947 నంబర్ గల తన బజాజ్ పల్సర్ ను పార్క్ చేసి డ్యూటీకి వెళ్ళాడు. తర్వాత విధులు ముగించుకొని మరుసటి రోజు వెళ్లి చూసే సరికి తన బైకును గుర్తుతెలియని నిందితులు దొంగిలించారని గుర్తిం చాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీటితో పాటుగా హార్బర్ సబ్ డివిజన్ పరిధిలో పలు బైక్ దొంగతనాలు జరిగాయి. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో వరుస ద్విచక్ర వాహన నేరాలకు పాల్పడిన నిందితులను పట్టుకునేందుకు ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో హార్బర్ సబ్-డివిజన్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసి ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితులకు సంబంధించిన సమాచార వ్యవస్థ ద్వారా ప్రత్యేక బృందాలు నిందితులను గుర్తించారు. విశ్వసనీయ సమాచారం మేరకు బైక్ దొంగలు కుమ్మి రెడ్డి శివ అలియాస్ మక్కు శివ, దంతులూరి సూర్య తేజ అలియాస్ సిక్స్ అలియాస్ తేజ, సేనాపతి సాయి అలియాస్ శాంతి ,ధర్మాల నాగరాజు అలియాస్ గూగుల్, ఇమిడిశెట్టి వెంకటేష్ అలియాస్ కుక్కలోడులను మారుతీ సర్కిల్, విశాఖ పోర్ట్ రోడ్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుండి 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఐదుగురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఒక బాలుడిని జువైనల్ హోమ్‌కు పంపారు. బైక్ దొంగల ముఠాను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన హార్బర్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐ ఎం.అవతారం, సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ సిఐ పి.సూర్యనారాయణ, ఎస్సైలు పిడిబి శంకర్, పి.శ్రీనివాసరావు, ఎన్.మురళి, వి.లక్ష్మణ్ కుమార్, వి.అనంత్ కుమార్, సిహెచ్ శ్రీనులను డీసీపీ నాగన్న అభినందించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ వాహన దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## బైకు ఢీకొని పాదచారుడి దుర్మరణం



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

రోడ్డు దాటుతుండగా ఓ బైక్ పాదచారున్ని ఢీకొనడంతో పాదాచారుడు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన పిఎంపాలెం పిఎస్ పరిధి మధురవాడలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు గొర్లి రాము (48) మధురవాడ మార్కెట్ ప్రాంతంలో గల దర్బార్ బార్‌లో పని చేస్తున్నాడు. ఈ మేరకు మంగళవారం రాత్రి సుమారు 7:45 గంటల సమయంలో తన డ్యూటీ ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు హైవే రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో విశాఖపట్నం నుండి ఆనందపురం వెళ్ళు హైవే రోడ్డులో ప్రయాణించే ఓ బైకు మీద ప్రయాణించే వ్యక్తి అతివేగంగా, అజాగ్రత్తగా రోడ్డు దాటుతున్న రామును బలంగా ఢీకొట్టాడు. దీంతో పాదచారుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి సుమారు 12:25 గంటల సమయంలో మృతి చెందాడు. పిఎంపాలెం పోలీసులు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

### -విద్యార్థులచే దిశా యాప్ ఇన్‌స్టాలేషన్



(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)

విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు బుధవారం దిశా పోలీస్ స్టేషన్ ఎసిపి డా.ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై కె.నీలిమ అల్లిపురంలోని ప్రియాంక విద్యోదయ హైస్కూల్‌లో విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌లపై వివరిం చారు. అలాగే దిశా యాప్ ప్రాముఖ్యత గురించి వివరించి వారితో దిశా యాప్ ఇన్‌స్టాల్ చేయించారు.

## పాక్సో కేసులో వ్యక్తికి రెండేళ్ల ఆరు నెలలు జైలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పాక్సో కేసులో ఓ వ్యక్తికి రెండేళ్ల ఆరు నెలలు జైలు శిక్ష పడింది. పోలీసుల సమాచారం మేరకు మాధవధార సమీపంలోని మహాతకాలనీలో నివాసం ఉండే ఎస్.లక్ష్మి(31) ఓ ప్రయివేటు ఆసుపత్రిలో పనిచేస్తుంది. ఆమెకు ఇద్దరు మైనర్ కుమార్తెకు ఉన్నారు. ఈ నేపద్యంలో బాలికలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన తమ్మిన సురేష్(29 ) ఇంట్లోకి చొరబడి 11 ఏళ్ల వయసున్న పెద్ద కుమార్తెను వేధించేందుకు ప్రయత్నించి ఆపై అత్యాచారానికి ప్రయత్నించాడు. అదే సమయంలో ఆమె చిన్న కుమార్తె అతని వద్దకు వచ్చి ప్లాస్టిక్ పైపుతో కొట్టగా, నిందితుడు ఆమెను బలవంతంగా తన చేతులతో త్రోసివేసి కొట్టి, భయంకరముగా ఆమెను బెదిరించాడు. దీంతో బాలిక బిగ్గరగా అరవడంతో అతను ఇంటి నుండి తప్పించుకున్నాడు. తర్వాత బాధితుల తల్లి ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్ట్ పిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు పూర్తయిన తర్వాత పోక్సో కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో పోస్కో చట్టం 2012 ప్రకారం నిందితుడికి న్యాయమూర్తి రెండేళ్ల ఆరు నెలలు జైలుతో పాటుగా రూ.200లు జరిమానా విధించారు. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. దిశ మహిళ పిఎస్ సిఐ జి.నిర్మల కేసు దర్యాప్తు అధికారిణిగా వ్యవహరించారు.

## అక్రమ బాణసంచా తయారీ కేంద్రాలపై దాడులు

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త)



అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు అక్రమ బాణసంచా తయారీ కేంద్రాలు, మందు గుండు నిల్వ చేసే ప్రదేశాలపై దాడులు నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం దేవరపల్లి తహశీల్దార్ ఎం.లక్ష్మీ, ఎస్సై పి.సింహాచలం సంయుక్తంగా సిబ్బందితో కలిసి ఏ.కొత్తపల్లి గ్రామ సమీపంలో అక్రమ బాణాసంచా తయారీ కేంద్రంపై దాడి చేసి రూ.20 వేలు విలువ కలిగిన తారా జువ్వలు స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసి దేవరపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభానికి సహకరించండి : గిడ్డి ఈశ్వరి

చింతపల్లి(నర్సీపట్నం)07 ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు గిడ్డి ఈశ్వరి తెలిపారు. బుధవారం ఆమె ఫోన్లో మాట్లాడుతూ ఆకలిగొన్న వారికి ఐదు రూపాయలకే భోజన సౌకర్యం కల్పించేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్‌ను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించకపోవడం వలన తామే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి నిరుపేద అన్నార్తులకు ఆకలి తీర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఇటువంటి సదవకాశాలను ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకొని తమకు సహకరించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

## పాత్రికేయుల వాహనాల స్టికర్స్ ఆవిష్కరణ

చింతపల్లి (నర్సీపట్నం) సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పాత్రికేయులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ వాహన స్టిక్కర్లను తమ యొక్క ద్విచక్ర వాహనాలపై అతికించుకోవడం వలన అసలైన పాత్రికేయులు ఎవరు అనేది తాము గుర్తిం చేందుకు వీలుంటుందని ఎస్ఐ షరీఫ్ మహమ్మద్ అలీ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ కార్యలయములో వర్కింగ్ జర్నలిస్టుల వాహన స్టిక్కర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వ్యవస్థ విస్తరించినందువలన పాత్రికేయుల సంఖ్య గణనీయంగా పెరగడంతో అక్కడక్కడ నకిలీ పాత్రికేయులు కూడా పుట్టుకొస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అసలైన పాత్రికేయలను గుర్తించేందుకు తప్పనిసరిగా పాత్రికేయులు ఉపయోగించే వాహనాలపై వారికి సంబంధించిన యూనియన్ల స్టిక్కర్లను విధిగా అతికించుకోవాలన్నారు. అదే క్రమంలో వారు పని చేసే సంస్థకు సంబంధించిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, లేనిపక్షంలో అటువంటి వారికి పాత్రికేయులుగా గుర్తింపు ఉండదని వారు పాత్రికేయులుగా కొనసాగే అర్హత లేదని ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఏ వాహనం పైన అయినా ప్రెష్ అని స్టిక్కరింగ్ చేయించుకుంటే అటువంటి వాటిని పాత్రికేయుల వాహనాలుగా గుర్తించలేమన్నారు.నకిలీ పాత్రికేయులను గుర్తించి అసలైన పాత్రికేయులకు గుర్తింపు వచ్చేలా చేసిందుకు ఈ స్టిక్కర్ల కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.చింతపల్లి మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## అధికారుల సమావేశం

నర్సీపట్నం, సెప్టెంబర్7 ప్రభాతవార్త

చింతపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో సమవేశ మందిరంలో జికె వీధి చింతపల్లి కొయ్యూరు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సర్పంచులు కాంట్రాక్టులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆర్‌బికే సచివాలయం ఎంతవరకు పూర్తయిందని అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామ సచివాలయం పూర్తి చేయుటకు గాను గ్రామ సర్పంచ్ బాధ్యత వహించాలని వీలైతే లేబర్ను పెట్టించి చేయించుకోవాలని వివిధ సర్పంచులకు కాంట్రాక్టులకు పనులను పూర్తి చేయాలని ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలక్రిష్ణ ఆదేశించారు. అధికారులు ఎంపీడీవో చింతపల్లి కొయ్యూరు జికె వీధి ఈఈ హౌసింగ్ డిఈ చింతపల్లి ఇఇలు చింతపల్లి జగ్గీ వీధి కొయ్యూరు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఆరోగ్యవంతమైన జీవనానికి పరిశుభ్రమైన త్రాగునీరు అత్యావశ్యకం

### స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీటి కల్పన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చర్యలు చేపడుతున్నారని ఎపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆసియా మౌళిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు సంయుక్తంగా రూ.61.38 కోట్ల అంచనా వ్యయంతో ఇంటింటికి మంచినీటి కొళాయి పనులు నిర్మాణానికి మంచినీటి కొళాయి పనులు నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపన చేశారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం అవుతున్న పనులకు శంకుస్థాపన శ్రీపాలపోలమ్మ గుడి వద్ద బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. శుద్ధి చేసిన నీటిని కొళాయిల ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందించడమే పథకం యొక్క అంతిమ ఉద్దేశ్యమని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలో జలజీవన్ మిషన్ ద్వారా త్రాగునీటి కల్పనకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, సాహిత్య అకాడమీ డైరెక్టర్ జెజె మోహనరావు, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



రేగిడి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని వావిలవలస గ్రామానికి చెందిన పొడుగు రాంబాబు కనిపించడం లేదని తన భార్య రమాకుమారి ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై ఈ.శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే వావిలవలస గ్రామానికి చెందిన పొడుగు రాంబాబు ఈ నెల 4న బజారుకు వెళ్తానని చెప్పి వెళ్లాడని ఇప్పటి వరకు ఇంటికి రాలేదని ఆయన భార్య రమాకుమారి ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. అలాగే తన భర్త అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నాడని ఈ మధ్య కాలంలో పలు చోట్ల చికిత్స చేయించుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 9502177024 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

## గ్రంధి రవికుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే జోగులు



రాజాం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రాజాం పట్టణంకు చెందిన సామాజిక సేవా కార్యకర్త గ్రంధి రవికుమార్‌కు గత వారం క్రితం ఢిల్లీ సోక్రటీస్ రీసెర్చ్ యూనివర్శిటీ ట్రస్టు వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేయడం పట్ల రాజాం నియోజకవర్గం శాసనసభ్యులు కంబాల జోగులు రాజాం వాసికి డాక్టరేట్ రావడం హర్షించదగ్గ విషయమని కొనియాడుతూ బుధవారం తన క్యాంపుకార్యాలయంలో రవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజాం వైఎస్ఆర్‌సిపి టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నల్లా శ్రీను, వాసవీ క్లబ్ అధ్యక్షులు వాకచర్ల రాజా, పైడి రాజు, రాపాక శంకరరావు, అంబరీష్, బండి పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌లకు ప్రజల భూములు అప్పగిస్తే సహించేది లేదు

### సిపిఎం రాష్ట్రష నాయకులు మధు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల భూములను బలవంతంగా తీసుకుని కార్పోరేట్స్‌కు అప్పజెప్పితే సహించేది లేదని సిపిఎం రాష్ట్ర నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు హెచ్చరించారు. సంతబొమ్మాళి మండలం భావనపాడు పోర్టు ప్రభావిత గ్రామాలైన మూలపేట, విష్ణుచక్రం గ్రామాలను బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపి పి.మధు ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యవర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి, కె.మోహనరావు, నంబూరు షన్ముఖరావు, హెచ్.ఈశ్వరరావు, కె.ఎల్లయ్య తదితరులు బృందం పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు పి.మధు మాట్లాడుతూ రాష్ట్రంలో 45 ఎస్ఇజెడ్‌ల కోసం 35వేల ఎకరాలు పాలకులు సేకరించి కార్పోరేట్‌లకు ఇచ్చారన్నారు. అందులో కనీసం 5వేల ఎకరాల్లో కూడా పారిశ్రామిక వినియోగం జరగలేదని ఆయన విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, బి.కృష్ణమూర్తిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూలపేట, విష్ణుచక్రం గ్రామాలపై నిర్భంద కాండను వారు తీవ్రంగా ఖండించారు. బలవంతం భూసేకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్.షన్ముఖరావు, కె.ఎల్లయ్య, హెచ్.ఈశ్వరరావు, బి.వాసు, గణేష్, తదితరులు పాల్గొన్నారు. 1:

## ప్రయివేట్ విధ్యకు దీటుగా ప్రభుత్వ విధ్య

### జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు



కవిటి,సెప్టెంబరు7ప్రభాతవార్త:

ప్రయివేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనంటూ జెడ్పి చైర్మన్ పిరియా విజయసాయిరాజు అన్నారు. ఈమేరకు బుధవారంనాడు కవిటిమేజర్‌పంచాయితీ పరి దిలో పలు పాఠశాలల అదనపు భవనాలకు శంఖు స్థాపన చేసారు.ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ కార్పోరేటుకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించి ప్రతి పేదవిద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉత్తమ స్థాయిలకు తీర్చిదిద్దాలనుకున్నారని ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమంటూ కొనియాడారు.అలానే విద్యార్థులకు విద్యకు సంబంధించిన సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతోపాటు అమ్మఒడి,విద్యాదీవెన, వసతిదీవెన వంటి అనేక సౌకర్యాలను కల్పించి ఉత్తమ విద్యకు ప్రోత్సాహం కల్పిస్తున్న ఘనతకూడా ముఖ్యమంత్రి జగనన్నదేనని అన్నారు.మీరంతా చక్కగా చదివి ఉత్తములుగా తీర్చి దిద్దబడాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురంనియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పిరియా సాయి రాజు,మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్‌అగర్వాల్,గ్రీన్‌అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ నర్తు రామారావు,ఎంపిపి కడియాల పద్మ,పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్,సిడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాదరెడ్డి,కవిటి సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మండలవిద్యాశాఖాధికారులు పూడి నేతాజీ,ఎంఇఓ, ధనుంజయ మజ్జి,డిసిఎంఎస్ డైరెక్టర్ కార్పోరేషన్ చైర్మన్ దువ్వు లోకేష్‌రెడ్డి,మండలకోఆప్షన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసిలు పూడి నీలాచలం,దువ్వు ధర్మారావు, ఉపసర్పంచ్ కుమార దుర్యోధన,పాఠశాల కమిటీ చైర్మన్ మెగులిపురి క్రిష్ణారావు,ఎంపిటిసి మానికే శంకర్‌ప్రసాద్,గ్రామపెద్దలు పిస్సిటి జైరామ్,బద్ద నాగభూషణం,మెగులిపురి నాగేశ్వరరావు,మెగులిపురి సీతారాం,జన్ని లోకనాథంలతోపాటు పలువురు గ్రామపెద్దలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించాలి

### -ఎంపిపి రానా ఈశ్వరమ్మ ఉదయ్



మెళియాపుట్టి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలోని చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రానా ఈశ్వరమ్మ అధ్యక్షతన కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ అయిన మెడికల్ ఆఫీసర్ జి.గణపతిరావు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన అవసరాలు మరియు కావలసిన అవసరాలను నెరవేర్చుకోలేక పోతున్నామని అదే విధంగా ఆసుపత్రి అభివృద్ధికి మరింత సహకరించాలని కోరారు. కమిటీ చైర్మన్ రానా ఈశ్వరమ్మ ఉదయ్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు వినియోగించుకుని ఆసుపత్రి మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, కన్వీనర్ అండ్ మెంబర్ డాక్టర్ గణపతిరావు, కమిటీ మెంబర్‌గా తహశీల్దార్ సరోజిని, ఎంపిడిఒ పి.చంద్రకుమారి, స్థానిక సర్పంచ్ బోసి రామారావు, మారెడు కోట సర్పంచ్ పెద్దింటి భాగ్యం, ఎంపిహెచ్ఇఒ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి



సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 7:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని పాలకొండ తెదేపా నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని విస్సన్న,మర్రిపాడు గ్రామ పంచాయతీల్లో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప గడపకు తెదేపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గూర్చి వివరించారు.తెదేపా ప్రభుత్వ పాలనలో జరిగిన గిరిజనాభివృద్ధి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ పేదవాడికి రాష్ట్రంలో ప్రశాంతంగా జీవించే హక్కును ఈ ప్రభుత్వం హరిస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్,గ్యాస్,విద్యుత్ బిల్లులు ఇలా అన్ని వాటి పై పెనుభారం మోపి సామాన్యులపై ఈ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు రహదారి,తాగునీరు వంటి కనీస సౌకర్యాలు లేక అల్లాడుతున్నారని అన్నారు.వైకాపా వచ్చి నేటికి మూడున్నరేళ్లు గడుస్తున్న గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి జాడలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బిడ్డిక పద్మావతి నాయుడు,వంద్రరావు,సవరతోట మొఖలింగం,సర్పంచ్ నిలయ్య,సుబ్బారావు,యువకులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే పెండింగ్ ల్యాండ్స్‌పై సమావేశం



వంగర, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

వంగర మండలంలోని టికెక్కవలస, కోనంగిపాడు, మద్దివలస గ్రామాల్లో జరిగిన భూముల రీసర్వే పెండింగ్ మ్యుటేషన్స్ పై వచ్చిన ఫిర్యాదుల మేరకు బుధవారం విజయనగరం కలెక్టరేట్ ఎస్‌డిసి సూరరాజు తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. భూ సమస్యల పట్ల పెండింగ్ భూముల పట్ల ఏ విధంగా క్లియర్ చేయాలన్న వాటిపై అవగాహన కల్పించారు. మ్యుటేషన్‌లో వచ్చిన పెండింగ్‌పట్ల వాటిని ఎలా పరిష్కరించాలో అన్న వాటి పట్ల తహశీల్దార్ డి.ఐజాక్ వర్గించి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ రీసర్వే పెండింగ్ ఉన్నవి క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే భూ సమస్యల పట్ల మండలంలో రీ సర్వే వేగవంతం చేయాలని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుందరరావు, ఆర్ఐలు కృపారావు, మురళి, వీఆర్వోలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి వెంకయ్యనాయుడు

### టిడిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి గౌతు శిరీష





శ్రీకాకుళం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తెలుగు ప్రజలకు విశిష్టమైన వ్యక్తి, ఆంధ్రుల ముద్దు బిడ్డ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గ ఇన్‌చార్జి గౌతు శిరీష కొనియాడారు. బుధవారం విశాఖపట్నంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారి ఆత్మీయ సమావేశానికి ఆమె హాజరై ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ నేటి రాజకీయాలు, అందులో మహిళల పాత్ర, పరిస్థితులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. పలాస ప్రజల యోగక్షేమాలు, ప్రధాన పరిశ్రమలైన జీడిపప్పు విశిష్టత గుర్తు చేసుకున్నారు. మాజీ మంత్రి గౌతు శిరీష తండ్రి గౌటు శివాజీ ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ఎప్పటికి వెంకయ్యనాయుడు ఆదర్శప్రాయులని పేర్కొన్నారు. ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఆంధ్రుల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేశారని, ఆయన దేశానికే గర్వించదగ్గ వ్యక్తిగా అభివర్ణించారు. ఈ ఆత్మీయ సమావేశానికి పలువురు ప్రముఖులు హాజరు కాగ వీరిలో యార్లగడ్డ వెంకన్న చౌదరి(విసి) కూడా వున్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికై పరిశీలన



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి పరిధి మంచాలపేట గ్రామంలో తాగునీటి సమస్య నెలకొనగా అక్కడి సమస్య పరిష్కారానికి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఇఒ యోగేశ్వరరావులు బుధవారం పరిశీలించారు. సుమారు 75 ట్యాప్‌లు ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుందని గురువారం ఏర్పాటు చేస్తామని ఇఒ తెలిపారు. అలాగే కోటబొమ్మాళి 1వ వార్డులో తాగునీటి సమస్య ఉందని బోరుబావి ఎక్కడ వేయాలన్నది పరిశీలించి బోరుబావి వేసి అక్కడ సమస్యను కూడా పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ అనపాన బాలకృష్ణ, కె.విశ్వనాథం, తదితరులు ఉన్నారు.

## రుణాలు మంజూరు చేయాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

అర్హత గల స్వయంశక్తి మహిళలకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంక్ లింకేజీ డిసిఎం జి.శ్రీధర్ కోరారు. ప్రధాన మంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ స్కీం కింద మండలంలో ఆహార ఉత్పత్తులు కార్యక్రమాలు చేపడుతున్న హయ్యర్ ఆర్డర్ ఎంటర్ ప్రైజెస్ కింద లక్ష రూపాయల నుంచి పది లక్షల రూపాయలు 35 శాతం సబ్సిడీతో రుణాలు అందించాలని కోరారు. ఈ మేరకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ప్రదీప్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఎపిఎం ప్రసాదరావు పాల్గొన్నారు.

## టీడీపీ రాష్ట్రష బిసి సెల్ కార్యదర్శిగా 'మేరుగు'



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ కార్యవర్గ కార్యదర్శిగా మేరుగు సూర్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియజే శారు. తనకు పదవి లభించడం పట్ల పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్, ఎంపి రామ్మోహన్‌నాయుడులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్కత శ్రీనివాస్, సాడి సహదేవరెడ్డి, పెదిని బాబ్జీ, దూపాన సూర్యనారాయణ, లోపింటి పద్మనాభం, పరశురాం, కాళ్ల గోపి, లోహిదాసు, చంద్రశేఖర్, రామారావు, ధర్మరాజు, అప్పన్న, మోహన్, వెంకటరావు, గణపతి, బాబూరావు, బాలరాజు, తులసయ్య, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో అపశృతి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఈదుపురం వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. ట్రాక్టర్‌పై ఊరేగింపు వెళ్లగా నిమజ్జనం అనంతరం తిరిగి వస్తుండగా మజ్జి హరి అనే వ్యక్తి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది కె.రాజారావు, గోవిందరావులు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తీవ్ర గాయాలు ఉండడంతో బరంపురంనకు రిఫర్ చేశారు.

## రియల్మీ నుంచి సరికొత్త ఉత్పాదనలు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్మీ, రియల్మీ సీ 33, రియల్మీ వాచ్ 3 ప్రో, రియల్మీ బడ్స్ ఎయిడ్ 3 ఎస్ లాంచ్ చేసినట్లు రియల్మీ ఇండియా సిఇఒ, రియల్మీ ఇండియా వైస్ ప్రెసిడెంట్, రియల్మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్ సేథ్ తెలిపారు. రియల్మీ సీ 33లో బౌండ్లెస్ సీ డిజైన్, ఎంట్రీలెవల్ సెగ్మెంట్‌లో 50 మెగా పిక్సెల్ ఎఐ కెమెరా ఉండగా రియల్మీ వాచ్ 3 ప్రో అమోలెడ్, బ్లూటూత్ కాలింగ్, ఇన్‌బిల్ట్ జీపీఎస్తో క్లాస్ డిఫైనింగ్ వాచ్, రియల్మీ బడ్స్ ఎయిర్ 3 ఎస్, రియల్మీ హియర్ బుల్సె సగ్మెంట్కు అదనంగా ఉందన్నారు. అందరికీ బాస్ కింగ్ 11 మిమీ ట్రిపుల్ టైటానియం బాస్ డ్రైవర్, కాల్స్ కోసం 4 మైక్ ఎ1 ఈఎన్సితో అందుబాటులో ఉందన్నారు. రియల్మీ మూడు కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టిందన్నారు. రియల్మీ సీ33, రియల్మీ 3 ప్రో, రియల్మీ బడ్స్ ఎయిర్ 3ఎస్ ఉన్నాయన్నారు. సీ 33 టెక్నాలజీ, శక్తి రూపకల్పన కలయికను నిర్వచిస్తుందని తెలిపారు. దీంతో ప్రతి ఒక్కరికీ అత్యుత్తమ, సరసనమైన ఉత్పత్తులను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ అదనపు పరిహారం అందుతుంది

### -ఎమ్మెల్యే రెడ్డి శాంతి



కొత్తూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బిలాతకర్ మరియు జాయింట్ కలెక్టర్ విజయ సునీతతో వంశధార నిర్వాసితుల అదనపు పరిహారం విషయమై బుధవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వంశధార నిర్వాసితులకు అదనపు పిరహారం కింది 216.71 కోట్లు మంజూరు చేశారన్నారు. మంజూరు చేసిన 216.71 కోట్లకు గాను దాదాపు రూ.162 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా సుమారు రూ.17కోట్లు 12లక్షల 35వేల 200లు చెల్లింపు జరగాల్సి ఉందని తెలిపారు. అయితే నేటి వరకు పరిహారం అందని వారందరికీ తప్పక అందిస్తామని, అదనపు నష్టపరిహారం అందని వంశధార నిర్వాసితులు కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నందు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులై పరిహారం అందకుండా ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పరిహారం చెల్లింపు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందన్నారు.

## మత్తు పదార్ధాలకు బానిసైతే భవిష్యత్తు శూన్యం



సంతకవిటి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

యువత మత్తు పదార్ధాలకు బానిసైతే భవిష్యత్తు శూన్యమని ఎస్సై జనార్ధనరావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అల్కాహాల్, డ్రగ్స్‌కు బానిసలుగా మారితే ఎలా నివారణ చేయాలో అన్న అంశాలతో పాటు బానిసలైతే వారు చట్టరీత్యా ఎలాంటి శిక్షలకు గురౌతారో వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మహిళ పోలీసులు, పోలీసులు పాల్గొన్నారు.

## కురాకులవీధిలో పదివేల మందికి అన్నసంతర్పణ



వీరఘట్టం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టం కురాకులవీధిలో వినాయక చవితిని పురస్కరించుకుని బుధవారం సుమారు పది వేల మందికి భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది ప్రముఖ యజ్ఞ కర్త ఎస్.వి.ఎన్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణా సేవా సంఘం నేతృత్వంలో లక్ష పత్రి పూజా కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగానే వినాయకున్ని నిమజ్జనం అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరఘట్టంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా హాజరై స్వామివారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. మాజీ సర్పంచ్ భర్త జామి లక్ష్మినారాయణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జామి సింహాచలం, చిన్నప్పన్న, నాగభూషణరావుపాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులాహ్వానం

వీరఘట్టం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 12వ తేదీలోగా ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పూర్ణిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుస్సేన్‌పురంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టు కొరకు ఎస్‌సి మహిళ, కంబరవలస ఓసి, వీరఘట్టం 1కు బిసి 'బి'లు చెందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చాన్నారు. అంగన్వాడీ సహాయకుల పోస్టుల కొరకు అడారు ఓసి, బొడ్లపాడు బిసి'డి' కులానికి చెందిన వారు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. పూర్తి వివరాలకు తమ కార్యాలయానికి సంప్రదించాలని ఆమె కోరారు.

## డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తం కావాలి

### జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి బి.జగన్నాధం



పాలకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ప్రస్తుతం వస్తున్న ప్రమాదకర డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలపై ప్రజలు అప్రమత్తం కావాలని, ముఖ్యంగా దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని, అలాగే నగరపంచాయతీ పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి అపారిశుద్ధ్య లేకుండా చేస్తే డెంగ్యూ జ్వరాలను నియంత్రించవచ్చని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బగాది జగన్నాధం ఆదేశించారు. బుధవారం స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో సచివాలయాల అడి మ్న్‌సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు, ఎమినటిస్ సెక్రటరీలు, ఆశావర్కర్లతో డెంగ్యూ నివారణపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఒ మాట్లాడుతూ డెంగ్యూ దోమలు ఆగస్ట్ నుండి నవంబర్ వరకు ఉంటాయని, దోమల జీవితకాలం 25 రోజులని వివరించారు. దోమలు పుడుతున్న నీటినిల్వలు, అపారిశుద్ధ్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా పగటిపూట కుట్టే డెంగ్యూ, మలేరియా దోమల నుండి రక్షణ పొందవచ్చన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.పైడిరాజు మాట్లాడుతూ దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. పాలకొండ ఆర్‌డిఒ కె.హేమలత మాట్లాడుతూ పట్టణంలో డెంగ్యూ, వైరల్ జ్వరాలు ఎక్కువగా వున్నాయని, వర్షాకాల సీజన్ కావడం, అపారిశుద్ధ్యం కారణంగా దోమల ఉత్పత్తి ఎక్కువయ్యే అవకాశమున్నందున వాటిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేడినీరు సేవించడం, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవడం వంటి దిన చర్యలు చేయాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ పట్టణంలో ఓపెన్ డ్రెయిన్స్‌లో స్ప్రేయింగ్ చేయిస్తున్నామని, ఫాగింగ్ యంత్రంతో పట్టణంలో దోమల నియంత్రణ చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు పట్టణంలోని పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టిసారించడం, అలాగే జ్వరపీడితులను గుర్తించి వారికి వైద్యసేవలందేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఒ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్మడి భూమి వినియోగం, అడవి సంరక్షణపై అవగాహన



మెళియాపుట్టి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలం కెరాసింగి ఏరియాలో గల గొట్టిపల్లి సచివాలయం పరిధిలో గల వీరన్నపేట, ముత్యాల నెలబింతు మరియు గొట్టిపల్లి గ్రామాల్లో గల ఆదివాసీ రైతులకు బుధవారం కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి భూమి వినియోగం మరియు అడవి సంరక్షణపై కొత్తూరు మరియు మెళియాపుట్టి మండల ఏరియా కోఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్ సి.హెచ్.చిరంజీవి, ఎ.నాగరాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీరన్నపేట, గొట్టిపల్లి, ముత్యాల బంతు గ్రామాల నుంచి 65 మంది ఆదివాసీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తలుగా జి.జగన్నాధం మరియు పి.హరిశ్చంద్రరావు వ్యవహరించారు.


## చిరుజల్లులలో గడపగడపకు దువ్వాడ



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

సంతబొమ్మాళి పంచాయతీ అంట్లవరం గ్రామంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చిరు జల్లు లలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఒక్కొక్క ఇంటికి ఎన్ని సంక్షేమ పథకాలు అందించారో వివరించారు. అంగన్వాడీ కేంద్రం, స్థానిక పాఠశాల విద్యార్థులు, పిల్లలతో దువ్వాడ కొంత సమయం ముచ్చటించారు. ప్రధానంగా గ్రామానికి స్మశానవాటిక అభివృద్ధి చేయాలని, డ్రైనేజీ సిమెంట్ రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు దువ్వాడ దృష్టికి తీసుకురాగా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పాల వసంతరెడ్డి,ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్), ఎంపిడిఓ ఉమాసుందరి, సర్పంచ్‌లు, ఎంపిటిసి ప్రతినిధులు, వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## నౌపడలో జోరుగా తెదేపా సభ్యత్వాలు నమోదు



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం, నౌపడ పంచాయతీలో తెదేపా సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని బుధ వారం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధి లోని తెదేపా కార్యకర్తలు, నాయకులు, అభిమా నులు తదితరులు ఈ కార్యక్రమాన్ని విని యో గించుకోవాలని మాజీ సర్పంచ్ కర్రి విష్ణుమూర్తి, తెదేపా యువనేత సుగ్గు శాంతి స్వరూప్‌రెడ్డి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి రెడ్డి అప్పన్నలు కోరారు. సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ బీమా కల్పించడంతో పాటు, ఉచిత వైద్య పరీక్షలు చేపడుతున్నట్లు వివరించారు. అర్హులైన వారు ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరుతో నూతన సభ్యత్వం నమోదు చేసుకోవచ్చనని సూచించారు. ఈ కార్యక్రమంలో కర్రి బాలకృష్ణ, కర్రి శంకర్‌రెడ్డి, మహంతి రాజు, మండల తెదేపా యువత అధ్యక్షులు కుచెట్టి భాను ప్రకాష్, సవ్వాన ప్రసాద్, జయరాం, హేమారావు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్టీసీలో నూతన యూటిఎస్ విధానాన్ని ప్రారంభించిన అసిస్టెంట్ మేనేజర్



కొత్తూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఆర్టీసీలో యుటిఎస్ విధానాన్ని నూతనంగా ప్రారంభించినట్లు పాలకొండ అసిస్టెంట్ డిపో మేనే జర్ లక్ష్మణరావు బుధవారం ప్రభాతవార్తకు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బయలుదేరిన బస్సు నందు తదుపరి స్టేజ్ నందు ఎక్కుటకు ముందస్తు సదుపాయం అలాగే కాగిత రహిత బస్ పాస్ సదుపాయం ఒకే యాప్ నుంచి ముందస్తు టిక్కెట్ బుక్ చేసుకొనుట, బస్సుల గమనములు, సరుకు రవాణ వివరాలు తెలుసుకొనుట, గ్రామీణ ప్రాంత బస్సుల టిక్కెట్ కొనుగోలు చేయు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. వీటితో పాటు ప్రయాణీకులకు నగదు ద్వారానే కాకుండా యుపిఐ, డెబిట్ కార్డు, క్రెడిట్‌కార్డు, వాలెట్ మరియు ఇతర కార్డుల ద్వారా టిక్కెట్లు కొనుగోలు చేసుకునే సదుపాయాలు కల్పించారన్నారు. అలాగే క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా టికెట్స్ కొనుగోలు చేసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మణరావు, రీజనల్ కోర్ గ్రూప్ ఎంఎస్‌పి రావు, సిస్టం సూపర్‌వైజర్ పి.వి.ఆచారి, డిపిటిఒ ఎన్.సుధాకర్‌లతో పాటు కొత్తూరు కంట్రోల్ పాయింట్ సిబ్బంది వెంకటరావు, శ్రీనులు పాల్గొన్నారు.

## ఎపి జోన్ 1 ఇంటర్ స్కూల్ కల్చరల్ ఫెస్ట్‌లో సత్తా చూపిన డిఎవి



రాజాం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఈ నెల 2వ తేదీన ఎపి జోన్ 1 డిఎవి పాఠశాలకు ఇంటర్ కల్చర్ ఫెస్ట్ని చెన్నైలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా నాలుగు రాష్ట్రాలకు చెందిన డిఎ విద్యా సంస్థలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో స్థానిక జిఎంఆర్ వరలక్ష్మి, డిఎవి పబ్లిక్ స్కూల్ రాజాం, జానపద బృంద నృత్య పోటీలలో ప్రథమ స్థానాన్ని పొందింది. పోస్టర్ మేకింగ్ పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నది. ఇంగ్లీష్ క్రియేటివ్ రైటింగ్‌లో తృతీయ స్థానాన్ని విద్యార్థులు సాధించారు. ఈ పోటీలలో అన్ని రంగాల్లో ప్రతిభ చూపిన జిఎంఆర్ డిఎవి వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ రాజాం ఓవరాల్ రన్నర్ ఆఫ్‌గా నిలిచింది. ఎపి జోన్1 డిఎవి పాఠశాలల రీజనల్ ఆఫీసర్ మీను అగర్వాల్ పాఠశాల ప్రిన్సిపాల్‌ని, ఉపాధ్యాయులను విద్యార్థులను ఎంతగానో అభినందించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు షీల్డ్ మరియు ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## పట్టుబడిన ఎర్రచందనం దుంగలు విలువ రూ.2.10 కోట్లు

టెక్కలి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మంగళవారం టెక్కలి పోలీసులు చేజించిన ఎర్రచందనం దొంగలు పట్టివేతలో భాగంగా సుమారు రెండు కోట్ల 10లక్షల విలువ గల 404 ఎర్రచందనం దుంగలతో పాటు 35వేల రూపాయల నగదు, సుమారు ఒక్కొక్కటి 10లక్షల విలువ చేసే మూడు కార్లు, 14 సెల్‌ఫోన్లు నిందితుల నుంచి స్వాధీనంచేసి కేసు నమోదు చేసి మొత్తం 11 మంది నిందితులకు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు జిల్లా ఎస్పీ అధికారి జి.పి.రాధిక తెలిపారు. బుధవారం ఆమె టెక్కలి పోలీస్‌సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టెక్కలి పోలీస్ సర్కిల్ అధికారులతో సహా ఆమదాలవలస, నరసన్నపేట, పలాస సర్కిల్ ఇన్‌స్పెక్టర్లతో సహా ఫారెస్ట్ అధికారులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు ఆమె వివరించారు. సాధారణంగా ఇటువంటి కేసుల్లో ఎర్రచందనం పట్టుబడి నిందితులు పరారవ్వడం తరచూ జరుగుతుందని అయితే ముద్దాయిలు దొరకడం విశేషమని అందుకు ఇక్కడి సిబ్బందిని డిజిపి అభినందించినట్లు ఆమె తెలిపారు. కె.వీరాస్వామి, ఎస్.అబ్బారావు, జి.ప్రతాప్, ఎస్.రాజేంద్రప్రసాద్, కె.దీప, కె.విజయ శ్రీనివాసరావు, పోలిరామ్మోహన్, బి.లక్ష్మినారాయణ, ఎం.సాబర్, ఎ.ఖయాం, బి.ప్రధాన్ అనే 11 మంది నిందితులను గుర్తించి అరెస్ట్ చేశామని, ఇంకా ముగ్గురు నిందితులతో పాటు ఎర్రచందనం అమ్మిన ప్రధాన ముద్దాయి సామ్యూల్ త్రుటిలో తప్పించుకున్నాడని ఆమె వివరించారు. శేషాచలం అడవుల నుంచి దొంగతనంగా తెచ్చిఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామమైన ఎస్‌పైలం వద్ద ఈ ఎర్రచందనం దుంగలు నిల్వ ఉంచి బేరం కుదిరాక అచట నుంచి చెన్నైకి తరలిస్తుంటారని ఆమె తెలిపారు. ఈ నిందితులందరికీ గతంలోఇదే నేర చరిత్ర కలవారని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి టిపీ విఠలేశ్వరరావు, డిఎస్పీ శివరామరెడ్డి, టెక్కలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర్య, చంద్రమౌళి, ఎస్సై సిహెచ్ హరికృష్ణతో పాటు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మంచి అనుభూతి నిచ్చే స్వాతిముత్యం





గణేష్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యువ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న చిత్రం స్వాతిముత్యం.. ఈచిత్రంలో వర్ష బొల్లమ్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. లక్ష్మణ్ కె.కృష్ణ ఈచిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి సంబంధించి పెళ్లి నేపథ్యంలో గీతం బుధవారం విడుదలైంది.. హీరో గణేష్ నాయిక వర్ష బొల్లమ్మతోపాటు రావు రమేష్, వెన్నెల కిశోర్ గోపరాజు రమణ, ప్రగతి, సురేఖావాణి తదితరులు ఈవీడియో చిత్రంలో కన్పించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.. ఈ పాట ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తోంది.. డుం..డుం..డుం.. మోగింది మేళం..అంటూ మొదలయ్యే ఈపాట సందర్భాన్ని దర్శకుడు చాలా అద్భుతంగా తెరకెక్కించారు.. ఇది కథానాయకుడు, నాయికల నిశ్చితార్థం జరిగే సందర్భంలో సాగే పాట.. ఈ పాటను రికార్డు చేశారు. సాగర్‌గారు చిన్నపిల్లలతో ఈ పాట పల్లవిని పాడించటంతో ఈ పాటకు మరింత అందం చేకూరింది.. ఈపాటను గీతరచయిత కెకె రచించారు. దర్శకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ,, చిత్ర కథాంశం ప్రకారం హీరో,హీరోయిన్ల పెళ్లి గీత మన్నారు. ప్రేక్షకుడు కూడా సహజంగా అనుభూతి చెందేలా చిత్రీకరించటం జరిగిందన్నారు.. దసరా శుభాకాంక్షలతో స్వాతిముత్యం అక్టోబర్5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ తెలిపారు.

# ఆ ఆనందాన్ని ఏమని చెప్పగలను...




కన్నడ ముద్దుగుమ్మ రష్మిక మందన్నా.. పుష్ప బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత కెరీర్‌లో దూసుకుపోతోంది..బాలీవుడ్‌లోనూ ప్రవేశించింది..పలు ప్రాజెక్టులు చేస్తూ ఆకట్టుకుంటోంది.. తన తొలి బాలీవుడ్ మూవీ 'మిషన్ మజ్ను'. ఈచిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటించారు. ఇండో–పాక్ నేపథ్యంలో సీక్రెట్ మిషన్‌లో రూపొందించారు.అయితే షూటింగ్ పూర్తయినప్పటికీ ఆమె నటించిన 'గుడ్‌బై' ముందుగా రాబోతోంది. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. అక్టోబర్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఇదిలా ఉండా, ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ బ్లాక్‌బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా పుష్ప2 షూటింగ్ త్వరలోపట్టాలెక్కనుంది.. రెగ్యులర్ షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో ఆమె మీడియాతో ముచ్చటించింది.. ఒకే సమయంలో ఇద్దరు 'ఎ' (అమితాబ్ బచ్చన్, అల్లు అర్జున్)లతో కలిసి వర్క్‌చేయటం ఎలా ఉందని అడిగినప్రశ్నకు ఆమె స్పందించింది. కలల్లో విహరిస్తున్నట్టుగా ఉందని ,అది అల్లు అర్జున్‌గారితో మాత్రమే చెప్పగలనని, పుష్ప2 త్వరలోనే ప్రారంభం కానుందని తెలిపింది.. పుష్ప2 ప్రారంభం కానున్న తరుణంలోనే అమితాబ్ బచ్చన్ సార్‌తో కలిసి నటించిన గుడ్‌బై మూవీ ట్రైలర్‌నుప్రేక్షకులతో పంచుకున్న ఆనందాన్ని ఏమని చెప్పగలను..అంటూ ఆనందం వ్యక్తంచేసింది..

# నిజంగానే 'కొత్త కొత్తగా'...

ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజయ్, వీర్తి వఘాని హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'కొత్తకొత్తగా.' హనుమాన్ వాసంశెట్టి దర్శకత్వం వహించారు. మురళీధర్‌రెడ్డి ముక్కర నిర్మిస్తున్నారు. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. బిజి గోవిందరాజు సమర్పిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్ 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకులు మారుతి, త్రినాధరావు నక్కిన,



గోపీనాధ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. మారుతి మాట్లాడుతూ, చిన్న సినిమా సూపర్‌హిట్ కొట్టాలనుకునేవాళ్లలోతాను ఒకడిని అని అననఆనరు. నన్ను ఈస్థాయిలోకి తెచ్చింది చిన్నసినిమాలే అన్నారు. నిర్మాత గోవిందరాజుకు సినిమాపట్ల ప్యాషన్ ఉందన్నారు.. ఈసినిమా పాటలు ఇంత సక్సెస్ కావటానికి కారణం అయనే అన్నారు.. చిన్న సినిమా బాగుంటే అన్ని విభాగాలు బాగుంటాయన్నారు. చిన్న సినిమా మధ్యతరగతి కుటుంబం లాంటి దన్నారు. ఈసినిమా పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో త్రినాధరావు నక్కిన, గోపీనాధ్‌రెడ్డి, ఎస్కెఎన్. అజయ్, వీర్తి వఘాని, దర్శకుడు హనుమాన్, గోవిందరాజు, సోహెల్, శేఖర్‌చంద్ర, అనంతశ్రీరామ్, వెంకట్, లావణ్య, వాసు, కాసర్ల శ్యామ్ తదితరులు ప్రసంగించారు.

# 'మిస్టర్ కింగ్' నుంచి 'నేనెరగని దారేదో'

ప్రముఖ మహిళా దర్శకుడు,. గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత దివంగత విజయనిర్మల మనుమడు శరత్‌కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు. సీనియర్ నరేశ్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని హన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్‌రావు




నిర్మిస్తున్నారు. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి నేనెరగని దారెదో.. పాటను యూనిట్ విడుదలచేసింది.. యూత్‌ఫుల్ మెలొడీ నెంబర్‌గా ఈ పాటను అద్భుతంగా మణిశర్మ స్వరపరిచారు.. హారిక నారాయణ్ ఆలపించారు.. ఈపాటకు కడలి అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. లవ్లీ మెలొడీగా ఆకట్టుకున్న పాట ఇన్‌స్టెంట్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రం షూటింగ్‌పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# సాయిధన్సిక ప్రధాన పాత్రలో 'దక్షిణ'



కబాలి ఫేం సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న చిత్రం 'దక్షిణ'. లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఓషో తులసీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. బుధవారం పూజా కార్యక్రమాలతో ఈచిత్రం ప్రారంభమైంది.. రెగ్యులర్ షూటింగ్ సైతం స్టార్ట్‌చేశారు. హైదరాబాద్‌లోని నరసింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఈచిత్రంపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత వంశీకృష్ణ తొలి సన్నివేశానికి కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రణతి, శ్వేతాభావన క్లాప్ ఇచ్చారు.. ఈచిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు. సాయిధన్సిక, ఓషో తులసీరామ్ కలయికలో సినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తిచేయటానికి సన్నాహాలు చేశామని అన్నారు. తొలి షెడ్యూల్ ప్రారంభమైందని, హైదరాబాద్‌లో ఈనెల 24 వరకు జరగుతుందన్నారు. రెండో షెడ్యూల్ గోవాలో అక్టోబర్ 6 వరకు ప్లాన్‌చేసినట్టు తెలిపారు. మూడో షెడ్యూల్ హైదరాబాద్‌లో నవంబర్ 1 నుంచి 10 వరకు ఉంటుందన్నారు. దీంతో సినిమా మొత్తం పూర్తవుతుందని తెలిపారు. ఇతర వివరాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# ఏరంగంలో ఉన్నా సినిమా ఇండస్ట్రీని వదిలి వెళ్లను..



యాభై ఏళ్ల జీవన ప్రయాణంలో దాదాపు 30 ఏళ్ల పాటు సినీరంగంలో కొనసాగుతూ వస్తున్నానని ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ అన్నారు. గురువారం తన 50వ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం తననివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సభ్యులతో కలిస బర్త్‌డే కేక్ కట్ చేశారు.. ఈసందర్భంగా పలు విషయాలను ఆయన ప్రస్తావించారు. 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో కొనసాగిన నేను ఇతర వ్యాపార రంగాల్లోకి ప్రవేశిస్తున్న ప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో సినిమా రంగాన్ని వదిలిపెట్టను అన్నారు. ఇక్కడ ఉంటూనే అనేక ప్రయోగాలు చేయాలనుకుం టున్నానని అన్నారు.. ఇటీవల కొందరు నిర్మాతలు ఏకాభిప్రాయంతో ప్రేక్షకులు థియేటర్లకు రావటం లేదని, తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు బంద్‌కు పిలుపునిచ్చారన్నారు. అది సరికాదని ఆయన స్పష్టం చేశారు. దీనివల్ల చిన్ననిర్మాతలు, కార్మికులు మొదలుకొని పెద్దనిర్మాతలు సైతం చాలా నష్టపోయారని అన్నారు. అసలు ఈ బంద్ ఎందుకు చేశారో ఎవ్వరికీ అర్థం కాలేదని విమర్శించారు. థియేటర్లకు ప్రేక్షకులు రాకపోవటం అనేది ఎప్పటికీ ఉండదని, టిక్కెట్ల రేట్లు తగ్గించటంతో పాటు మంచి కంటెంట్ ఉంటే పాత సినిమాలను సైతం ఆదరిస్తారని ఇటీవల విడుదలైన అగ్రహీరోల, ఒకప్పటి బ్లాక్ బస్టర్ సినిమాలు రీరిలీజ్‌న సందర్భంగా మరోసారి నిరూపించాయని అన్నారు. అలాగే ఇటీవల విడుదలై ఘన విజయం సాధించిన చిత్రాలన్నీ కంటెంట్‌ను నమ్ముకుని హిట్ సాధించినవే కావటం గమనార్హం అన్నారు.. నేను కూడ అదే నమ్మకంతో గతంలో విడుదలై ఓ మోస్తరు విజయం సొంతం చేసుకున్న ధనుష్, శృతిహాసన్‌నటించిన తెలుగులో త్రీ (3), తమిళంలో కొలవెరి చిత్రాన్ని అప్పట్లో మేమే విడుదల చేయటం జరిఇందన్నారు. అప్పట్లో ధనుష్‌కు అంతా పాపులారిటీ లేనందున పెద్దగా అడలేదు అ్నారు.. ఇపుడు అదే చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామని తెలిపారు.. నిర్మాతలు, హీరోలు అందరూ కంటెంట్‌ను నమ్ముకుని సినిమాలు తీయాలని నా అభిప్రాయం అన్నారు.. ఇక నా ఈ పుట్టినరోజు సందర్భంగా కొన్ని కొత్త ప్రాజెక్టులుచేపట్టబోతున్నానని, మీడియా రంగంలోకి అడుగుపెడుతున్నట్టు తెలిపారు. నట్టీస్ ప్యూర్‌విలేజ్ ప్రొడక్టుల ప్రాజెక్టును చేపట్టనున్నట్టు తెలిపారు. మా సంస్థ నుంచి మంచి సినిమాలు వస్తూనే ఉంటాయన్నారు. సినిమా కార్మికులకు అండగా ఉండేందుకు తెలుగు ఫిలిం ఛాంబర్ ఎన్నికల్లో పోటీచేయన్నుట్టు ఆయన తెలిపారు.

# డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది...



ఆర్యహీరోగా నటించిన తాజా చిత్రం 'కెప్టెన్'.. ఐశ్వర్యలక్ష్మి, సిమ్రాన్, హరీష్ ఉత్తమన్, కావ్యశెట్టి, గోకుల్ నాధ్ ఇతర తారాగణం. శక్తి సౌందర్ రాజన్ దర్శకత్వం వహించారు.. థింక్ స్టూడియోస్ అసోసియేషన్‌తో నిర్మాణ సంస్థ ది స్నో పీపుల్ పతాకంపై ఆర్య నిర్మించారు. తెలుగులో ఈసినిమాను శ్రేష్ట్ మూవీస్ ద్వారా సుధాకర్‌రెడ్డి విడుదల చేస్తు న్నారు. సెప్టెంబర్ 8న ఈసినిమా ప్రేక్షకుల మందుకు వస్తోందన్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో ఆర్య మాట్లాడుతూ తెలుగు నా తొలిసినిమా వరుడు అన్నారు. అందులో అల్లు అర్జున్‌గారితో నటించినట్టు తెలిపారు. డిఫరెంట్ ఫిల్మ్‌చేయాలని అనుకుం టానని, ప్రేక్షకులు కూడ డిఫరెంట్ ఫిల్మ్స్‌ను చూడటానికి ఇష్టపడుతున్నారని అన్నారు.. ఇది చాలా స్పెషల్ ఫిల్మ్ అని అన్నారు. పాటలతోపాటు అద్భుతమైన నేపథ్య సంగీతం ఉంటుం దన్నారు. సుదాకర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఇవాళ కోరకునే అన్నిఅంశాలు ఇందులో ఉంటాయన్నారు.. నిర్మాత రాజ్‌కుమార్ మాట్లాడుతూ, కథల ఎంపికలో ఆర్యకు గొప్ప అభిరుచి ఉందన్నారు. ఈసారి ఆయన సైన్స్‌ఫిక్షన్ ఎంపిక చేసుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, దర్శకుడు సుబ్బు మాట్లాడారు. మాళికా అవినాష్, గోకుల్ ఆనంద్, భరత్‌రాజ్, ఆదిత్యమీనన్, సురేష్ మీనన్ తదితరులు నటించారు.

# సస్పెన్స్, థ్రిల్లర్ , మిస్టరీ అంశాలు

ఎస్ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నివాస్ శిష్ఠు, సారా అచార్ జంటగా రూపొందుతున్న చిత్రం 'రహస్య'.. శివశ్రీ మీగడ దర్శకత్వం వహిస్తున్నారు.. గౌతమి ఎస్ ఈచిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు, గ్లిమ్స్‌కు , పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. ఈసందర్భంగా హీరో నివాస్ శిష్ఠు మీడియాతో మాట్లాడారు. మాది వైజాగ్ వద్ద పాలకొండ చిన్నతనం నుంచి సినిమా అంటే ఇష్టం.. అయితే నాకు యాక్టింగ్ చేయాలనే డ్రీమ్ ఉన్నా సరైన దారి దొరకలేదు.. నిట్‌లో నా చదువు అయన తర్వాత నా ఫ్రెండ్ హెల్ప్‌తో కెనడా వెళ్లి అక్కడ సెటిల్ అయిన తనకు పాండమిక్ టైంలో థ్రిల్లర్ నేపథ్యంలోని రహస్య కథ నా దగ్గరకు రావటం జరిగింది. ఇది నా మొదటి చిత్రం ఇక్కడ చాలా



మంది నటులు ఉన్నా ఇలాంటి మంచి సినిమాలో హీరోగా విశ్వతేజ అనే పాత్రలో ఎన్ఐఎ అధికారిగా నటించటం చాలా అదృష్టంగా భావిస్తున్నాను.. లక్కీగా ఈ అవకాశం రావటంతో ఇండియాకు రావటం జరిగింది..నేను నటనలో ఎలాంటి ట్రైనింగ్ తీసుకోలేదు.. టీం అంతా ఫుల్ సపోర్ట్ చేయటంతో నాకు నటన ఈజీ అయ్యింది.. ఇద్దరి ఐపిఎస్ ఆఫీసర్స్ వర్క్ చేసే సమంలో వారి మద్యఎలాంటి ఇగోస్ ఉంటాయి. అలాగే వారు ఒక కేసును ఛేజ్ చేసే క్రమంలో వారి మధ్య ఎలాంటి క్లోజ్ నెస్ పెరుగుతుది ఇంకొకటి ఛేజింగ్ మిస్టరీ ఇలా ఈసినిమాలోరెండు వేరియేషన్స్ చూపించటం జరిగింది.. ఈసినిమా స్క్రిప్టును గురుచరణ్ చాలా అద్భుతంగా రాశారు.. ఆడియెన్స్ ఈ సినిమాకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది.. అలాగే మంచి సాంగ్స్ ఉంటాయి.. సునీల్ కశ్యప్ అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు.. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొదుతున్న ఈసినిమాలో డిఫరెంట్ కోణాలను టచ్ చేస్తూ సస్పెన్స్, థ్రిల్లర్ మిస్టరీని కథను దర్శకుడు అనుకున్నట్టేబాగా తీశారు. డాన్స్‌మాస్టర్ చంద్ర కిరణ్ హీరో, హీరోయిన్స్ తోచాలా బాగా డాన్స్ చేయించారు.. తెలుగు అప్‌కమింగ్ హీరోయిన్ సారా చాలా చక్కని నటన కనబర్చింది..ఈనెల 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది.. అందరూ మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను..

# 'ఆడియెన్స్‌కు కచ్చితంగా సంతృప్తి'



ఆర్.విజయ్‌కుమార్ సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై అరుణ్ విజయ్, పల్లక్ లల్వాని , కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్ కెఎస్‌జి వెంకటేష్, మరుమలార్చి భారతి నటీనటులుగా టిఎన్ఆర్ కుమారవేలన్ దర్శకత్వంలో తమిళంలో ఆర్.విజయ్ కుమార్ నిర్మించిన చిత్రం 'సినం' తెలుగులో ఆక్రోశం పేరుతో సిహెచ్ సతీష్‌కుమార్, శ్రీమతి జగన్మోహిని కొలాబిరేషన్‌తో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈసినిమాకు షబీర్ తబరే ఆలం సంగీతం అందించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులు ఎపుడూ ఎమోషన్ సినిమాను బాగా ఇష్ట పడతారని , అందుకే ఇంతకు ముందు మా బ్యానర్‌లో మంచి కమర్షియల్ కంటెంట్ తో వచ్చిన ఏనుగు చిత్రం తెలుగు ప్రేక్షకుల ఆధరాభిమానులను పొందిందన్నారు.. నిర్మాతగా కాకుండా ఒక ప్రేక్షకుడిగా తమిళ సినై ట్రైలర్‌ను చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. వెంటనే ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలని అపుడే నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ఈసినిమా చూసి బయటకు వచ్చిన ప్రేక్షకుడు నవరసాలు కలగలిపిన చిత్రాన్ని చూశానని సంతృప్తిని కచ్చితంగా పొందుతారన్నారు.

# ఓటిటిలోకి రాబోతోంది..



దుల్కర్ సల్మాన్, మృణాళి ఠాకూర్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'సీతారామం'. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి అద్భుతమైన ప్రశంసలు దక్కిన విషయం తెలిసిందే.. అంతేకాదు బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్ల రాబట్టింది..ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి అమెజాన్ ప్రైమ్ వీడియో పొందింది. ఈచిత్రం సెప్టెంబర్ 9న వీక్షించటానికి అందుబాటులో ఉంటుంది.వైజయంతీ మూవీస్ బ్యానర్ నిర్మించిన ఈచిత్రంలో రష్మిక మందన్న, సుమంత్, తరుణ్‌భాస్కర్ నటించారు.

# అదృష్టంగా భావిస్తున్నా:

**కోడి దివ్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో కిరణ్ అబ్బవరం , సంజన ఆనంద్, సిద్ధార్థ్‌మీనన్ తదితరులు నటించిన చిత్రం నేను మీకు బాగా కావాల్సిన వాడిని'... ప్రముఖ దర్శకుడు శ్రీధర్ గాదె దర్శకత్వం వహించారు. దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్య దీప్తి నిర్మిస్తున్నారు.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సందర్భంగా ఈచిత్రంలో లీడ్‌రోల్‌లో నటించిన ప్రముఖ కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**



కొరియోగ్రాఫర్, డ్యాన్సర్, యాక్టర్ ,..ఇలా ఏదైనా సరే నాకు సినిమానే జీవితం.. సినిమానే నా డ్రీమ్.. ఈ సినిమాలో హీరోకి స్నేహితుడుగా కీలక పాత్రలో నటించా.. ఆయనతో పని చేయటం చాలా సులువుగా ఉంది.. తను అందరితో బాగా కలిసి పోతాడు.. చిత్ర దర్శకుడు శ్రీధర్‌కు కథ విషయంలో మంచి స్పష్టత ఉంది.. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్కచేశాను.. ఎంతో మందికి లైఫ్ ఇచ్చిన కోడి రామకృష్ణ బ్యానర్‌లో నటించటం చాలా హ్యాపీగా ఉంది.. ఈసినిమాలో నటిస్తూనే లాయర్ పాప సాంగ్‌కు కొరియోగ్రఫీ చేశాను.. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. నాకు కొరియోగ్రఫీ, యాక్టింగ్ అనేవాటిని వేరుగా చూడకుండా రెండూ సేమ్ అని భావిస్తాను.. అయితే నాకు ఎవరు ఏ అవకాశం ఇచ్చినా చేస్తాను.. చివరికి చిన్న క్యారెక్టర్ అయినా చెయ్యాలనే కోరిక ఉంది.. నేను ఒక సినిమా డైరెక్షన్ చేశాను.. ఆ తర్వాత కూడ డైరెక్షన్ చేయాలనిచాలా కథలు సెలక్ట్ చేసు కుంటున్నాను.. టైమ్ సెట్ అయితే వెంటనే సినిమా చేస్తాను. కొరియోగ్రాఫర్‌గా రాష్ట్ర, జాతీయ పురస్కారాలు అందుకోవాలనేది నా కోరిక.. దాని కోసం చాలా కష్టడ్డాను.. ఇకపై కూడ కష్టపడతాను.. మంచి కంటెంట్‌తో వస్తున్న ఈసినిమాను ఫ్యామిలీ అందరూ వచ్చి చూసేలా ఉంటుంది. ఈసినిమా తర్వాత తెలుగులో నీలకంఠంగారు చేసే సినిమాలో మంచి క్యారెక్టర్‌లో చేయబోతున్నాను.. తమిళంలో ఒక సినిమాకు కొరియోగ్రఫీ చేస్తున్నాను ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈచిత్రం బిగ్‌హిట్ అవ్వాలి..

# ఉద్యోగాల కల్పన చంద్రబాబుకే సాధ్యం

**జాబ్ క్యాలెండర్‌లో జగన్ వైఫల్యం!- మాజీ కేంద్ర మంత్రి అశోక్ పిలుపు**
**ఉద్యోగాలు కల్పించేవరకు ఉద్యమం ఆగదు-ముఖ్యమంత్రి పీఠాన్ని కదిలించే వరకు పోరాటం- తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు**



విజయనగరం (ప్రభాత వార్త) :

యువత, మహిళా శక్తి తలుచుకుంటే రాష్ట్రభవిష్యత్‌ను కాపాడడం అసాధ్యమేమీ కాదని మాజీ కేంద్రమంత్రి పి.అశోక్ గజపతిరాజు అన్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో నిరుద్యోగ రణం పేరిట విజయనగరంలో బుధవారం కోట నుండి కన్యకాపరమేశ్వరి కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీనుద్దేశించి మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ జైలుకు వెళ్లివచ్చిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసాం.. ఈ మూడున్నరేళ్లలో ఎంత నష్టం జరిగిందో చూసాం.. ఈ పొరపాటు నుండి ఎలా బయటపడాలన్నదే అందరి ముందు ఉన్న ఆలోచనన్నారు. యువత, మహిళలు తలుచుకుంటే ఈ పొరపాటును సరిదిద్దుకోవడం సాధ్యమేనన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రెండు తరాల భవిష్యత్ నష్టపోయిందని, మూడో తరం కూడా నష్టపోకుండా చూడాల్సిన ఆవశ్యకత అందరిపైన ఉందన్నారు. రాష్ట్ర విభజన నష్టాల కన్నా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన చేస్తున్న అప్పుల వలన తిప్పలు తప్పవన్నారు. విభజన తరువాత ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం అప్పు 2 లక్షల కోట్లు ఉంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుడు 8 లక్షల కోట్ల రూపాయలను దాటిపోయిందన్నారు. ఇటువంటి పరిపాలన వలన రాష్ట్రం బాగుపడదని చెప్పారు. ఇటువంటి పాలనకు చరమగీతం పాడాలంటే యువత, మహిళలు ముందుకు వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాంచినబాబు మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారని, ఏటా లక్ష ఉద్యోగాలు వస్తాయని రాష్ట్రంలోని నిరుద్యోగులు ఎంతో ఆశగా ఎదురుచూస్తే వారి ఆశలప ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నీళ్లు జల్లారని ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ లేకపోగా అరకొర ఉద్యోగాలను చూపి అవే జాబ్ క్యాలెండర్ అంటూ చెప్పడం శోచనీయమన్నారు. దాదాపు 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. విద్యల నగరం విజయనగరంలో 20 వేల మంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్‌లో ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతూ ఎదురుచూస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు రెండున్నర లక్షల పోస్టులు భర్తీపై ఇంతవరకు ప్రకటన లేదన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతకు తెలుగు యువత పోరాడుతోందని, పోలీసుల నిర్బంధాలు, అణచివేతలను లెక్కచేయబోమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించే వరకు ఉద్యమం ఆపబోమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పీఠాన్ని కదిలించి కుర్చీ దింపేవరకు తెలుగుయువత విశ్రమించబోదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ప్రతీ ఏటా ఉద్యోగాలు భర్తీ చేసారన్నారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ గతంలో పరిశ్రమల శాఖామంత్రిగా ఉన్నప్పుడు ఓక్స్‌వేగన్ కార్ల పరిశ్రమ పారిపోయిందన్నారు. ఉద్యోగాల కోసం యువత ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారన్నారు. విశాఖపట్నంలో ఎన్నో కంపెనీలు, పరిశ్రమలను తీసుకువస్తే జగన్ పరిపాలనలో వారంతా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాని పరిస్థితి నెలకొందన్నారు. ఇటువంటి పరిస్థితి నుంచి బయటపడాలన్నా, యువతకు ఉద్యోగాలు రావాలన్నా మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, విజయనగరం పార్లమెంటరీ పార్టీ తెలుగు యువత అధ్యక్షులు వేమలి చైతన్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి పొగిరి పైడిరాజు, తెలుగుయువత నాయకులు గొలగాని సురేంద్ర, కిమిడి కళామల్లిక్‌నాయుడు, కర్రోతు నర్సింగరావు, బొద్దుల నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, అజయ్ సజ్జ, గంటా రవి, రవినాయుడు, రామ్మోహన్‌నాయుడు, చంగ్రరావు, కోటిరెడ్డి, పతివాడ రామసాగర్‌నాయుడు, అమరాపు శ్రీధర్, పి.సత్యనారాయణ, పిన్నింటి కిశోర్, శ్రీను, రెడ్డి, రాజేష్, రాము, గోవింద, దుర్గాసి కోటేశ్వరరావు, గురి జగదీష్, చిప్పాడ స్వామి, మద్దిల ప్రవీణ్, పాలూరి రాజినాయుడు, గేదెల రవీంద్ర కుమార్, సురేస్, వినోద్‌కుమార్, సునీల్ కుమార్, వివిధ నియోజకవర్గాల నుండి తరలి వచ్చిన టీడీపీ నాయకులు, తెలుగుయువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా ఉత్సాహంగా...



బొండపల్లి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని ఎం.కొతవలస గ్రామంలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబులు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే, ఎమ్మెలీస పెనుమత్సలు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ప్రభుత్వం అందించిన పథకాలు, వాటివలన పొందిన ఆర్థిక లబ్ధిని వివరించడం జరిగింది. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే బొత్స, ఎంపిపి చల్లచలంనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స, జడ్పీటీసీ సభ్యులు రాపాక సూర్యప్రకాశరావు, పార్టీ శ్రేణులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉత్సాహంగా ఇంటింటికి వెళ్ళి సమస్యలను కూడా తెలుసుకోవడం జరిగింది. అనంతరం గ్రామ సచివాలయం, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనరు ఈదుబిల్లి కృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు బి.వి.ప్రభూజీ, మహంతి రమణ, మండల వ్యవసాయ సలహ మండలి చైర్మన్ తాళ్లపూడి కృష్ణ, తహశీల్దార్ శ్రీనివాస మిశ్రా, ఎంపిడిఒ ఎ.వేదవతి, వ్యవసాయాధికారి మల్లికార్జునరావు, పిఆర్‌డిఇ ప్రసాదరావు, సర్పంచ్‌లు జి.నారాయణమూర్తిరాజు, బి.దేవుడు, ఎస్.ఆదినారాయణ, మాజీ సర్పంచ్‌లు కె.అప్పలరాజు, కె.జనార్ధనరావు, వేమలి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జగన్ పరిపాలన




శృంగవరపుకోట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడుబండి పాల్గొని అనంతరం మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుగాని, వినతులుగాని సంబందించి అధికారులు వెంటనే స్పందించి వాటి పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే గడపగడపకు కార ్యక్రమంలో అందిన ఫిర్యాదులు, సమస్యలకు సంబందించి వాటిపై కూడా ప్రత్యేకంగా దృష్టిసారిస్తానన్నారు. ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపిలు ఇందుకూరి సుధారాజు, పినిశెట్టి వెంకటరమణలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోజనశాల, వంటగది మంజూరు చేయాలి!



పాచిపెంట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంటలో జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం నిర్వాహకులు వంటలు చేయడానికి కనీస వసతులు లేక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం ప్రభుత్వం మంజూరు చేసిందని పాఠశాలల్లో వంట చేయడానికి భవనాలు లేక ఆరుబయట నిర్వాహకులు వంటలు చేసిన భోజనాన్ని విద్యార్థులకు మండుటెండలో భోజనం పెడుతున్నారని ఆయన అన్నారు. పాచిపెంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 560 మంది విద్యనభ్యసిస్తున్నారు. వీరందరూ వర్షం వచ్చినప్పుడు తడుస్త ఎండకి ఎండుతూ మధ్యాహ్నభోజనాలు ఆరు బయట తింటారని మండలంలో ఎక్కువ మంది విద్యనభ్యసిస్తున్న ఉన్నత పాఠశాల పాచిపెంటనే సిఐటియు నాయకులు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో వంటగది భోజనశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# దిగజారనున్నవిద్యాప్రమాణాలు!



గరివిడి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ఉపాధ్యాయులకు పాఠాలతో పాటు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు విద్యాబోదనపై పూర్తిస్థాయి దృష్టి పెట్టే అవకాశాలు కనిపించడం లేదు. బోదనేతర కార్యక్రమాలలో అయ్యావార్లు తలమునకలై పాఠాలు పట్ల దృష్ట్ సారించలేదని స్థితి సాక్షత్కరిస్తోంది. తత్ఫలితంగా విద్యార్థులు విద్యలో పట్టుసాధించే పరిస్థితులు మృత్యుమయ్యే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. బోదనలో మెళకువలు నేర్పాలి, ఉపాధ్యాయులకు వృత్తిపట్ల మరింత బాద్యత పెంచే చర్యలు చేపట్టాల్సిన ప్రభుత్వం గురువులకు అదనపు బాద్యతలతో అసలు లక్ష్యం నెరవేరలేని పరిస్థితి ఏర్పడటం ఎంతైనా బాదాకరం. టీచర్లతో రాబట్టాల్సిన అంశాలు పక్కకు పదిలేసి, వారి చేయకూడని పనిలో ప్రావీణ్యత సాధించే విధంగా ప్రభుత్వం ఆదేశిస్తుండటం ఎంతైనా బాదాకరం. చిన్నారులను మెరికల్లా తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులకు అప్పగించాలి శతశాతం ఉత్తీర్ణత సాధించే దిశానిర్దేశం చేయాలి. ఉత్తమ విద్యార్థులను తయారీకి అయ్యవార్లను ఉపయోగించాలి. విద్యార్థుల్లో విజ్ఞాన సుమాలు పూయించే బాధ్యత అప్పగించాల్సిన ప్రభుత్వం అసలు బాధ్యతను పక్కన పెట్టి వేర్వేరు బాధ్యతలు అప్పగించడంతో విద్యాప్రమాణాలు దిగజారే పరిస్థితులు ప్రస ్ఫటంగా కనిపిస్తున్నాయి. గత కొంత కాలంగా ప్రభుత్వం టీచర్లకు అప్పగించిన బోదనేతర కార్యక్రమాలు పరికిస్తే... ఉదయం పాఠశాలకు వెళుతూనే చిన్నారులకు ప్రార్థన చేయించకపోయినా ఫొటోలు మొబైల్‌లో తీయించి అమరావతికి పంపాలి. నేత్రాలు స్పష్టంగా కనిపించే దృశ్యం అయి ఉండాలి కూడా. మరుగుదొడ్డి పరిశీలన, ఫొటో చిత్రీకరణ, ఆమెను వెంటనే ఫొటోలో అప్‌లోడ్ చేయాలి. వాష్ చేసిన ఫొటో తీయాలి. ఆ తరువాత విద్యార్థుల హాజరు ఆన్‌లైన్ చేయాలి. బాత్రూం గోడలకి కూడా ఫొటోలు తీయాలి. అలాగే విద్యాశాఖ కార్యాలయం నుంచి పంపించమనన వివరాలు వాట్సాప్‌లో పంపాలి. ఆ తరువాత డైరీ, లెసన్స్‌కి ప్రణాళిక వేయాలి, ప్రతీరోజూ చెప్పే పాఠాలకు కూడా ప్రణాళిక వేయాలి. మధ్యాహ్న భోజనం పరిశీలించాలి. పాఠశాల ఏవిధంగా చెప్పాలో దిశా నిర్దేశం చేయాలే కాని బోదనేతర కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వర్తించకపోతే చర్యలకు ఉపక్రమించే స్థితి ఉండటంతో టీచర్లు మానసకి స్థితి బోదనపై కాకుండా బోదనేతర కార్యక్రమాలపై ఉంచడంతో వారు ఏ విధంగా బోదిస్తారనేది ప్రభుత్వాధినేతలు విజ్ఞులైన పాలకులు ఆలోచన చేయాలి. బావిబారత పౌరల తయారీ దారులైన ఉపాధ్యాయులకు బోదనపై దృష్టి పెట్టే అంశాలే తప్ప బోదనేతర చర్యలకు దూరం పెడితే విద్యావ్యవస్థ మరింత మెరుగ్గా ఉండే అవకాశం ఉంటుంది.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సత్కారం

నెల్లిమర్ల, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న జరజాపుపేట ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.రాధాకృష్ణ, సైన్స్ ఉపాధ్యాయుడు టి.రాజేష్‌లను ఆ పాఠశాలలో గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా సత్కరించారు. అలాగే పిఎంసి కమిటి చైర్మన్‌గా నూతనంగా ఎన్నికయిన కాళ్ల విజయ్‌కుమార్‌ను, పదవీ కాలం ముగిసిపోయిన మాజీ చైర్మన్ మద్దిల గౌరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఎఎంసి డైరెక్టర్ పోలుబోతు నారాయణమూర్తి, వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, కనకల హైమావతి, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరసర్పర దూషణలతో దద్దరిల్లిన సర్వసభ్యసమావేశం

పూసపాటిరేగ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :



మండలంలోని బుధవారం జరిగిన సర్వసభ్యసమావేశంలో సభ్యులు భర్తలు లోపలకి ప్రవేశించి వ్యక్తిగత విషయాలపై ఒకరిపై ఒకరు మాటలు విసురుకుంటూ సభను గందరగోళానికి గురి చేస్తున్న సరే అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహించారు. రెల్లివలస సర్పంచ్ ప్రతినిధి ఈశ్వరరావు మాట్లాడుతూ రెల్లివలస సచివాలయంలో ప్రోటోకాల్ పాటించకుండా సర్పంచ్‌ను అగౌరవపరుస్తున్నారని నిలదీశారు. దీనికి స్పందిస్తూ ఎంపిపి ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని బదులిచ్చారు. మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కొంతమంది సభ్యులు విద్యుత్ ఏఇని కోరారు. మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉన్న విషయం వాస్తవమే దీనికి గాను మూడు నెలల వ్యవధిలో పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ ఎఇ బదులిచ్చారు.


# గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే



పార్వతీపురం రూరల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

గడప గడపను తాకి మీకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలనలో ఫలానా సంక్షేమ పథకాలను అందజేశామని సగర్వంగా తలెత్తుకుని ప్రజలకు చెప్పుకునే మహా అవకాశం, అలాగే ప్రజా సమస్యలను సైతం తెలుసుకుని వాటికి పరిష్కారం చేపే సదావకాశం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాప్రతినిధులకు లబించిందనటంలో ఎటువంటి సందేహం లేదు. అలాంటి ఈ అవకాశాన్ని ఒక ఒప్ప ప్రజాప్రతినిధిగా రెండు చేతులీ ఓడిసి పట్టుకుని తన పార్వతీపురం నియోజకవర్గంలో తాను సందరిశంచిన ప్రతి గ్రామం, ప్రతీ వార్డు అందుబాటులో ఉన్న ప్రతీ ఒక్క ప్రజానీకాన్ని కలుసుకుని వారి సమస్యలు తీరుస్తున్న ఎమ్మెల్యే జోగారావుకు నీరజానాలు పడుతున్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో నియమాలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు



సాలూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

సాలూరు పట్టణంలో గణపతి నవరాత్రి అనుపోత్సవాల్లో ఎటువంటి గొడవలు, కొట్లాటలు జరగకుండా కమిటీ సభ్యులపై రెండు లక్షల రూపాయలు పూచీకత్తుపై బైండోవర్ కేసులు తహశీల్దార్ సమక్షంలో నమోదు చేశామని పట్టణ సిఐ సుధాకర్ స్థానిక విలేకర్లకు తెలిపారు. బుధవారం టౌన్‌స్టేషన్ ఆయన చాంబర్లో మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో ఏ రోజున ఏ రహదారిలో వెళుతున్నారో ముందుగా పోలీస్‌స్టేషన్లో తప్పనిసరిగా కమిటీ సభ్యులు తెలియపరచాలని అలాగే ఎటువంటి డిజె సౌండ్ సిస్టం బారీ శబ్దాలకు, డ్యాన్స్‌లకు అనుమతి లేదని హెచ్చరించారు. బైండోవర్ కేసులో ఉన్నవారు అసాంఘిక కార్యకలాపాలు చేస్తే వారు రెండు లక్షలు కట్టాల్సివస్తుందని, వారిపై లీగర్ యాక్షన్ కూడా ఉంటుందన్నారు. ఈ నియమాలు ఉల్లంఘించిన వారికి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గణపతి విగ్రహ అనుపోత్సహం ప్రశాంతంగా జరగడానికి కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలందరూ సహకరించాలని సిఐ కోరారు.

విజయనగరం వార్త

# వేళాపాళా లేని విద్యుత్ కోతలు



మెంటాడ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

గ్రామాల్లోని ప్రజలు రోజంతా కష్టపడి ఇంటికి వచ్చి కొద్దిగా సేదదీరుదామని ఆశిస్తే ప్రజలకు నిరాశే ఎదురవుతుంది. అందుకు కారణం వేళాపాళా లేని విద్యుత్ కోతలు టెక్నాలజీ పరంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతుండగా విద్యుత్‌శాఖలో మాత్రం జిల్లాలో వెనుకపడటం విచిత్రంగా ఉంది. సచివాలయ వ్యవస్థ రాకముందు మండలంలో లైన్‌మేన్ల సమస్య ఉండేది. సచివాలయాలు పుణ్యమా అని ప్రతి గ్రామ సచివాలయానికి ఒక లైన్‌మేన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పుడు విద్యుత్‌శాఖలో సిబ్బంది పుష్కలంగా ఉన్నా విద్యుత్ సమస్యలు మాత్రం ఎందుకు పరిష్కారం కావడం లేదో అర్థం కావడం లేదు. ఎక్కడైనా చినుకులు పడ్డాయంటే ఆ రోజు విద్యుత్ ఉండదు. పగలంతా పొలాల్లో కష్టపడి ఇంటికి వచ్చిన వారికి పొలం పనుల కష్టం కంటే కరెంటు లేకపోవడం ఎంతో బాదగా ఉంటుంది. వంటలు చీకట్లోనే చేసుకోవాలి. కరెంటు లేకపోవడంతో దోమలు బెడద పెరిగి తద్వారా రకరకాల జబ్బులు బారిన పడటం తాగటానికి కావాల్సిన నీరు కరెంటు లేకపోవడంతో అది కూడా అంతంత మాత్రంగానే రావడంతో సర్థుకుపవోడం తీరని వేదన కలిగిస్తుందని ప్రజలు వాపోతున్నారు. విద్యుత్ సమస్యలపై ఆ శాఖాధికారులను అడిగితే ఓవర్లోడ్ పడుతుందని వర్షం కారణంగా బ్రేక్‌డౌన్ అని రెండు మూడు గంటలు పవర్ కట్ అని సమాచారం చెబుతూ మొహం చాటేస్తున్నారు. ఇక కరెంటు బిల్లులు విషయానికొస్తే కరెంటు పుష్కలంగా ఉన్న రోజులలో కేవలం 150 నుంచి 200 రూపాయలు బిల్లులు కట్టేవారు ఇప్పుడు ఎప్పుడూ లేని విధంగా ఐదు వందల నుంచి 800 రూపాయల వరకు బిల్లులు కట్టాల్సి వస్తోందని ప్రజలు లబోదిబోమంటున్నారు. ఏదిఏమైనప్పటికీ విద్యుత్ సక్రమంగా ఇచ్చి ప్రజలు వ్యాధులకు గురికాకుండా చూడాలని అదికారులను వేడుకుంటున్నారు.

# సోషల్ ఆడిట్ సిబ్బందికి అవగాహన



కురుపాం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని ఉపాధిహామీ పథకంలో మంజూరైన పనులకు తనిఖీ నిమిత్తం వచ్చిన సిబ్బందికి అవగాహన సదస్సు కురుపాం మండల కార్యాలయంలో నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి శెట్టి పద్మావతి మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులపై వచ్చిన సిబ్బంది మంచి అవగాహనతో ప్రతి గ్రామంలో సోషల్ ఆడిట్ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత, ఎంపిడిఒ, ఉపాధిహామీ ఎపిఒ బావాజీ, వైస్ ఎంపిపి అన్నాజీరావు తదితర సిబ్బంది సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని బాదితునికి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ ఆర్థిక సాయం



వేపాడ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

మండలంలోని నీలకంఠరాజపురం పంచాయతీ భర్తవానిపాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి అండగా నిలిచారు. ఈ ప్రమాద విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బుదవారం సంఘటనా స్థలానికి చేరుకుని పోతల సన్యాసమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సాయంగా రూ. పది వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. అలాగే విశాఖ డెయిరీ సొసైటీ -1 నుంచి తక్షణ సాయం కింద పది వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా చనిపోయిన రెండు ఆవులకు లక్ష రూపాయల బీమా ఉన్నందున విశాఖ డెయిరీ ఎస్.కోట మేనేజర్ బి.శివాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అద్యక్షులు గొంప వెంకటరావు ఉపాద్యక్షులు పోతల వెంకటరమణ, టిడిపి నాయకులు వి.జగ్గిబాబు, బంగారునాయుడు, బోజంకి మహేష్, డెయిరీ ఆఫీసర్ ఎ.నాయుడుబాబు, స్థానిక సర్పంచ్ గొటివాడ దేవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల నియామకానికి దరఖాస్తులు

పార్వతీపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :

ఐసిడిఎస్ పరిధిలో ఖాళీ ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వివాహిత మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సమగ్ర శిశు అభివృద్ధి పథక సంచాలకులు జి.సుగుణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 12వతేదీలోగా కార్యాలయ పని దినాలలో సంబందిత ఐసిడిఎస్ ప్రాజెక్టు అదికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. గడువు ముగిసిన తరువాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవని ఆమె పేర్కొన్నారు.

# తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు చినబాబును కలిసిన వనజాక్షి



విజయనగరం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :

తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబును టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి అశోక్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీరామ్ చినబాబు అశోక్ బంగ్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వనజాక్షి ఆయనను కలిసి పుష్పగుచ్చంతో సత్కరించారు. అలాగే పార్టీ పరిస్థితులపై కొద్ది సేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి అనూరాధ బేగం, విజయనగరం నియోజక వర్గ ఇన్‌చార్జ్ అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పల్లే అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి - చైర్మన్ శ్రీనివాసరావు



బొబ్బిలి:సెప్టె ంబర్ 7ప్రభాతవార్త:

పల్లెలు అభివృద్ధిచెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు అన్నారు. బుదవారం తెర్లాం మండలం కుసుమూరి వద్ద వేగావతి నదిపై12.50కోట్ల నిధులుతో శిళాఫలకం ఆవిస్కరించి బ్రిడ్జినిర్మాణంకు భూమిపూజ చేసారు.. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మనముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మన రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తున్న రనడంలో సందేహం లేదన్నారు. గతంలో వచ్చే పార్టీలు పబ్బం గడుపుకొవడం తప్ప ప్రజలకు చేసిన ఒక్క పని చూపాలని అన్నారు. వైఎస్ఆర్ పార్టీ నాయకుడు నాయకులకే కాకుండా అన్ని పార్టీలకు అతీతంగా ఎన్నో సంక్షేమపథకాలుపెట్టి సచివాలయాలుద్వారా అందజేస్తున్నారని అన్నారు. 12.5కోట్లతో నందబలగ పిఆర్ నుండి జనార్ధనవలస వరకు పనులకు శంకస్థాపన జరిపి పనులు ప్రారంభించారు. ప్రభుత్వం పేద ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలు చూడలేక లేనిపోని రాద్దాంతం చేస్తున్నరేతప్ప వారు అధికారం కళ్ళ చూడలేరని అన్నారు. ఈకార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ పరిశీలికరాలు శోభాహైమావతి, మండలపార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు ,ఎంపిపి ఎన్ ఉమాలక్ష్మి జెడ్పీటీసి జి లూర్దు మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణరావు, సర్పంచ్ తెంటు సత్యంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**
e-Proc. Short NIT No.579/13/E/TO/2022-23, Dt.07-09-2021
Speed Breakers, M.S.Grills, BT Road, Decorative Elephants, S/D Conservancy Items etc., Est. Rs. 148.25 Lakhs.

| | |
|---|---|
| Download start date & time | 08-09-2022, 3.30 P.M. |
| Download end date & time | 16-09-2022, 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | 16-09-2022 4.00 P.M. |
| Bid opening date & time | 16-09-2022 4.30 P.M. |

Contact Nos. 9849906481, 9849908296.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

8-9Pg10:Layout 1 9/8/22 12:36 AM Page 1



ఆట

## 'దేశద్రోహి' అర్షదీప్‌సింగ్ ఫ్యాన్స్‌ఫ ఘోష

**దుబాయి:** భారత పేసర్ అర్షదీప్‌సింగ్‌ని ఒక అభిమాని దేశద్రోహి అంటూ దూషించాడు. భారత్ శ్రీలంకలమధ్య జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ బౌలింగ్‌చేసిన అర్షదీప్ ఔఐదో బంతికి శ్రీలంక కెప్టెన్ దసున షనకను రనౌట్‌చేసే అవకాశం చేజార్చాడని ఈ దూషణపర్వం సాగించాడు. పిచ్ మధ్యలో నుంచి బంతిని వికెట్లపైకి విసరడంతో అర్షదీప్ విఫలం కాగా లంకకి అదనంగా మరో పరు



గుకూడా వచ్చింది. దాంతో ఒక బంతి మిగిలి ఉండగానే శ్రీలంక గెలిచింది. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లోను అర్షదీప్ చివరిలో ఒక తప్పుచేసాడు. పవర్‌హిట్టర్ ఆసిఫ్ ఆలీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ని నేలపాలుచేసాడు. దాంతో లైఫ్‌తర్వాత ఆసిఫ్ ఒకఫోర్, సిక్స్ బాది పాక్‌ని గెలిపించాడు. అర్షదీప్‌సింగ్‌పై వివాదాస్పద రాతలు హోరెత్తాయి. పేరు మార్చడమే కాకుండా ఖలిస్థాన్ ఉద్యమంతో ఆతడికిముడిపెట్టారు. అయితే 15 నిమిషాల్లోనే ఆసమాచారాన్ని ఆ సంస్థ తొలగించింది. అర్షదీప్ ఎంతో బాధపడ్డాడు. శ్రీలంకతో మ్యాచ్‌ముగిసిన తర్వాత స్టేడియం నుంచి హోటల్‌కి వెళ్లేందుకు బస్‌లోకి వెళుతుండగా ఆతడిని దేశద్రోహి అంటూ ఓ అభిమాని దూషించాడు. దాంతో అర్షదీప్‌సింగ్ కోపంగా ఆతనివైపుచూసి బస్‌లోపలికి వెళ్లిపోయాడు. అకక్కడే ఉన్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారి ఆ అభిమానికి బుద్ధిచెప్పే ప్రయత్నం చేస్తున్న విడియో ఇపుడు నెట్టింట వైరల్ అయింది.



# భారత్‌కు కలిసిరాని సూపర్‌ఫోర్‌లు

### 19వ ఓవర్‌లో టీమిండియాకు తప్పని ఒత్తిడి

### అయినా ఇప్పటికీ ఫైనల్స్ ఛాన్స్

**దుబాయి:** ఆసియాకప్‌లో భారత్ టీమ్ లెక్కలు తప్పాయి. సూపర్‌ఫోర్‌లో మ్యాచ్‌లు కలిసిరాలేదు. తొలిమ్యాచ్‌పాకిస్తాన్ చేతిలోను రెండోమ్యాచ్ శ్రీలంకచేతిలోను ఓటమి చవిచూసిన భారత్ దాదాపు ఫైనల్స్ ఛాన్స్ మిస్సయ్యేలా చేసుకుంది. అయినా కూడా ఫైనల్‌కు చేరే అవకాశం లేక పోలేదన్న అంచనాలతో ఉంది. గ్రూప్‌దశలో ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను నెగ్గిన టీమిండియా దర్జాగా సూపర్4కు చేరింది. అయితే సూపర్‌ఫోర్‌లో మాత్రం భారత్‌కు ఏదీ కలిసిరావడంలేదు. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోను ఊడింది. తొలిపోరులో పాకిస్థాన్‌చేతిలో ఖంగుతింటే తాజాగా శ్రీలంకచేతిలోనూ ఓడిపోయింది. శ్రీలంకతోమంగళవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో భారత్ ఆరువికెట్లతేడాతో ఓటమి పాలయింది. భారత్ 173 పరుగులుచేస్తే శ్రీలంక మరో బంతి మిగిలిఉండగానే 174 పరుగులుచేసిగెలిచింది. భారత్ పాయింట్లపట్టికలో మూడోస్థానంలో ఉంది. నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే పాకిస్థాన్ రెండుపాయింట్లతోరెండో స్థానంలో ఉంది. ఆఫ్ఘనిస్తాన్ నాలుగోస్థానంలో ఉంది. శ్రీలంకచేతిలో ఓడినా ఆసియకప్ ఫైనల్ రేసునుంచి భారత్ ఇంకా తప్పుకోలేదు. కలిసివస్తే భారత్ ఫైనల్‌చేరే ఛాన్స్‌కూడా ఉంది. ఆటతీరుపైనే కాకుండా ఇతర గెలుపు ఓటములపై కూడా ఆధారపడి ఉంది. సూపర్‌ఫోర్‌లో మరో మూడు మ్యాచ్‌లున్నాయి. బుధవారం పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు తలపడిన తర్వాత ఎనిమిదిన భారత్ వర్సెస్ అఫ్ఘనిస్తాన్, తొమ్మిదిన పాకిస్థాన్ వర్సెస్ శ్రీలంక జట్లు తలపడతాయి. ఈ క్రమంలో భారత్ ఫైనల్‌చేరాలంటే ముందు పాకిస్థాన్‌పై ఆఫ్ఘన్ భారీ విజయంతో గెలవాలి. ఆ తర్వాత ఆఫ్ఘన్‌పై భారత్ భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది. ఇక తొమ్మిదోతేదీ జరిగే చివరి సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పాక్‌పై శ్రీలంక గెలవాల్సి ఉంటుంది. అలా జరిగితే అప్పుడు శ్రీలంక మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గి ఆరుపాయింట్లతో ఫైనల్‌చేరుతుంది. ఇకభారత్, పాక్, ఆఫ్ఘన్ జట్లు చెరో విజయంతో రెండుపాయింట్లతో సమంఅవుతాయి. అప్పుడు భారత్ నెట్‌రన్‌రేట్ ఆఫ్ఘన్, పాకిస్థాన్‌కంటే కూడా మెరుగ్గా ఉంటుంది. దాంతో ఫైనల్‌కు చేరే అవకాశం ఉంటుందని క్రికెట్‌పండితుల విశ్లేషణగా ఉంది.

## పంత్‌ను పక్కనపెట్టి పాండ్యాకు ప్రమోషన్

### రోహిత్ వైఖరిపై నొచ్చుకున్న పంత్



**దుబాయి:** శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడా తో భారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ ఓటమికి గల కారణాలను క్రికెట్‌ఫాన్స్ విశ్లేషణలు జోరందుకున్నాయి. శ్రీలంకతో టీమిండియా మ్యాచ్‌లో ఐదో స్థానంలో రిషబ్‌పంత్ బ్యాటింగ్‌కు సిద్ధం అయినా ఆతడిని కెప్టెన్ రోహిత్‌శర్మ పక్కనపెట్టాడు. దుబాయ్ వేదికగాజరిగిన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత జట్టు 110 పరుగులవద్ద రోహిత్‌శర్మరూపంలో మూడో వికెట్‌నష్టపోయింది. దాంతో రిషబ్‌పంత్ ఐదో స్థానంలో బ్యాటింగ్‌కి వస్తాడని అందరూ భావించారు. అప్పటికే రిషబ్‌పంత్ ప్యాడ్స్‌కట్టుకుని గ్లోవ్స్ ముందు పెట్టుకుని రెడీగా ఉన్నాడు. కానీ రోహిత్ ఔటయిన తర్వాత సడెన్‌గా హార్దిక్ పాండ్యాకు బ్యాటింగ్ ఇచ్చాడు. దాంతో రిషబ్‌పంత్ నొచ్చుకుంటూ కనిపిస్తున్న విడియో బైటకు వచ్చింది. పెవిలియన్‌కి వస్తున్న రోహిత్‌శర్మ హార్దిక్ పాండ్యవైపు వేలుచూపిస్తూ నువ్వే బ్యాటింగ్‌కివెళ్లు అనేలా సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. విడియోలో మాత్రం హార్దిక్ పాండ్య నేను బ్యాటింగ్‌కి రావాలా ఓకే అన్నట్లు సిగ్నల్ ఇస్తూ కనిపించాడు. దాంతో ఆతనిపక్కనే ఉన్న రిషబ్‌పంత్ రియాక్షన్స్‌పై నెటిజన్లు ఫన్నీకామెంట్లు హోరెత్తించారు. మ్యాచ్‌లో పాండ్యా 13 బంతుల్లో ఒకసిక్స్‌తో 17 పరుగులచేసినా రిషబ్‌పంత్‌కూడా 13 బంతుల్లో 17 పరుగులేచేసి ఔట్ అయ్యాడు. కానీ పంత్ ఇన్నింగ్స్‌లో మూడు బౌండరీలున్నాయి. రిషబ్‌పంత్ నెంబర్‌ఫైవ్‌లోను, పాండ్యానెంబర్‌సిక్స్‌లో బ్యాటింగ్‌చేస్తారు. కానీశ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో హార్ధిక్‌కి బ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్‌ప్రమోషన్ ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు చివరికి ఆరువికెట్ల తేడాతో ఓటమి చవిచూసింది.

## టేబుల్ టెన్నిస్‌లో భారత డబుల్స్‌కు 'స్వర్ణం'



**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ క్యాడెట్ టేబుల్‌టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలిసారి స్వర్ణపతకం లభించింది. లావోస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో జూనియర్ మిక్స్‌డ్ డబుల్స్‌లో పాయస్‌జైన్; యశస్విని జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో పాయస్ యశస్విని ద్వయం 11:9, 11:1, 10:12,7:11, 11:8తో హాన్‌జిన్‌యువాన్,కిన్‌యుజువాన్ (చైనా) జోడీపై విజయం సాధించింది. అండర్19 బాలుర డబుల్స్‌లో అండర్19 బాలికల సింగిల్స్‌లో అండర్19 బాలుర టీమ్ ఈవెంట్‌లోభారత్‌కు కాంస్యపతకాలు లభించాయి.

## అర్షదీప్‌కు రోహిత్ ప్రశంసలు

### సోషల్‌మీడియా ట్రోలింగ్స్‌పై ఫైర్!



**దుబాయి:** భారత్ శ్రీలంక మ్యాచ్‌ల్లో చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్న అర్షదీప్‌ను టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ ప్రశంసిస్తూనే సోషల్‌మీడియా ట్రోలింగ్‌ను జట్టుసభ్యులు ఎవ్వరూ కూడా పట్టించుకోమని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన ఉత్కంఠపోరులోభారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. అనంతరం రోహిత్ మీడియాతోమాట్లాడుతూ చివరి ఓవర్‌లో ఏడుపరుగులను కాపాడేందుకు అర్షదీప్ చక్కగా ప్రయత్నించాడన్నాడు. అలాగే పాక్‌పైనా ఇదేవిధంగా అద్భుతంగా బంతులు సంధించాడని అయితే క్యాచ్ వదిలేయడంతో సోషల్‌మీడియా ట్రోలింగ్ ఎదుర్కొన్నాడని అన్నాడు. నిజాయితీగా చెప్పాలంటే సోసల్‌మీడియా ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోం. ప్రస్తుతకాలంలో మరీ చెత్తగా వస్తున్నాయి. క్రికెట్‌లో గెలుపు ఓటములు సహజం. కొన్నిసార్లుమనం గెలుస్తాం,. మరికొన్నిసార్లు ప్రత్యర్థులు గెలుస్తారు. ఒత్తిడిసమయంలో క్యాచ్‌లు నేలపాలవుతుంటాయి. అలాగే అర్షదీప్‌కూడా క్యాచ్‌ను వదిలేసాడు. అయితే చాలా నిరుత్సాహం చెందాడు. చివరి ఓవర్‌వేసేందుకు చాలా ఆత్మవిశ్వాసంతో వచ్చాడు. ఆసిఫ్ ఆలీ వికెట్‌కూడా తీసాడు. అందుకే మానసికంగా బలంగా లేకపోతే ఆడటం కష్టం అవుతుంది. లంకపైనా ఎంతో చక్కగా బౌలింగ్‌చేసాడని రోహిత్ కితాబునిచ్చాడు. చివరి ఓవర్‌లో ఏడుపరుగులను ఇవ్వకుండా కట్టడిచేసేందుకు అర్షదీప్ ఎంతో శ్రమించాడని, ఐదో బంతివరకూ లంకను అడ్డుకున్నాడని, 19.5 ఓవర్లలో లంక 174/4 స్కోరుచేసి విజయం సాధించిందని అన్నాడు. అలాగే లంకపై 72 పరుగులుచేసిన రోహిత్‌శర్మ ఒక రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు. ఆసియా కప్‌లో వెయ్యిపరుగులుచేసిన మూడో బ్యాటర్‌గా రోహిత్ 31 మ్యాచ్‌ల్లో 1016 పరుగులుసాధించాడు. రోహిత్‌కంటే ముందు సనత్‌జయసూర్య 25 మ్యాచ్‌ల్లో 1220 పరుగులు, కుమార సంగక్కర 24 మ్యాచ్‌ల్లో 1075 పరుగులు చేసారు. ఈ క్రమంలో టీమిండియా తరపున సచిన్‌సాధించిన 23 మ్యాచ్‌ల్లో 971 పరుగులు రికార్డు అధిగమించాడు.

## ప్లీజ్ నన్ను పెళ్లిచేసుకో అర్షదీప్

### ట్విట్టర్‌లో పోస్టుపెట్టిన హిమాలయ బ్యూటీ

**దుబాయి:** పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువపేసర్ అర్షదీప్‌సింగ్ కీలకటైమ్‌లో క్యాచ్‌మిస్‌చేయడంతో వార్తల్లో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు ఆసిఫ్ ఆలీక్యాచ్‌ను వదిలేయడంతోమ్యాచ్‌మలుపు తిరిగింది. పాకిస్థాన్ ఐదు వికెట్లతో మ్యాచ్‌గెలిచింది. అనంతరం అర్షదీప్ విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అయితే అర్షదీప్ బౌలింగ్ పట్ల ఓ అందాల ముద్దుగుమ్మ ఫిదా అయింది. మిస్ హిమాలయ 2017 విజేత మోడల్ అయిన ప్రేక్షరాణా అనే హిమాచల్‌బ్యూటీ అర్ష దీప్ అంటే పిచ్చి అభిమానం పెంచుకుంది. ఎంతంటటే ఏకంగా ట్విట్టర్‌వేదికగా ప్లీజ్ అర్షదీప్ మ్యారీమీ అంటూ కోరింది. ప్లీజ్ అర్షదీప్‌నన్ను పెళ్లిచేసుకో అంటూ అభ్యర్థించింది. అంతకు ముందుకూడా అర్షను మెచ్చుకుంటూ పోస్టులు పెట్టింది. నెటిజన్లు మాత్రం రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. అర్షదీప్‌కు ఈ సమాచారం తెలిసిందోలేదో కానీ ఈ ముద్దుగుమ్మను చూసి నెటిజన్లు కూడా మనసు పారేసుకుంటున్నారు. అర్షదీప్ లయతప్పడంలో తప్పేముందని కామెంట్లు వెల్లువెత్తాయి. ప్రేక్ష రాణా ఇండియన్ సోషల్ మీడియా సెలబ్రిటీ. మిస్ హిమాలయ 2017లో విజేతగా వచ్చింది. స్టైలిష్ ఫోజులతో ఇన్‌స్టాలో తనపోటోలు పోస్టు చేస్తుంటుంది. ఇన్‌స్టామోడల్‌తో పాటు ఆమె యూట్యూబర్ కూడా. తన డ్యాన్స్ వీడియోలు, సాంగ్‌కవర్ విడియోలను ప్రేక్షరాణా అనే యూట్యూబ్‌ఛానల్‌లో అప్‌లోడ్‌చేస్తుంది. తన టిక్‌టాక్‌ఖాతాలో లిప్‌సింక్, డ్యాన్స్ విడియోలు కూడా అప్‌లోడ్‌చేస్తుంటుంది.



## వాణిజ్యం

# తగ్గుతున్న భారత్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అమెరికా, ఐరోపా సమాఖ్య సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాల నుంచి గిరాకీ తగ్గడం, భారత ఎగుమతులపై ప్రభావం చూపుతోందని పలువురు నిపుణులు తెలిపారు. ఇంజినీరింగ్, రత్నాభరణాలు వంటి రంగాలపై ఈ ప్రభావం అధికంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో పరిస్థితులు మెరుగుపడకపోతే భారత ఎగుమతులు దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముదురుతున్న చైనా-తైవాన్ సంక్షోభం, సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఆటంకంగా మారాయని వాణిజ్య నిపుణులు తెలిపారు. ఫలితంగా డిమాండ్ నెమ్మదిస్తోందని పేర్కొన్నారు. 2022లో ప్రపంచవ్యాప్తంగా సరకుల వాణిజ్య వృద్ధి అంచనాలను ప్రపంచ వాణిజ్య సంస్థ 4.7నుంచి 3శాతానికి కుదించింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో జి-20 భాగస్వామ్య దేశాల వాణిజ్య వృద్ధి నెమ్మదించిందని ఒఇసిడి ఇటీవల పేర్కొంది. రానున్న రోజుల్లో పరిస్థితులు



మెరుగుపడతాయన్న ఆశతో దేశీయ ఎగుమతిదారులు వేచి చూస్తున్నారని విశ్లేషకులు పేర్కొన్నారు. ఎగుమతులు తగ్గి, దిగుమతులు పెరగడం వల్ల వాణిజ్య లోటు పెరుగుతుంది. ఇది దేశీయ కరెన్సీపై ఒత్తిడిని పెంచుతుంది. ఉద్యోగ కల్పనపై కూడా ప్రభావం చూపుతుంది. ఆగస్టులో సరకుల ఎగుమతులు 1.15శాతం తగ్గి 33 బిలియన్ డాలర్లకు చేరింది. అదే సమయంలో దిగుమతుల బిల్లు37శాతం పెరిగింది. ఆగస్టులో ఇంజినీరింగ్, రత్నాభరణాలు, రెడీమేడ్ సహా ఇతర వస్త్రాల రంగంలో ఎగుమతుల వృద్ధి పడిపోయింది. 2021-22లో మొత్తం దేశీయ ఎగుమతుల విలువ 419బిలియన్ డాలర్లు. దీంట్లో 25 శాతం వాటా ఇంజినీరింగ్‌ఉత్పత్తులది. వరుసగా రెండో నెల అయిన ఆగస్టు వీటి ఎగుమతులు 14.5శాతం తగ్గి 8.25 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అదే సమయంలో రత్నాభరణాల ఎగుమతులు 4శాతం తగ్గి 3.3 బిలియన్ డాలర్లకు చేరాయి.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన సూచీలు ఏ దశలోనూ లాభాల్లోకి ఎగబాకపోయాయి. అయితే ఇంట్రాడే కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో నష్టాలు కొంతమేర పరిమితం అయ్యాయి. కానీ సూచీలకు పూర్తిస్థాయిలో లాభాల్లోకి వచ్చేంత కొనుగోళ్లు మాత్రం జరగ



లేదు. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ సూచీలపై ప్రభావం చూపాయి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు రేట్లను పెంచడం, ఆర్థిక మందగమన భయాలు అలముకోవడం మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయి. చైనాలో మరోసారి లాక్‌డౌన్‌లు అమల్లోకి రావడం కూడా మార్కెట్లకు ప్రతికూలంగా మారింది. సెన్సెక్స్ ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో 58,789.26 పాయింట్ల వద్ద ఆరంభమై చివరికి 168.08 పాయింట్లు పుంజుకొని 59,028.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 31.20 పాయింట్లు నష్టపోయి 17,624.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, విప్రో, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, టైటాన్ కంపెనీ, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, టాటా స్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు క్షీణించాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.79.88 వద్ద నిలిచింది.

## వడ్డీరేట్లు పెంచిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబరు 7:** ప్రైవేట్ రంగానికి చెందిన దేశీయ దిగ్గజ బ్యాంకు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. రుణ రేట్ల పెంచుతున్నట్లు వెల్లడించింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను పెంచేసింది. అన్ని టెన్యూర్లలోని రుణాలకు ఇది వర్తిస్తుంది. ఎంసిఎల్ఆర్ రేటు 10 బేసిస్ పాయింట్ల మేర పెరిగింది. రేట్ల పెంపు నిర్ణయం 2022 సెప్టెంబరు 7 అంటే బుధవారం నుంచే అమల్లోకి వస్తుంది. బ్యాంకు ఎంసిఎల్ఆర్ రేటు పెంచడం వల్ల రుణ గ్రహీతలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. కొత్తగా లోన్ తీసుకునే వారిపై ఎఫెక్ట్ ఉంటుంది. అలాగే ఇప్పటికే హెచ్‌డిఎఫ్‌సి



బ్యాంకు నుంచి లోన్ పొందిన వారిపై కూడా ప్రభావం ఉంటుంది. హోమ్‌లోన్స్, వెహికల్ లోన్స్ సహా ఎంసిఎల్ఆర్ రేటు ప్రాతిపదికన రుణం పొందిన వారం దరిపైనా తాజా నిర్ణయంతో ప్రభావం పడబోతోంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు యేడాది ఎంసిఎల్ఆర్ రేటు 8.2 శాతానికి చేరింది. ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 7.9శాతానికి పెరిగింది. సాధారణంగా యేడాది ఎంసిఎల్ఆర్ రేటుకు అధిక ప్రాధాన్యం ఉంటుంది. బ్యాంకులు ఈ రేటు ప్రాతిపదికనే రుణ రేట్లను నిర్ణయిస్తాయి. ఈ రేటుకు కొంత ప్రీమియం కలిపి రుణాలపై వడ్డీరేట్లను డిసైడ్ చేస్తాయి. కాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు గత నాలుగు నెలలుగా వడ్డీరేట్లను పెంచుకుంటూనే వచ్చింది. ఈ కాలంలో రేట్ల పెంపు 10 నుంచి 15 బేసిస్ పాయింట్ల వరకు ఉంది. మళ్లీ ఇప్పుడు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మరోసారి రుణ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

### వెన్‌కాబ్ ధరలు


Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 106 |
| డ్రెస్సెడ్ | (Dressed) | 128 |
| విత్ స్కిన్ | (with skin) | 186 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 211 |

## 20శాతం దిగువకు మెటల్ సూచి

**ముంబై, సెప్టెంబరు 7:** మెటల్ స్టాక్‌ల మెరుపులు ఇటీవల చాలా వరకు క్షీణించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గత మూడు నెలల్లో, బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ 20శాతం కంటే ఎక్కువ పడిపోయింది. ఇదే సమయంలో బిఎస్ఇ సెన్సెక్స్ కేవలం 2శాతం మాత్రమే తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో జులై నెలలో ఈ రంగంలో కాస్త వెలుగు కనిపించినా ఈ రికవరీ ఎంత బలంగా ఉంది, ఇది ఎక్కువ కాలం కొనసాగుతుందా అనే అనుమానాలు అందరిలో ఉన్నాయి. మెటల్ స్టాక్స్ అమ్మేసుకోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. అన్నింటిలోకీ మొదటిది ద్రవ్యోల్బణం. చాలాదేశాలలో, ద్రవ్యోల్బణం రేటు దశాబ్దాల స్థాయి కంటే ఎక్కువగా ఉంది. వాస్తవానికి కరోనా తర్వాత గత రెండేళ్లలో చాలా దేశాలు ఆర్థిక వ్యవస్థలో నగదు ప్రవాహాన్ని పెంచాయి.



ఆర్థిక వ్యవస్థలో మందగమనం, చైనా నుంచి తక్కువ, అనిశ్చిత మెటల్ డిమాండ్, మాంద్యం పరిస్థితి వంటి అనేక కారణాల వల్ల గ్లోబల్ డిమాండ్ ప్రభావితమైంది. ఇదే సమయంలో యుఎస్ సెంట్రల్ బ్యాంకు అనేక సార్లు వడ్డీరేట్లను పెంచింది. సింపుల్‌గా చెప్పాలంటే వీటన్నింటి వల్ల లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. దీంతో మెటల్ కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.

## ఆర్‌సిఎఫ్ టార్గెట్ ప్రైస్ రూ.117 !

### ఐసిఐసిఐ అంచనా

**ముంబై, సెప్టెంబరు 7:** దేశీయ బ్రోకరేజ్, పరిశోధనా సంస్థ ఐసిఐసిఐ సెక్యూరిటీ ఓ పిఎస్‌యు స్టాక్‌పై డిటైల్డ్ రిసెర్చ్ రిపోర్ట్ విడుదల చేసింది. పిఎస్‌యు ఎరువులలో రాష్ట్రీయ కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ (ఆర్‌సిఎఫ్)పై నిర్మాణాత్మకంగా ఉందని పేర్కొంది. ఎందుకంటే ఎరువుల స్టాక్ గత కొద్ది సంవత్సరాల నుంచి పడిపోతున్నా సరఫరా లైన్‌కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను సృష్టించిందని తెలిపింది. ఈ షేరు గత 18 నెలల శ్రేణి కంటే ఎక్కువ బ్రేక్ అవుట్‌ను ఉత్పత్తి చేసే దశలో ఉందని వివరించింది. తద్వారా కొత్త ప్రవేశ అవకాశాన్ని అందిస్తోందని, ఇటీవలి కన్సాలిడేషన్ ఆధారంగా 20 నెలల ఇఎంఎ వద్ద ఉందని తెలిపింది. దాదాపు మూడు నెలల కాలపరిమితులతో రూ.117 స్థాయిల వైపు వెళ్తుందని బ్రోకరేజ్ అంచనా వేస్తోంది. రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సిఎఫ్ఎల్) ప్రముఖ ఎరువులు, రసాయనాల తయారీ సంస్థగా ఉంది. దీనిలో భారత ప్రభుత్వం 75 శాతం వాటా కలిగి ఉంది. సంస్థ 1997లో మినీరత్న హోదాను పొందింది. దీనికి రెండు ఆపరేటింగ్ యూనిట్లు ఉన్నాయి. ఒకటి ముంబైలోని ట్రాంబేలో, మరొకటి రాయ్‌గఢ్ జిల్లా వద్ద ఉంది. ఆర్‌సిఎఫ్ యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, బయో ఎరువులు, సూక్ష్మ పోషకాలు, నీటిలో కలిగే ఎరువులు, మట్టి కండీషన్లు మరియు అనేక రకాల పారిశ్రామిక రసాయనాలను తయారు చేస్తుంది. బుధవారం నాటికి ఆర్‌సిఎఫ్ షేరు ధర 102.80 రూపాయల వద్ద, కాగా ఐసిఐసిఐ సెక్యూరిటీస్ దీనికి టార్గెట్ ప్రైస్ 117 రూపాయలుగా అంచనా వేస్తోంది.



## క్లీన్ ఎనర్జీలో రూ.5.60లక్షల కోట్లు పెట్టుబడులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** 2030 నాటికి క్లీన్ ఎనర్జీ రంగంలో రూ.5.60 లక్షల కోట్ల పెట్టుబడుల్లో భాగంగా మూడు గిగా ఫ్యాక్టరీలను నిర్మించనున్నట్లు ఆసియా అత్యంత సంపన్నుడైన గౌతమ్ అదానీ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. సోలార్ మాడ్యూల్స్, విండ్ టర్బైన్లు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్ల తయారీ కోసం ఈ గిగా ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తామన్నారు. అదానీ గ్రూపు సంస్థ 2030 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిదారుగా మారాలని లక్ష్యంగా పెట్టుకున్న విషయం విదితమే. ఆ క్రమంలోనే క్లీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులను పెంచుతోంది. అదానీ గ్రూప్ ఇదివరకు ప్రకటించిన 70 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు కట్టుబడి ఉంది. కొత్తగా ఏర్పాటు చేయబోయే మూడు గిగా ఫ్యాక్టరీల ద్వారా ప్రపంచంలోనే అత్యంత విలువైన గ్రీన్ ఎనర్జీ సంస్థగా నిలువనున్నామని ఓ కార్యక్రమంలో అదానీ తెలిపారు. దీనివల్ల అదానీ గ్రూపునకు ప్రస్తుతం ఉన్న పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి 20 గిగావాట్ల సామర్థ్యం 45 గిగావాట్లకు పెరుగుతుందని, అంతేకాకుండా 2030 నాటికి 30 లక్షల టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యం చేరకుంటామని ఆయన వివరించారు. కాగా దేశీయ రెండవ అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ కూడా ఇటీవల క్లీన్ ఎనర్జీ రంగం పెట్టుబడుల్లో భాగంగా ఐదో గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.